
# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-05-2025 సంపుటి -3 మే సంచిక-3 రూ.25/-






# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో

## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు

## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్:రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



# సుమతి పరివారం


## సుమతి

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:3

మే 2025

సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

జి .జ్ఞానిక

ముఖచిత్రం

మోక్ష

గ్రాఫిక్స్

జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

యుద్ధం కొన్ని తరాలను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల వేల జీవితాలు తలకిందులవుతాయి. వేల సంఖ్యలో అమాయక ప్రజలు నిరాశ్రయులవుతారు. అభం శుభం తెలియని పసిపిల్లలు అనాథలవుతారు. ఎందుకు చనిపోతున్నామో కూడా తెలియని స్థితిలో చిన్నారులు అల్లాడుతుంటారు. భర్తను కోల్పోయి కొందరు.. భార్యను కోల్పోయి మరికొందరు.. తల్లిదండ్రులను కోల్పోయి ఇంకొందరు.. ఇలా వారి అందమైన జీవితంలో అంధకారం అలుముకుంటుంది. ఇంకా ఎన్ని ప్రాణాలు బలికానున్నాయో! ఎంత మంది తల్లులకు కడుపుకోత మిగలనుందో! ఎంత మంది పిల్లలు అనాథలు కానున్నారో! ఎంత మంది మహిళలు తమ భాగస్వాములను కోల్పోనున్నారో! అందుకే 'యుద్ధం గెలిచినవాడి కంటే యుద్ధాన్ని ఆపినవాడు గొప్పవాడు' అంటారు. ఎందుకంటే యుద్ధం వల్ల ఒక వ్యక్తిపై ఆధిపత్యం సాధించవచ్చు. ఒక ప్రాంతం మీద పెత్తనం చెలాయించవచ్చు. ఒక దేశాన్ని శాసించవచ్చు. ప్రతికారం కారం తీర్చుకోవచ్చు. కానీ దీని వెనుక జరిగే ప్రాణ, ఆస్తి నష్టాన్ని భర్తీ చేయడం కష్టం.

కారణాలు ఏమైనా యుద్ధం త్వరగా పుర్తైనందుకు ఆ భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకుందాము

సుమతి

## సుమతి – సుభాషితాలు

నిజం చెప్పేటప్పుడే భయం వేస్తుంది.. చెప్పకపోతే ఎప్పుడూ భయం వేస్తుంది.

లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

## ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
6 ఈ నెల కవిత
7 నడుస్తున్న చరిత్ర
11 అంతర్నేత్రం
35 ధారావాహిక
57 జీవన చిత్రాలు
55 నాలుగో కోతి
58 సెటైర్
61 యాత్ర
85 నమ్మకాలూ –నిజాలు
88 కరెంట్ అఫైర్స్
92 అవగాహన
95 యువతా తెలుసుకో
96 భేతాళ భారతం
98 మన కథానాయికలు
101 కార్టూన్స్ పేజి
102 వార్తల్లో వ్యక్తి
110 చదవాల్సిన పుస్తకం
113 చూడాల్సిన సినిమా
116 క్రాస్ రోడ్స్ కబుర్లు
119 మన పురాణాలు
123 వాల్ పోస్టర్
125 వెబ్ పోస్టర్
139 ధర్మసందేహాలు
140 సైన్స్ కథలు
142 సృజన
143 పిల్లలు పిడుగులు
144 రాశి ఫలాలు


## సీరియల్స్


13 పంచవటి( కామెడి సీరియల్ )
38 రక్షకుడు (క్రైం సీరియల్ )
43 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
47 యూనివర్సిటీ
50 ఓడిన గెలుపు
104 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
127 పది లేచిన కెరటం ( సీరియల్ )


## కథలు


19 ఆకాశం గగనం శూన్యం
23 ఫాంటసీ
30 ఆండాళ్ళు అచ్చిబాబు
65 ఆత్మ వృధ
69 ప్లాన్ బెడిసి కొట్టింది
76 వ్యామోహం
79 జీవిత సత్యం
133 వెంటిలేటర్


## కవితలు


17 చీకటి వారసులు
57 ఓ మనిషి నీ రూపం ఏమిటి


★★★



# భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

వేద వ్యాసుడు రచించిన భగవద్గీత, భరతముని రాసిన నాట్య శాస్త్రానికి యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్లో చోటు దక్కింది. దేశ సాంస్కృతిక, తాత్విక, కళాత్మక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. ఇప్పటి వరకు యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్ ఇండియా తరఫు నుంచి మొత్తం 14 ఎంట్రీలు ఉన్నాయి. ఈ విషయాన్ని కల్చరల్, టూరిజం శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రకటించారు.
కాగా, ప్రపంచ వ్యాప్తంగా తాజాగా మొత్తం 74 కొత్త డాక్యుమెంటరీ హెరిటేజ్ కలెక్షన్లను రిజిస్టర్లో చేర్చినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. శ్రీమద్భగవద్గీత హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన గ్రంథాల్లో ఒకటిగా పరిగణించబడుతున్నది. కౌరవులు, పాండవుల మధ్య యుద్ధం జరగ్గా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే తన సోదరులతో పాటు గురువులు, బంధువులు, ప్రజలు కూడా చనిపోవడం చూసి అర్జునుడు తీవ్ర మనస్తాపానికి గురవుతాడు. కూర్చున్న చోటే కుప్పకూలిపోయి.. యుద్ధం చేసేందుకు శక్తి లేక కన్నీళ్లు పెడుతుంటాడు. అప్పుడే శ్రీకృష్ణ పరమాత్ముడు వచ్చి అర్జునుడికి జ్ఞాన బోధ చేశాడు. ఆయన చేసిన జ్ఞానబోధనే భగవద్గీతగా మలిచారు. ఇది మహాభారతంలోని భీష్మ పర్వంలో భాగంగా ఉంది. శ్రీకృష్ణుడు అర్జునుడికి యుద్ధభూమిలో ఇచ్చిన ఆధ్యాత్మిక ఉపదేశాల సమాహారమే భగవద్గీత అని చెప్పుకుంటారు. ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం, మోక్షం వంటి తాత్విక అంశాల గురించి ఇందులో విస్తృతమైన ప్రస్తావన ఉన్నది. ఇందులో మొత్తం 18 అధ్యాయాలు ఉంటాయి.

భరతముని రచించిన నాట్యశాస్త్రం.. ప్రాచీన భారతీయ కళలకు సంబంధించిన అత్యంత ప్రామాణిక గ్రంథం. ఇది నాట్యం, సంగీతం, నాటకం, రంగస్థల కళలకు సంబంధించిన సమగ్ర సిద్ధాంతాలను వివరిస్తుంది. ఈ గ్రంథం నవరసాలు (తొమ్మిది భావోద్వేగాలు), నాట్య సాంకేతికతలు, రంగస్థల నిర్మాణం, వేషధారణ, కళాకారుల శిక్షణ వంటి అంశాలను విస్తృతంగా చర్చిస్తుంది. నాట్యశాస్త్రం అనేది భారతీయ సాంప్రదాయ కళలైన భరతనాట్యం, కథక్, కూచిపూడి వంటి నృత్య రూపాలకు పునాదిగా నిలుస్తుంది. కాగా, యునెస్కోకు చెందిన మెమరీ ఆఫ్ ది వరల్డ్ ప్రోగ్రాం 1992లో ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన డాక్యుమెంటరీ వారసత్వాన్ని సంరక్షించడం, గుర్తింపు తీసుకురావడం, ప్రచారం చేయడమే దీని లక్ష్యం. ఇండియా నుంచి రిగ్వేద సంహిత, రామచరితమానస, గీత గోవిందం, ఐఏఎస్సీ ఆర్కైవ్స్ వంటి మొత్తం 14 ఎంట్రీలు యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్లో గుర్తింపు పొంది ఉన్నాయి.
ప్రపంచానికి ఆధ్యాత్మిక జ్ఞానం నేర్పిన భగవద్గీతను ఎవరో విదేశియులు గుర్తించాలా అని విమర్శించే వాళ్ళు ఉన్నా ..మరి మనం మన భగవద్గీతను మన పిల్లలకు ఎంతమందిమి నేర్పుతున్నాము ..అంటే సమాధానం దొరకదు . బహుశా ఇప్పుడు విదేశీ స్టాంపు పడింది కాబట్టి ఇప్పుడు నేర్పుతారేమో చూడాలి ?

# ఓ మహాత్మా ఓ మహర్షి

## శ్రీ శ్రీ మహా ప్రస్థానం నుండి



ఓ మహాత్మా ఓ మహర్షీ
ఓ క్షమా పీయూష వర్షీ
ఓ తపస్వీ ఓ యశస్వీ
ఓ అహింసాశయ మనస్వి

ఎక్కడయ్యా నీ అహింస
ఏడ నీ కరుణా రిరంస
చూడు దేశం ద్వేష భుగ్నం
క్షురత్ జిహ్వానల విభుగ్నం

ఔను నిజమే నువ్వు పాపం
అస్త్రతకు ఇచ్చావు శాపం
సాగుతాయా మంత్రమాయలు
రాలుతాయా చింతకాయలు

సర్వమానవ సమానత్వం
సరే అది నీ మూలతత్వం
అమానుష పైశాచికత్వం
అదే ఎదురౌతున్న సత్యం

తిండి దొంగను మనిషనాలా
లంచగొండిని క్షమించాలా
లోఫరబ్బీ నవాబనాలా
ఢాఫరయ్య షరీఫనాలా

మతం మీదా గతం మీదా
మక్కువకు చేశావు జాగా
ఎందుకయ్యా ఈ మతాలు
అందుతాయా గత దినాలు
దేవుడా మన ఈతి బాధలు
తీర్చిదిద్దగల నాథుడు

మంచి గతమున కొంచమేనోయ్
అని మహాకవి చెప్పలేదూ ?
ఆగతానికి స్వాగతంగా
పాడవలె ఈ ఇల సుఖంగా

కలదు మా ఓ కర్మచందా !
గతివితర్కం అనే పంథా
చర్యపై ప్రతిచర్య రాదా
హింసకొక ప్రతిహింస లేదా

నేను పూర్వం నిజం సుమ్మీ
నిన్ను పూజించాను నమ్మీ
పోయే నా విశ్వాసమంతా
మారే నా భావాల పంథా

యువతరం విసిగింది బాపూ
నవతరం విరిసింది బాబూ

వెతుకుతున్నది కొత్తరోజులు
దులుపుతున్నది పాత బూజులు

తెల్ల భీభత్సాని కెదురుగ
ఎర్రభీతి జనించే కుదురుగ
చెప్పు దెబ్బలు కుక్క కాటుకు
దయ్యమైనా వెరచు వ్రేటుకు

మత నినాదం మిత వివాదం
రెండు కూడా కడు ప్రమాదం
ముచ్చుకొచ్చిన సమయమందు
ఉగ్రవాదం ఒకటి మందు

సాటిమనిషిని దోచుకొనియెడి
కసాయి మానుజ బ్రవుడు మనడిక
నీటిలో పాల్చిలికి అమ్మే
నికృష్టుడిక చిటారుక్రోమ్మే

నీవు చూపిస్తున్న బాట
యతాస్థితికొక కంచుకోట
హింస తోనే సృష్టి పూస్తది
హింసతోనే మార్పు వస్తది.



# భారత్, పాకిస్తాన్: ఎవరి బలం ఎంత?

పహల్గాం దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి.సింధు జలాల ఒప్పందం నిలిపివేత, సరిహద్దు మూసివేత, పాకిస్తాన్ పౌరులకు వీసాల రద్దు వంటి అనేక నిర్ణయాలను భారత్ తీసుకుంది.
దానికి ప్రతిచర్యగా సిమ్లా ఒప్పందంనుంచి వైదొలుగుతున్నట్టు పాకిస్తాన్ ప్రకటించింది.

పహల్గాం దాడిపై గత గురువారం ఓ ర్యాలీలో మొదటిసారి స్పందించిన భారత ప్రధాని మోదీ ''దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను ఊహించని రీతిలో శిక్షిస్తాం'' అని హెచ్చరించారు.''ప్రతి ఉగ్రవాదిని, వారికి మద్దతుగా నిలిచిన వారిని కూడా భారత్ గుర్తించి శిక్షిస్తుంది' అని ఆయన చెప్పారు.'పాకిస్తాన్ ఒక చుక్క నీటిని కూడా పొందకుండా వ్యూహం రచిస్తున్నాం' అని జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చెప్పారు.

మరోవైపు'ఎలాంటి చర్యకైనా తీవ్రస్థాయిలో ప్రతిస్పందన ఉంటుందని పాకిస్తాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ అన్నారు. సింధు జలాల ఒప్పందానికి సంబంధించిన ఏ చర్యనయినా యుద్ధ ప్రకటనగా పరిగణిస్తామని పాకిస్తాన్ రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు.

భారత్ పరిమిత స్థాయిలో అయినా సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని దక్షిణాసియా రాజకీయ వ్యవహారాల నిపుణులు చెప్తున్నారు. ఇది పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసే అవకాశం ఉంది. అయితే సైనిక చర్యకు సంబంధించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌హెచ్ పనాగ్ హెచ్చరించారు. భారత ఆర్మీ పరిమిత సైనిక చర్యకు దిగితే స్పందించగల సామర్థ్యం పాకిస్తాన్‌కు ఉందని, అణ్వాయుధాలు పాకిస్తాన్ దగ్గర సమృద్ధిగా ఉన్నాయి .

'గ్లోబల్ ఫైర్ పవర్' వెబ్‌సైట్ ప్రకారం 2025 మిలటరీ ర్యాంకింగ్‌లలో భారత్.. పాకిస్తాన్ కంటే ముందుంది.

2025లో అంతర్జాతీయ సైనిక శక్తికి సంబంధించి 145 దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంటే పాకిస్తాన్ ర్యాంకు 12.

భారత్ దగ్గర దాదాపు 22 లక్షల సైన్యం ఉంది. 4,201 యుద్ధ ట్యాంకులు, దాదాపు లక్షా 50 వేల ఆర్మర్డ్ వెహికల్స్, 100 సెల్ఫ్ ప్రొపెల్లడ్ ఆర్టిలరీ, 3,975 టోవ్డ్ ఆర్టిలరీ ఉన్నాయి. దీంతో పాటు మల్టీ బారల్ రాకెట్ ఆర్టిలరీ 264 ఉన్నాయి.

భారత వాయుసేన దగ్గర 3 లక్షల10 వేల మంది బలగం ఉంది. 2,229 విమానాలున్నాయి. వాటిలో 513 ఫైటర్ విమానాలు కాగా, 270 రవాణా విమానాలు. 130 అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 351 శిక్షణ విమానాలు, ఆరు ట్యాంకర్ ఫ్లీట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లున్నాయి.

భారత సైన్యానికి చెందిన మూడు విభాగాల దగ్గర 899 హెలికాప్టర్లున్నాయి. వాటిలో 80 అటాక్ హెలికాప్టర్లు. భారత నావికాదళం దగ్గర లక్షా 42 వేలమంది సెయిలర్లు ఉన్నారు. రెండు విమాన వాహక నౌకలు సహా మొత్తం 293 నౌకలున్నాయి. వాటిలో 13 డిస్ట్రాయర్లు, 14 ఫ్రిగేట్లు, 18 సబ్‌మెరైన్లు, 18 కర్వెట్టీలు ఉన్నాయి.భారత ఆర్మీ పరిధిలో 311 ఎయిర్‌పోర్టులు, 56 పోర్టులు ఉన్నాయి.

భారతదేశపు అగ్ని-5 క్షిపణి ఉపరితలం మీద 5 నుంచి 8వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలపై దాడి చేయగలదు. పాకిస్తాన్ వద్ద ఉన్న షహీన్-3 క్షిపణి రేంజ్ 2,750 కిలోమీటర్లు.

ఆయుధాల కోసం భారతదేశం ఎక్కువగా రష్యా మీద, పాకిస్తాన్ చైనా మీద ఆధారపడుతున్నాయి.

పశ్చిమ దేశాలు చాలా కాలంగా



భారత్‌కు క్షిపణి సాంకేతిక పరిజ్ఞానం ఇవ్వడాన్ని ఆపేశాయి.

అయితే మిస్సైల్ టెక్నాలజీ విషయంలో భారత్, ఫ్రాన్స్ కలిసి పని చేస్తున్నాయి.

ఇందులో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. ప్రపంచంలో ఏడు దేశాల దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయి. ”యాంటీ బాలిస్టిక్ అడ్డుకుంటుంది.

భారత దేశపు యాంటీ బాలిస్టిక్ మిస్సైల్ సిస్టమ్‌కు 5వేల కిలోమీటర్ల దూరం నుంచి ప్రయోగించిన క్షిపణుల్ని కూడా అడ్డుకునే సామర్థ్యం ఉందని భావిస్తున్నారు” అని ‘ది నేషనల్ ఇంట్రెస్ట్‘కు రాసిన కథనంలో రక్షణ రంగ విశ్లేషకుడు హారిసన్ కాస్ తెలిపారు.

సిబ్బంది, 78వేల వైమానిక సిబ్బంది ఉన్నారు.

పాకిస్తాన్ దగ్గర మొత్తం 1,399 ఎయిర్ క్రాఫ్ట్‌లున్నాయి. వాటిలో 328 ఫైటర్ జెట్లు, 90 ఎటాక్ టైప్స్, 64 ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, 565 ట్రైనర్లు, నాలుగు ట్యాంకర్ ఫ్లీట్లు, 373 హెలికాప్టర్లు ఉన్నాయి. వాటిలో 57 ఎటాక్ హెలికాప్టర్లు.



మిస్సైల్ సిస్టమ్ ఉన్న కొన్ని దేశాల్లో భారత్ కూడా ఒకటి. భారతదేశపు క్షిపణి రక్షణ వ్యవస్థలో రెండు రకాల క్షిపణులు ఉన్నాయి. ఇందులో మొదటిది పృథ్వీ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్. ఇది చాలా ఎత్తులో కూడా క్షిపణి దాడుల్ని అడ్డుకోగలదు. రెండోది అడ్వాన్స్డ్ ఎయిర్ డిఫెన్స్. ఇది తక్కువ ఎత్తులో కూడా క్షిపణి దాడుల్ని

భారత్, రష్యాతో కలిసి బ్రహ్మోస్, బ్రహ్మోస్-2 అనే హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్స్‌ను అభివృద్ధి చేసింది. వీటిని నేల, నింగి, సముద్రంతో పాటు సముద్రపు లోతుల నుంచి కూడా ప్రయోగించవచ్చు

‘గ్లోబల్ ఫైర్ పవర్’ ప్రకారం పాకిస్తాన్ సైన్యంలో దాదాపు 13లక్షల11వేలమంది సైనికులు ఉన్నారు. లక్షా24వేలంది నావికాదళ

2,627 ట్యాంకులు, 662 సెల్ఫ్ ప్రొపెల్లడ్ ఆర్టిలరీ, 2,629 టోడ్ ఆర్టిలరీ, 600 మల్టీబ్యారల్ ఆర్టిలరీ ఉన్నాయి.

పాకిస్తాన్ నావికాదళం దగ్గర మొత్తం 121 యుద్ధనౌకలున్నాయి. వాటిలో 9 ఫ్రిగేట్లు, 9 కార్వెట్టులు, 8 సబ్‌మెరైన్లు, 69 పెట్రోల్ నౌకలున్నాయి.

పాకిస్తాన్ ఆర్మీ పరిధిలో మూడు పోర్టులు మాత్రమే ఉన్నాయి. దీంతో పాటు 116 ఎయిర్‌పోర్టులు, 60 మర్చంట్ మెరైన్ ఫ్లీట్లు ఉన్నాయి.

"ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి గాల్లోకి ఎగరడానికి 15 నుంచి 20 సెకన్లు మాత్రమే. ఇది వ్యూహాత్మక ఆయుధం. చైనాను దృష్టిలో పెట్టుకుని భారత్ దీన్ని అభివృద్ధి చేసింది. పాకిస్తాన్ దగ్గర ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి లేదు. పాకిస్తాన్‌కు దీనితో అవసరం కూడా లేదు. పాకిస్తాన్ ఆయుధాలన్నీ భారత్ లక్ష్యంగా ఉంటే, భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని చైనా లక్ష్యంగా పెంచుకుంటోంది. 1998లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించినప్పుడు ఇదే విషయాన్ని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు రాసిన లేఖలో వివరించారు" అని రాహుల్ బేదీ చెప్పారు.

చైనాతో కలిసి షహీన్ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసింది పాకిస్తాన్. షహీన్ క్షిపణులు స్వల్ప, మధ్యంతర, దీర్ఘశ్రేణి లక్ష్యాలపై దాడులు చేయగలవు.

భారత్ దాడులను ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ కూడా యాంటీ బాలిస్టిక్ మిసైల్ వ్యవస్థలను సమకూర్చుకునే పనిలో ఉంది.

పాకిస్తాన్ దగ్గర హెచ్‌క్యూ-9బీఈ ఉంది.

స్వీడిష్ థింక్ ట్యాంక్ స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) ప్రకారం భారత్ దగ్గర 172 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్తాన్ దగ్గర 170 ఉన్నాయి.

రెండు దేశాలు ఎన్ని అణువార్‌హెడ్‌లను మోహరించాయనేదానిపై స్పష్టత లేదు.

భారత్‌తో పోటీపడడానికి పాకిస్తాన్ అణ్వాయుధాలు తయారుచేసుకుంటోంటే, దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఛేధించగల ఆయుధాల మోహరింపుపై భారత్ దృష్టి పెట్టిందని సంస్థ తెలిపింది. ఈ ఆయుధాలు చైనాను కూడా టార్గెట్ చేయగలవు.

భారత్, పాకిస్తాన్‌లకు పొరుగు దేశమైన చైనా ప్రపంచంలో మూడో అతిపెద్ద అణ్వాయుధ సంపత్తి ఉన్న దేశం. అణ్వాయుధాలను 22శాతం పెంచుకుంది. చైనా దగ్గర అణు వార్‌హెడ్‌లు 410 నుంచి 500కు చేరాయి. వచ్చే రెండు నుంచి నాలుగేళ్లలో డ్రోన్ల సంఖ్యను భారత్ దాదాపు ఐదువేలకు పెంచుకుంటుందని రక్షణరంగ నిపుణులు రాహుల్ బేదీ చెప్పారు.

భారత్‌తో పోలిస్తే పాకిస్తాన్ దగ్గర తక్కువ డ్రోన్లు ఉన్నప్పటికీ, పాకిస్తాన్ దగ్గర అనేక రకాల సామర్థ్యమున్న 10 నుంచి 11 రకాల డ్రోన్లు ఉన్నాయి.

3.5 బిలియన్ డాలర్ల విలువైన ప్రిడేటర్ డ్రోన్లు కొనుగోలు చేయడానికి గత ఏడాది అక్టోబరులో భారత్ అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంది.


ప్రిడేటర్ డ్రోన్లను ప్రపంచంలో అత్యంత ప్రమాదకర డ్రోన్లుగా భావిస్తారు. వాటితో పాటు 500 మిలియన్ డాలర్ల విలువైన బాంబులు, లేజర్ గైడెడ్ మిస్సైల్స్ కూడా భారత్ కొనుగోలు చేయనుంది. ఆ డ్రోన్లతో నిర్దేశిత లక్ష్యాలను ఛేదించవచ్చు.

తుర్కియే, చైనా నుంచి పాకిస్తాన్ డ్రోన్లు దిగుమతి చేసుకుంటోందని రాహుల్ బేదీ తెలిపారు. జర్మనీ, ఇటలీ నుంచి కూడా పాకస్తాన్ డ్రోన్లు కొనుగోలు చేసింది.

బరాఖ్, శహపర్ వంటి డ్రోన్లను కూడా పాకిస్తాన్ తయారుచేస్తోంది.

తుర్కియేకు చెందిన అధునాతన బైరాక్తర్ డ్రోన్లు టీబీ2, ఎకెంజీ పాకిస్తాన్ దగ్గర ఉన్నాయి. 'వాంగ్ లాంగ్ 2' సీహెచ్ 4వంటి డ్రోన్లను కూడా చైనా నుంచి పాకిస్తాన్ కొనుగోలు చేసింది.

★★★



## అంతర్నేత్రం



# నీవే దేవుడివి!

"నా గురించి ఇతరులు ఏమనుకుంటున్నారు" అనుకోవడం–ఆలోచన. "నాగురించి నేను ఏమనుకుంటున్నాను" అనేది ఆత్మశోధన. ఆలోచన ఉన్నప్పుడు మనసు బహిర్ముఖాన్ని సంతరించుకుంటుంది. ఆత్మ శోధనలో ఉన్నప్పుడు అంతర్ముఖంగా ఉంటుంది. సముద్రంపై ఎల్లప్పుడు అలలు ఉంటూనే ఉంటాయి. వాటి ఆటలు సాగేవి బయట మాత్రమే. కాని వాటికి సముద్రం లోపల స్థానం లేదు. అలాగే ఆలోచనలు లేకుండా జీవితం లేదు. నదీ ప్రవాహం అలకు మరోరూపం. విరామం లేకుండా అల సాగించే ప్రయాణం ప్రవాహంగా మారుతుంది. అదే కెరటం ఉవ్వెత్తున లేచి విధ్వంసానికి కారణమౌతుంది. మనిషిలో ఆలోచనాశక్తి నదీ ప్రవాహంలా ఉండాలిగాని ఉవ్వెత్తున లేచే కెరటాల్లా చెలరేగి ఇతరుల మనుగడకు నష్టం చేకూర్చకూడదు. అలలు ఎక్కువగా ఉన్నప్పుడు సముద్రంలో ఎవ్వరూ ప్రయాణం చెయ్యరు. అదేవిధంగా ఉద్వేగభరితమైన పరిస్థితిలో అనేక రకాల ఆలోచనలుంటాయి. అటువంటప్పుడు మనసు కల్లోలంగా ఉండి దేనిమీద దృష్టి నిలుపనివ్వదు. అటువంటప్పుడు ఏటిగట్టున ఉండి అలలను చూస్తున్నట్లు, ఆలోచనల్ని గమనిస్తూ ఉండాలి. అలలు తగ్గినప్పుడు ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. అటువంటప్పుడు హృదయంలోని వెలుగు దేదీప్యమానంగా కనపడుతుంది. మానవ హృదయంలో దివ్యత్వం ఉందని శంకరాచార్యుడు, రామకృష్ణ పరమహంస, వివేకానందుడి లాంటివారు ఎందరో రుజువు చేశారు. మానవ శరీరం పూజలు చేసేదేకాదు, చేయించుకునేది కూడా అని నిరూపించారు. దీనితో గొప్ప పనులు

# పరిణితి

చేయగలిగారు. మరణించిన తరువాత కూడా జీవించారు. మేలిమి బంగారం ముద్దలో పైకి చూసినా, లోపల చూసినా కనిపించేది శుద్ధమైన బంగారమే. అలాగే పైన లోపల ఎక్కడ చూసినా అన్నిచోట్ల ఒకేరకంగా ఉండాలి.

వివేకానందుడు ఆకలి బాధతో అల్లాడేవారిలో, అనాథల్లో దైవాన్ని దర్శించి, వారిందరిని 'దరిద్ర నారాయణులు' అని సంబోధించేవారు. దానికి ప్రభావితమైన మహాత్మాగాంధీ పేదలను అలాగే చూసేవారు.

మన మనో కవాటాలు తెరిచి మనలోని దివ్యత్వాన్ని మనమే తెలుసుకోవాలి. దీనికి జ్ఞానం, విశ్వాసం అనే తాళాలు అవసరం. వాటితో మనమే తెరవాలి. సత్యం గురించి చెప్పాలి. మానవుడే మహనీయుడని వెల్లడించాలి. ఇది మనిషి ప్రాథమిక బాధ్యత. వివేకానందుడు ఆకలి బాధతో అల్లాడేవారిలో, అనాథల్లో దైవాన్ని దర్శించి, వారిందరిని 'దరిద్ర నారాయణులు' అని సంబోధించేవారు. దానికి ప్రభావితమైన మహాత్మాగాంధీ పేదలను అలాగే చూసేవారు.

మానవులందరిలోనూ వున్న అంతరాత్మ ఒక్కటే అని చాటి చెప్పారు కాబట్టే వీరంతా నేటి తరానికి ఆరాధ్యులయ్యారు. సమస్త జీవరాశుల్ని సమదృష్టితో చూస్తారు వీరంతా. నిష్కల్మషమైన జీవితం గడపటం వల్ల వీరు లోకంలో ఎందరికో ఆదర్శప్రాయులయ్యారు. మనిషి మాధవుడిగా మారడమంటే ఇదే. మానవత్వం నుండి దివ్యత్వానికి చేరుకున్ననాడు మనిషే దేవుడౌతాడు.

సాయం పొందిన వాడి కళ్ళల్లో మెరిసే మెరుపే దేవుడు. ఒక్కసారి సాయం చేసి చూడు. దర్శనమిస్తాడు ఆ దేవుడు. తోటి మనిషి ఆకలి తీర్చే ప్రతి ఒక్కడు దేవుడే .తోటి మనిషిని దోచుకోవాలి అనుకోవటం రాక్షసత్వం . ఇవాల్టి రోజున మనషుల్లో స్వార్ధం పెరిగి ఎదుటివాడిని దోచుకోవటానికి ఏమాత్రం సంకోచించటం లేదు . రాక్షసులుగా మిగలాలో , లేక మీరే దేవుడిగా మారాలలో నిర్ణయించుకోవాల్సింది మీరే .

★★★

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

'ఓరేయ్ తాతారావ్ మనకు ఈ గెటప్పులు సరిగ్గా సరిపోయాయిరా. నిజంగా మనల్ని కూడా సన్యాసులు అనుకుంటారు" వర్లు గారుతన ఆహార్యంచూసుకుంటూ అన్నారు

" ఈ వయసులో మనం సన్యాసులం కాక సంసారులమా? "నిజం మాట్లాడాడు తాతారావు

"నిజమే అనుకో, కాని సరసానికి వయసుతో సంబంధం ఏముంది, అది మనసుకు సంబంధించింది"అంటూ తాతారావు మాటలను సరిచేసారు వర్లు గారు.

"మనసు, మట్టిగడ్డ, పెళ్లైన దగ్గరనుంచి ఆ మనసును బయటకు రానివ్వకుండా మీ చెల్లాయి తన నోటితో దానికి పెద్ద తాళం వేసింది" నిట్టూరుస్తూ అన్నాడు తాతరావు

వర్లు గారు నువ్వుతూ "నువ్వు మరీ చెపుతావు, ఏభార్యకు భర్త మీద ప్రేమ వుండదు

# కామెడి సీరియల్

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగొడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .
**ఇక చదవండి**

చెప్పు "

"ప్రేమలేదని నేనెప్పుడు అన్నాను. , ప్రేమ లేకే టన్నులు టన్నులు వుంది. అది ఎక్కువయ్యే నేను చస్తున్నా.. అసలు మా పెళ్లైన కొత్తల్లో జరిగిన విషయం వింటే.. మా ఆవిడకు నా మీద ఎంత ప్రేమ వుందో నీకు తెలుస్తుంది'

"నువ్వు చెప్పందే ఎలా తెలుస్తుందిరా..! "నేను ఉద్యోగం లో చేరిన కొత్తల్లో ఓ పదిహేను రోజులు సిక్ అయాను నీకు గుర్తుందా.. "

'ఆ అవును గుర్తుంది.. టైఫాయడో ఏదో వచ్చిందని చెప్పినట్టున్నావు.."

"టైఫాయిడా ..నా బొందా ..ఏ మాయ రోగం లేదు .."

" మరి ఎందుకు రాలేదు ?"

" కొత్త కాపురం అని చెప్పి మా మావగారు ఓ పది రకాల స్వీట్లు ,హాట్లు పట్టుకొచ్చాడు .."

" మంచిదే కదరా ..ఇంటిల్లిపాది ఓ నాలుగు రోజులు పండగ చేసుకునే పని "
"అందరికి పెడితే అలాగే జరిగేది ..కాని మా ఆవిడ మా నాన్న మీకోసమే తెచ్చాడు మీరే తినాలి అని పట్టుబట్టింది .కొత్త పెళ్లి కూతురు కదాఅని ..ఆవిడా మాట తీసేయ్యలేక,అన్ని నేనే తిన్నా ..అంతే ఓ నాలుగు రోజులు వదిలిపెట్టకుండా జడిచ్చి కొట్టాయి .."

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే కామెడి సీరియల్

" ఏమిటవి .."
" 3మితవి అని చిన్నగా అంటావు ఏమిట్రా ,విరోచనాలు ఆ దెబ్బకి ఓ నాలుగు రోజులు మంచం మీద నుండి లేగిస్తే ఒట్టు "

ఆ మాటలకు వర్లు గారు పది పది నవ్వటం మొదలు పెట్టారు

" ఏమిటో అంతగా నవ్వుతున్నారు మాకు కూడా చెపితే నవ్వుతాము కదా .." అప్పుడే వచ్చిన శంకరం మాట కలిపాడు

" ఏముంది అబ్బాయి మినన్నకు ఎప్పుడు నేను లోకువె కదా ...."

" అవును నాన్నా ..ఎందుకు అంకుల్ని ఎప్పుడు అలా ఏడిపిస్తుంటారు ..."

" ఎడిపిస్తున్నానా ..ఎరా నిన్ను ఏడిపిస్తున్నానా ...."వర్లు గారు గట్టిగా అడిగారు

" అంత గట్టిగ అడిగితే పాపం అంకల్ ఏమి చెపుతారు ....అసలే భయస్తులు .."

"భయస్తుడా ...ఎవరు ...వీడా ....ఎరా నీకు భయమేస్తుండా...అసలు వీడు కాలేజిలో ఏమి చేసేవాడో చెపితే .."

"ఒరేయ్ ఇప్పుడవన్నీ ఎందుకు ...ఇంతకి మా డ్రస్సులు ఎలా ఉన్నాయ్ అబ్బాయి "

" ఎందుకురా మాట మారుస్తావ్ ..నన్ను చెప్పని .." వర్లుగారు ఎదో చెప్ప బోయారు

"ఏమిటి అంతా కబుర్లు చెప్పుకుంటున్నారు అవతల టైం అవుతోంది .." ఈలోపు ఉమా కుడా అక్కడికి వచ్చింది "

" మేము రెడీ అమ్మా .."

"అచ్చం స్వామిజిల్లానే ఉన్నారు మామయ్యా .."

" వీడు వేషం వేస్తే ఎవ్వడు గుర్తుపట్టాడు తల్లి ..." ఉడికిస్తూ అన్నాడు తాతారావు

" సరే సరే ..బయలుదేరండి .." అంటూ అందరు పోలీస్ జీపు ఎక్కారు

" ఇప్పుడు మనం ఎక్కడికి వెళుతున్నాం ..."అనుమానంగా అడిగాడు శంకరం

" గచ్చి బౌలి స్టేడియం దగ్గరకు .."

ఆకదికేందుకు .."

" అక్కదేనండి యాగాలు జరిగేది .."

"ఒకే..."అంటూ తల ఆడించాడు శంకరం

★★★★

ఉమా ఎక్కినా జీపు నేరుగా వచ్చి యాగాలు జరుగుతున్న గచ్చి బౌలి స్టేడియం ముందు ఆగింది

అందరు కిందగి దిగారు .శంకరం అక్కడే ఆగిపోతు వాళ్ళను వెళ్ళమన్నట్టు సైగ చేసాడు .

ఉమ వర్లు గారిని , తాతారావుని వెంట బెట్టుకుని స్టేడియం లోపలి వెళ్ళబోయింది .
అక్కడ ఉన్న ఎస్ ఐ " మేడం మీరు లోపలి వెళ్ళకూడదు .అంటూ వాళ్ళ వంక ఎగ దిగా చూడ సాగాడు

" నాకు తెలుసు ..కాకపోతే ఈ స్వామీజీ లు దారి తప్పి పోతే ..ఇక్కడ దిగబెట్టమని ఎస్ పి గారే పురమాయించారు .."

ఎస్ పి మాట వినగానే ,ఎస్ ఐ కొద్దిగా వెనుకంజ వేసాడు " ఒకే మాదం వాళ్ళను మాత్రం లోపలకు పంపుతాను అన్నాడు ..ఎవరి ఏమిటి అని అడగకుండానే

" థాంక్ యు బిడ్డా .."అంటూ వర్లు గారు ఏమి తెలియనట్టు ఎస్ ఐ ణి దీవించి ..లోపలి అడుగు పెట్టారు ..వర్లు గారిని అనుసరించాడు తాతారావు

★★★

# కామెడి సీరియల్

" అంతా సక్రమంగా సాగుతుందా .."
స్వామిజి తన అంతరంగిక శిష్యుడు శరత్ వంక చూస్తూ అడుగాడు

" అంతా ఒకే స్వామీ ..యాగాలు మొదలయ్యాయి ..."

" యాగాలు పూర్తయ్యాక స్వామిజి ప్రసాదాలిస్తారు అని నా దగ్గరకు తీసుకురండి ..మిగతాది నేను చూసుకుంటా .అన్నట్టు హోమం లో నేను వెయ్యమన్న పౌడర్ నెయ్యి లో కలిపారా ."

" ఎవ్వరికి తెలియకుండా కలిపాం స్వామీ ...ఇంతకి ఏమి పౌడర్ స్వామీ ...అది "

' అది ఒక కెమికల్ ...దాన్ని నేతితో కాని నూనె తో కలిపి మంటల్లో వేస్తే ..సువాసన భరితమైన పొగ వేస్తుంది .."

" ఓహ్ సుగంధ భరితమా..."

" నీ మొఖం ...నీకు తెలిసింది అంతే ..బయటవాల్లకు సుగంధ భరితం ...లోపల వాళ్లకు సమ్మోహన వాయువు .."

" అంటే ..అర్ధం కానట్టు ..మొఖం పెట్టాడు .. శరత్

ఆ పొగ పీల్చిన వాళ్ళు మనం చెప్పినట్టు వింటారు ..ఒక రకంగా వాళ్ళు మనకు బానిసలుగా మారతారు

"అంటే డ్రగ్స్ లా నా స్వామి..'

అవును డ్రగ్స్ తీసుకుంటే మనకు లోబడతారు , కాని ఈ గాలి పిలిస్తే చాలు వాళ్ళ మెదళ్ళు మొద్దుబారి మనకు లోబడతారు

"మరి యాగం చేయించే మన శిష్యులు ..."

" వాళ్ళు ఎప్పుడో మన వశం అయ్యారుగా ..ఇంకా కొత్తగా అయ్యేది ఏముంది ..అందుకే మనం ఏమి చెపితే అది చేస్తున్నారు వాళ్ళు .

" ఒకే స్వామీ ..."

" వాళ్ళు మత్తులో ఉన్నప్పుడే నువ్వు నా దగ్గరకు తీసుకురా ..."

" తప్పకుండా ..ప్రసాదం ఇవ్వటానికేగా ..'

" అవును ...."

" ఆ ప్రసాదం ఎదో నాకు ఇవ్వవచ్చు కదా ...."

" ఏమి శరత్ నీకు ఎక్కువ రోజులు బతకాలని లేదా .." కాస్త కోపం తో అన్నారు స్వామిజి

" వద్దులే స్వామీ .." అంటూ అక్కడ నుంచి కదిలాడు శరత్

★★★

స్టేడియం లోపల చాలా హోమ గుండాలు ఉన్నాయి .దాదాపు ఓ వెయ్యి దాక ఉంటాయి .ప్రతి హోమ గుండం దగ్గార ఇద్దరు స్వామిజి ఇష్యాలు ఉన్నారు .ఎదురుగా సిటీ లోని కోటీశ్వరులు అనబడే వాళ్ళు భార్యలతో సహా వచ్చి అక్కడ ఇద్దరిద్దరు ఎదురుగా కూర్చున్నారు

స్వామిజి శిష్యులు మంత్రాలు చదువుతుంటే , హోమం లో నెయ్యి వేస్తున్నారు దమపతులు .హోమం లోనుంచి చిన్నగా పొగలు రావటం మొదలు పెట్టాయి .

(ఇంకా ఉంది )

# చీకటి వారసులు



ఈ శ్రీనివాస రెడ్డి

మనుషులిప్పుడు గుడ్డి వాళ్ళలా
చీకట్లో నడవటం నేర్చుకుంటున్నారు
వెలుతురు ఎరగని గబ్బిలాల్లా
నేర్పుగా నిశీధిలో తచ్చాడుతున్నారు

నిన్నటి మహాత్ములు వెలిగించిన దీపాలే
ఇప్పటికీ కొందరికి దారి చూపుతున్నాయి
కొన్ని ప్రమిదలు పగిలిపోయాయి మరికొన్ని
చమురు ఇంకిపోయి కొడిగడుతున్నాయి

అక్కడక్కడా కొన్ని మిణుకు మిణుకు మంటూ
ఓపిక లేనట్టు వెలుగుతున్నా ,చీకటి కమ్మిన
లోకానికి అ వెలుతురు చాలటం లేదు
అందుకే అర్ధ సత్యాలతో సరిపెట్టుకుంటోంది

అవాస్తవాల చీకటి అడవుల్లో గుడ్లగూబల్లా
తిరుగాడుతున్నారు తప్ప ఇంకిపోయిన దీపాలలో
నరాల వత్తుల మధ్య నెత్తుటి చమురు పోసి
మళ్ళి వెలిగిద్దామనే ఆలోచనే లేదు

ఆరిపోయిన దివిటీలను చేత పట్టుకుని కొందరు
చీకటి బజార్లలో అడుగులుముందుకు వేస్తూ
మహాత్ములకు వారసులం మేమే మా మూతులు
వాసన చుడండి అంటూ నమ్మబలుకుతున్నారు

రేపటి తరానికి వెలుతురు విలువ తెలియనివ్వకుండా
జాగ్రత్తపడుతున్నారు చీకటినే వెలుతురని పరిచయం చేస్తూ
అబద్దాల ముసుగులను నిజాలకు తొడుగుతున్నారు
వాస్తవాలను సమూలంగా సమాధి చేస్తున్నారు

చీకట్లో నడిచినోళ్ళందరూ చరిత్రకు వారసులంటారు
వెలుగు కోసం వెతికితే తీవ్రవాదమంటారు
ఇంటిముందు గుడ్డి దీపం వెలిగిస్తే రాజద్రోహం
అంటూ ఉరి కొయ్యలకు వేళాడ దీస్తున్నారు

చీకటి రాజ్యంలో వెలుతురు అంటే తెలియని
చదువుకున్న గొర్రెలన్నీ కూడబలుక్కుని
తోడేళ్ళకు అధికారం అప్పగించి చీకటికి
వారసులం మేమే నంటూ ఆనందపడుతున్నారు



కథ

# ఆకాశం గగనం శూన్యం

పి .నాగేశ్వరరావు

పేరు?
''సీత''
''వయసు?''
''నలభై''
''తండ్రి పేరు ?''
చెప్పింది. తల్లి పేరు కూడా చెప్పింది ఆయన అడక్కుండానే
''ఏ వూరు?''
చెప్పింది
''భర్త పేరు?''
''బాలరాజు''
''ఏం చేస్తుంటాడు?''
''పేకాడుతుంటాడు''
''ఈ విషయం మీకు పెళ్ళికి ముందే తెలుసా''
''తెలియదు''
''మీ తల్లితండ్రులకు తెలుసా?''
''ఆ విషయం నాకు తెలియదు''
''మీ పెళ్లి అయ్యి ఎన్నేళ్లయ్యింది''
ఇరవై ఏళ్ళు''

''పిల్లలెంతమంది?''
''లేరు''
''మీ ఇల్లు ఎలా గడుస్తుంది''''
''అర్థం కాలేదు''
''మీకు ఆదాయం ఎలా వస్తుంది అని అడుగుతున్నాను ''
''పొలం వుంది. ఇంటి అద్దె వస్తుంది''
''అత్తా మామలు వున్నారా''
''పోయారు''
''ఎంత కాలం అయింది''
''ఏడెనిమిదేళ్ళయ్యింది''
''ఏడా,ఎనిమిదా?''
''ఏడున్నర ''
''బాలరాజు ఎంత కాలం నుంచి పేకాట ఆడుతున్నాడు''
''నా పెళ్లయినప్పటి నుంచి నాకు తెలుసు''
''అతన్ని పేకాట మాన్పించేందుకు మీరు ప్రయత్నించారా?''
''భార్యని కదా.చాలా ప్రయత్నాలే చేశాను''
''ఎలాంటివి''
''అన్నీ చెప్పుకోలేను''
''ఎందుకని!''
''వ్యక్తిగతం కాబట్టి''''
'మీ సమస్యే వ్యక్తిగతం కదా''
''అవును. అయినా............''
''పోనీ కొన్ని చెప్పండి''
''ఓ భార్య,తన భర్తని ఇలాంటి వాటి మీదినుంచి మనసు మళ్ళటానికి చేసే ప్రయత్నాలే నేనూ చేశాను''
''ఏం జరిగింది''
''ఏం ఒరగలేదు''
''''అలా చెప్పినప్పుడు మీ మీద తిరగబడేవాడా''
''లేదు''
''దుర్భాషలాడే వాడా ''
''లేదు''
''మవునంగా వుండేవాడా?''
''అవును''
కాని తన ప్రవర్తన మార్చుకో లేదు అవునా ''
''అవును''
''మీరు ఆ కారణంగా అతని పైన అలిగి పుట్టింటికి వెళ్ళారా ఎప్పుడైనా''
''లేదు''
''ఏంచేత''
''ఆ ఆలోచన రాలేదు''
''మీ పుట్టింటినుంచి సరైన ఆదరణ రాదనా''
''కాదు''
''మరి''
''నా సమస్యకు అది సరైన పరిష్కారం కాదనిపించింది''
''అయితే సరైన పరిష్కారం ఏదనిపించింది?''
''''మీరు చూపుతారనిపించింది''
''ఏం చదువుకున్నారు''
''పదవతరగతి''
''ఆపైన ఎందుకు చదవలేదు''
''''నాకు చదువుపట్ల ఆసక్తి కలుగలేదు''
''కారణం''
''తెలీదు''
మీకు ఇప్పుడు ఏం కావాలి?''
''న్యాయం''
మీకు జరిగిన అన్యాయం ఏమిటో చెప్పకుండానే న్యాయం కావాలంటే ఎట్లా?''
''మీరు అడగందే !''
''ఓ.కే .ఇప్పుడు అడుగుతున్నా. చెప్పండి''
''ఏం అడుగుతున్నారు''
''మీకు జరిగిన అన్యాయం ఏమిటో చెప్పండి''

''ఏం జరిగిందో చెప్పకుండానే మీరు కూడా అన్యాయం అనటం...........''
''పోనీ మీరు అంటున్న అన్యాయం ఏమిటో చెప్పండి''
''ఇలా అడిగారు బాగుంది........ చెబుతా వినండి''
''యస్.........''
''నా భర్త బాలరాజు పేకాట ఆడుకోవటానికి కావలసిన డబ్బులు చేతిలో లేని కారణంగా తనతో ఆట ఆడే రంగబాబు దగ్గర అయిదు లక్షలు రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అయిదు సంవత్సరాలు గడువు పెట్టుకున్నారట. గడువు లోగా వడ్డీతో సహా తీర్చేవిధంగా ఒప్పందంచేసుకున్నారట. రంగబాబు అంత మొత్తం అప్పుగా ఇచ్చేందుకు ఏదైనా హామీగా ఇవ్వాలని అడిగాడట. అందుకు అంగీకరించిన బాలరాజు నన్ను హామీగా రాసి ఇచ్చారట.''
''అంటే!''
''గడువు లోగా అప్పు తీర్చలేకపోతే నన్ను ఆయనకు స్వాధీన పరుస్తానని వ్రాసి ఇచ్చారట. ''
''గడువు తీరిందా''
''లేదు''
''బాలరాజు మీకు ముందే చెప్పి ఈ పని చేశారా''
''లేదు''
''ఇప్పుడు ఏం చేద్దామనుకుంటున్నారు''
''మీరు చెప్పే తీర్పు వినాలనుకుంటున్నాను''
''తదుపరి విచారణ నలభై రోజుల తర్వాత కొనసాగుతుంది''
''ధన్యవాదములు''
★★★
మీ పేరు''
బాలరాజు''

''తండ్రి పేరు''

చెప్పాడు. తల్లిపేరు భార్య పేరు,వూరి పేరు కూడా చెప్పాడు

''ఏం చేస్తుంటారు''

''కొంత కాలం వ్యవసాయం చేశాను. గిట్టుబాటు కాకపోవటంతో పొలం కౌలుకు ఇచ్చాను''

''ఇచ్చి..?''

''ఖాళీగా వుంటున్నాను

చాలా మంది వ్యవసాయం చేస్తూనే వున్నారుగా. వాళ్ళందరికీ గిట్టుబాటు అవుతున్నప్పుడు మీకే ఎందుకు కాదు?''

''ఎవ్వరికీ కావటంలేదు. నకిలీ విత్తనాలు,నాణ్యత లేని ఎరువులు కల్తీ పురుగుమందులు అవసరానికి పడని వర్షాలు,లేదా అకాల వర్షాలు, పండిన పంటకి గిట్టుబాటు ధరలు లేకపోవటం.......ఇవన్నీ పేపర్లలో అందరూ చదువుతున్న విషయాలే. ఆత్మహత్యలుచేసుకుంటున్న రైతులు, అప్పుల వూబిలో కూరుకుపోతున్న రైతులు,కోలుకోలేకపోతున్న రైతులు''

'' దగా పడటం,దిగాలు పడటం దిగులు పడటం తప్ప రైతులకి ఒరుగుతున్నది ఏమీ లేదు. పేరుకు రైతే రాజు అంటూ ప్రచారాలు చేస్తారు. రైతులే దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు చెబుతారు. తాము రైతు పక్షపాతులమంటూ తమకు తామే కితాబులు ఇచ్చుకుంటారు.''

ఆవేశంగా చెప్పుకు పోతున్నాడు బాలరాజు

''మీకు ఇంకేమీ వ్యాపకాలు లేవా మరి''

''అందుకేగా పేకాటని ఆశ్రయించింది''

''వ్యాపకం లేకనా!''

''అవును.......అందుకే''

''సుమారుగా ఎంత కాలం నుంచి ఆడుతున్నారు''

''కొన్నేళ్లుగా''

''పెళ్ళికి ముందు నుంచీనా''

''అవును''

''మీ అమ్మానాన్నలకు ఈ విషయం తెలుసా''

''మా నాన్నే నాకు ప్రేరణ''

''అలాగా......ఎలాగో కాస్త వివరంగా చెప్పగలరా''

''తప్పకుండా. నాకు వూహ తెలిసేసరికే మా నాన్న మా ఇంట్లోనే స్నేహితులతో కలసి పేకాట ఆడుతుండేవాడు. నేను ఆయన దగ్గరే కూర్చునేవాడిని. వాళ్ళంతా మా నాన్నని పొగుడుతుంటే నాకు భలే సంతోషంగా వుండేది. కొంత కాలానికి నాకూ పేకాట ఆడాలని పించేది. వయసు చాలక భయం గా వుండేది. కానీ అప్పటికే నాకు కొంచం కొంచం ఆ ఆటలో మెళుకువలు తెలిసినై. ఆసక్తికలిగింది,పెరిగింది.''

''చదువు వెనకబడి,పేకాటపైన మోజు పెరిగింది.అంతలోనే మా నాన్న కాలం చేశాడు.నేను మేజర్నయ్యాను. మా ఇంటికి నేనేపెద్దనయ్యాను. మా అమ్మ మాటను లెక్కచేయలేదు.కొద్ది కాలానికే పేకాట లో ఆరితేరాను.ఆ డబ్బుతోనే ఓ ఎకరం పొలం కూడా కొన్నాను. దాంతో నా మీద నాకు నమ్మకం ఎక్కువైపోయింది. పగలూ,రాత్రి తేడా లేకుండా పేకాటలోనే మునిగితేలటం నా దిన చర్యగామారింది.''

''అప్పుడే సీత తో నా పెళ్లి జరిగిపోయింది''

''పెళ్ళయిన కొత్తల్లో కాస్త తగ్గించానేమో.మళ్ళీ కథ మామూలయిపోయింది''

''డబ్బులు ఇంకా సంపాదించారా''

''లేదు. పెళ్లయ్యాక డబ్బు చాలా పోగొట్టుకున్నాను. పేకాటతో కొన్న ఎక రంతో పాటు మానాన్న ఇచ్చిన ఇంకో ఎకరా కూడా అమ్మేశాను. పెళ్లయ్యాక ఓడిపోవటమే ఎక్కువై పోయింది . అందుకే సీత మీద నాకు కోపం కూడా ఎక్కువైపోయింది. ఆమెను పూర్తిగా నిర్లక్ష్యం చేయటం మొదలుపెట్టాను. మా అమ్మ కూడా చనిపోవటం , పిలలు కలుగకపోవాటం నా దారిని మరింత సుగమం చేసినై. అయినా ఆమెకుతిండికి బట్టకు ఎప్పుడూ లోటు రానీయలేదు. ''

''మీకు ఇంకా పొలం,ఇల్లూ వుండగా ఆమెను హామీగా పెట్టి అప్పుచేయటం తప్పుగా అనిపించలేదా మీకు'''

''ఇందులో నాకయితే తప్పేమీ కనిపించలేదు''

''ఎలా''

''అంటే''

''తప్పెలా కాదు అని అడుగుతున్నాను''

''తప్పెలా అవుతుందో తమరు చెప్పండి''

''ఆమెని నేనేం అమ్ముకోలేదే! అక్కరలేదని చెప్పలేదే. హామీగా చూపానంతే''

ఆమె మీద మీకేం హక్కు వుంది. ఆమె మీలా మనిషే కదా''

''కాదన్నానా! ఒక్క మాట. మా వూళ్లోనే మార్కండేయులని పురోహితులున్నారు. దానాలు ధర్మాలూ స్వీకరిస్తూ కూడా వుంటారు. వస్త్రదానం,అన్నదానం,సువర్ణ దానం , గోదానం భూదానం వగైరాలన్నీ అంగీకరిస్తారు, స్వీకరిస్తారు.. బంగారంబదులు ,భూమి బదులు,గోవులకు బదులు ఎక్కువ

మంది నగదే ఇస్తారు.''
'' కొంతమంది గోదానం గా సాక్షాత్తూ ఆవునే దానం ఇస్తారు. అలాంటి సందర్భాలలోగోదానం స్వీకరించిన సదరు మార్కండేయులు గారు ఆ గోవును పరులకు అమ్మేస్తుంటారు''అలాగే మా మామగారు, అనగా సీత వాళ్ళ నాయన గారు ఆమెను నాకు కన్యాదానంచేశారు.''
అలా నా స్వంతమైన ఆమెను నేనలా అమ్మలేదే హామీగా మాత్రమే వాడుకోవటం, అదీ పరిమిత కాలానికి మాత్రమేసుమా! ఇది తప్పెలా అవుతుందో సెలవీయవలసినదిగా కోర్టు వారిని కోరుచున్నాను''
''తమరు అనుమతి ఇస్తే మరొక్కమాట మనవి చేసుకుంటాను''
''చెప్పండి''
''ధన్యవాదములు. నేను సీతాని హామీగా ఇవ్వటంలో మరో ఆంతరంగికమైన విషయం కూడా వుంది. ఉదాహరణకు నేను నా పొలాన్నో,ఇంటినో హామీగా ఇచ్చి అప్పు చేసానే అనుకోండి. ఒకవేళ నా గ్రహచారం బాగాలేక ఆ అప్పు తీర్చలేకపోతే నా భార్యను అమ్మి ఆ అప్పు తీర్చి నా ఇంటినో,పొలాన్నో స్వంతం చేసుకోవాలి. మరిప్పుడో ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే నిర్భయంగా నా ఆస్తిని తెగనమ్మి నా సీతను నేను స్వంతం చేసుకోగలను. ఇక్కడ నా ఆలోచనను తమరు గ్రహించి, నా మంచి మనసును అర్థం చేసుకోగలర ని ఆశిస్తున్నాను''
''అంతే కాకుండా నాకూ నా భార్య పట్ల వున్న అమితమైన్ ప్రేమకు,అభిమానానికి ఇదే ఉదాహరణగా భావించవలసినదిగా మనవి.ఆమె,మీరుకూడా నన్ను సరిగా అర్థం చేసుకోగలరని నమ్ముతూ సెలవు కోరుకుంటున్నాను''
''మీ వినతులను,విజ్ఞప్తులను సావధానంగా విన్నాం. సందర్భోచితంగా నిర్ణయాలను తీసుకుని తెలియచేస్తాం. అన్నీ కోణాలలోనూపరిశీలించి ,న్యాయాన్యాయాలను నిర్ధారిస్తాం. ఎవ్వరికీ ఏ విధమైన అన్యాయం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం అందాకాఅందరూ సంయమనంపాటించవలసిం దిగా కోరుచున్నాం ఈ విచారణ మరో రెండునెలల అనంతరం కొనసాగుతుందని తెలియచేస్తున్నాం''
''ధన్యవాదములు''

★★★

''పేరు''
''రంగబాబు''
''ఏం చేస్తుంటారు''
''వడ్డీ వ్యాపారం''
''ఎంతకాలంగా చేస్తున్నారు ఈ వ్యాపారాన్ని''
''తరతరాలుగా మాది ఇదే వ్యాపారం సార్''
వడ్డీ ఏ మాత్రం తీసుకుంటుంటారు''
''ధర్మ వడ్డీనే''
''అంటే...ఎంత?''
''ఫిక్సెడ్ రేటేమీ వుండదు సార్'''
''మరి''
''అవతలి వారి అవసరాన్నిబట్టి ,అవకాశాన్ని బట్టి''
''హామీగా ఏం తీసుకుంటారు సామాన్యంగా''
''అవతలివారు ఏమివ్వగలిగితే అవి. కాకపోతే వాటికి నేను విలువ కట్టాక..''
''బాలరాజుకు మీరు అప్పు ఇచ్చారా''
''అవునండి''
''ఎంత ఇచ్చారు''
''అయిదు లక్షలండి.అక్షరాలా అయిదు లక్షలు''
''ఎందుకోసం''
''కుటుంబ అవసరాలకోసం అని నోటు రాశాడండి''
''అందుకే తీసుకున్నాడా''
''అవన్నీ నాకెందుకండి''
''మాకు కావాలి''
''అయితే ఆ విషయం ఆయన్ని కదండీ అడగాలి
''ఆ విషయం మాకు తెలుసు''
''అయ్యా''
''మీకు తెలిస్తే చెప్పండి''
''తెలీదండి''
ఆమె భార్యను హామీగా రాయించుకున్నారట....నిజమేనా''
''అక్షరాలా నిజమే''
''అలా వ్రాయించుకోవడం తప్పు గా అనిపించలేదా?''
''ఆయనకే తప్పుగా అనిపించనప్పుడు నా కెందుకు అనిపించాలి''
''ఆయన విషయం వద్దు. మీ విషయం చెప్పండి. మీకు తప్పుగా అనిపించలేదా?''
''లేదు. అందుక్కారణం లేకపోలేదు . బాలరాజు తన భార్యను హామీగా పెట్టి పేకాటకోసం అప్పుచేసినప్పుడే అతని వ్యక్తిత్వంకోల్పోయాడు. మనిషికి గొప్ప ఆభరణం వ్యక్తిత్వం. దాని విలువ మన జీవన విధానాన్నే మార్చేస్తుంది. దానిని కోల్పోతే సర్వస్వాన్నికోల్పోయినట్లే అని నా అభిప్రాయం. అలాంటి వ్యక్తి

దగ్గర ఆమె మన జాలదని, ఆమెకు ఓ సోదరుడిగా ఆదుకోవాలని, ఓ రక్షణ ఇవ్వాలనినాకు అర్థం అయింది. అందుకే అతను అడిగిన మొత్తం అప్పుగా ఇచ్చాను''

''మీకు ఆమె పట్ల ప్రత్యేకమైన అభిమానం వుండటానికి కారణం ఏమైనా వుందా''

''సాటి మనిషిగా సాయం చేయాలనిపించింది. ఏనాటికైనా బాలరాజు తాను చేసింది తప్పు అని తెలుసుకుంటాడని నమ్మకం నాకుంది. అయినా ఆమె అతనితో కలసి జీవిస్తుందనే నమ్మకం కలుగలేదు. ఓ ఆడకూతురికి నే చేయగల సాయం చేద్దామన్న ఉద్దేశ్యంతో చేశాను అదీ కాక ఆ ఆలుమగలిద్దరూ మా కుటుంబానికి చాలా కాలంగా తెలుసు.

''ఈవిషయంలో మీరు ఇంకేమైనా చెప్పాలనుకుంటున్నారా''

''నేనుగా ప్రత్యేకంగా ఏమీ అనుకోవడంలేదండి. మీరు అడిగితే దేనికైనా సమాధానం చెబుతానండి ''

అందరూ ఘొల్లున నవ్వారు. ''ఆర్డర్ ఆర్డర్ అంటూ న్యాయమూర్తి అరిచారు.సుత్తితో బల్లపై చరిచారు.

''ఈ విచారణను వచ్చే నెల ......... తారీకుకు వాయిదా వేయదమైనది''

అని లేచారు

★★★

''మీ పేరు''

''సుభాషిణి''

మీ వారు బాలరాజు అనే అతనికి అప్పు ఇవ్వటం గురించి మీకు తెలుసా''

''తెలుసు ''

''వివరాలన్నీ మీకు చెప్పాడా మీ భర్త''

''చెప్పారు''

''ఆ వివరాలేమిటో చెప్పండి''

బాలరాజు మా ఆయన్ని అయిదు లక్షలు అప్పు అడిగాడు. అందుకు హామీగా బాలరాజు,తన భార్య సీతని హామీగా పెట్టటానికి అంగీకరిస్తూ నోటు వ్రాస్తున్నట్లు చెప్పాడు''

''మీరు అందుకు ఒప్పుకున్నారా''

''ఒప్పుకున్నాను. బాలరాజు, సీత ఇద్దరూ మా కుటుంబానికి చిన్నప్పటినుంచి తెలుసు. సీతంటే నాకు ఇష్టం. బాలరాజు పేకాటకి బానిసగా మారినట్లు మేం గ్రహించాం. అందుకే సీత భవిష్యత్తు బాగుండాలని మా ఆయన నేనూ అయిదులక్షలూ ఇచ్చి సీతను కాపాడాలని నిర్ణయించుకున్నాం. సీతని ఆడబిడ్డగా ఆదుకోవాలని నేనూ మా వారికి సపోర్ట్ గా మాట్లాడాను.''

మీ ఊళ్లోనే మరొకరు,మరొకరు ఇలాగే భార్యలను తాకట్టుపెట్టి అప్పు అడిగితే ఇవ్వటానికే నిర్ణయించుకున్నారా''

''ఆ విషయం ఆలోచించలేదండి''

''ఇదో ఆనవాయితీ అయితే ఊరు ఏమైపోతుంది''

''అయినా మేం అడిగినవాళ్లందరికీ అప్పు ఇవ్వంగా సారూ''

''వడ్డీ దండగ కదా''

''సీత కోసం అలా ఇచ్చాం కానీండి, అందరికీ ఆడొళ్లని హామీగా పెట్టేసుకుని అప్పు ఇవ్వమండి''

సూటిగా చెప్పింది సుభాషిణి

''తదుపరి విచారణ మరో నెల్ల తర్వాత వుంటుంది.''

★★★

నెలలకు నెలలు వాయిదాలు వేసి వేసి పది సంవత్సరాలు కాలగర్భంలో కలసిపోయినై. సీత కేసులో ఇంకా తీర్పు చెప్పనే లేదు. అదే కోర్టు భవనం. ఎందరో లాయర్లు మారిపోయారు. న్యాయమూర్తులు ఎందరో వచ్చి వెళ్ళిపోయారు. సీత ఈ కాలం మనిషి కదూ!..........

మూడో కంటికి తెలీకుండా ఓ ఎకరం పొలం అమ్ముకుని తన ఇంట్లో వున్న నగలు,పైకంచుట్టబెట్టుకుని ఓ శుభముహూర్తం చూసుకుని తన దారిన తాను వెళ్లిపోయింది. సీత జాడ ఎవ్వరికీ తెలియదు. కాలప్రవాహంలో కరోనా బారినపడి బాలరాజు కనపడని లోకాలకు వెళ్లిపోయాడు. అయిదు లక్షలు పోయాయన్న దిగులుతో రంగబాబు మంచం పట్టాడు. భర్తకు సపర్యలు చేయలేక సతమతమవుతూ చిక్కి శల్యం అయింది సుభాషిణి . రేపో మాపో అన్నట్లుగా వున్నది ఆమె పరిస్థితి. ఊరు ఊరుగానే వుంది. పేకాట పేకాటగానే సాగుతూ ఉంది.

ఈ కేసంతా విని నా వంటి సామాన్యుడు ఒకడు '' సీత ని హామీగాపెట్టి వ్రాసి ఇచ్చిన నోటు చెల్లదని చింపేసి, బాలరాజుకు వున్న ఓఎకరం పొలాన్ని హామీగా వ్రాయించి ఇస్తే సరిపోయే దానికి ఇన్ని సంవత్సరాలు ఎందుకబ్బా! అన్నాడు.

''కోర్టుల్ని తప్పుపడుతున్నావ్.... గమనించుకో'' అన్న మాటలు వినబడినై

''ఎవరబ్బా! ''అన్నాడు అయోమయంగా ఆకాశం వంక చూస్తూ.

అతనికి ఏమన్నా కనిపిస్తున్నదేమోనని నేనూ అటే చూశాను ఆశగా?

ఆకాశం గగనం శూన్యం .

(సమాప్తం )




తటవర్తి నాగేశ్వరి

“ఏంటే ముఖం అలా వుంది..” అడిగింది స్వరూప “బాగానే వున్నానే..” అంది కావ్య.“నా దగ్గర దాచితే నీకు ఉపయోగమేంటి? కొత్తగా పెళ్లైన ఆడపిల్ల ముఖం ఇలా వుంటుందా?.” అంది.“పెళ్లికి ముందుండే ముఖమే కదా... మార్పులు ఏముంటాయ్..” అంది కావ్య నిరాశక్తంగా.“సమ్‌థింగ్ రాంగ్ ..మనసు విప్పు..” అంది స్వరూప. స్వరూప కావ్యకి ప్రాణస్నేహితురాలు. ఒక ప్రైవేట్ హాస్పెటల్‌లో పని చేస్తుంది గైనకాలజిస్ట్‌గా.. స్వరూప ఇంటర్ వరకూ కామన్ ఫ్రెండ్.ఇంటర్‌లో బై.పి.సి తీసుకున్నారు..స్వరూప మెడిసిన్ సీట్ సాధించి డాక్టర్.. అయ్యింది...ఆ తర్వాత యం.ఎస్ చేసింది..కావ్య హోమ్ సైన్స్ తీసుకొని డీగ్రీ చేరింది..ఇళ్లు దగ్గర..దగ్గర కావడం వల్ల తరచూ కలుస్తుంటారు. అదే వూర్లో వుండే నివాస్‌తో పెళ్ళయ్యింది కావ్యకి. తన స్నేహితురాలిని చూడాలనిపించి కావ్య ‘కాల్ చేసింది.

"సర్ప్రైజ్ డియర్..ఇంత బిజీగా వుండి కూడా ఈ స్నేహితురాలు గుర్తురావడం విశేషమే"అంది అల్లరిగా.

"ఏదైనా విశేషమా!" అని అడగాలనుకుంటే.. పెళ్ళయి కేవలం నెల మాత్రమే అవుతుంది. ఏదైనా హెల్త్ ప్రాబ్లమ్‌తో కలవాలనుకుందా? అన్న సందేహం వచ్చింది స్వరూపకి."కావ్య" ది హెల్తీ బాడీ.. ఆరోగ్య సమస్యలు వుండే అవకాశం లేదు.. స్టన్నింగ్ బ్యూటీ... కావ్య. చేయి తిరిగిన చిత్రకారుడు గీచిన "బొమ్మ" లా వుంటుంది .ఒక్క మాటలో చెప్పాలంటే 'రెబకా" శిల్పంలా వుంటుంది..."ఏం అందమే నీది.. మగాడ్ని అయి వుంటే రాక్షస వివాహం చేసుకొని వుండేవాడ్ని.." అనేది స్వరూప."చాల్లే ఆపవే.." అనేది నవ్వుతూ కావ్య."ఇప్పుడీ అందాల బరిణె ముఖంలో కళ ఎందుకు లేదా " అని విస్తుపోయి చూసింది స్వరూప. ఓ.పి కి వెళ్ళాల్సిన అవసరం వున్నా. తన కొలిగ్..హాస్పెటల్ ఒన్ ఆఫ్ ది డైరెక్టర్ చంద్రహాస్‌కి చెప్పి పర్మిషన్ తీసుకుంది. చంద్రహాస్ సైక్రియాటిస్ట్ కూడా. స్వరూపకి కాబోయే ఫియాన్సీ. గంట సేపు కూర్చుని ఆ కబుర్లూ..ఈ కబుర్లూ చెప్పింది తప్పా..అసలు విషయాలు ఏమీ చెప్పకుండా దాటేసింది. తన సమస్యను స్నేహితురాలికి ఏకరువు పెట్టాలనిపించినా ఎందుకో మౌనం వహించింది 'కావ్య.కావ్య వెళ్లి పోయిన తర్వాత... హాస్పెటల్‌కి వెళ్ళింది.చంద్రహాస్‌కి.. స్నేహితురాలి గురించి చెప్పింది స్వరూప. "క్రొత్తగా పెళ్ళయితే ఎంత హుషారుగా వుండాలి... కాని దాని ముఖంలో ఆ "కళ లేదే.." అంది."ఏం అతడి సామర్ధ్యం మీద సందేహమా?.." అన్నాడు నవ్వుతూ."ఛా... అలాంటిదేమీ లేదు.. పెళ్లిలో చూశా కదా హీ మ్యాన్లా వుంటాడు.." అంది స్వరూప."ఏం హి మ్యాన్‌లకు సమస్యలుండవా?.." అన్నాడు నవ్వుతూ. "సర్లే నీదంతా వేళాకోళం.." అంది."ఒకసారి తనింటికి వెళ్లిరా.. ఇద్దరూ ఎంత అన్యోన్యంగా వున్నారో స్టడీ చెయ్యి" చెప్పాడు చంద్రహాస్."నువ్వూ రారాదూ.." అంది. "చూద్దాంలే.." అన్నాడు. వారం తర్వాత ఫోన్ చేసింది స్వరూప.

"హాయ్ స్వరూ.." అంది కావ్య "సండే నిన్ను చూడ్డానికి వస్తున్నాం.." అంది స్వరూప."వస్తున్నాం అంటున్నావ్... కొంపదీసి చంద్రహాస్ కూడా వస్తారా" అడిగింది కావ్య.

"అవునూ... ఏం.. " అడిగింది స్వరూప. "మీ ఇద్దరికీ పెళ్ళి కాలేదు కదా..'జంటి గా చూస్తే..ఈయన నిన్ను తక్కువగా చూస్తాడేమో.." అంది కాస్త భయంగా. "ఆల్‌రడీ మేం.. సహజీవనం చేస్తున్నాం... పెళ్లి ఫార్మాలిటీ మాత్రమే.." అంది."ఆ ఫార్మాలిటీ కూడా పూర్తయితే బావుంటుందిగా.." అంది కావ్య.

"చంద్రహాస్‌కి ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ వున్నాయ్...ఇద్దరు సిస్టర్స్‌కి మ్యారేజ్ చేసాక..మేము అఫిషియల్‌గా సెటిల్ అవుతాం.." చెప్పింది స్వరూప. "అంత వివరణ అవసరం లేదు వెల్‌కం.." అంది కావ్య.

సాయంత్రం ఆరవుతుండగా స్వరూప,చంద్రహాస్ ఇద్దరూ వచ్చారు. ఇద్దరూ వచ్చిన కాసేపటికి , కావ్య భర్త నివాస్ వచ్చాడు. కావ్య పరిచయం చేసింది. "హాయ్ "విష్ చేసి 'కారియాన్" అన్నాడు... 'గెస్టులుగా వచ్చిన తమతో మాట్లాడుతాడని భావించిన స్వరూప,చంద్రహాస్‌లకు 'టైమ్" కేటాయించకుండా తన గదిలోకి వెళ్ళి "ల్యాప్‌టాప్" తెరిచాడు. స్వరూప విస్తుపోయి చూస్తుండిపోయింది.కావ్య లోపలికి వచ్చి... "కాసేపు రావచ్చు కదా.." అంది.

"సారీ కావ్యా.. అర్జంట్ మెయిల్స్ వున్నాయ్.. నువ్వు మాట్లాడుతూ వుండు జాయిన్ అవుతాను." చెప్పాడు.

కావ్య బయటకు వచ్చి.. "ఏదో అర్జంట్ కాన్వర్జేషన్స్ వున్నాయట.. సారీ స్వరూ..." చెప్పింది.

"ఇట్సోకే.." అంది. "బొత్తిగా మేనర్స్ లేదు మనిషికి... ఎప్పుడూ ల్యాప్ టాప్‌లోనే వుంటాడు..." గొణిగింది. స్వరూప భృకిటి ముడివేసింది. వాతావరణాన్ని మార్చడానికి ట్రై చేస్తూ "మ్యారేజ్ ఆల్బమ్ చూపించనా..." అంది కావ్య. స్వరూప,చంద్రహాస్‌లు ఫోటోలు చూడ్డంలో మునిగిపోయారు. కాఫీ చేయడానికి లోనికి వెళ్ళి.. రెండు కప్పులు ఇద్దరికీ ఇచ్చి.. కాఫీ కప్పు ఇవ్వడానికి భర్త గదిలోకి వెళ్ళింది. నివాస్ వాష్‌రూమ్‌లోకి వెళ్ళి వున్నాడు. కావ్య వస్తుందని అతడూహించలేదు.. స్క్రీన్ మీద కన్పించిన చాటింగ్ చూసి హతాశురాలైంది. ల్యాంగ్వేజ్ మొత్తం చదవక పోయినా అందులో 'రొమెన్స్" కన్పించింది. కళ్ళు తిరిగినట్టనిపించింది.. "కప్పు" అక్కడ పెట్టకుండా వెను తిరిగింది...

"ఏంటి? మీ శ్రీవారికి కాఫీ తాగే తీరిక లేదా.." అంది స్వరూప. "ఆయన వాష్‌రూంలో వున్నారు... చల్లారిపోతుందని తెచ్చేశాను.." చెప్పింది కావ్య. ఆమె ముఖంలో మార్పులు గమనించింది స్వరూప.

★★★★★★

"హాయ్ స్వీట్ హార్ట్... ఎలా వున్నావ్.." అడిగాడు నివాస్. "బావున్నాను డార్లింగ్.." చెప్పింది హాసిని. "ఎంతకాలం ఊరిస్తావ్.." అన్నాడు ఆశగా. "ఏం కావాలి అబ్బాయిగారికి.." అడిగింది హాసిని. "ఏమిస్తావ్.." అడిగాడు. "చల్లకొచ్చి ముంత దాచడం ఎందుకు అడుగు డియర్.." అంది హాసిని. "ఒక తియ్యటి ముద్దు.." అన్నాడు. "యూ. నాటి.." అని చాట్ "కట్ చేసింది. పది రోజుల క్రితమే 'ఫేస్ బుక్" చాటింగ్‌లో పరిచయం అయ్యింది హాసిని. ప్రొఫైల్ పిక్చర్ ఐశ్వర్యారాయ్‌ది .పెట్టింది. హాసిని పోస్టింగ్స్ జాగ్రత్తగా గమనించాడు. చాలా ఆశక్తిదాయకంగా వున్నాయ్ అవి. జాతీయ అంశాలు... అంతర్జాతీయ అంశాలు ఏకరువు పెట్టేది. తను కూడా ఆశక్తిగా ఫాలో అయ్యేవాడు. ఒకరోజు హాసిని అతడి మెసేజ్ బాక్స్‌లోకి వచ్చి "హాయ్" అని మెసేజ్ పెట్టింది. వాసిని పెట్టే ప్రతి పోస్టింగ్‌కి "కామెంట్స్ చేసేవాడు. చిన్నగా ఒకరి వివరాలు మరొకరు చెప్పుకొనే స్థాయికి వచ్చారు. ఆరోజు "చాట్ లో అడిగాడు నివాస్."ఎంత కాలం ఇలా ఊరిస్తూ వుంటావు..? కలుద్దాం." "కలుస్తూనే వున్నాంగా.." అంది వాసిని. "నేరుగా.." చెప్పాడు. "అబ్బా.. ఆశ దోస.. అప్పడం.." అంది హాసిని."అంటే నన్ను కలవాలన్న ఉత్సాహం లేదన్న మాట నీకు.." అన్నాడు నిష్ఠూరంగా. "కలవడం వల్ల మీకేంటి లాభం" అడిగింది అల్లరిగా. "చూడాలని వుంది." అన్నాడు. "ఏంటి నేను ఎలా వుంటానో అని 'క్యూరియాసిటీగా వుందా?.." అడిగింది. "అఫ్‌కోర్స్.." అన్నాడు. "ఐశ్వర్యారాయ్‌కి అటూ..ఇటూగా వుంటాన్లే.. అదే రంగు.. అదే కనుముక్కు తీరు.." ఊరిస్తూ చెప్పింది. "ఓ...గాడ్ అంత అందంగా వుంటావా?.." అన్నాడు తట్టుకోలేక. "ఎస్.. ఎందుకంత ఆశ్చర్యం.." అంది. "ఇంత గొప్ప అందాల రాసినా స్నేహితురాలు కావడం నా అదృష్టం .." చెప్పాడు. "స్నేహానికి కావల్సింది అందం కాదు వ్యక్తిత్వం.." అంది "అఫ్‌కోర్స్.. ఒప్పుకుంటాను.." అన్నాడు."గొప్ప అందాల రాసిని భార్యగా కావాలని కోరుకుంటారు. కేవలం స్నేహితురాలి హోదాలో వదిలెయ్యరు కదా.." అంది అల్లరిగా. "నాకంత అదృష్టం లేదులే.." చెప్పాడు.★ "ఏం మీకు పెళ్ళయి పోయిందా?.." అడిగింది. "అవునూ... కాదని కుండా మిన్నకుండిపోయాడు. "ఏంటి మాట్లాడరే.." అడిగింది హాసిని. "నా ఉద్దేశం.. నాకంత అదృష్టమా... అని.." అన్నాడు కవర్‌చేస్తూ. "ఏమో... ఈ అదృష్టం ఎప్పుడైనా మీ తలుపు తట్టవచ్చు.." అంది. "ఒకసారి మీ ఫోన్ నెంబర్ ఇవ్వండి మీ స్వరం వినాలని ది.." "ఇప్పుడు స్వరం వినాలని వుంది అంటారు... రేపు కలవాలని వుంది అంటారు.. ఎల్లుండి ఇంకేదో కోరుకుంటారు..." "స్టాప్. స్టాప్.. నేనంత దురాశపరుడ్నికాదు.." అన్నాడు "సరే.. వంట చేయాలి..బై" అని "చాట్ ఆపుచేసింది హాసిని. ఉస్సురుమంటూ బైటకు వచ్చాడు నివాస్. హాల్‌లో కూరగాయలు తరుగుతుంది –.కావ్య. "ఆఫీస్ టైం అవుతుంది.. ఇంకా కూరగాయలు తరిగే దగ్గరే వున్నావా?.." అడిగాడు. "ఆఫీస్ పనే కదా ఇంట్లో చేస్తున్నారు..ఇంకా ఆఫీసులో చేయడానికి ఏముంటుంది" అంది కాస్త చిరాగ్గా. "ఏయ్ కంట్రీ బ్రూట్ ..ఆఫీస్‌లో సబ్‌మిట్ చేయడానికే ఇంట్లో చేసేది.." అన్నాడు కాస్త కోపంగా. "అంత కోపం అవసరం లేదు దాన్ని కాస్త కూల్‌గా చెప్పవచ్చు... నేను కంట్రీ (బ్రూట్‌నేం కాదు.. బి.ఎస్సీ హోం సైన్స్.." అంది. "అందుకేనా... ఉప్పు..కారం లేకుండా చేస్తున్నావ్.." అన్నాడు. "అయ్యగారికి బయట రుచులు పెరిగిపోతే ఇంట్లో కూరలు "రుచి గా ఎక్కడ వుంటాయ్" అంది కావ్య. "సర్లే సెటైర్లు ఆపి త్వరగా బాక్స్ రడీ చెయ్యి.." అని మళ్ళీ తన గదిలోకి వెళ్ళాడు. మనసు పీకుతుండడంతో.. హాసినిని లైన్లో కి పిలిచి "హాయ్.." అన్నాడు. "ఇప్పుడు కాదు స్వామీ డాడీకి క్యారేజ్ రడీ చెయ్యాలి..గంట తర్వాత 'టచ్' లోకి వస్తా." అంది. "అవునా.. డాడీ ఎక్కడ వర్క్ చేస్తారు.." అడిగాడు. "బి.హెచ్ ఇ ఎల్.." చెప్పింది. "అడిగానని చెప్పు.." అన్నాడు. "ఎంతకి.." అంది సర్కాస్టిక్‌గా. "హాస్యం...

హాస్యం..” అన్నాడు నవ్వుతూ. “బై.”.. చెప్పి చాట్ క్లోజ్ చేసింది వాసిని. ఆఫీస్‌లో కూర్చున్నాడే కానీ నివాస్ ఆలోచనలన్నీ హాసిని చుట్టూ తిరుగుతున్నాయ్.. ఆమె కవ్వించే తీరు.. ఆ హాస్య చతురత.. అతడికి పదే ..పదే గుర్తుకొచ్చాయ్.లంచ్ టైంలో ‘కావ్య? ఫోన్ చేసింది. “ఏంటి..”అన్నాడు విసుగ్గా. “కర్రీస్‌లో “సాల్ట్ వేయడం మర్చిపోయాను... ఐ యామ్ సారీ..” అంది. “అంత పరధ్యానం ఏంటి..? పైగా హోం సైన్స్ కదా నువ్వు..” అన్నాడు వ్యంగ్యంగా. “ఇప్పుడు నన్ను వెక్కిరించడం వల్ల ఉపయోగం లేదు... మీ కొలీగ్స్ ఎవరైనా “సాల్ట్ తెచ్చి వుంటే...తీసి వేసుకోండి..” చెప్పింది. “ధన్యవాదాలు..” అని ఫోన్ కట్ చేశాడు.నివాస్ ఫోన్ కట్ చేస్తుంటే...అటెండర్ అన్వర్ వచ్చాడు.“సర్ మీరు పంపిన ఫైల్స్ లో “కరెక్షన్స్‘ వున్నాయట. మరోసారి ‘చెక్‘ చేసి పంప మన్నారు...” చెప్పాడు’ఫైల్స్” చెక్ చేసాడు... కొన్ని దగ్గర అప్రయత్నంగా “వాసిని” పేరు ‘టైప్” చేసి వున్నాడు. “ఓ..సారీ..” అనుకొని ‘రీ టైప్ చేసాడు. చేసిన పనే రెండు సార్లు చేయాల్సి వచ్చింది. సెల్ ఫోన్ మెసెంజర్‌లో మెసేజ్ వచ్చింది.“హాయ్ గురూ” అంటూ. చిరునవ్వు నవ్వుతూ “వెయిట్ డియర్” అని రిప్లైయ్ ఇచ్చాడు.★ఓ.... గురుడు బిజీగా వున్నారన్నమాట..” అంది. “ప్లీజ్ ..వెయిట్ ఫర్ సమ్ టైమ్..” అన్నాడు. “ఇట్సోకే క్యారీ ఆన్..” చెప్పింది. ఫైల్స్ కాఫీ తీసుకొని.. యం.డి చాంబర్‌కి వెళ్ళాడు.“వాట్ మిష్టర్ నివాస్..ఆ హాసిని ఎవరూ.. ఆమె పేరు టైప్ చేసి పంపడమేంటి?” అడిగాడు కోపంగా. “సారీ సర్..” చెప్పాడు. “ఫైల్స్ అలాగే పంపి వుంటే... ‘దూల’ తీరి వుండేది.. డోంట్ యూజ్ మొబైల్స్ డ్యూరింగ్ వర్కింగ్ హవర్స్..” చెప్పాడు కఠినంగా యం.డి నీలకంఠం.సి.సి కెమెరాల్లో తాను ‘మొబైల్స్” వాడిన విషయం యం.డి చూశాడని అర్ధమైంది నివాస్‌కి. “సారీ... సర్... ఏదైనా ఇంపార్టెంట్ కాల్స్ వస్తాయేమోనని మొబైల్ ఆన్ లో పెట్టాను..” చెప్పాడు. “సైలెంట్‌లో ఫోన్ వుంటే.. నాకు అభ్యంతరం లేదు ఫోన్ వాడితేనే రియాక్టవుతాను..” చెప్పాడు. “ఓకే సార్..” అని చెప్పి సీట్లో కొచ్చి జారిగిల పడ్డాడు. “రాక్షసుడు” తిట్టుకున్నాడు. హాసిన్ని తల్చుకొని నవ్వుకున్నాడు. ఇంత తక్కువ వ్యవధిలో తన ఆలోచనలతో తాను మమేకం కావడం ఆశ్చర్యమనిపించింది. లంచ్ అవర్లో “హాయ్” అని మెసేజ్ పెట్టాడు. కాసేపటి తర్వాత ఆన్ లైన్‌లోకి వచ్చి “నీతో నేను పలక..” అంది. “ఎందుకు బంగారూ ఏమైంది..” అడిగాడు లాలనగా. “మార్నింగ్ ఫోజ్ కొట్టావ్?..” అంది. “అది కాదురా బంగారం. మార్నింగ్ హవర్స్ బిజీగా వుంటాను గదా..” అన్నాడు.”ఐ యాం హర్ట్... నేను బుంగమూతిపెట్టా..” అంది. “నా కన్న కదూ...” బ్రతిమాలాడు. “సరే.. ఒక ముద్దు ఇవ్వు.” అంది. “ముద్దా..” అన్నాడు ఆశ్చర్యపోతూ. “ఏయ్ మట్టి బుర్రా.. ముద్దు అంటే ఆ ముద్దు కాదు నన్ను కూల్ చేయడానికి చేతిమీద ఒక ముద్దు ఇవ్వు.” అంది. “నువ్వడిగితే చేతిమీద ఏంటీ ఎక్కడైనా ఇస్తా..” అనుకున్నాడు. “సరే... ఇస్తున్నా తీసుకో.. “ ప్స్..” అని ముద్దు పెట్టాడు.

“ఏంటి ఇది ఇంత వేడిగా వుంది... ఇది చేతిమీద పెట్టినట్టు లేదు.. ఏ బుగ్గలపైనో పెదవులపైనో పెట్టినట్టుగా చాలా “హాట్ గా వుంది” అంది.విస్తుపోయి “చాల్లే అల్లరి ఆపు.. నీ దెబ్బ కి మా బాసు తో చీవాట్లు పడ్డాయ్..” అన్నాడు.“ఏం జరిగింది?..” అంది. “ప్రాజెక్ట్ వర్క్ లో అక్కడక్కడా నీ పేరు టైప్ చేశా..” అన్నాడు.“పక పక నవ్వుతున్నాను...” మెసేజ్ పెట్టింది. ఇమేజ్ పెడుతూ... “నీకు నవ్వులాటగా వుందా..?” అన్నాడు కోపంగా. “లేకుంటే ఏంటి బాస్... నీ బ్రెయిన్‌లో ఒక “అర లో నాలాంటి ఫ్రెండ్స్ వుంటే చాలు... మిగతా మెదడంతా వాడాల్సింది నీ జాబ్‌కే గా..” అంది.“నిజమే..” అంటూ వుంటే... “కావ్య” కూరలో ఉప్పు వేయక పోవడం గుర్తుకొచ్చింది ఉప్పులేదన్న విషయం గుర్తుకొచ్చి.. కూర రుచి చూశాడు... ఉప్పు” వేసే వుంది. “ఉప్పు వుంది కదా” అనుకుంటూ “కావ్య కి ఫోన్ చేశాడు. “ఏంటండీ..” అడిగింది. “ఏయ్ దద్దోజనం. కూర లో ఉప్పు ఉంది కదా..” అన్నాడు. “అవునా... వెయ్యలేదనుకున్నానే..”అంది నవ్వుతూ. “నవ్వింది చాల్లే మూతి తుడుచుకో..” అన్నాడు కోపంగా . “కావ్య’ కి నిజంగానే నవ్వాగలేదు.. ఫోన్ చేసి తన స్నేహితురాలు స్వరూపకి చెప్పింది. “ఏంటి ఎవరితోనో మాట్లాడుతున్నారు...” హాసిని మెసేజ్ పెట్టింది. “నీకెలా తెలుసు..” అడిగాడు ఆశ్చర్యంగా. “చాట్ ఆపు చేస్తేనూ..” అంది.

"యు ఆర్ టూ బ్రిలియంట్ డియర్.." అన్నాడు. "బ్రిలియంట్ అనడం బాగుంది , డియర్ అనడం బావోలేదు.." అంది. "అది 'ఫీల్' తో అన్నాను .." చెప్పాడు. ఆ 'ఫీల్' నామీద మా ఆయనకు మాత్రమే రావాలి" అంది."ఏం.. ఇంకెవరూ అనకూడదా..?" అన్నాడు బింకంగా. "అనవచ్చు... కానీ నేను "ఫీల్ కానుగా.." అంది.నివాస్ మొండిగా "ఐ వాంట్ యూ హాసినీ.." అన్నాడు. "ఏంటి ఒక్కసారికా..లైఫ్ లాంగా.." అంది." "ఎస్.. నాకు జీవితకాలం..నీ అల్లరీ..ప్రేమా.. తుంటరి చేష్టలూ అన్నీ కావాలి.." అన్నాడు. "అయ్యబాబోయ్ అయ్యగారు హీటెక్కిపోతున్నారు బై.." అని చాట్ 'కట్' చేసింది.

★★★★★

కావ్య ముఖం కళావిహీనంగా మారడం గమనించింది స్వరూప. తనని కలవడానికి హాస్పెటల్‌కి వచ్చింది కావ్య. "ఏంట్రా అలా వున్నావ్.." అడిగింది స్వరూప. "ఆయన తీరు మారలేదు... చాటింగ్ కొనసాగిస్తూనే వున్నారు..." చెప్పింది. సానుభూతిగా చూసింది స్వరూప. "నాకు మీ వారి డీటైల్స్ కావాలి.." అడిగింది. "తను కష్టపడి చదివి పైకొచ్చాడు. బి.టెక్ కంప్యూటర్స్ పూర్తయ్యే వరకూ మొబైల్ కూడా లేదు తనకి..". చెప్పింది. "పేరెంట్స్ డీటైల్స్..." అడిగింది. "నాన్న చిన్నప్పుడే చనిపోయాడు. అమ్మ రైతుబజార్‌లో కూరగాయలు అమ్మి ఆయన్ని చదివించింది.ఎమ్. సెట్‌లో మెరిట్‌లోనే ఆయనకి సీటు వచ్చింది. మొత్తం ఫీజుని మినహాయించడంతో ఆర్థిక ఇబ్బందుల్లేకుండానే చదివారు. మంచి మార్కులు రావడంతో టి.సి.ఎస్. కంపెనీలో మంచి జాబ్ వచ్చింది.మా అత్తగారు మాకు దూరపు బంధువు. అందుకే నన్నిచ్చి పెళ్ళి చేశారు." చెప్పింది. స్వరూప కాసేపు మాట్లాడలేదు"సెక్స్ లైఫ్ ఎలా వుంది.." అడిగింది స్వరూప. కాసేపు సిగ్గుతో తలవాల్చి.." తనుఈమధ్య సెక్స్ చేసేది నాతో కాదు..హాసిని.." తో చెప్పింది. "నువ్వు ఎంజాయ్ చేయడం లేదా.." అడిగింది స్వరూప. "ఆయన్ని డిజప్పాయింట్ చేయడం ఇష్టంలేక ఆయన చెప్పినట్టల్లా వింటున్నాను తప్పా..ఆయన మనసంతా ఆక్రమించింది హాసినియే.." చెప్పింది కావ్య. "చాలా మంది మగవాళ్ళకు... ఆ మాటకొస్తే ఆడవాళ్ళకు కూడా ఫాంటసీలు వుంటాయి..తమకునచ్చిన హీరోనో..హీరోయిన్నో "బెడ్" లో ఊహించుకుంటూ రమిస్తుంటారు.. ఇది అనారోగ్యం ఏమాత్రం కాదు..." అంది స్వరూప. "నా మనసు దహించుకుపోతుంది." అంది కావ్య. కాసేపటి తర్వాత వారిద్దరి మధ్యకు చంద్రహాస్ వచ్చాడు. విషయం చెప్పింది స్వరూప. "మీరు హాసినిగానే మారిపోండి.." చెప్పాడు. "నేనా.." అంది విస్తుపోతూ. "ఎస్.." చెప్పాడు.." చంద్రహాస్. "ఎలా సాధ్యం.." అంది పీలగా. "ప్రయత్నిస్తే అసాధ్యం కాదు." అన్నాడు చంద్రహాస్. "నీ లోపలి మనిషి హాసినియేగా" అంది స్వరూప...

★★★★★★

"హాసినీ నువ్వు నాకు లైఫ్‌టైమ్ కావాలిరా" అన్నాడు నివాస్. నిద్రలోనే గొణుగుతున్నాడు నివాస్. "కాదన్నదెవరూ.. మీకు చేరువలోనే వున్నాగా " అంది కావ్య. "రియల్లీ.." అన్నాడు నివాస్. "మీ పెదవులపై నా పెదవుల్ని అద్దుతున్నా.. రుచి చూడండి.." అంది కావ్య. కావ్య అతడి పెదవుల్ని అందుకుంది. తమకంతో ఆమెని పెనవేసుకున్నాడు. మెత్తటి ఆమె గుండెలు అతడి హృదయాన్ని హత్తుకుంటున్నాయ్. లాలాజలం గంగాజలంలా మారి ఇద్దరి పెదవుల మధ్య ప్రవహించడం మొదలైంది.కావ్య ముఖాన్ని ముద్దులతో ముంచేశాడు. కళ్ళు తెరవకుండానే 'కావ్య' ని వివస్త్రని చేశాడు. ఆమె దేహంలోని ప్రతిమూలని.. అతడి చేతులు స్పర్శించడం మొదలు పెట్టాయ్. గాలి చొరబడనంతగా.. ..దీర్ఘంగా కావ్యని కౌగిలించుకున్నాడు. "ఏయ్.. నా ఎముకలు విరిగిపోతాయేమో.." అంది కావ్య. "పర్వాలేదు పుత్తూరికి తీసుకెళ్ళి కట్లు కట్టిస్తాలే.." అన్నాడు."యూ నాటీ.." అని మరోసారి అతడి పెదవుల్ని మరోసారి అందుకుంది కావ్య. "ఎన్నో జన్మల పుణ్యఫలం నువ్వు.. ఇంత గొప్ప అందం నాకు దక్కడం నా అదృష్టం.." ఆమెని ఆక్రమించుకుంటూ అన్నాడు. సమయం సెలవు తీసుకుంది. ఇద్దరి దేహాలు రసకేళిలో నిలిచి అలిసి సొలసి పోయాయి.మత్తుగా నిద్రలోకి జారుకున్నాడు.."ఏయ్...

కావ్యా నిద్రలే... ఇంతమొద్దు నిద్రేంటి ?'బాక్స్'
రెడీ చెయ్యవా..." అన్నాడు నివాస్.
"చెయ్యాలి అనిపించడం లేదు స్వామీ..ఇంకా మత్తుగా వుంది.రాత్రి వళ్లు హూనం చేశారుగా" అంది'గిల్టీ గా చూశాడు కావ్య వైపు. అంటే తాను రాత్రి హాసినిని ఊహించుకొని "కావ్య" తో రమించాడా? అయినా ఈ ఫీలింగ్ చాలా బావుంది. భర్త మెడచుట్టూ చేతులేసి... దగ్గరకు లాక్కోబోయింది. ఇరిటేషన్‌గా చూశాడు. 'కావ్య" కూడా స్పృహలోకి వచ్చి.. అతడు మోహించింది వాసినిని అని గుర్తు చేసుకొని.. "సారీ.. మీకు టైం అయ్యింది కదూ.. అరగంటలో రెడీ చేస్తాను.." అని రెండు నిమిషాల్లో బ్రష్ చేసుకొని "వంటి గదిలోకి దూరి ముందు భర్తకి కాఫీ ఇచ్చింది. నివాస్‌కి కూడా 'గిల్టీ' గా వుంది.. తాను "ఎంజాయ్" చేసింది హాసినిని అనుకొనే భ్రమలోనే వున్నాడు తప్పా... "కావ్య" ని అనుకోలేదు... తన భార్యకు తాను "ద్రోహం చేస్తున్నాడా?'హాసినీ అని కలవరిస్తున్నాడా? తల విదిల్చాడు. అన్యమనస్కంగా నే ఆఫీస్‌కి వెళ్ళాడు.స్వరూప్‌కి కాల్ చేసింది కావ్య.."థాంక్యూ సరూ..." అంది."ఏయ్ ఫుల్ హాపీనా.." అడిగింది స్వరూప. "స్వర్గం అంచుల వరకూ తీసుకెళ్ళాడు... కానీ అతడు వాస్తవంలోకి వస్తే నన్ను మళ్ళీ దూరం పెట్టడం ఖాయం.." అంది భయంగా.
"చూద్దాం ప్రస్తుతానికి ఇలా కానివ్వు.." అంది స్వరూప...
ఫోన్ కట్ చేస్తూ. అంతలోకి అక్కడకు చంద్రహాస్ వచ్చాడు."ఎలా దీని ప్రాబ్లం సాల్వ్ చేయడం.."అడిగింది స్వరూప. "నివాస్ స్నేహితుడు..మా బంధువులబ్బాయ్.. అభినవ్ ద్వారా కొంత సమాచారం సేకరించాను. నివాస్ ఇన్నోసెంట్ గై. అబ్బాయిలతో మాట్లాడడానికి కూడా బెరుకు బెరుకుగా వుండే వాడు.తనకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి చేసుకోవాలని అతడికి కోరిక వుండేది. కావ్య తండ్రి అతడి కుటుంబానికి కొంత సాయం చేసాడు. ఆ విషయం నివాస్‌కి కూడా సరిగ్గా తెలీదు. అతడి తల్లి ఆ కృతజ్ఞభావంతోనే కావ్యని పెళ్ళి చేసుకో మని చెప్పింది.అమ్మని బాధ పెట్టడం ఇష్టం లేక..మౌనంగా కావ్యకి తాళి కట్టాడు నివాస్. కూలిపోయిన అతడి ఆశలు ఆకాంక్షలు తీర్చుకోవడానికి "ఫేస్‌బుక్ లో అకౌంట్ ఓపెన్ చేసుకొని. అమ్మాయిలతో ""చాటింగ్" చేసేవాడు.
అతడిలోని 'ఫ్రస్టేషన్" గుర్తించిన కొందరు అమ్మాయిలు బహుశా అతడ్ని అన్ ఫ్రెండ్‌ని కూడా చేసే వుంటారు.సరిగ్గా ఇలాంటి స్థితిలోనే హాసిని అనే పాత్ర అతడి జీవితంలోకి ప్రవేశించింది..." ఆశక్తిగా ముఖం పెట్టి వినడం మొదలుపెట్టింది స్వరూప. "అది మనం సృష్టించిన పాత్ర కదా.."అంది,ఉత్సుకతతో స్వరూప.. "ఇక్కడ "కావ్య" సైకాలజీని విశ్లేషిద్దాం.. "కావ్య" "ఇంట్రావర్ట్..లోపల ఎన్నో ఆశలూ ఆకాంక్షలూ వున్నా..అన్నీ లోపల దాచుకొనే రకం. తండ్రి కట్టుబాటులో తను పెరిగింది.ఆమె తండ్రి జగదీశ్వర్రావ్ కర్కోటకుడు... లారీ డ్రైవర్‌గా వుంటూ యజమానిగా మారాడు. ఎక్కువ కాలం డ్యూటీ మీద వుండడంతో భార్యని నిరంతరం అనుమానిస్తూ వుండే వాడు.అతడి సూటి.. పోటిమాటలు భరించలేక... తను ఇంట్లోంచి వెళ్ళి పోయింది. ఎవరితోనో లేచి వెళ్ళి పోయిందని జగదీశ్వరరావ్ సందేహం. అందుకే , కూతుర్ని చాలా కట్టుబాట్ల మధ్య పెంచాడు. కావ్య ఉరికే జలపాతం వంటిది. పైకి సౌమ్యంగా... సాంప్రదాయ బద్ధంగా కన్పించినా... అ అమ్మాయిలో అల్లరికి కొదవలేదు."ఎలా తెలుసు మీకిదంతా.." అడి గింది ఆశ్చర్యంగా స్వరూప. వాసిని 'ఫేస్‌బుక్' అకౌంట్ ఓపెన్ చేసి చూపించాడు. "చంద్రా..ఇది అన్ ఫైర్..మొగుడూ పెళ్ళాల మధ్య జరిగే చాటింగ్ నువ్వెలా చూస్తావ్" అంది కోపంగా. స్వరూప మెడచుట్టూ చేతులేసి.."మై డియర్ ఫియాన్సీ.. ఆరోజు "కావ్య" భర్త అమ్మాయిలతో చాట్ చెయ్యడం చూసే కదా.. మనకు కంప్లైంట్ చేసింది. దానికి విరుగుడిగానే కదా 'హసిని" ని సృష్టించాం.." అన్నాడు నవ్వుతూ. "ఐనా.." అని నసుగుతూనే వుంటే... "మైడియర్ స్వీట్ హార్ట్ , ఒక సైక్రియాటిస్ట్ గా , నీ స్నేహితుడిగా... ఈ సమస్యను సాల్వ్ చేయడానికి చొరవ
తీసుకోక తప్పలేదోయ్.. అందులో బాగంగానే , కావ్య ఫ్యామిలీ హిస్టరీ కూడా సేకరించాను. బట్ కావ్యలో కన్పించని అల్లరి తనం వుంది. అందుకే హాసిని పాత్రలో చెలరేగిపోయింది.."అన్నాడు.
"ఎంతకాలం "కావ్య" హాసినిగా ..కొనసాగాలి." "ఫేస్‌బుక్ అకౌంట్ సృష్టించి ఇచ్చింది , ఇప్పటిదాకా నడిపించింది మనమే కాబట్టి... ఇక తెర దించుదాం.. వాసిని అకౌంట్ "డి యాక్టివేట్ చేస్తున్నాం.."

చెప్పాడు చంద్రహాస్. "సడన్‌గా హాసిని అదృశ్యమైతే.. నివాస్ తట్టుకోగలడా?.." అంది స్వరూప. "చూద్దాం" అన్నాడు చంద్రహాస్.

★★★★★★★

గతవారం నుండి , హాసిని ఆన్ లైన్లోకి వస్తుందని ఎదురు చూస్తున్నాడు నివాస్. సడన్‌గా హాసినీ అదృశ్యం కావడం పిచ్చెక్కిస్తుంది అతడికి. హాసిని అకౌంట్ , డీ యాక్టివేట్ అయ్యిందని అర్థమైంది. హాసిని తనతో చేసిన "చాటింగ్" పదే పదే చదువుకున్నాడు.తన అల్లరి.. కవ్వింత అతడికి పదే పదే గుర్తుకొచ్చింది. షేవింగ్ చేయడం మానేశాడు. "ఏంటి అలా వున్నారు.." అడిగింది కావ్య. "ఏం లేదు.. ఏంలేదు.." అన్నాడు తప్పా కారణాలు చెప్పలేదు..'కావ్య' కి నిజంగానే బాదేసింది.

నివాస్ ఆఫీస్‌కి వెళ్ళాక..స్వరూపకి ఫోన్ చేసి విషయం చెప్పింది. స్వరూప పక పక నవ్వేసింది. "మీ ఆయన ప్రేమలో పడ్డాడు డార్లింగ్.." అంది. "ఎవరితో.." అంది ఆశ్చర్యంగా. "నీతో నేనే... మొద్దుబుర్రా.." అంది. చప్పున స్వరూప చేతిలోంచి ఫోన్ తీసుకొని. "ఇక తెరదించేయ్ చెల్లెమ్మా.." అన్నాడు చంద్రహాస్. ఏం చేయాలో చెప్పింది స్వరూప.

నివాస్ యం.డి ఎదురూగా నిల్చొని వున్నాడు. యం.డి చీవాట్లు వేస్తున్నాడు. "డ్రస్ కోడ్ ఏంటి.. ఈ అవతారం ఏంటి..? ". ఏం చెప్పాలో అర్థం కాలేదు నివాస్‌కి. నివాస్ ఫోన్ రింగయ్యింది..యం.డి ఎదురూగా వున్నానన్న స్పృహ కూడా లేకుండా అప్రయత్నంగా . ఫోన్ 'లిఫ్ట్ చేశాడు."నేను హాసినిని.." అంది కావ్య. "ఏయ్... నువ్వా. ఏమైపోయ్యావ్?" అని, "సర్ ఒన్ మినిట్.." అని భయటకు వచ్చాడు. అప్పుడే ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ కాశ్యప్ యండి చాంబర్ లోకి అడుగుపెట్టాడు. "ఏంటి... ఇతగాడికి పెళ్ళయ్యింది కదా , విరహ వేదన అనుభవించే లవర్‌లా భయటకు పరుగెత్తాడు.." అన్నాడు. ఏం చెప్పాలో అర్థం కాక కాశ్యప్ తెల్ల ముఖం వేశాడు.

"ఐయామ్ వెరీసారి డియర్.. ఈ జన్మకు నేను నీదాన్ని కాలేను... నీతో చాటింగ్ చేసిన విషయాలన్నీ చూసి మావాళ్ళు మహేష్ బాబుకి ఇచ్చి పెళ్ళి చేశారు." "మహేష్ బాబా.." అన్నాడు ఆశ్చర్యపోతూ... "సినిమా ఆర్టిస్ట్ కాదు.. మా వారి పేరు మహేష్ బాబు.. ఇక నాకోసం ట్రై చేయకండి..." అని ఫోన్ కట్ చేసింది కావ్య.పిచ్చి పట్టినట్టు మళ్ళీ... మళ్ళీ రింగ్ చేశాడు అతడు. అప్పుడు గమనించాడు..'ట్రూ కాలర్ లో "కావ్యాంజలి" అనే పేరు "డిస్ ప్లే అయ్యింది.

ఒళ్లు జలదరించిది నివాస్‌కి.కావ్య కొత్త 'సిమ్" అది , అని అర్థమై చిన్నగా అతడి పెదవులపై చిరు నవ్వు మొలిచింది.అది గిల్టీగా మారింది. కావ్య క్షమిస్తుందా తనను? ఆలోచనలో పడ్డాడు నివాస్

★★★★★



కథ

కె.కె.రఘునందన

# ఆండాళ్ళు- అచ్చిబాబు

పెళ్ళి చూపులప్పుడు అచ్చిబాబు రచయితని తెలిసిన పెద్ద మనుషులు ఇతగాడు రాసుకోడంలోమునిగిపోయి పెళ్ళాన్ని పట్టించుకుంటాడో లేదోనని తెగ బెంగ పడిపోయారంతా! అతనికి రాష్ట్రస్థాయిలో రచయితగా మంచి పేరుందని,అప్పుడప్పుడు బహుమతులను గెలుచుకుంటాడని తెలుసుకున్న ఆండాళ్ళు ఎగిరిగెంతేస్తూ తాళికట్టించుకుందికి సిద్ధపడింది. కాని అక్కడ్నించే కష్టాలు కన్నీళ్ళు మొదలౌతాయని ఊహించని అచ్చిబాబు ఒకటే ఉక్కిరిబిక్కిరయ్యాడు.

అచ్చిబాబు రచనలు చేయడం అడపాదడపా అతనికొచ్చే బహుమతులు భారీగా ఉండటం గ్రహించిన మరుక్షణం ఆ సొమ్ము తనకు వెంటనే ముట్టచెప్పాలంటూ పట్టుబట్టడం మొదలెట్టింది సతీమణి ఆండాళ్ళు . ప్రస్తుతానికొస్తే....అచ్చిబాబు ఒక ప్రసిద్ధ పత్రిక నిర్వహిస్తున్న హాస్యకథలపోటీకి కథ రాయడానికి కూర్చున్నాడు. వంట చేస్తున్న ఆండాళ్ళు లోపలినుంచి బైటకొచ్చి అతని కలం ఏమాత్రం అక్షరాలను కక్కకపోవడంతో పళ్ళుబిగిస్తూ “ఏమిటా చాదస్తం? తాబేలు నడకలు పోతోందేం మీకలం?నేనీసారి జూకాలు చేయించుకుందామని గంపెడాశతో ఎదురుచూస్తున్నా! పరిగెట్టించండి మీ కలాన్ని!”అని హెచ్చరిస్తూ చెప్పింది.

పీకమీద కత్తిలా భార్య రాయమంటుంటే ఓవైపు కోపం, మరోవైపు పిచ్చి కదంతొక్కాయి. అదికూడా హాస్యకథ రాయడమంటే కత్తిమీదసామే!అందులో పత్రికవాళ్ళు కడుపుబ్బ నవ్వించే కథలు పంపాలని నిబంధన విధించారు.ఇలాటి ఇరకాట స్థితిలో నవ్వుపుట్టించడం మాట దేవుడెరుగు!ఏడుపొస్తోంది అచ్చిబాబుకి.తనో ఇంటివాడైనాక భార్య పదుగురి దగ్గర తనని పొగిడిపారేస్తుందని, ఎన్నెన్నో కలలు కన్న అతని అంచనాలన్నీఒక్కసారి తలక్రిందులైనాయి. వచ్చే పైకంలో తను పైసాక్కూడా నోచుకోకపోవడమే కాక ముమ్మరంగా రచనలు చేయాలన్న ఒత్తిడి రాన్రానూ పెరిగిపోవడంతో తట్టుకోలేకపోయాడు.
కాగితాలు కలం ముందేసుకున్నప్పటికీ ఏ ఆలోచన రాక మల్లగుల్లాలు పడుతున్న మొగుడి వైపు ఆండాళ్ళు ఉగ్రంగా చూసిన చూపుకి , పట్టువదలని విక్రమార్కుడి అవతారం దాల్చిన అచ్చిబాబు హాస్యమో... అపహాస్యమో తెలీని విధంగా ఉండే కథను కలంతో ఒలికించాడు . పేరు "తల్లో జేజమ్మ"!!అది పోటీలో ఎంపికవుతుందో లేదో అతనికైతే నమ్మకం లేదు. కాని భార్య పోరుపడలేక రాసిపడేశాడు.
"ఇదిగో! ఆండాళ్ళు !కథ పూర్తయి పోయింది." భర్త అచ్చిబాబు అన్న మాట ఆమె చెవుల్లో అమృతం పోసినట్లైంది.
"ఏదీ తేండిలా!కథను తలుపులమ్మతల్లి పాదాల దగ్గరుంచి పూజ చేస్తా!ఆమె దయవల్ల ఈ కథగ్గాని బహుమతొస్తే నా దగ్గరున్న మీ పాత పారితోషికాల సొమ్ము కలిపి ముక్కుపుడక చేయించుకుంటాను.ఎన్నాళ్ళనుండో నా కోరిక అది." అని చేతిలో కాగితాలను తీసుకోని వెంటనే పూజా మందిరంలో కొలువై ఉన్నతలుపులమ్మ పాదాల దగ్గర ఉంచి ఒకటికి పదిసార్లు కథకు బహుమతి వస్తే పది కొబ్బరికాయలు కొడతానని మొక్కుకుంది.
పంచాంగం తిరగేసి మంచిముహూర్తం చూసి మరీ "ఏమండీ!వర్జం,దుర్మూహుర్తం కూడా ఇప్పుడు లేవు. ఉన్నపళంగా వెళ్ళి కొరియర్ కి ఇవ్వండి." అని హుకుం జారీ చేసింది.
"ఏమండీ!మీరిలా వెళ్ళగానే మా సుభాషిణి ఫోన్ చేసింది. హాస్యకథలపోటీకి గడువు మరో వారం పొడిగించాడుట. ఎప్పుడూ మీరు ఒక మూడుకథలైనా పంపేవారు.!.మర్రెండు కథలు రాయండి!ఒక కథ పోయినా మరోటైనా ప్రైజ్ కొట్టే ఛాన్స్ వస్తుంది." అని హడావుడిగా చెప్పింది ఆండాళ్ళు .
అంతే!! అన్నం తిందామనుకున్న అచ్చిబాబుకి నోట ముద్ద దిగలేదు. ఏదో హాస్యకథ అనిపించి పంపేసాడనుకుంటే మళ్ళా మరో శిక్ష పడింది.ఎక్కడికని హాస్యం పుట్టించగలడు?అదే మాట ధైర్యం చేసి ఆండాళ్ళుతో చెబితే "వినండి!నాకో ఐడియా వచ్చింది. దానిని రాస్తే కామెడీ మస్తుగా పండుతుంది" అని ఏదో చెప్పింది. అది కథ ఎలాగవుతుందోనని కొట్టుకులాడాడు. ఐనాసరే వదల్లేదు ! ఆ సాయంత్రానికి ఒకటి,మరో రోజున మరోటి పూర్తి చేసి అవగొట్టాడు. .గుండెల్లో బరువుదిగిందనుకుని హాయిగా నిట్టూర్చినవేళ అచ్చిబాబుకి పిడుగుపాటులాటి వార్తను మోసుకువచ్చింది ఆండాళ్ళు!
"ఏమండీ ఇప్పుడే "ప్రాముఖ్య" పత్రిక కొన్నానండీ!వాళ్ళు ట్రాజెడీ కథలపోటీ పెట్టారండీ! అక్షరాలా లక్ష రూపాయలండీ! బాబ్బాబూ! మీ కలం ఎలా కదను తొక్కిస్తారోగాని పాఠకులను ఏడిపించి వదలాలి." అని చెవినిల్లు కట్టుకుని చెప్పింది.
అంతే సొమ్మసిల్లినంత పనైంది అచ్చిబాబుకి.తను కష్టపడ్డమే తప్ప ప్రతిఫలమంతా భార్య ఖాతాలోకే వెళ్ళిపోతోంది.పైసాకి పరక్కి తను తిరిగి చేయిచాపాల్సిన గడ్డు పరిస్థితి ఏర్పడింది.
ఇప్పటిదాకా కామెడీ !!.ఇక ట్రాజెడీ!!పెళ్ళి చేసుకున్నాక తన బ్రతుకే ట్రాజెడీ అయింది!!
మళ్ళా కష్టాలు మొదలు!సరిగ్గా అదే సమయానికి మామగారైన అవతారంగారు దిగారు. మండలాఫీసులో పనుందట! రెండ్రోజులు బిచాణా వేస్తున్నట్లు చెప్పి, అప్పుడే అన్నాడు–
"ఏమోయ్!అల్లుడూ!నువ్వేదో అన్ని పత్రికల పోటీల్లో బహుమతులు కొట్టేస్తున్నావని తెలిసింది.మరి ఆ డబ్బంతా ఏంచేస్తున్నట్లో? " అని అనేసరికి అచ్చిబాబు నోరిప్పి–
"అదిగో!మీ అమ్మాయికి నగలు చేయిస్తున్నాను మావగారూ!" అని చెప్పేసాడు.
అది వినబడ్డంతోటే ఆండాళ్ళు –"హవ్వ!ఆయన నోరిప్పితే

అబద్ధాలపుట్ట!నాన్నా! నమ్మకండి! నాకొక్క గాజుపూస కూడా కొనలేదంటే నమ్మండి." అని దబాయించింది.
"ఏమోయ్!అల్లుడూ!ఆ సొమ్ముతో ఏం చేస్తున్నట్లు?ఎవరైనా పరాయి అమ్మాయికి ధారపోయడం లేదుకదా! ఇకనుండీ ఓ పని చెయ్!నీ కథలపై వచ్చే సొమ్ములో సగం మా ఊళ్ళో రామాలయానికివ్వు!దాని నిర్వహణ ఖర్చులు భారంగా ఉన్నాయి.దాతగా నీ పేరు మరింతగా మార్మోగిపోతుంది." అని గొప్పగా చెప్పాడు.
ఆండాళ్ళు అడ్డంగా అబద్ధాలాడేసింది. దాని ప్రభావం మామగారిపైన పడి దానం చేయమంటున్నాడు. తను ఒప్పేసుకుంటే అర్ధాంగి కోరికలకి అడ్డుకట్ట వేయొచ్చేమో అనుకుని అంగీకరించాడు!అవతారం ఆనందానికి అవధి లేకపోయిందా క్షణం!
"మా మంచి అల్లుడు "అని పొగిడేసాక వీధిలో పనుందని వెళ్ళిపోయాడు.
తండ్రి అలా వెళ్ళగానే ఆండాళ్ళు "మీకేమైనా పిచ్చా?మీకొచ్చే పారితోషికాలపై నాకు తప్ప వేరెవరికీ హక్కులేదు. నగో నట్రో నేనే చేయించుకుంటా!" అని విరుచుకుపడింది.
"మరి నువ్వు నా డబ్బు తీసుకుంటూ ఏమీ చేయలేదంటూ అబద్ధమాడలేదా?మరి నేను మీ నాన్నకు హామీ ఇవ్వడమే తప్పులా కనబడిందా నీ కళ్ళకి?" అంటూ గునిసాడు అచ్చిబాబు.
"ఓహో!అదా మీ అనుమానం!ఒకవేళ నిజంగా మీరిస్తున్నట్లే నేను చెబితే మా పుట్టింటివాళ్ళు ఏడాదికోసారి నాకిచ్చే కానుకలేవీ ఇవ్వకుండా దాటేస్తారు. అందుకని అబద్ధాలాడా! " అని పకపక నవ్వేసింది ఆండాళ్ళు.
మళ్ళా ఆమె "ఏమండీ!మీ హడావుడిలో పడి ఏడుపుగొట్టుకథ రాయడం మానేసారో జాగ్రత్త!ఎలాగైనా ఏదో ఒక ప్రైజ్ మీదే అవాలి." అని వెంటనే అతని ముందుకి కలాన్ని కాగితాలను త్రోసింది.
పేపర్లో పడ్డ ఒక వార్తను రైతు ఆత్మహత్యల నేపథ్యంలో కథగా రాశాడు."సూపర్! చదివినవాడెవడైనాసరే గుండెలు పగిలేలా ఏడవాల్సిందే! మరింకో కథోటి మీ కలంతో సృష్టించకూడదూ!" అనగానే ఘొల్లున ఏడవాలనిపించింది. ఇప్పటికే రాసిరాసి వేళ్ళు కదుములు కట్టి నొప్పెడుతున్నాయి.ఇక తన వల్ల కాదురా దేముడోయ్!
అచ్చిబాబు సాహిత్యంపై వచ్చే ఏ పారితోషికమైనా సతీమణికే చెందాలంటే రాత్రనక పగలనక రాత కొనసాగించాల్సిందే!
వ్యవసాయంపై వచ్చేది ఇల్లు గడవడానికి సరిపోతున్నా తనకున్న కళ ఉపయోగించి, పైన ఎంతో కొంత సంపాదించుకుంటూ కులాసాగా గడుపుతున్నవేళ పెళ్ళయిన మరుక్షణం తనకంటూ సొమ్ము కరువైంది. అచ్చిబాబు బైటకెళ్ళి తిరిగొచ్చేసరికి ఆండాళ్ళు "ఏమండీ!అద్భుతం!మీకు హాస్యకథల పోటీలో మొదటి బహుమతి వచ్చిందండీ! అక్షరాలా ఏభైవేలు.అబ్బ!అబ్బ!మీ రాతకు నా జోహార్!ఇలా మీరెన్నో బహుమతులు కొడుతుంటే నాకు ఏదో ఒక నగ సమకూరటం ఖాయం!" అని కొరియర్లో అందిన కవర్ని పదేపదే ముద్దెట్టుకోసాగింది.
అదే సమయంలో పోస్ట్ లో ఏదో కవర్!విప్పి చూడగానే లోగడ ఏదో మరో కథలపోటీకి పంపిన కథ సాధారణ ప్రచురణకు ఎంపికైందని,కథ పడ్డ తర్వాత పారితోషికం పంపిస్తామని రాసారు.అది తెలిసి–" అంటే మీరు పట్టుదలగా రాయలేదన్నమాట! ఇప్పుడిప్పుడే మీరు బహుమతులు పండించడంలో దిట్ట అని అంతా ఒకటే పొగిడి కొండెక్కిస్తుంటే మీకు గర్వం పెరిగిపోయి రాయడంలో పస తగ్గిందా?" అని ఒకటే ఏకిపారేసింది ఆండాళ్ళు . అచ్చిబాబుకి తలెక్కడ పెట్టుకోవాలో తెలీలేదు.
" అసలు సంగతి....మిమ్మల్ని బహుమతి వచ్చినందుకు బయోడేటా అడిగారు.అందులో మీరు కథలు రాయడానికి ప్రోత్సహిస్తున్నది నేనని రాయడం మరచిపోవద్దు.చూడండి!ఇక "ప్రఖ్యాతి" పత్రిక వాళ్ళు సస్పెన్స్ థ్రిల్లర్ నవలల పోటీ పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లుగా ప్రముఖ రచయిత "ద్యుమణి" గారు నిన్ననే బొంకులదిబ్బ దగ్గర నా చెవిన వేసారు. ఎంపికైతే చాలు లక్ష ఇచ్చేస్తారట!అందువల్ల మీరు మెదడుకి మంచి పదును పెట్టి ఇతివృత్తం ఎంచుకోండి. నేను బజారుకెళ్ళి పుట్టగంటి గోపి, కొప్పిశెట్టి, కొమ్మూరి సాంబశివరావు, గిరిజశ్రీ భగవాన్

మొదలైన వాళ్ళ నవలలు పాత పుస్తకాల కొట్లోంచి ఏరుకొనొస్తాను. నెట్ లో కూడా థ్రిల్లర్, హారర్ సినిమాలు డౌన్ లోడ్ చేయండి. వాటివల్ల కూడా స్పందన వస్తుంది. మంచి అవకాశం మించిన దొరకదు." అని వెనువెంటనే గడప దాటేసింది ఆండాళ్ళు .
మళ్ళా కుడితిలో పడ్డ ఎలుకలాగైంది అచ్చిబాబు పరిస్థితి. నవల... అందునా సస్పెన్స్ వారంవారం ఉత్కంఠభరితంగా సాగాలంటే ఆషామాషికాదు.రెండొందలపేజీలకు పైగా రాయాల్సి ఉంటుంది. కథ కుదిరినా సరే థ్రిల్లింగ్ గా నడపద్దూ?!తన భార్య లక్షకు ఆశపడ్డందుకు శిక్ష తనకు.. !ఫలితం ఆమెకూనా?అసలు నన్నెందుకు రచయితగా పుట్టించావయ్యా భగవంతుడా?ఒకవేళ పుట్టించినా వచ్చే పారితోషికాలపై కన్నేసే అర్ధాంగినెందుకిచ్చావయ్యా? చచ్చినట్లుగా నెట్ లో వెతికివెతికి సస్పెన్స్, థ్రిల్లర్ మూవీలు కొన్నిటిని డౌన్ లోడ్ చేసి అర్ధరాత్రిదాకా చూసాడు.ఒక మూడ్రోజులు డిటెక్టివ్ నవలలన్నిటినీ చదివిపారేశాడు.
"ఏమండీ!థీమ్ దొరికిందా?ఈరోజు చాలా మంచిరోజని పక్కింటి పంతులుగారు ఎవరికో చెబుతుంటే విన్నాను.వెంటనే మొదలెట్టేయండి. లేకపోతే నవల ఒకంతట తెమలదు."అని తొందరించింది ఆండాళ్ళు.
ఇదిజరిగిన మూడ్రోజుల తర్వాత నవల మొదలెట్టేయడం నిద్రాహారాలు కూడా విసర్జించి, కష్టపడి పదిహేను రోజుల్లో నవల రాసిపారేసి కొరియర్ చేసేసాడు.దాని ఫలితాలు కూడా ఒక నెలరోజుల్లోనే రావడం అందులో అచ్చిబాబుకి ఒక బహుమతిగా లక్ష ప్రకటించడం జరిగిపోయింది. పారితోషికం మాత్రం త్వరలో పంపిస్తామని రాసారు.
ఆ సాయంత్రం బజారుకెళ్ళి తిరిగివచ్చిన ఆండాళ్ళు
"ఏమండీ!ఇప్పుడే ధనలక్ష్మి జ్యూయలర్స్ వారికి అడ్వాన్స్ గా ఐదువేలిచ్చి వచ్చాను. మొత్తానికి సాధించారు.నా ప్రాణానికి హాయిగా ఉందిప్పుడు. " అని ఇలా చెబుతున్నప్పుడే వీధిలోంచి అవతారం దిగాడు.
బైట చెప్పులిప్పుతూనే
"అభినందనలోయ్ అల్లుడూ!మా ఊరి కుర్రాళ్ళు ఉదయాన్నే చెప్పారు.పేపర్లో నీ గురించి రాసారని. సస్పెన్స్ నవలల పోటీలో లక్ష కొట్టావట! మరికనేం మా ఊరి రామాలయానికి నిధులు సమకూరినట్లే అనుకున్నానప్పుడే ! ఇంతకీ నీ చేతిలోకి ఎప్పుడు వస్తుంది సొమ్ము?" అని అడుగుతుంటే ఆండాళ్ళు గుండెలు అదిరిపోయాయి. అంతే!తండ్రిని ఓసారి పలకరించేసి–"ముందు మీరు స్నానం చేసిరండి నాన్నా!కాఫీ తాగుదురుగాని. " అని పెరట్లోకి పంపేసింది.తర్వాత భర్తకు క్లాసు పీకింది.
"మతి ఉన్న వాడెవడైనా సరే అంత డబ్బు బహుమతిగా పొందినప్పుడు పేపర్లో టముకేసి చాటుకుంటాడా?కన్ను కుట్టదూ జనానికి?మీరు మానాన్నకు మాత్రం పైసా ఇవ్వడానికి వీల్లేదు. అకౌంట్లోకి రావడానికి ఓ ఆర్నెల్లు పడుతుందని చెప్పండి. తర్వాత ఏదో చెప్పి దాటవేయొచ్చు!" అని నూరిపోసింది.
మామగారు పెరట్లోంచి వచ్చి కూర్చుని కాఫీ త్రాగుతున్నప్పుడు అసలు విషయం చెప్పేసాడు–" దానికేముంది లేవోయ్ ! నువ్వు హామీ ఇస్తే చాలు !ముందు నేను మదుపు పెట్టి ఆలయం పనులు మొదలెడతా! తర్వాత నా అకౌంట్లో జమ చేద్దువుగాని." అనేసరికి అక్కడే ఉన్న ఆండాళ్ళు శిఖండిలా అడ్డుపడుతున్న తండ్రిని చూసి మండిపోయింది.
"నాన్నగారూ! జమ అయినప్పుడే ఇస్తారులెండి!పత్రికల పరిస్థితికూడా ఎప్పుడెలాగుంటుందో చెప్పలేం! " అని ఆయన్ని వెనక్కి తగ్గించింది.
"పోన్లే అల్లుడూ!ఎప్పుడుంటే అప్పుడే ఇవ్వచ్చులే!ముందు నేనెందుకు మదుపు పెట్టి చేతులు కాల్చుకోడం?" అని చెప్పడంతో మనసు కుదుటపడింది ఆండాళ్ళుకి.
తర్వాత ఆ లక్ష బ్యాంకులో జమ ఐన మరుక్షణం నగ తెచ్చేసుకోడం, అన్నీ చకచక జరిగిపోయాయి. ఈ మధ్యకాలంలో అనేక అంశాలపై కథలు నవలల పోటీలు పత్రికలు విస్తృతంగా ప్రకటిస్తున్న ప్రతిసారి ఏదో బహుమతి పొందుతూ రాష్ట్రస్థాయిలోనే మంచి పేరుపొందుతూ రచయితలకే ఛాలెంజిగా నిలిచాడు అచ్చిబాబు. రచనలంటే విసుగొస్తున్నా రాతకు కోత పడకుండా కొనసాగిస్తున్నాడు. ఇలాగుండగా ఒకరోజు అతనికి ఒక కవర్ రిజిస్టర్డ్ పోస్ట్ లో వచ్చింది "ఏమండీ!ఏదైనా కథకి బహుమతిగాని వచ్చిందేమో చూడండి"అని ఆనందాతిరేకంగా అరిచింది ఆండాళ్ళు .

వాళ్ళు రాసింది సరిగా అర్ధం కాక పక్కింటాయన పరాశరంగారికి చూపించింది.
"ఓహ్!కొట్టేసాడమ్మా! ఛాన్స్! ఇదివరకు బహుమతులకంటే ఎక్కువే!" అన్నాడు పరాశరం "ఎంత అంకుల్!లక్షా!రెండులక్షలా?" అంది అప్పుడే ఆ డబ్బు తన ఖాతాలోకి పడిపోయినంతగా ఆశపడుతూ ఆండాళ్ళు .
"అంతకంటే ఎక్కువే! కీర్తిని పొందాడమ్మా! ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో మీ వారి పేరు నమోదైంది.ఇప్పటికి తెలుగు రచయితల్లో అతి తక్కువకాలంలో ఎక్కువరచనలు చేయడమేకాక అధికంగా బహుమతులు పొందిన ఏకైక రచయిత అని ప్రకటించారు. పదిహేనురోజుల్లో ఢిల్లీలో జరగబోయే సభలో సత్కారంతో పాటు పారితోషికం కూడా లభిస్తుంది." అని హర్షం వెలిబుచ్చారు పరాశరంగారు.
అచ్చిబాబుఒక్కసారిగా సంభ్రమాశ్చర్యాలలో మునిగితేలాడు .
"ఏమండీ! మీకొచ్చే ఆ సొమ్ముతో నేను హారం చేయించుకుంటా!ఆ పారితోషికం నాకే చెందాలి." అని ముందరికాళ్ళకు బంధమేసింది ఆండాళ్ళు.
ఢిల్లీలో ఘనంగా సత్కారం జరిగింది. పత్రికలు వేనోళ్ళ కీర్తించాయి. తిరిగివచ్చిన మరుక్షణం స్థానిక సంస్థలన్నీ సత్కారసభను చేపట్టాయి.
"అల్లుడూ!నీ కీర్తి భేషుగ్గా అంతటా పాకిందోయ్!నువ్వు రామాలయానికి ఇప్పుడైనా ఇస్తే నీ పేరు మరింతగా మ్రోగిపోతుంది." అదే సమయంలో వార్త తెలుసుకుని వచ్చిన అవతారంగారు అన్నారు.
ముందే మేల్కొన్న ఆండాళ్ళు–
"అబ్బే!ఈయనకి సత్కారాలే తప్ప బహుమానంగా ఏమీ ఇవ్వలేదండీ!ఇస్తే మీకివ్వరూ?" అని దాటేసింది.
"అదేంటి పేపర్లన్నీ మీ ఆయనకి లక్షల్లో సొమ్ము ఇచ్చారని రాసుకొచ్చాయి." అని ఆశ్చర్యంగా చూశాడు అవతారం.
"పేపర్లన్నీ అతి చేస్తున్నాయి నాన్నగారూ" అని తప్పించేసింది తన హారానికి ఏ ఆటంకం వస్తుందోనని.
తనకు వచ్చే పారితోషికాలు, బహుమతులు కూడా తనకి కాకుండా శ్రీమతికే చెందుతున్నాయి. ప్రపంచానికి మాత్రం అన్నీ తనవైనట్లే భావన! అచ్చిబాబులో ఎన్నడూలేని అసంతృప్తి!. తన గోడు చెప్పుకోడానికి పక్కింటి పరాశరంగారు ఒక్కరే కనిపించారు.
"చూశారా సార్!నాకు బాధలు ఎలా పట్టుకున్నాయో!రాతంతా నాది. సొమ్ము ఆమెది. పైగా రాయండంటూ ఒకటే తినేస్తోంది." అన్నాడు దుఃఖంగా.
"చూడు అచ్చిబాబూ!నీ ఆలోచనలో తప్పు స్పష్టంగా తొంగిచూస్తోంది. ఒకప్పుడు మామూలుగా ఏదో నీ మట్టుకు నువ్వు రాసుకునేవాడివి. పెళ్ళయినాక మీ ఆవిడ రాకతో పెద్ద మార్పు జరిగింది.ఆమె తనకున్ననగల మోజుతో అవనీ, కోర్కెలతో అవనీ... నీపై ఒత్తిడి తేవచ్చుగాక!కాని అది నీకెంత మేలు చేసిందో తెల్సా?నిన్ను ప్రతిక్షణం రచనల గురించే ఆలోచించేలాగ చేసింది.అన్నింటిలో బహుమతులు కొట్టేలాగ పట్టుదలను నీలో నింపింది.అది నీకో ఛాలెంజిగా మనసులో నెలకొల్పింది.! దాని ఫలితం నిన్నింత ఉన్నతస్థాయిలో నిలబెట్టింది. వచ్చిన సొమ్ము అందుకున్నది నువ్వైనా ఇచ్చింది నీ భార్యకేగాని మరొకరికికాదుగా. ఒక సామాన్యుడిగా అయితే అన్ని ఆభరణాలు చేయించగలిగే వాడివా? ఏ రకంగా చూసినా నీ ప్రగతికి మూలం ముమ్మాటికీ నీ భార్య !"
ఆ పెద్దాయన విశదీకరిస్తుంటే తల వంచి అంగీకరించడం అచ్చిబాబు వంతైంది.
"ఔన్సార్!జరిగిందంతా ఆలోచిస్తే మీరు చెప్పింది అక్షరాలా నిజం!మామూలుగా అయితే నేనింతగా కష్టపడి రచనలు చేసి ఉండేవాడినీ కాదు...ఇంత పేరూ వచ్చేది కాదు...నాలో అపోహను తుడిచేసారు...థాంక్స్ సార్!" అని లోనికి ఆనందంగా నడిచాడు అచ్చిబాబు...కాగితాలు కలం అందుకోని మరో పోటీకి రాయడానికి.....!!!

★★★★

# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక



## ఎపిసోడ్ –5 ఆవకాయ –అమెరికా యాత్ర

అదేమి ఖర్మమో ఆంజనేయులు ఏంచేసినా బెడిసి కొడుతోంది. ఒక పక్క ఏమో ట్రంపు గాడు అమెరికా నుండి వెళ్ళగొడతాడో అర్థం కాకుండా వుంది. నిద్ర లో కూడా అవే కలలు వస్తున్నాయి. కళ్ళు మూస్తే చాలు, కాళ్ళకి చేతులకి సంకెళ్ళు వేసి, పారాచూట్ సహాయంతో నేరుగా తమ ఉళ్ళోనే దింపినట్టు పీడకలలు వస్తున్నాయి. ఏం చెయ్యాలి అమెరికాలో ఓ నాలుగేళ్ళు ఉండి ఓ నాలుగు రాళ్ళ వెనకేసుకుందాము అనుకున్నాడు . ఇప్పుడు అది కుదిరేటట్టు లేదు. ఉన్నన్నాళ్ళు ఏదో ఒక వ్యాపారం చేసి నాలుగు రాళ్ళు,అవేనండి నాలుగు డాలర్లు సంపాదించి తిరిగి వెళ్ళాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. కాని ఏం వ్యాపారం చెయ్యాలో తెలియలేదు మనవాడికి. వెంటనే తన తింగరి బ్యాచ్లోని స్నేహితులను ఫాన్ చేసాడు.

వాళ్లలో ఒక తింగరి వెధవ , తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అంటే డ్రగ్స్ ,గంజాయి వ్యాపారం తప్ప ఇంవేకేవీ లేవు మామా అని చెప్పాడు.

“సరే అలాగే అనుకుందాం , మరి అవి ఎక్కడనుంచి వస్తాయి ..”అనుమానంగా అడిగాడు ఆంజనేయులు

"ఎక్కడ నుంచి ఏమిటి మామా మన హైద్రాబాద్ లో ఏ సందులో చుసినా అవే. మన పోలీసులు చాల మంచి వాళ్ళు చూసి చూడనట్లు వెళ్లిపోతుంటారు .
ఎన్నిసార్లు ఎంతమంది పట్టుబడలేదు, ఎన్నిసార్లు బైటకు రాలేదు . మన సినీ తారలందరూ డ్రగ్స్ కేసుల్లో ఉన్నవాళ్ళే " అంటూ చెప్పుకొచ్చాడు




"డ్రగ్స్ వ్యా పారం చేస్తూ పట్టు బడితే ఇండియాలో అయితే, లంచాలు తీసుకుని వదిలేస్తారు కాని, అదే అమెరికాలో అయితే మరణశిక్ష విధిస్తారు" వద్దురా బాబు అంటూ ఆసలహాని తిరగ్గొట్టాడు . బంగరామ్ , బట్టల వ్యాపారం చేద్దామని ఒకరిద్దరు చచ్చు సలహాలిచ్చారు కాని, అవన్నీ ఆంజనేయులికి నచ్చలేదు.

ఇక లాభంలేదని ఒక రోజంతా గోడకి తల కొట్టుకుని, తలకిందులుగా వేలాడి, రక రకాల విన్యాసాలు చేస్తే ఓ ఆలోచన బయటకు వచ్చింది మన వాడికి.

ఏమిటో ఆ ఆలోచన అనుకుంటున్నారేమో , పచ్చళ్ళ వ్యాపారం కన్నా మించిన వ్యాపారం ఇంకొకటి లేదని మనవాడికి అర్ధమయ్యింది. ఎందుకంటే పచ్చళ్ళు తయారు చెయ్యటం తేలిక, పచ్చళ్ళు ఇంటిదగ్గరే దగ్గరే తయారు చేయవచ్చు. పైపెచ్చు ఆంజనేయులు తల్లి పచ్చళ్ళు పట్టటంలో అందెవేసిన చేయి. ఆవిడ పచ్చళ్ళు అమ్మే ఆంజ నేయులను అమెరికా పంపింది అంటారు, ఆంజనేయులు అంటే గిట్టని వాళ్ళు .అందులో తప్పేముంది లెండి , లోకులు పలు కాకులు .మన హైదరాబాదులో అమీర్పేట్ సెంటర్ లో నాన్ వెజ్ భోజనం అమ్మి కోట్లు సంపాదిస్తున్నారు .

అమెరికా వచ్చిన కొత్తల్లో పైసా ఖర్చు లేకుండా ఏడాది పాటు తనతో తెచ్చుకున్న పచ్చాల్లతోనే నెట్టు కొచ్చాడు. అంజనేయులు ఒక్కడే కాదు, తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా వచ్చిన చాలా మంది కుర్రాళ్ళ పరిస్థితి ఇదే.

అందరిలానే ఆంజనేయులు క్కూడామొదటి నుండి అమెరికా వెళ్ళితెగ డబ్బు సంపాదించాలాని కోరిక వుండేది. కాని దిగువ మధ్య తరగతికి చెందిన ఆంజనేయులు అమ్మి మనవాడిని అమెరికా విమానం ఎక్కటానికి అతని తండ్రి ఉన్న రెండు ఎకరాలు అమ్మాల్సి వచ్చింది . ఆ విషయం మన వాడు ఎప్పుడూ మరచిపోలేదు .

అందుకే అమెరికాలో బజ్జీలు తినాలని ఉన్నా వాటి రేట్లు చూసి బిత్తరపోయి, మన ఉళ్ళో బజ్జి ఇదు రూపాయలు, అదే అమెరికాలో ఇదు డాలర్లు అంటే నాలుగువందలు. అమ్మో బజ్జి నాలుగొందలా

అనుకుంటూ బజ్జీల బండి దగ్గర నిలబడి కేవలం వాసన చూసి తృప్తి పడే వాడు .అమెరికాలో బజ్జిలెందుకు వుంటాయనా మీసందేహం అదేనండి పిజ్జా నో లేక బర్గరోతినాలని వున్నా పాపం ఎం చేస్తాడు , ఓ గ్లాసు మంచినీళ్ళు తాగి కడుపు నిమ్పుకునేవాడు .

ఇక ఏ ఆది వారమో ఖాళీగా కూర్చోలేక అలా ఓసినిమాకెళ్ళి వద్దామని వేళితే, సినిమాటిక్కెట్లు వంద డాలర్లు అనటంతో మనవాడు డీలా పడిపోయాడు.అదే మను ఉళ్ళో సినిమా టిక్కెట్టు వంద అరుపాయలు , అమెరికాలో 100x80 అంటే ఎనిమిది వేల డాలర్లు . ఎనిమిది వేలరూపాయలు పెట్టి సినిమా చూసే ఆర్థిక స్థోమత లేక, సినిమా హాలు బయట కాసేపు నిలబడి అక్కడి సినిమా పోస్టర్లు చూసి సరిపెట్టు కునేవాడు. ఇలా మనవాడు ఏది కొనాలన్నా ఎనభై పెట్టి హెచ్చ వేసుకుని చూసుకునేవాడు. చివరికి సరిగా తిండి కూడా తినడం మానేసాడు.ఒక్క అజ్ఞనేయులే కాదు మన దేశం నుంచి వెళ్ళిన వాళ్ళు అందరి పరిస్తితి ఇదే . అలా డబ్బులు ఆదా చెయ్య బట్టే నాలుగు రాలు వెనకెసుఒ గలుగుతున్నారు . మనలా ఖర్చు బెడితే అక్కడా ఏమి మిగలవు .

ఇంటి దగ్గర నుంచి తీసుకు వచ్చిన ఆవకాయ పచ్చడితోనే రెండు పూటలా కడుపు నింపుకునేవాడు. ఇంకా చెప్పాలంటే ఆవకాయ బద్దను కూడా ఒకే సారి తినకుండా, రెండు మూడు రోజులు చీకి చీకి వదిలేవాడు . 'అహనా పెళ్ళంట ' 'సినిమాలో కోడిని వెలాడకట్టి దాన్ని చూస్తూ ఉత్త అన్నం తింటు , అదే కోడి ప లావు అని ఫీలయి నట్లు మన వాడు కూడా, ఆ పచ్చడిమెతుకులనే బిర్యానీగా భావించి తృప్తి పి పడేవాడు.
తనలాంటి వాళ్ళు చాలామంది. అమెరికాలో వున్నారు, వాళ్ళందరికీ పచ్చడి అమ్మలనే ఆలోచన



రావటమే తరువాయి, ఇంటికి ఫోన్ చేసి విషయం చెప్పాడు.

వెంటనే వాళ్ళమ్మ ఓ వంద కిలోల పచ్చడి పట్టి పంపింది విమానం లో .

కాని దరిద్ర్యం ఏమిటంటే పచ్చడి అమెరికా లోదిగే సమయానికి ట్రంపు మహాశయుడు విదేశాల నుంచి దిగుమతి అయ్యే ప్రతి వస్తువు మీద వంద శాతం పన్ను విధించటంతో, పచ్చడి రేటు రెట్టింపు అవ్వటంతో ఎవ్వరు కొనకుండా పోయారు. దానితో మనవాడికి ఏమి చెయ్యాలో పాలు పోలేదు. ఒకవేళ పచ్చడిని నిల్వ చేద్దామా ఉంటే, అది బూజు పట్టి పోతుంది. చేసేదేమీ లేక నగానికి సగం రేటు తగ్గించిమ్వాత రేటుకే అమ్మాడు . చివరకు లెక్కలు చూసుకుంటే మనవాడి కళ్ళలో నీళ్ళు ఆగలేదు, ఎందుకంటే విమాన ఖర్చులు కుడా రాలేదు .అందుకే అన్నారు " దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన్ " అని.

★★★



# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

మౌనంగా వెంకట రమణ బైకుని అంతకు ముందు అమె దిగిన చోటుకు తీసుకుని వెళ్ళాడు. ఆమె అప్పుడు నోరు విప్పి, " నేరుగా వెళ్ళి ఎడమ వైపు తిరగండి. కుడి వైపు నాలుగో యిల్లే,మా యిల్లు" అని చెప్పింది.

ఆయన ఇంటి ముందు బైకు ఆపి, స్టాండు వేసాక, " రండి""" అని అతని చేయి పట్టుకుని ఇంటి లోపలికి తీసుకుని వెళ్ళింది. వెంకట రమణ ఇదంతా కలయా వైష్ణవ మాయయా అని నివ్వెరబోతూ ఆమె వెంట నడిచాడు.

ఆమె హాలులో కూర్చుని వున్న తల్లి దండ్రులకు అతడిని పరిచయం చేస్తూ, " మేమిద్దరం ప్రేమించుకున్నాము. మా పెళ్ళి జరిపించండి" అని చెప్పింది.

రెండు రోజుల తర్వాత, అదే మాట వెంకట రమణ తన తల్లిదండ్రులకు చెప్పాడు.

ప్రేమ వివాహాలపట్ల సదభిప్రాయం వున్న వారి తల్లి దండ్రులు ఘనంగా వారి వివాహం జరిపించారు. ఆ రోజు శోభనం. అమృతం ముందు హాలాహాలం అన్నట్లు, వెంకట రమణకు అతని భార్య అరుంధతి శృంగారానికి ముందు తన విఫల ప్రేమ కథను చెప్పింది. ఆ కథ విన్న వెంటనే, వెంకట రమణకాస్త నిరుత్సాహ పడ్డాడు. కానీ, అరుంధతి అప్పుడు చెప్పిన మాటలు, ఆయనకు ఎంతో సంతోషాన్నిచ్చాయి.

# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది .

**ఇక చదవండి**

" మీరు మూడు ముళ్ళు వేసారు. మొదటి ముడికి నా ప్రేమికుడిని మనసునుంచి తొలగించాను. రెండో ముడికి మీ అర్ధాంగి నయ్యాను. మూడో ముడికి మన దాంపత్య ఫలంగా జన్మించబోయే బిడ్డలకు తల్లి నయ్యాను."

వెంకట రమణ భార్య సౌందర్యాన్ని, సౌశీల్యాన్ని గుర్తుకు తెచ్చుకుని కన్నీళ్ళు పెట్టాడు.

" ప్రేమ మూర్తి అరుంధతి. ఇరవై సంవత్సరాల సంసారంలో ఆమె వసంత రాగాలు పలికించింది. జీవితాన్ని నందనవనం చేసింది. అయితే, విధి ఒక సవాలు విసిరాడు. ఆమె దూరమైంది. నా అనుమతి తీసుకునే ఆమె భర్తని, కూతురిని విడిచి త్యాగ రథమెక్కింది."

ఆమె నాలుగేళ్ళ క్రితం భగవంతుని పాదాల వద్దకు చేరింది. దేవుడు మంచి వాళ్ళను త్వరగా తన దగ్గరికి రప్పించుకుంటాడన్నది జగద్విదితమే. ఆమె మరణం వెంకట రమణని కృంగదీసింది. భార్య లేని లోకాన్ని ఆయన వూహించలేక పోతున్నాడు. ఒక ఉత్తమ లక్ష్యం కోసం ఆమెను దూరం చేసుకున్నా, అడపా, తడపా ఆమెను కలిసే అవకాశముండేది. ఆమె ఒడిలో తల పెట్టుకుని కష్ట సుఖాలు చెప్పుకునే వీలుండేది. ఇప్పుడు ఆమె తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయింది. ఎక్కువ ఆలశ్యం చెయ్యకుండా ఆమె దగ్గరకు వెళ్ళిపోవాలన్నది ఆయన తపన. ఒక ప్రక్క భవ బంధాలు, అంతిమ ప్రయాణానికి అడ్డు పడుతుంటే, మరొక ప్రక్క రోగాలు తొందర పెడుతున్నాయి. ఈ అయోమయ స్థితిలో ఆయనకు ఆయన చిన్ననాటి స్నేహితుని కొడుకు, ప్రియతమ శిష్యుడైన మాధవ్, తోడూ నీడా అయ్యాడు. ఆయన మనసు ఆర్ధమైంది. ఇలా అనుకున్నాడు.

"మాధవ్!. నీకు ఉజ్వల భవిష్యత్తు నివ్వకుండా, బాధ్యతల సుడిగుండాల్లోకి తోసేస్తున్నాను. నన్ను క్షమించు. నాకు నమ్మకముంది. నువ్వే నా నీహారికకు తగిన భర్తవవుతావు. మీరిద్దరూ సంతోషంగా జీవిస్తారు."

@@@@

శారదా విశ్వవిద్యాలయ ప్రాంగణం ఎంతో సందడిగా వుంది. అది భోజనాల వేళ కావడంతో విద్యార్ధులు హడావుడిగా హాస్టళ్ళకు, కాంటీన్లకు వెడుతున్నారు. మాధవ్ తన రూములో కూర్చుని తను వుదయమే తయారు చేసుకున్న పులిహోర, పెరుగు అన్నం, తినడానికి వుద్యుక్తుడవుతున్నాడు.

"లోనికి రావచ్చా? " అంటూ తలుపు దగ్గర ఆగకుండా మైత్రేయి లోనికి వచ్చింది.

"రండక్కా! భోజనం చేసారా?"

" ఆహా! నిన్ను ఒకసారి కలవాలనిపించి ఇలా వచ్చాను"

" పులిహోర రుచి చూడు. ఉదయమే చేసాను" అంటూ ఆమెకు ఒక ప్లేటులో కొద్దిగా పులిహోర పెట్టి, ఆమె కందించాడు.

ఆమె పులిహోర రుచి చూసి,

"చాలా రుచిగా చేసావయ్యా! నీకు వంట బాగా వచ్చన్నమాట." అని మెచ్చుకుంది.

" పదేళ్ళ వయసునుంచి చేస్తున్నాను. రాకుండా వుంటుందా?"

"ఎందుకని అలా? నీకు తల్లి లేదా? నీ గురించి చెప్పు? నీకూ ప్రొఫెసరు గారికి అంత అనుబంధమెలా యేర్పడింది?"

మాధవ్ మౌనంగా భోజనం చేయసాగాడు. మైత్రేయి అతనిని మరే ప్రశ్న వేయకుండా నిశ్శబ్దంగా కూర్చుంది. భోజనం ముగించాక మాధవ్ వచ్చి ఆమెకు అభిముఖంగా కూర్చుని," సారీ అక్కా! గతం తలచుకుంటే నా గొంతు దుఃఖంతో పూడుకు పోతుంది. అందుకే ముందు భోజనం చేసాను." అన్నాడు.

# క్రైం సీరియల్

“నేనే సారీ చెప్పాలి. అసందర్భంగా నిన్ను ప్రశ్నించాను. ఎంత చదువుకున్నా, మనం వుద్యోగాలకు బానిసలమే. నీ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి, నన్నుఈ టైములో ఇక్కడికిలా తీసుకుని వచ్చింది.”

“ పర్వాలేదు. నాకు మధ్యాహ్నం క్లాసులు లేవు. నీవు రాగలిగితే మీ యింటికి వెళ్ళి మాట్లాడుకుందాము.”

“సరే పద” అంటూ మైత్రేయి లేచింది.

మైత్రేయి యిల్లు యూనివర్సిటీకి సమీపంలో వున్న కాలనీలో వుంది. అందువల్ల వారు అయిదే అయిదు నిమిషాలలో ఆమె యింట్లో వున్నారు. మైత్రేయి, తన అత్తగారికి మాధవ్ ని పరిచయం చేసింది. ఆమె ఆప్యాయంగా అతని గురించి తెలుసుకుంటున్నసమయంలో, మైత్రేయి టీ తయాచేసి మూడు కప్పులతో వచ్చింది. ఒక కప్పు అత్తగారికిచ్చి మరి రెండు కప్పులతో హాలు ప్రక్కన వున్న గదిలోకి నడిచింది. మాధవ్ ఆమె ననుసరించాడు. ఆ గదిలో నాలుగు వైపులా సోఫాలున్నాయి. మధ్యలో టీపాయి వుంది.

మాధవ్ కూర్చుంటూ,” సమావేశాలకు ఎంతో అనువుగా వుంది” అన్నాడు.

“అవును. నా భర్త పారిశ్రామిక వేత్త కావడంతో వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే వుంటుంది. టీ తీసుకుని నీ కథ చెప్పు”

“ నా తండ్రి, ప్రొఫెసరు వెంకట రమణ, చిన్న నాటి స్నేహితులు, ఒకే గ్రామస్థులు. నా తండ్రి స్కూలు చదువు తర్వాత వ్యవసాయం చేపట్టాడు. ప్రొఫెసరుగారు చదువుకుని యూనివర్సిటీ లెక్చరరుగా కెరీర్ ప్రారంభించారు. నా తల్లిది సున్నితమైన మనస్తత్వం. ఆమె అత్తా ఆడబడుచుల వేధింపులు పడలేక భర్తతో చెప్పుకునేది. భార్యను ఎలా కాపాడుకోవాలో నాన్నకు తెలియలేదు.ఆయన దీనికి పరిష్కారంగా వేరు కాపురం పెట్టాలని నిర్ణయించుకునే లోపు జరగవలసిన అనర్థం జరిగిపోయింది. నా తల్లికి అబార్షన్ కావడం, ఆ బాధతో ఆమెకు మతి చలించడం నాన్నకు అశనిపాతమైంది. మతి లేని కోడలుని గెంటివేయమని సలహా యిచ్చిన తల్లిని, వదిలి వేరు కాపురం పెట్టాడు నాన్న. ఒక మనిషి సాయంతో అమ్మను, నాన్నే చూసుకునే వాడు. అప్పుడు నా వయస్సు ఎనిమిదేళ్ళు. ప్రొఫెసరుగారు, అరుంధతి గారు నా బాగోగులు చూసుకుంటామని ఎన్నో సార్లు చెప్పినా నాన్న నన్ను గ్రామంలోనే వుంచి చదివించారు. నా పధ్నాలుగో యేట అమ్మ చనిపోయింది. భార్య మరణానికి తనే కారణమన్న అపరాధ భావన, ఆయనకు జీవితం పట విరక్తిని కలిగించింది, నాన్న ఒక విరాగిగా మారిపోయారు. ఆయన నన్ను ప్రొఫెసరుగారికి అప్పగించి సన్యాసం తీసుకున్నారు.

అరుంధతి గారు నన్ను కన్న తల్లిలా అదరించింది. ఆమె ఆదరణలో నేను జీవితంపట్ల ఒక సానుకూల దృక్పధం యేర్పరుచుకోగలిగాను.”

“ నీహారిక అప్పుడప్పుడూ తన తల్లి వెళ్ళిపోయిందని భాధ పడుతూ వుంటుంది. ఎందుకు వెళ్ళిపోయిందో ఎప్పుడూ చెప్పలేదు.” కుతూహలంగా అడిగింది మైత్రేయి.

“ నేను ఎంబియే మొదటి సంవత్సరంలో వుండగా, ఆమె సారుని విడిచి వెళ్ళిపోయారు. అలా వెళ్ళడానికి కారణం తెలిస్తే నువ్వు ఆశ్చర్యపోతావు. అరుంధతి గారిని ప్రేమించిన సారధి, తల్లిదండ్రుల బలవంతం వల్ల వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. అరుంధతి గారు వేదనతో జీవితాన్ని పాడు చేసుకోలేదు. ఆమె సారుని, ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఎంతో అన్యోన్యంగా కాపురం చేసారు. వారికి నీహారిక పుట్టింది. అలా హాయిగా వారి జీవితం సాగుతుండగా వారికి ఒక దుర్వార్త తెలిసింది. సారధి రైలు ఎక్క బోతూ జారిపడి రెండు కాళ్ళు పోగొట్టుకుని పిచ్చి వాడిలా అయిపోయాడని, అతని భార్య అతడిని వదిలి వెళ్ళిపోయిందని, తల్లిదండ్రులు లేని అతను, అనాధలా అలమటిస్తున్నాడని, సారధి స్నేహితుడొకడు అరుంధతిగారికి తెలియ చేసాడు.

అరుంధతిగారు ఆ విషయం సారుతో చెప్పారు. సారుది కూడా జాలి గుండె. ఆయన,అరుంధతి గారితో వెళ్ళి సారధిని పరామర్శించారు. అ రోజు అరుంధతి గారు ఒక విచిత్రమైన నిర్ణయం తీసుకుని సారుకు తెలియ చేసారు.

“ ఇన్నాళ్ళూ, మనసా, వాచా, కర్మేణా, మీ వెంట నడిచాను. నాకు సెలవిప్పించండి. నన్ను ప్రేమించి వివాహమాడలేక, నరకం అనుభవించిన సారధి, ఈ రోజు అతి దీనావస్థలో వున్నాడు. అతను మామూలు మనిషి కావడానికి ఒక యేడాది పట్టవచ్చు. లేక రెండేళ్ళు పట్టవచ్చు. అతను ప్రయోజకుడు

కాకపోవచ్చు. నేను అతనికి తోడుగా వుండాలనుకుంటున్నాను. "

వేరే యే భర్త అయినా భార్యని చావగొట్టి, ఇంటికి తీసుకుని వచ్చే వాడు. పదహారేళ్ళ కూతురి వివాహ బాధ్యత నీకు లేదా? రేపు దాని పెళ్ళిలో, వధువు తల్లి ప్రేమించిన వాడికోసం, నలభయ్యో పడిలో వెళ్ళిపోయిందంటే అది కామ పిశాచి అయివుంటుంది. అలాంటి దాని కూతురిని ఎలా చేసుకుంటామని నలుగురూ ముఖాన వుమ్మెయ్యరా, అని హిత బోధ చేసి ఇంటికి తెచ్చుకునే వాడు. కానీ సారు విభిన్నంగా స్పందించారు.

" నీ అంతట నీవు నా జీవితంలోకి ఒక దేవతలా వచ్చావు. నాకు ఎన్నెన్నో మధుర స్మృతులు మిగిల్చావు. ఒక బిడ్డ నిచ్చావు. నీ ఋణం నేను తీర్చుకోలేనిది. నీకు నచ్చినట్లు నీవు వుండు. శూన్య హృదయంతో, అంతులేని దుఃఖ భారంతో నేను వెళ్ళిపోతాను. కానీ తేరుకుంటాను. మన బిడ్డను జాగ్రత్తగా చూసుకుంటాను" అని చెప్పారు.

అరుంధతి గారు సారుని కౌగలించుకుని," ఈ ప్రాణం పోయే దాకా నేను మీ భార్యనే. నేనిక్కడ వుండేది

ఒక సంరక్షకురాలిగా. రోజూ ఫోనులో మాట్లాడుకుందాము. మీకే అవసరమొచ్చినా రెక్కలు కట్టుకుని వస్తాను" అని ఓదార్చారు.

భారమైన హృదయాలతో యిద్దరూ తిరిగి వచ్చారు. అరుంధతి గారు సారు బాధ్యత నాకు అప్పగించారు.

"నువ్వే సారుని చూసుకోవాలి. నీకు సారు, సారుకు నువ్వు. నీహారిక చిన్న పిల్ల. దాని యోగక్షేమాలు కాస్త గమనించుకో. జాగ్రత్తగా వుండండి" ఆమె ఆ నాడు చెప్పిన మాటలు ఈ నాటికీ నా చెవిలో ప్రతిధ్వనిస్తూనే వుంటాయి. నేను ఎంబీయే పూర్తి చేసి సారుకు శిష్యుడినయ్యాను. ఆయన దగ్గరే డాక్టరేటు తీసుకున్నాను. ఆయనే నాకు అసిస్టెంటు ప్రొఫెసరు వుద్యోగం ఇప్పించారు. ఇప్పుడు చెప్పు.అరుంధతి గారిది తప్పా? నాలో దోషముందా?"

"మంచీ చెడూలను నిర్ణయించేది కాలమే. అరుంధతి ఆంటీ ఎప్పుడు చనిపోయారు? సారధి పరిస్థితి యేమిటి? "

" సారధి ప్రయోజకుడిగా మారడానికి రెండేళ్ళు పట్టింది. అరుంధతి గారు రెండేళ్ళ తర్వాత సారు దగ్గరికి వచ్చి వుండవచ్చు. కానీ రాలేదు. "నువ్వెళ్ళిపోతే నేను బ్రతకలేను" అని సారధి చెప్పడంతో ఆమె ఆగిపోయారు. అతనికి పెళ్ళి చేద్దామని ప్రయత్నాలు చేసారు. కానీ అవేవీ ఫలించలేదు.అలా మరో రెండేళ్ళు గడిచిపోయాయి. ఇంక అక్కడ వుండడం యిష్టం లేక అరుంధతి గారు బయలు దేరారు. కరోనా ఆమెకు ప్రతిబంధకమైంది. చివరకు ఆ కరోనాకే ఆవిడ బలైపోయారు. ఇప్పుడతను స్కూల్ పిల్లలకి ట్యూషన్లు చెప్తూ బ్రతుకు వెళ్ళదీస్తున్నాడు. ఇదీ సంగతి. నీహారికకు తల్లి చేసిన పని నచ్చలేదు. ఆమెకు అది త్యాగం అని చెప్పకుండా కామం అని ఆమె మేనత్త తలకెక్కించింది. ఆమె అదే ఈ నాటికీ నమ్ముతోంది"

" ఆమె మేనత్త, బాబాయి ఆశపడేంత అస్థి వుందా?"

"ఉందనే చెప్పాలి. పుదుచ్చేరీలోని పదెకరాల తోట, రెండు నివాస గృహాలు, స్వగ్రామంలో మూడెకరాల పంట పొలం, పూర్వీకుల ఇంటిలో వాటా, ఇవీ ఆస్తుల వివరాలు. ఇవి గాక బ్యాంకు డిపాజిట్లు, ఇన్సూరెన్సు,, షేర్లు అవన్నీ రెండు కోట్ల దాక వున్నాయి."

" నిజం చెప్పు. నీకు వీటి మీద ఆశ లేదా?"

" నేను రైతు బిడ్డను. ఒక ప్రొఫెసరు సంరక్షణలో పెరిగాను. ఆశ పడడం సరైనదే గాని అది అధర్మమైతే పాపమని నేర్పారు వాళ్ళు. ఇందులో ఒకా పైసా నాకక్కరలేదు. నీహారిక మీద కూడా నాకు ఆశలేదు. అకారణంగా నన్నుశత్రువుగా భావించే యువతిని నేనెందుకు ప్రేమిస్తాను? త్వరలో నా చేత నీహారిక మెడలో మూడు ముళ్ళు వేయిస్తారు. మొదటి ముడితో నేను రక్షకుడిని, రెండవ ముడితో సేవకుడిని, మూడవ ముడితో స్నేహితుడిని అని వేస్తాను."

మైత్రేయికి మాధవ్ పరిస్థితి అర్థమైంది. పెళ్ళి చేసుకుని హాయిగా కాపురం చెయ్యవలసిన వ్యక్తి, ఒకరి మేలు కోసం తన యవ్వనాన్ని వృధా చేసుకోవాల్సి వస్తోంది. భర్తగా గౌరవం అందుకోవలసిన వ్యక్తి ఒక అపరిపక్వ యువతిచే మాటలు పడాల్సి వస్తోంది. చిన్ననాడే తల్లిని, ఆ తరువాత వరుసగా తండ్రిని, సంరక్షకురాలిని పోగొట్టుకున్న అతను నష్ట జాతకుడా? రేపు అతనికి దైవమైన ప్రొఫెసరు కూడా దూరమవుతాడు. ఎవరున్నారు అతనికి? అతడు భార్య వున్న అనాధా? ఆమె మనసు మాధవ్ పట్ల సానుభూతితో నిండిపోయింది.

(ఇంకా ఉంది )

# గాండీవి

సీరియల్

## బాబా ..బాబా ...బ్లాక్ షీప్



బాబా  హిందీలోగానీ, ఇంగ్లిష్‌లోగాని ప్రసంగించేవారు.ఆయన  మాట్లాడుతున్నప్పుడు శిష్యులందరూ కళ్ళు మూసుకుని ఉండాలనే నిబంధన ఉండేది. వివాదాస్పద విషయాలపై తన అభిప్రాయాలతో ఎంతో ప్రసిద్ధి పొందారు.ఆయన  అభిప్రాయాలు చాలా వివాదాస్పదంగా ఉండేవి. వాటిని నిషేధించాలని భారత పార్లమెంటులో అనేకసార్లు చర్చలు జరిగాయి. విభిన్నవర్గాల ప్రజలను ఆకర్షించేందుకు ఆయన  అనేక భిన్నమైన సబ్జెక్టులను ఎంచుకునేవారు. ఈయన కోసం వచ్చేవారు మిశ్రమనేపథ్యాలు కలిగి ఉండేవారు. ఆయన ప్రసంగాలు వినడానికి అన్ని వయసులవారు, అన్ని మతాలవారు గుమిగూడేవారు. ఆయనతో పరిచయం ఉన్నవారెవరైనా ఆయన శిష్యుడిగానో, ప్రత్యర్థిగానో ఉండేవారే కానీ ఉదాసీనంగా ఉండేవారు కాదు. త్వరలోనే బాబా  పట్ల ఆకర్షితులైన విదేశీ పర్యటకులు రావడం మొదలైంది. ాబాబాను ఎవరు కలవాలనే విషయంపై ఆయన కార్యదర్శి లక్ష్మి జాగ్రత్తగా ఉండేవారు. ముందుగా వారందరరినీ ‘ మెడిటేషన్’ లో పాల్గొనమని కోరేవారు. తరువాత వారు బాబాను  కలిసేవారు. సిటీ లో తన ఆశ్రమానికి సంబంధించిన కార్యక్రమాలపై నిఘా పెరిగిందని బాబాకు అనుమానం రావటం తో , తన ఆశ్రమాన్ని గోవాకు మార్చాలని నిర్ణయించాడు .

**జరిగిన కథ:**
సుఖ్ భోగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పోవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖి చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు .బాబా భక్తులకు ప్రసాదం లో మత్తు మంది కలిపి ఇచ్చి వాళ్ళను తన బానిసలుగా చేసుకుంటాడు .

**ఇక చదవండి**

గోవా చేరుకన్నాక, బాబా ఎవరినీ కలవకుండా ఏకాంతంగా ఉండటం మొదలుపెట్టారు. తొలినాళ్ళలో ఆయన ఆశ్రమ తోటలో ప్రజలను కలుసుకునేవారు. తరువాత ఆయనను కలవడం ప్రజలకు సాధ్యం కాకుండా పోయింది. ఆయన తన చుట్టూ బలమైన నమ్మకమైన వారు మాత్రమే ఉండాలని కోరుకునేవారు. తన ఆశ్రమానికి కేవలం ఉత్సుకతతో మాత్రమే వస్తున్నారని గ్రహించిన సందర్భంలో ఆయన చాలా మంది భారతీయులను విస్మరించడం మొదలుపెట్టారు.క్రమేణా విదేశి భక్తుల సంఖ్య పెరుగుతూ ఉండటం తో ఆశ్రమ ప్రవేశ రుసుము కూడా పెంచారు. ఇదే కాకుండా తన భారతీయ అనుచరులను తగ్గించేందుకు ఆయన ఆంగ్ల ప్రసంగాలు ఇవ్వడం మొదలుపెట్టారు. గోవా లో బాబా ఆశ్రమం కారణంగా పర్యటకం పెరిగింది. ప్రపంచపటంలో గోవా గుర్తింపు పొందడానికిఆశ్రమం కూడా కీలక పాత్ర పోషించింది. గోవా ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంతోపాటు నగరానికి అనేక రంగులు కూడా అద్దింది.

ఆశ్రమంలో అనేక థెరపీలు ఇవ్వడం మొదలైంది. దీంతో డబ్బు ప్రవాహంలా వచ్చి పడేది. ఈ థెరపీలన్నింటిలోనూ సెక్స్ థెరపీ చాలా ముఖ్యమైనది. ఇందులో ఎలాంటి పక్షపాతం లేకుండా లైంగికతను ఆమోదించేవారు. లైంగిక విషయాలలో నైతికతకు, కట్టుబాట్లకు ఇక్కడ చోటులేదు. ఎటువంటి ఈర్ష్య, బంధమనే భావన లేకుండా మనం పనిచేయాలని దేవుడు కోరుకున్నాడు. ఈ చికిత్సలలో పాల్గొనేందుకు భారతీయులను అనుమతించేవారు కాదు. ఇలా ఎందుకు చేసేవారో ఎవరికీ అర్థమయ్యేది కాదు. దీనిపై ఆయనకు అనేక ప్రశ్నలు ఎదురయ్యేవి. విదేశీయుల జీవన విధానం, ఆలోచనాధోరణి

భారతీయులకంటే పూర్తి భిన్నమైనదని, వారికి ఇలాంటి చికిత్సలు అవసరమని, కానీ భారతీయులకు నిశ్శబ్ద ధ్యానం సరిపోతుందని బాబా చెప్పేవారు . ఆశ్రమంలో లైంగిక భాగస్వాములను మార్చుకోవడాన్ని ప్రోత్సహించేవారు.

బాబా బోధించే "సంభోగ్ సే సమాధి"క్రియను బూతు పని గా భావించేవారు. ఇది వారి మనోభావాలను గాయపరిచింది. ఎందుకంటే సెక్స్ గురించి బహిరంగంగా మాట్లాడటం మన వ్యవస్థలో నేరం . ఈ ప్రక్రియ బోధించటం వల్ల ఆయన సెక్స్ కోరికలను అణిచివేయాలనుకునే అనేక మంది సాధువులకు శత్రువు అయ్యారు. ఆయన తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయడం లైంగిక భాగస్వాములను మార్చుకోవడానికి ప్రోత్సాహకంగా మారుతోందని భావించేవారు. ఆశ్రమంలో మహిళల్లో లైంగిక స్వేచ్ఛను ప్రోత్సహిస్తున్నారనే నిందలు కూడా ఆయనపై వచ్చాయి. ఆశ్రమంలో సన్యాసినులు బహిరంగ లైంగిక జీవితం గడపడం మొదలుపెట్టినప్పటి నుంచి అంటువ్యాధులు ప్రబలడం ఎక్కువైంది.జనాలకు ఏది కావాలో ఆయనకు బాగా తెలుసు. ఎటువంటి జనాలు తన దగ్గరకు వస్తారో కూడా తెలుసు.అక్కడో వైద్య కేంద్రం కూడా ఏర్పాటైంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన డాక్టర్లు, నర్సులు అందులో ఉండేవారు. ఆశ్రమంలోని ఫుల్ టైమ్ వర్కర్లకు, ఆశ్రమవాసులకు అక్కడ ఉచితంగా వైద్యం అందించేవారు.

స్వల్పకాలంలోనే బాబా ఆశ్రమం లక్ష చదరపు మీటర్లకు పెరిగింది, దేశం లోనే పెద్ద అస్రమంగా మారింది . ఆధ్యాత్మికత లో పడి ఆయన కోసం వచ్చే వారి లో చాలా మంది ఉన్నత తరగతుల వారు ఉంటారు. వారికి జీవితం లో అన్నీ అమరి ఉంటాయి. ఇక మిగిలింది ఆధ్యాత్మికత, మోక్షం, కైవల్యం."ఈ మోక్షం అనేది మానవ ప్రయత్నం తో సాధ్యం కాదు", అని బాబా చెబుతారు. ఎందుకంటే ఆ స్థితి లో "నేను" అనేది ఉండకూడదు. మనిషి ప్రయత్నం చేస్తున్నపుడు "నేను" తప్పకుండా ఉంటుంది. అలానే కైవల్యం అనేది కొన్ని రోజుల్లోనో , సంవత్సరాలలోనో సాధించేది కాదు. ఎందుకంటే, అలా సాధించే దానిలో "అహం" అన్నది తప్పకుండా ఉంటుంది. పాత వాసనలు ఉంటాయి.

ఇవన్నీ చెప్పి తన అభిమానులను నిరాశ పరచదలుచుకోనట్లు కనపడుతుంది. ప్రయత్నం చేయాల్సిందే నంట. ఎందుకంటే ఈ జన్మ లో కాకపోయినా మరో జన్మ లో అయినా ఆ స్థితి నిన్ను వరించినపుడు, నీ వ్యక్తిత్వ వ్యవస్థ అందుకు సిద్ధం గా ఉంటుందట. మతం యొక్క కఠినతలకు తలొగ్గి మీ మనస్సును జైలులో బంధించడం కంటే, మీతో మరియు మరొక వ్యక్తితో మీరు ఏమి కోరుకుంటున్నారో దాని గురించి నిజాయితీగా ఉండటం మంచిదిఅని

ఎప్పుడు చెప్పేవాడు బాబా .

జీవితం ఒక వస్తువుతో రూపొందించబడింది. దానిని దేవుడు అని పిలవండి, దానిని పదార్ధం అని పిలవండి, విద్యుత్తు అని పిలవండి. ఒకటి మాత్రం ఖచ్చితంగా ఉంది – జీవితంలో ఒకే ఒక వస్తువు ఉంటుంది. అత్యంత లోతుగా, జీవితం ఒక ఐక్యత. మీరు దానిని మీకు నచ్చిన విధంగా పిలవవచ్చు. శాస్త్రవేత్తలు దీనిని పదార్ధం అని పిలిచేవారు, ఇప్పుడు వారు దానిని విద్యుత్ అని పిలవాలని నిర్ణయించుకున్నారు. మతపరమైన ప్రజలు దానిని దేవుడు అని పిలవాలని నిర్ణయించుకున్నారు, మతం లేని వ్యక్తులు దానిని ప్రపంచం అని పిలవాలని నిర్ణయించుకున్నారు.
(ఇంకా ఉంది )




భారత దేశంలో చాలా మంది భక్తి పేరిట అమాయకులను మోసం చేస్తుంటారు. దైవం పేరు చెప్పుకొని అమాయక ప్రజలను మోసం చేసేందుకు దొంగ బాబాలు ఎక్కడ పడితే అక్కడ ఉన్నారు. రీసెంట్ గా ఓ వ్యాపార వేత్తను బురిడీ బాబా ఏకంగా కోటి రూపాయలకు పైగా మోసం చేసి దొచుకెళ్లాడు. తాజాగా మహిళలపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న రజనీశ్ గ్రోవర్ అలియాస్ అశోక్‌కుమార్‌పై పోలీసులు నిఘా పెట్టారు. ఇప్పటికే ఆయన గురించి పూర్తి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. బయటకు మాత్రం నీతిగా భోదనలు చేస్తూ భక్తి ప్రవచనాలు చేస్తూ...లోపల మాత్రం రాసలీలలు నడిపిస్తున్నారు. భక్తి పేరుతో ఎంతో మంది అమాయక మహిళలను, యువతులను మాయమాటలు చెప్పి మోసం చేసిన దొంగబాబా గుట్టు ఓ మహిళ బయట పెట్టింది. తాజాగా రజనీశ్ గ్రోవర్ అలియాస్ అశోక్‌కుమార్ అనే బాబాపై జైపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన వద్దకు వచ్చిన మహిళా భక్తులకు మత్తు మందు కలిపిన బిస్కట్లు పెట్టి వారిపై లైంగిక వాంచ తీర్చుకొని ఆపై ఫోటోలు తీస్తూ పైశాచిక ఆనందం పొందేవాడని జైపూర్‌కు చెందిన 22 ఏళ్ల మహిళ కేసు పెట్టింది. అంతేకాదు మహిళా భక్తులను ముంబై, గోవా వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఎంజాయ్ చేసేవాడని అందులో ప్రస్తావించింది. ఢిల్లీలో ఛత్తర్ పూర్ కేంద్రంగా చేసుకొని అశోక్ కుమార్ నిర్వహించే సత్సంగ్ కార్యక్రమాలకు భక్తితో తాను హాజరయ్యేది. ఈ పరిచయంతో ఆ మహిళ ఓ షాప్ ప్రారంభించగా ఆ షాప్ ఓపెనింగ్ కి అశోక్ కుమార్ ఆహ్వానించింది..అంతే కాదు ఆ రోజు ఆమె ఇంటిలో బసచేసిన బాబా.. ప్రసాదం పేరిట మత్తుమందు కలిపిన బిస్కట్లు ఇచ్చి ఆ మహిళ, ఆమె తల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు.



సీరియల్

# యూనివర్సిటీ

పాంచజన్య

“ సార్ ..స్టీఫెన్ రాజా గారు మీకోసం వచ్చారు ...”పి ఏ వినయంగా చెప్పాడు

“ స్టీఫెన్ రాజా నా ..వాడేవడయ్యా ..ఎప్పుడు ఆ పేరు వినలేదే ...”జయరాం పి ఏ వంక చూస్తూ అన్నాడు

జయరాం ప్రతి పక్ష నేత విజయభాస్కర్ కు కుడి భుజం ..ఆయన ఎంత చెపితే అంత . రానున్న రోజుల్లో విజయభాస్కర్ తప్పకుండా గెలుస్తాడని ఇప్పటికే జనం అనుకుంటున్నారు . జనమే కాదు విజయ భాస్కర్ కోసం జయరాం చేయించిన సొంత సర్వే లో కూడా అదే నిజమయ్యింది . దానితో రోజు ఎవరో ఒకళ్ళు జయరాం ను కలుస్తూనే ఉన్నారు , పార్టీలోకి వస్తామని

“ అదేనండి .యునివర్సిటీ ప్రొఫసర్ .మీ చుట్టూ నాలుగు రోజులనుంచి తిరుగుతున్నాడు ..”

“ యా గుర్తుకొచ్చింది ...అయినా అతనికి మనతో పనేముంది ..కొంపదీసి ఎం ఎల్ ఏ టిక్కట్టు కావాలంటాడ ఏమిటి ..”

“ లేదు సార అతనికి అంత సీన్ లేదు ...”

“ మరి ..”

“ యునివర్సిటి వి సి పోస్టుకి అనుకుంటా...’

" వి సి పోస్టా ?..అలు లేదు చులు లేదు అల్లుడి పేరు సోమ లింగం అన్నారట వెనకటికి ....యలక్షన్లు జరగాలి మనం గెలవాలి ....ఎదో ఒకటి చెప్పి పంపు ..."
" చెప్పను సార ..కాని స్వాతి ముత్యం లో కమల హాసన్ లా పట్టు విడవకుండా తిరుగుతున్నాడు .."
" సరే రమ్మను ..అదేదో నేనే చెపుతాను.." ఆనాడు జయరాం కాస్త చిరాగ్గా
పి ఏ బయటకి వెళ్లి స్టీఫెన్ రాజాని వెంట బెట్టుకు వచ్చాడు
స్టీఫన్ రాజా రావటం రావటం తోనే జయరాం కాళ్ళ మీద పడి పోయాడు
"అయ్యో మాస్టారు లేవండి మీఎరు చదువుకున్నవాళ్ళు..." అంటూ కంగారు పడ్డాడు జయరాం
" మీరు పెద్దవాళ్ళు ..మీకు నమస్కారం చెయ్యటం లో తప్పులేదు .." అంటూ నసిగాడు రాజా
" నమస్కారం చెయ్యండి కాని ఇలా కింద ఆపాది పొరలు దండాలు పెట్టొద్దు ..చూసే వాళ్ళకు బాగుండదు ..ఎవరన్నా పత్రికల వాళ్ళు చూస్తే ..వార్తలు వండి వడ్డిస్తారు .ఇంతకి ఏ పని మీద వచ్చారు ."
"అదే సార్ ...వి సి ..పోస్టు .."
"ఇంకా ప్రభుత్వం రాలేదుగా ...నలుగు నెలలు ఓపిక పట్టండి ..ఇప్పుడున్న వి సి మీద చాల గొడవలు జరుగుతున్నట్టు ఉన్నాయి .."
" అవును సార్ .తన ఇష్టం వచ్చి నట్టు చేస్తున్నాడు ..."
"ఇంకెంత కాలం ఉంది అతని సర్వీసు ..."
" ఉంటుందండి మరో రెండేళ్ళు .."
" మరి మీరు రెండేళ్ళు ఆగాలి కదా .."
"మీరు తలుచుకుంటే అదెంత సార్ ..."
" అదేమిటి అతను దిగి పోతే కదా మీరు ఆ సీట్లో కూర్చునేది ..."
" అవుననుకోండి ..."
" మరి .."
""" మీరు ఉ అంటే ..నేను అతన్ని దించే పనిలో ఉంటా...."
" అది అంత తేలికా ..."
" ఈ రోజుల్లో ఏముంది సార్ ...కుర్రాళ్ళకి నాలుగు డబ్బులు పడేస్తే ధర్నాలు చేస్తారు అదే పనిగా దానితో విసిగి పోయి అతనే రాజీ నామా చేస్తాడు "
' మీరు మాకన్నా పెద్ద రాజకీయ నాయకుల్లా ఉన్నారే .."
" ఎదో అంత మీ అభిమానం .."

" సారే ..మీరు ఆ పని మీద ఉండండి ..ప్రభుత్వంఏర్పడే వరకు రాకండి మళ్ళీ ..''అలాగే సార్ ..''ఎదో భరోసా దొరికినట్టు ఆనందంగా అక్కడనుంచి వెనుతిరిగాడు రాజా

★★★

" అన్నా ...డబ్బులు కావాలి ..''రాజేంద్ర స్టీఫెన్ రాజా కి ఎదురుపడి అడిగాడు
"ఏమి ఇరగ దీసావని ఎప్పుడు డబ్బులు డబ్బులు అంటావు ..''
"మొన్న కుర్రాళ్ళను పెట్టి గొడవ చేయించా కదా సార్ , పేపర్లో కుడా వచ్చింది ..''
" ఆహా అది నీ ప్రతాపమేనని అందరు అనుకుంటున్నారు ..తూ " అంటూ ఊసాడు స్టీఫెన్ రాజా
" అమరి ఎవరి ప్రతాపం సార్ ..'' కోపం తో ఉగి పోయాడు రాజేంద్ర
" నీకు తెలియదా ... అంతా ఆ వామ పక్ష విద్యార్థులే చేసింది ...పోలీసులు రాగానే నువ్వు వెనెక్కి తిరిగి చూడకుండా పారిపోయింది నాకు తెలియదా ..''
స్టీఫెన్ రాజా మాటలకు గొంతులో తడి ఆరిపోయింది రాజేంద్రకి ..
" అదికాదు అన్నా పోలీసులను చూడగానే భయం వేసింది ..''
" అంత భయపడే వాడికి నికేందుకురా రాజకీయాలు ...బుద్దిగా చదువుకో..'' అంటూ కోప్పడ్డాడు
" రాజేంద్రకి ఏమి మాట్లాదాడ్లో అర్ధం కాలా ..మనసులో మాత్రం ఎదో ఒకటి చేసి తన యునివర్సిటీ లో తను అంటే ఏమిటో నిరూపించుకోవాలని ఆ క్షణాన నిర్ణయించు కున్నాడు

(ఇంకా ఉంది )




# మనసుకి వయసు అడ్డం కాదు

కుమారుడితో కలిసి ఢిల్లీలో ఉంటున్న రోషిణికి ఎడమ కాలి మోకాలినొప్పి మొదలైంది. మెట్లు ఎక్కడం, నడవడం కష్టంగా మారింది. ఆమె ఎడమ మోకాలికి ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు గుర్తించారు. కుడి చూపుడు వేలు బల హీన పడింది. ఫిజియో థెరపీ మొదలు పెట్టింది.
“ఈ టైమ్లో అమ్మకు జిమ్ అవసరం ఉంది’ అనుకున్నాడు ఆమె కుమారుడు. ఫిట్నెస్ కోచ్ అయిన అజయ్.
68 సంవత్సరాల వయసులో తొలి సారిగా జిమ్లోకి అడుగు పెట్టింది. రోషిణి.. మెల్ల మెల్లగా ఆమెకు సాంత్వన చేకూరింది.

స్ట్రెచ్చింగ్, మూమెంట్ ఎక్సర్సైజ్ లతో మొదలుపెట్టి వర్కవుట్స్ను ఎంజాయ్ చేయడం మొదలుపెట్టింది. రెగ్యులర్ ట్రైనింగ్ వల్ల చేయి బలప డింది. రోజువారీ పనులు కష్టంగా అని పించేవి కాదు. జిమ్ ఉత్సాహం ఆమెను వెయిట్ లిఫ్టింగ్ వైపు తీసుకువచ్చింది. ఇప్పుడు రోషిణి ట్రాబ్బార్ డెడ్ ఫ్ట్ 97 కేజీల బరువు ఎత్తుతుంది. 80 కేజీల కన్వెన్షల్ డెడ్లిఫ్స్ చేస్తుంది. 50 కేజీల స్క్వాట్స్ చేస్తుంది. 120 కేజీల లెగ్ ప్రెస్ చేస్తుంది. 4 నిమిషాల పాటు ప్లాంక్ పట్టుకోగలదు. ప్రతిరోజూ రెండు గంటలు ఫ్రెంత్ ట్రైనింగ్, కార్డియో చేస్తుంది.

‘దువ్వెన పట్టుకోవడం కూడా కష్టమే అని ఒకప్పుడు డాక్టర్లు అమ్మ గురించి చెప్పారు’ అని గతాన్ని గుర్తు చేసుకున్నాడు అజయ్. ఇమ్లో వర్కవుట్స్ పుణ్యమా అని ఇప్పుడు రోషిణికి ఇన్స్టాగ్రా ఖలో వేలాదిమంది ఫాలోవర్స్ ఉన్నారు. వారు ఆమెను ప్రేమగా వెయిట్ లిఫ్టర్ మమ్మీ’ అని పిలుచుకుంటారు.
డైట్ విషయానికి వస్తే... ‘ఎలాంటి రిస్ట్రిక్షన్లు లేవు. నాకు దహి బల్లే అంటే చాలా ఇష్టం. అలా అని అదేపనిగా తినను. అప్పుడప్పుడు మాత్రమే తింటాను. ఏదైనా ఎక్కువ తీసుకోవడం మంచిది కాదు’ అంటుంది ఇంటి భోజనాన్ని ఇష్టపడే రోషిణి. వచ్చే సంవత్సరం అమెరికాలో జరిగే ‘వరల్డ్ స్ట్రెంత్ గేమ్స్’ కే ఆమెకు ఆహ్వానం అందింది. ప్రస్తుతం రోషిణి ఆ ఈవెంట్ కోసం ప్రాక్టీస్ చేస్తోంది. ‘ఒకప్పుడు నేను ఇంటికే పరిమితమయ్యేదాన్ని ఇప్పుడు మాత్రం బయటికి వెళుతున్నాను. రకరకాల కార్యక్రమాలలో – పాల్గొంటున్నాను. ఇప్పుడు సంతోషంగా ఉంది’ అంటుంది రోషిణి.
‘సీనియర్ సిటిజన్స్ జిమ్లో వ్యాయామాలు చేసినప్పుడు అది వాళ్లకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, వారి నుంచి యువతరానికి సందేశం అందుతుంది’ అంటున్నాడు అజయ్.



# ఓడిన గెలుపు



వాడపల్లి పూర్ణ కామేశ్వరి

ఐతే ఆమె కోపంలో న్యాయం, ఆమె ఆక్రోశానికి ఒక కారణం లేకుండా ఎప్పుడూ ఆమె విరుచుకు పడింది లేదు. ఎంత గంభీరంగా కనిపిస్తారో చలోక్తులు విసరడంలోనూ అంతే దిట్ట. ఆమె సెటైర్లు విసురుతుంటే పంటికిందే నవ్వును నొక్కేసుకునేదాన్ని నేను. ఆమెకు నా పై ప్రత్యేక అభిమానం వుండేది. అప్పుడప్పుడూ ఆ ప్రత్యేక అభిమానాన్ని కనపరిచినా, నేనెన్నడూ దాన్ని నాకు అనుకూలంగా ఉపయోగించడానికి ప్రయత్నించలేదు. అదే లక్షణం ఆమె అభిమానాన్ని చూరగొన్న కారణమూ అయ్యి ఉండవ్వచ్చు.

తప్పు చేసిన ఎవ్వరినీ స్పేర్ చేయడం అనేది మనస్విని గారి ఆఫీసులో జరగదు. మనస్వినిగారి ఆమోదానికి పంపే ఫైల్ అంటేనే ఒకటికి నాలుగు సార్లు చూసుకుని పంపించే అలవాటే అందరికీ. ఐనా సరే, ఫైలు బయటకి వచ్చే వరకూ అందరికీ ఒంట్లో వణుకే. అందుకేనేమో సిబ్బంది నోళ్ళల్లో ఆవిడకు అమ్మోరుగా నిక్–నేమ్ స్థరపడిపోయింది. అంతటి టెర్రర్ లేడీ, ఆ రోజు ఇంటర్వ్యూకి వచ్చిన వారిలో ఐదు నిముషాల్లో హిమను ఎంచుకోవడం చూసి నేను ఆశ్చర్యపోయాను. అబ్బుర పడ్డాను. ఆ రోజు ఏడుగురు ఆ సెలెక్షను కోసం వచ్చారు. నాకింకా అది కళ్ళల్లో మెదులుతోంది. హిమబిందు నన్ను మొదటిసారి కలిసిన ఆ రోజు. ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని చదవడానికి నేను శ్రీకారం చుట్టిన రోజు. ఆ అవకాశం నాకు లభించిన రోజు.

# సీరియల్

బ్రిగేడియర్ జెనరల్ గా మా శిక్షణా కేంద్రానికి మనస్వినీ దేవి గారి పోస్టింగ్ జరిగింది. వారు మాకు అధికారిగా రాబోతున్నారని తెలిసినప్పటి నుంచీ ఆఫీసంతా కలవరం రేగింది. వారు జాయిన్ అవ్వడానికి పదిహేను రోజులున్నా, ప్రతీ రోజూ వారి గురించి ఏవో విషయాలు సేకరించి కంగారు పడడం ఆఫీసులో షరా మామూలైపోయింది. మనస్విని గారి అనేక పోస్టింగుల్లో ఇదీ ఒకటి. వారి తల్లిగారి ఆరోగ్య పరిస్థితి రీత్యా కొంచం ఒత్తిడి తక్కువగా వుండే పదవిని కోరుకోవడం వల్ల శిక్షణా కేంద్రంలో వేసారని వార్తలు వస్తూ వున్నాయి. ఆ మాట సిబ్బందికి కొంత ఊరట కలిగించినా, ఆమె మనస్తత్వం తెలిసిన కారణంగా అప్రమత్తం తప్పదనుకుంటున్న వారూ కొందరు లేకపోలేదు.

తల్లిగారి అనారోగ్య కారణంగా కాస్త చూసీ చూడనట్టు వుంటారేమోనన్న ధీమా మరి కొందరిది. ఎక్కడ పదవినలంకరించినా కొత్త పనులను పుట్టించడమూ, అవి సక్రమంగా నెరవేరేవరకూ విడవకుండా చీల్చి చండాడం ఆమె గుణం అని చాలా కొద్దిమందికే తెలుసు. ”హరితా, ఇక నుంచీ నీ పని గోవింద!! అమ్మోరు హయాం మిశ్రాగారి హయాంలా కాదు. ఆయన ఉన్నారా లేదా అన్నట్టుండేది మన ఆఫీసంతా. పనులన్నీ షరా మామూలుగా జరిగి పోతూ వుండేవి. ఈవిడ అలా కాదు. శిక్షణ దగ్గర నుంచీ హాస్టల్ వరకూ, వసతుల దగర నుంచీ కాంటీను వరకూ వేటినీ విడువరుట. ప్రతీదీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, లోటుపాట్లను గమనిస్తూ, సదరు బాధ్యులను ప్రశ్నించి చీల్చి చెండాడతారుట. మిశ్రాగారి హయాంలో అన్నీ బబ్బున్నాయి. ఏదో కాలక్షేపంగా నడిపిస్తున్నాము.

ఈవిడ హయాంలో ఇప్పటికిప్పుడు ఒక్కసారిగా పకడ్బందీ చేయడం కష్టం. ఇక నీ విషయం మరీ కష్టం. సూపరిటెండెంటు గారు మిగిలినవి చూసుకుంటారు. మీరు వైయక్తిక సచివులు. ‘అమ్మోరు’ అధికారిగా వస్తన్నారు. వెంటనే ట్రాన్స్ఫర్ అప్లికేషన్ పెట్టుకున్నావో బతికి పోతావు. లేక పోతే ఆమె పెట్టే తిప్పలకు మంచం పట్టాల్సిందే” వేళాకోళం చేసింది సంజన.

“రాజీనామా ఇచ్చెయ్యండి మేడం. నాకు తెలిసి అదే చక్కని పరిష్కారం. మేమంటే ఎక్కడో అడ్మిన్ సెక్షన్ లో ఆవిడకి ఆమడ దూరంలో వుంటాము. మీకు అలాంటి సౌకర్యం కూడా లేదు. నీడలా ఆమె వెంటే ఉండవలసిన పర్సనల్ సెక్రెట్రీ పోస్టును అధిరోహించి ఉన్నారు. పారిపోయే అవకాశమూ లేదు. నిలబడ్డా కూర్చున్నా వెంటే వుండాలి. కత్తి మీద సాము లాంటి వ్యవహారమే సుమీ. ఏదో అనేసాను కానీ, ఇప్పటికిప్పుడు రాజీనామా పత్రం ఇస్తే ఇస్తే మాత్రం యాజమాన్యం ఒప్పుకుంటుందేఁవిటి! ససేమిరా అంటారు. అంచేత ఏ సిక్ లీవో పెట్టుకుని చల్లగా జారుకుంటే మంచిది” ఉచిత సలహా పారేసాడు వెంగళరావు. వెటకారంగా మాట్లాడితే కానీ రోజూ పుర్తి అవ్వని వాడి మీద విసురైన ఓ చూపు విసిరి ఊరుకున్నాను.

కంటోన్మెంటు వారి ఆధీనంలోని భూములను పరిరక్షించడమూ, వాటి వినియోగ నిర్వహణ బాధ్యతా ఈ డిపార్టుమెంటు ముఖ్య ఉద్దేశ్యం. డిఫెన్సు వారి అనేక శిక్షణా కేంద్రాల్లో అనేక పోస్టింగులను చూసిన బ్రిగేడియర్ ర్యాంకు అధికారులను వారి సర్వీసు చివరలో ఇక్కడ నియామకం చేస్తూ వుంటారు. ఆ విధంగా జరిగిన ఈ నియామకంతో ఇక్కడికి రాబోతున్నారు మనస్విని.

ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ అన్నిటికీ శిక్షణ ఇచ్చే సంస్థకి ఉన్నతాధికారి (డీన్)గా మనస్విని గారు పదవీ విరమణ చేసి మా ఆఫీసుకి వస్తున్నారు. ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కు ప్రత్యేకంగా స్థాపించ బడిన కేంద్రం అది. దేశ రక్షణలో కీలకపాత్ర పోషించే ఇంటెలిజెన్స్ వింగ్ కి శిక్షణ జరిగే కేంద్రం. ఆ కేంద్రంలో సుమారు ఆరేళ్ళపాటు సేవలనందిచిన ఆమె ఇప్పుడు ఇక్కడ మాత్రం విశ్రాంతి తీసుకుని ఎందుకుంటారు? బ్రిటీషువారి పాలన నుండీ, కేంద్ర ప్రభుత్వ అధికారుల బంగళాలకు మాలీలను నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అలా వచ్చిన ఆనవాయితీ ఇప్పటికీ కొన్ని మంత్రిత్వ శాఖల్లో కొనసాగుతూనే వుంది. అలా నియమించబడిన వ్యక్తే హిమబిందు.

తప్పని పరిస్థితులలో, తన కుటుంబాన్ని పోషించు కోవలసి వచ్చి పనిలో చేరిన హిమబిందు అతి కొద్ది రోజుల్లోనే ఆ ఇంట్లో ఒక అంతర్లీన భాగమైపోయింది. డాక్టర్ అమృత గారి పెంపుడు కూతురు అనిపించుకునేంతగా ఆమెకు చేరువైంది. ఎన్నో సేవలు

చేసింది. మూడేళ్ళ క్రితం ఆవిడకు సుస్తీ చేసినప్పుడు హిమ నాతో అన్న ఆ మాటలు నాకింకా చెవుల్లో మారు మ్రోగుతూనే ఉన్నాయి.

"మనస్విని గారి కోసమో, జీతానికి పని చేస్తున్నానన్నదాని కోసమో కాదు నేను ఆమెకు సేవలు చేస్తున్నది. అమ్మాచి గారి కళ్ళల్లో నాపై వున్న అవ్యాజ్యమైన ప్రేమ కోసం. ఎవ్వరితోనూ మాట్లాడలేని సమయంలో కూడా ఆమె మొహంలో నన్ను చూసినపుడు వెలిగే ఆ కాంతి కోసం. ఆమె చిందించే సంతృప్తి కరమైన చిరునవ్వు కోసం. ఆ చిరునవ్వే నా పై ఆమెకున్న ప్రేమకు నిదర్శనం. ఆ ప్రేమ కోసమే నేను ఆమెకు సేవలు చేసేది. జీవితపు అనేక మజిలీల్లో ప్రేమను పొందలేక పోయిన నాకు ఆ ప్రేమ ఎంతో అపురూపమైనది. ఇప్పుడు ఆమె ఒక చంటి పిల్లతో సమానం. అలా చూసుకోవడం నా ధర్మమే కాదు, నా మనస్సాక్షి నాకు చూపుతున్న బాట కూడా. ఒక దిక్కుతోచని స్థితిలో ఆ ఇంటికి నేను వెళ్ళాను. అలాంటి స్థితిలో వున్న నాకు 'జీవితమంటే అంతులేని ఒక పోరాటమే, కానీ దాన్ని అందమైన బాటలో నడుపుకోవడం మనచేతుల్లోనే వుందని' అమ్మ నాకు నేర్పారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి భార్యలకు నూరి పోసినట్టు నాకూ ధైర్యాన్ని నూరిపోసి మానసికంగా కుంగిపోయిన నన్ను మళ్ళీ మామూలు మనిషిని చేసారు. మమతానుబంధం కన్నా మానవతా బంధం మిన్న అన్న సూత్రాన్ని నేను ఆమె జీవన శైలిలో చూశాను. మినీ అంటూ ముద్దుగా పిలుచుకునే తన కూతురితో సమంగా నన్ను ప్రేమించేవారు. అగమ్యగోచరంగా నాకు కనిపిస్తున్న జీవితాన్ని ఎంతో అర్థవంతమైనదని నాకు ధైర్యం నూరిపోసినది మాతృమూర్తే. అమ్మంటేనే తెలియక అత్త గారి ప్రేమలో అమ్మ ప్రేమను పొందుతున్న నాకూ కొన్నేళ్ళకే అదీ దూరమైంది. నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకునే నా భర్తను నానుండి దూరం చేసింది విధి. అన్నీ కోల్పోయి, ఎవరూ లేని నాకు అమితమైన ప్రేమను ఆమె అందించారు"

నీళ్ళు గిర్రున తిరుగుతున్న కళ్ళను తుడుచుకుంటూ అంది హిమ.

ఆ రోజు మొదటి సారి ఆఫీసుకి వచ్చి, బేలగా చూస్తూ, ఏడుగురిలో ఎంపికైన ఆ హిమేనా ఈమె అనిపించింది.

ఐతే, ఆ ఒక్క ఇంటర్వ్యూ ద్వారా మనస్విని గారినీ హిమనూ అర్థం చేసుకునే అవకాశం నాకు కలిగింది. ఆవేళ ఇంటర్వ్యూల రోజు. దరఖాస్తులూ, వారివారి వివరాలతో తయారు చేసిన ఫైళ్ళన్నీ సిద్ధం చేసి వుంచాను. ఆఫీసు సిబ్బందంతా వారివారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. మీటింగుకి వెళ్లిన మేడం గారు వచ్చాక ఏడుగురునీ ఇంటర్వ్యూ చేసి అందులో ఒకరిని ఎంపిక చేయాలి. వారికి ఆమోదమైతేనే ఆ వచ్చిన వారిలో ఒకరికి ఆ ఉద్యోగం దొరుకుతుంది. ఇంచుమించు అందరికీ ఆ ఉద్యోగం అత్యవసరమైనదే. ఐతే అందులో హిమది మరీ క్లిష్ట పరిస్థితి. రెక్కాడితే కానీ పిల్లలకు ముద్ద పెట్టలేని స్థితి. అప్పుడే అడుగులు వేస్తున్న పాపాయి, అప్పుడే బడికెళ్ళడం మొదలెట్టిన బుజ్జాయి. పట్టుమని పాతికేళ్ళు దాటీదాటగానే భగవంతుడింత చిన్న చూపు చూసాడు. విపత్తులో భర్తను పోగొట్టుకుని ఇద్దరు పిల్లలతో మోడుగా నిలిచిన ఒంటరి స్త్రీ.

ఆఫీసు సూపరింటెండెంటు విజయగారు చెప్పగా హిమ కథ చూచాయగా తెలిసింది నాకు.

భయ పడకుండా మాట్లాడమని హిమకు ధైర్యం చెప్పి కూర్చోపెట్టి విజయగారు వెళ్లిపోయారు. నా చిరునవ్వుకు పెదాలపై చిరునవ్వు పులుముకుని బదులిచ్చిందే కానీ ఆమె ముఖంలోని ఆందోళన నాకు స్పష్టంగానే కనిపించింది.

ఆరుగురూ ఒక్కొక్కరిగా లోపలికి వెళ్ళి రావడమైంది. ఇక హిమ వంతు. కను సైగతో ఆమెను లోపలికి పంపాను. ఆమె ఫైలు తెరచి పెట్టుకుని ఆమె గురించి క్షణాల్లో తెలుసుకున్నారు మనస్విని గారు.

గద్గద స్వరంతో, రెండు చేతులూ జోడించి "నమస్కారం మే...డం" అంది హిమ గుండ్రంగా తిరిగే పెద్ద కుర్చీలో ఆసీనులై వున్న ఆమెను చూస్తూ.

అంతలోనే "హలో", ఫోను మోగగా మాట్లాడ సాగారు మనస్విని గారు. విశాలమైన గదిలో ఒక మూలగా నిలువెత్తు చెక్క గడియారం ఉంది. దాని పెండ్యులం పెద్దగా ఉండి అటూ ఇటూ ఊగుతోంది. ఆ నిశబ్దాన్ని ఛేదిస్తూ ఠంగ్ ఠంగ్ మని మూడు గంటలు కొట్టింది. అందమైన ఫ్రేములతో అలంకరించబడిన చేతి పెయింటింగులు గదిలో గోడలకు

అక్కడక్కడా అందంగా అమర్చి వున్నాయి. ఓ వైపు పెద్ద టేబుల్, దాని చుట్టూ పది కుర్చీలు వేసి వున్నాయి. చిన్న స్థాయి అత్యవసర మీటింగులకన్నట్టుగా. పొడవాటి ఫ్రెంచ్ డోర్స్ కి పలుచటి కర్టెన్లు వేసి వున్నాయి. చక్కటి వెలుతురుతో గదంతా ప్రకాశిస్తోంది. ఇంత పెద్ద గదా అని ఆశ్చర్యంగా చూస్తున్నది హిమ.

"ఎవరి ద్వారా తెలిసి ఈ పనికి నువ్వు అప్లికేషన్ పెట్టుకున్నావు?" గంభీర స్వరంతో అడుగుతున్న మనస్విని గారి మాటకు మళ్ళీ ఆమె వైపు చూస్తూ.

"శివ ప్రసాద్ గారు మా బావగారు. విజయ మేడం గారి సలహా మేరకు, శివగారు చెప్పగా" బెరుకుగా చెప్పింది.

"బంగళా లో పనంటే, ఎంత క్లిష్టమైనదో చెప్పే ఉంటారు. నా ఇంట్లో మా అమ్మా నేనూ తప్ప మరెవ్వరు ఉండరు. నిన్ను చూడ్డానికంటూ చుట్టాల రాక–పోకలూ ఇక్కడ తగదు. ఇది నీ పని స్థలం. పని చేస్తున్న చోట పాటించాల్సిన క్రమశిక్షణా నియమాలన్నీ తూ చా తప్పకుండా పాటించాలి. నువ్వు ఇక్కడే ఉండడానికి ఔట్హౌస్ లో ఏర్పాటు ఉంటుంది. నాకు క్రమశిక్షణ చాలా ముఖ్యం" మిగిలిన విషయాలన్నీ ఆఫీస్ లో నా సెక్రటరీ ద్వారా తెలుసుకోవచ్చు. ఆమె ఫైలు చూసిన ఐదు నిముషాలలో ఆ రోజు వచ్చిన వారిలో బంగళాలో పనికి ఆమే సరైనదని అంచనా వేసి ఆమెను నియమించడానికి నిశ్చయించిన మనస్విని గారి శక్తి సామర్థ్యాలు అప్పటికి నాకు బోధ పడలేదు. హిమకున్న అవసరమైతే నాకు తెలిసిందే కానీ, ఎంతవరకూ బంగళాలో ఆమె నిలదొక్కుకో గలదోనన్న అనుమానం మాత్రం నా మనసులోంచి తొలగలేదు.

"ఆర్డర్లు తయారు చేయి హరితా" మేడంగారు చెప్పగా సరేనన్నానే కానీ నాకు సంశయం మాత్రం పోలేదు. నా గదికి నెమ్మదిగా వచ్చిన హిమ "మేడం" అని పిలిచింది.

ఫైల్ లో మునిగిపోయిన నేను తలెత్తి చూసాను.

"కంగ్రాచులేషన్స్ హిమా" అన్నాను. మేడం గారు ఇంత తేలిగ్గా ముగిస్తారని నేనూ అనుకోలేదు. నువ్వు చాలా అదృష్టవంతురాలివి, అన్నాను. నా వైపు సందేహంగా చూస్తున్న హిమ మోహంలో ఇంకా కలవరం కనబడుతోంది. నొసటన ఒక చిన్న నల్ల బొట్టు కనీకనిపించకుండా ఉంది. అప్పాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి, జాయినింగ్ రిపోర్ట్ లో ఆమె సంతకం తీసుకుని విధివిధానాలన్నీ ఆమెకు సవివరంగా చెప్పాను. ఆమెకు వచ్చే జీతభత్యాల గురించి వివరించాను. ఆమె గురించిన వివిరాలన్నీ అప్పుడు తెలుసుకున్నాను. బాధ అనిపించినా కనబరచకుండా అమెను ప్రోత్సహిస్తూ మాట్లాడాను.

చిన్నపిల్లలతో, కొత్త రకమైన బాధ్యతలతో అనుకోని మలుపుతో జీవితాన్ని పునఃప్రారంభించి కొన సాగించాల్సిన అగత్యం. అంతకు మించి అవసరం. హిమ బంగళాలో పనికి చేరిన రెండు సంవత్సరాలు ఇక్కడే ఉన్నారు. ఆ తరువాత మనస్విని గారికి బదిలీ అవ్వడంతో కేరళకు వెళ్ళిపోయారు. ఆమెతో పాటు హిమా పిల్లలు కూడా వెళ్ళిపోయారు. అక్కడే మాటలు నేర్చిన కుందన ఆ భాషలోనే డాక్టర్ అమృతగారిని అమ్మాచీ అంటూ పిలవడంతో అందరికీ అమ్మాచి అన్న పిలుపే అలవాటైయ్యింది. హిమ అమృత గారికి పెంపుడు కూతురైతే కుందన ఆరో ప్రాణమనే చెప్పాలి.

అలా కేరళకు వెళ్ళిన మనస్వినిగారికి మళ్ళీ ఇదే తదుపరి పోస్టింగ్. నేనింకా అక్కడే ఉడడంతో, మళ్ళీ మరో టెన్యూర్ వారికి సెక్రెట్రీగా పనిచేసే అవకాశం ఏర్పడింది.

ఆ రోజు చూసిన హిమకూ, మరో ఏడేళ్ల తరువాత చూస్తున్న హిమకూ ఎంతో తేడా కనిపించింది. కేరళలో నియామకంలో ఉన్న కాలంలోనే తనకూ పిల్లలకూ ఎంతో ఆసరాగా నిలిచిన ఒక్కగానొక్క దిక్కూ పోయారు. కొడుకుపోయిన దుఖాన్ని గుండెల్లో మోస్తూ కూడా అత్తగారు హిమను కన్న కూతురిలా చూసుకునేవారు. ఆర్థిక ఇబ్బంది వల్ల ఉద్యోగానికి రాక తప్పలేదుకానీ ఆ ఇంట ఆదరణ మాత్రం ఎన్నడూ కొరవలేదు. అటువంటి అత్తగారూ పోయారని విని చాలా బాధ పడ్డాను. కానీ, అన్ని బాధలనూ అధిగమించగల మనోధైర్యాన్ని నూరి పోసారు డాక్టర్ అమృతగారు.

అలాంటి ఆ అమృతమూర్తి ఇప్పుడు చివరి దశలో వుండడం, ఏడేళ్ళ తరువాత మళ్ళీ వారితో నాకు అనుబంధం ఏర్పడడమూ జరిగింది. అమ్మాచీ ఆరోగ్య పరిస్థితి నెమ్మదిగా క్షీణిస్తోంది. ఎలాంటి జబ్బూలేదు. వృద్ధాప్యం, అంతే. మొదటి పోస్టింగ్ లో పెద్దపులిలా వచ్చిన మనస్విని గారి తీరుకీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. ఆరు నెలలుగా ఆమెను చూస్తున్నాను. జీవితాన్ని కాచి

# సీరియల్

వడపోసిన కారణంగానేమో, నా మటుకు నాకు అప్పుడు అమ్మోరు అని అనిపించిన ఆమె ఇప్పుడు అమ్మగానే అనే అనిపించారు. అమ్మను కాపాడుకోవాలని తపించి పోతున్న ఆమెను చూసి జాలి వేసింది. "వ్యాపార జగత్తులో శిఖరాన్ని చేరిన నాకు పనితప్ప వేరేమీ తెలియదు. వ్యాపార వేత్తలలో నేను విజయానికే ప్రతీకగా నిలిచాను. సంపాదన తప్ప నాకు మరే ఆనందమూ తెలియదు. జీవితమంతా దానికే అంకితమయ్యాను. ఇప్పుడు ఈ మరణ శయ్య మీద రోజులు లెక్క పెట్టుకుంటున్నాను. జీవితపు అంతిమ ఘడియల్లో నేను ఒక్క సారి ఆత్మ పరిశీలన చేసుకుంటే, ఇన్నాళ్ళూ నేను గర్వగా సంపాదించిన పేరుగానీ డబ్బుగానీ ఈ నిశి రాతిరిలో నా ప్రాణాలు కాపాడడానికి ఎందుకూ కొరగావని నాకు అనిపిస్తోంది. నా ప్రాణాలను నిలబెట్టడానికి ఏర్పరిచిన యంత్రాల శబ్దములో నాకు మృత్యు దేవత ఊపిరి చప్పుడు వినిపిస్తోంది. జీవితంలో బతకడానికి సరిపడా డబ్బు సంపాదించాకా మనం ఆలోచించాల్సిన విషయాలు వేరే ఉన్నాయి. కళలూ, సేవ, ఆత్మ సంతృప్తి కలిగించే అనేక కార్యాలు. ఇలా డబ్బుకు ఆవతల చాలా పెద్ద ప్రపంచముందని నాకు చాలా ఆలస్యంగా తెలిసింది. డబ్బు వెనుక పరుగులు పెడుతూ డబ్బుకు మాత్రమే విలువనిస్తూ మనిషి మర-మనిషిగా మారిపోతున్నాడు. మనం అబద్ధమైన కాల్పనిక జగత్తును సృష్టించుకున్నాము.

(ఇంకా ఉంది )

## వైరల్


ఆడపిల్ల అయితేనేమి తండ్రి మరణం తో కుటుంబ బాధ్యత నెత్తికి ఎత్తుకుని ,పది మంది చేత శభాష్ అనిపించుకుంటోంది . తండ్రి నడిపిన సెలూన్ నడుపుతూ కుటుంబానికి కొండంత అండగా నిలబడుతోంది



## నాలుగో కోతి



# మనుషుల్ని అర్థం చేసుకోవటం ఎలా?



డా. మణికంఠ M.D

మనుషుల స్వభావాల గురించి మనం మాట్లాడుకోవడం మొదలుపెడితే వినిపించే మాటల్లో ఎక్స్ ట్రావర్ట్స్, ఇంట్రావర్ట్స్ అనేవి ముఖ్యమైనవి! నలుగురితో కలివిడిగా మాట్లాడుతూ, పరిచయాలను పెంచుకుంటూ, నవ్వుతూ తిరిగే వారిని ఎక్స్ ట్రావర్ట్స్ గా పరిగణిస్తూ ఉంటారు, తమ పని తాము చూసుకుంటూ అవసరమైన మేర వరకే మాట్లాడి, కొత్త వారితో ముందుగా తాము మాట్లాడటానికి పెద్ద ఆసక్తి చూపని వారిని ఇంట్రావర్ట్స్ గా పరిగణిస్తూ ఉంటారు. మరి ఈ రెండూ పూర్తి భిన్నమైన స్వభావాలు. ఒక స్వభావం మరొకొరికి అస్సలు నచ్చకపోవచ్చు కూడా! అందరితోనూ అతిగా మాట్లాడుతూ, రాసుకుపూసుకుపోయే వారిని ఇంట్రావర్ట్స్ పెద్దగా పట్టించుకోరసలు. తమ బోటి ఇంట్రావర్ట్స్ తోనే స్నేహాలకు వీరు ప్రాధాన్యతను ఇస్తారు. అదే సమయంలో ముడుచుకుపోయే ఇంట్రావర్ట్స్ పోకడ ఎక్స్ ట్రావర్ట్స్ కు అంతుబట్టదు! మరీ అలా ఎలా ఉండటం అంటూ వీరు ప్రశ్నిస్తారు!

# నాలుగో కోతి

చరవాని తో స్నేహాలు ఎక్కువ కావటం తో వారు వీరవుతున్నారు .అయితే రెండు స్వభావాలు కుద్దా మనిషికి అంత మంచిది కాదు .కాని రెండిటి మధ్య బాలన్సుడుగా ఉండటం చాల కొద్ది మందికే సాధ్యం . కొంతమంది ఇంట్రా వర్టులు కూడా  చరవని వల్ల తమని ఎవరు చూడట్లేదని అతిగాప్రవర్తిస్తున్నారు .

 మరి ఇంతకీ ఈ రెండు కేటగిరి స్వభావాల్లో ఎవరు ఆనందంగా తమ జీవితాలను లీడ్ చేస్తారు అంటే.. అసలు వీరి ఆనందాలు ఎలా ఆధారపడి ఉంటాయో పరిశీలించాల్సి ఉంటుంది. ముందుగా.. ఎక్స్ ట్రావర్ట్స్ ఆనందాలు కొత్త కొత్త పరిచయాలు, పరిచయస్తులతో మాటలు, వారు వీరితో నడుచుకోవడం వంటి మీద ఆధారపడి ఉంటారు. ఎప్పటికప్పుడు మాట్లాడుకోవడానికి, పదుగురిలోకి దూసుకుపోవడానికి వీరికి టాపిక్ ఉండాల్సిందే. అలాగే తాము చెప్పింది నలుగురూ వినాలి, నలుగురితో తాము కలిసిపోగలగాలి. ఇవి ఎక్స్ ట్రావర్ట్స్ ఆనందానికి కీలకమైన అంశాలు. ఎప్పుడైతే వీరికి అలవాటైన రీతిన దూసుకుపోవడానికి అవకాశం ఉండదో.. అప్పుడు వీరి మానసిక ఆనందం కూడా ప్రభావితం అవుతుంది. మాట్లాడటానికి కొత్త కొత్త వ్యక్తులు లేదా పరిచయస్తులు నిత్యం అందుబాటులో ఉండాలి వీరికి. ఇంటి కన్నా వీరు బయటే ఎక్కువ సేపు గడపడానికి కూడా ప్రాధాన్యతను ఇస్తారు. ఆఫీసు, వృత్తి పనో.. అయిపోయాకా.. వెంటనే ఇంటికి వెళ్లడానికి కూడా వీరు ప్రాధాన్యతను ఇవ్వరు. ఇలా బయట వీరికి అవకాశం ఉన్నంతసేపూ బాగానే ఉంటుంది. ఎప్పుడైతే వీరికి తమదైన ధోరణిలో వ్యవహరించడానికి అవకాశం ఉండదో.. అప్పుడు ఇబ్బంది కలిగినట్టుగా అనిపిస్తుంది! ఇక ఇంట్రావర్ట్స్ సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ప్రత్యేకించి వీరి ఆనందం ఎప్పుడూ ఇతరుల మీద ఆధారపడి ఉండదు! ఎలాగూ నలుగురితో రాసుకుపూసుకు తిరగడానికి వీరికి మరీ అత్యంత ఆసక్తులు ఏమీ ఉండవు కాబట్టి.. వీరి ఆనందం వేరే వాళ్ల మీద ఆధారపడి ఉండదు. తమ ఆనందాన్ని వీరు తమ మీదే ఆధారపడేటట్టుగా చూసుకుంటారు. దీంతో వీరు వ్యక్తిగత విషయాల మీదే ఎక్కువ ధ్యాస పెడతారు. తను, తన కుటుంబం, తనకు ఉన్న చిన్న పాటి సర్కిల్. వారి గురించినే వీరి ఆలోచనలు, వ్యవహారాలు సాగుతాయి. దీంతో వారికి సంబంధించిన విషయాల గురించి తమలో తాము ఆలోచనలతో ఇంట్రావర్ట్స్ ఎక్కువ సమయం గడుపుతారు. ఇలా వీరి ఆనందం పూర్తిగా వ్యక్తిగతంగా ఉంటుంది. మరి తమ ఆనందం ఇతరుల మీద కాకుండా తమ మీద ఆధారపడి ఉండటం అనేది గొప్ప సంగతే చెప్పాలంటే. ఇలా చూస్తే ఎక్స్ ట్రావర్ట్స్ కన్నా ఇంట్రావర్ట్స్ కు ప్రశాంతత ఉండవచ్చు. అయితే ఎక్స్ ట్రావర్ట్స్ కు తమ దైన సర్కిల్ లభిస్తున్నంత సేపూ, దాన్ని ఎక్స్ పాండ్ చేయడానికి అవకాశాలు ఉన్నంత వరకూ వారికి డోకా ఉండదు. వీలైనంత మంది ఎక్కువమందిని కలుపుకుంటూ



పోతూ వారు తమ ఆనందాన్ని ఎప్పటికప్పుడు కొత్త కొత్తగా వెదుక్కొనే అవకాశం ఉన్నది ఎక్స్ ట్రావర్ట్స్ కే!

★★★★

# ఓ మనిషి నీ రూపం ఏంటి?

మనిషంటేనే భయమేస్తోంది!
వింత బుద్ధులకు చోటిస్తుంది!
మనసులో కసిగా ఏ విషం ఉందో!
నోటిలో పేలే ఏ మాటల తూటా ఉందో!

మాటలతో మనిషికి గాటు పెడుతుండు!
సున్నిత మనసును తుంచేస్తుండు!
నిజాయితీ పరులపై నిప్పు జల్లుతుండు!
తేనె పూసిన కత్తితో ప్రేమతో పీక కోస్తుండు!

మానవత్వం లేని మనిషి–అందలమెక్కావు ఏం చూసి!
కోట్లకు పడగలెత్తిన నీ ఆస్తి–పరులకు పనికి రాదు నీ దోస్తీ!
మర మనిషినే సృష్టించావు–మానవత్వం మంటగలిపావు!
ఆశల ఉచ్చులో జోగుతున్నావు–మనిషిననే మరిచావు!

ఎప్పుడూ పక్క వాడిని తొక్కాలనే ధ్యాస!
నీవు మాత్రమే బాగుపడాలనే ఆశ!
దోచుకున్నదంతా దాచుకున్నా!
పైకెళ్లేటప్పుడు పట్టుకెళ్లేదేమి లేదుగా!

అహంకారంతో విర్రవీగుతావు!
అంతా నాదేనని ఎగిరి గంతేస్తావు!
శరీరం సచ్చుపడితే విగత జీవిగా మారతావు!
నీ కన్న వారికే నీవు భారం అవుతావు!

ఓ మనిషి ఇకనైనా నువ్వు మారవా!
నీలోని క్రోధాన్ని తుంచవా!
ప్రేమతో పరుల మేలు కోరవా!
తోటి వారికి తోడుగా నిలబడవా!

లింగనబోయిన. హనుమంతరావు

నెట్టింటి రామాయణం



# ఆవకాయ – అలేఖ్య పికిల్స్

ఈ. సాయి అలేఖ్య

ఎండా కాలం వచ్చిందంటే అందరూ ఆవకాయ పచ్చడి పట్టుకోవటంలో నిమగ్నమైపోతారు. అయినా నా పిచ్చి గాని ఈ రోజుల్లో అంత కష్టం ఎవరు పడుతున్నారు 5 చెప్పండి. ఆవకాయ పట్టటం అంటే అంత ఆషామాషి లేదు. వెనుకటికి మా బొమ్మ, చచ్చి ఎక్కడుందోకాని అవకాయ పట్టి జాడీలలో మాగబెట్టేది చాలా ఓపికగా తనే స్వయంగా మార్కెట్టు కెళ్ళి పెద్దరసాలు కొని, ముక్కలు కొట్టించుకు వచ్చేది. పప్పు నూనె, ఆవపిండి, ఉప్పు, కారం అన్ని కాలత ప్రకారం కాలిచి ముక్కల్లో కలిపి, పింగెణి ప్రకారం జడిల్లో మాగబెట్టేది. ఓ నాలుగు రోజులు బాగా మాగిన ఆవకాయ పచ్చడిని, ముద్దపప్పు, నెయ్యి వేసి అన్నంలో కలిపి ముద్దలు చేసి మా అందరికీ పెద్దది. ఎంతుంటేన నోరు ఊరుతోంది కదా? మరి, మా బొమ్మ చేతి ఆవకాయ ముద్ద ఎంత రుచిగా వుండేదో మాటల్లో చెప్పలేం. బిర్యానీలు, గిర్యానీలు ఆవకాయ ముద్దపప్ప ముందు బలాదూర్. అందుకనే అవకాయ బిర్యాని అంటూ. సంకర జాతి బిర్యానీని వండి వడ్డిస్తున్నారు మన పూట కూళ్ళ ఇళ్ళలో (రెస్టారెంట్లు). అన్నట్టు ఆవకాయ పచ్చడంటే గుర్తు కొచ్చింది, మా చిన్నతనం లో ప్రియా పచ్చళ్ళు అంటే బాగా ఫేమస్ .పచ్చళ్ళు పట్టుకునే ఓపిక లేని వాళ్ళు ప్రియా పచ్చళ్ళు కొనుక్కునే వాళ్ళు . ఇప్పుడు మార్కెట్లో ప్రియా తో పాటు ,ఆచి , రుచి ..అంటూ రకరకాల పచ్చళ్ళు అమ్ముతున్నారు . ఈమధ్య 'ఆలేఖ్య చిట్టి పికిల్స్' పేరుతో తెలుగురాష్ట్రా లలోని ఓ ముగ్గురు అక్కాచెల్లెళ్ళు నెట్టింట్లో బాగా పేరు సంపాదించారు. ఇటివలి కాలంలో ఈ అక్కాచెల్లళ్ళ వ్యవహారం అత్యంత వివాదాస్పదమై అరెస్టులు, ఆత్మ హత్యల దాకా వెళ్ళింది.

# నెట్టింటి రామాయణం

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన ముగ్గురు అక్కచెల్లెళ్లు. సుమ, అలేఖ్య, రమ్య కంచర్ల. వీరిలో రమ్యకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది . హాట్ హాట్ డ్రెస్సుల్లో ఈవిడ చేసే రీల్స్ కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తుంది. ఈ క్రమంలోనే ఓ రోజున తాము అలేఖ్య చిట్టి పికిల్స్ పేరుతో పచ్చళ్ల వ్యాపారం చేస్తున్నామని, అందరూ తమను ఆదరించాలని అనౌన్స్ చేసింది. అలేఖ్య చిట్టి పికిల్స్.. వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లను రాజమండ్రి కేంద్రంగా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకే కాకుండా దేశవిదేశాలకు కూడా ఆర్డర్ల మీద పంపిణీ చేస్తుంటారు. వీరి బిజినెస్ ప్రమోషన్ కోసం వీరి ఇన్ స్టా, సోషల్ మీడియాలో విపరీతంగా వీడియోలు, రీల్స్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే వీరికి మార్కెట్ లో మంచి క్రేజ్ వచ్చింది.. వారి వ్యాపారానికి కూడా పబ్లిసిటీ లభించింది.

వారి ఫోన్ నెంబర్లకు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ చేస్తే.. వారి దగ్గరున్న పచ్చళ్లు, వాటి రేట్ల వివరాలను మనకు పంపించేస్తారు. అయితే ఇటీవల ఓ వ్యక్తి అలేఖ్య పికిల్స్‌కు హాయ్ అని వాట్సాప్ చేస్తే.. అటు నుంచి పచ్చళ్ల రేట్లు పెట్టారు. నాన్ వెజ్ పచ్చళ్లు అరకిలో తక్కువలో తక్కువగా రూ.1200 ఉండటంతో.. రెండు చేతులు జోడించిన ఎమోజీలతో రిప్లయ్ ఇచ్చాడు. మీ పచ్చళ్లు ఇంత ధర ఎందుకున్నాయో నాకు అర్థం కావడం లేదని ప్రశ్నించాడు. అయితే అందుకు ఘాటుగా స్పందించడమే కాకుండా బూతులతో కూడిన వాయిస్ మెసేజ్ వచ్చిందంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో ఓ రేంజ్‌లో వైరల్ అయ్యింది. నీ భార్యకు, లవర్ కు బంగారం ఏం కొనిపెడతావ్..నువ్వు కెరియర్ మీద ఫోకస్ పెట్టు అంటూ చాలా ఘాటుగా మాట్లాడడమే కాకుండా చివర్లో పచ్చి భూతులు



కూడా తిట్టారు. అది కాస్త సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవ్వగా.. దానిపై రెస్పాండ్ అయిన నెటిజన్లు సదరు యువతులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దాంతో ఇన్నాళ్లు మంచి పేరు తెచ్చుకున్న అలేఖ్య చిట్టి పికిల్స్ వాల్యూ పూర్తిగా పోయింది. సోషల్ మీడియాలో



ట్రోలింగ్ వల్ల దుకాణం బంద్ చేసుకోవాల్సిన పరిస్తితి తలెత్తింది. వాళ్లు ఫోన్ నంబర్ స్విచ్చాఫ్ చేసుకోవడంతోపాటు.. వాట్సాప్ అకౌంట్‌ను డిలీట్ చేశారు. అంతే కాకుండా వెబ్ సైట్ సైతం క్లోజ్ చేశారు. ఇక మరోవైపు తాజాగా.. మరో కస్టమర్ తో కూడా రేటు విషయంలో అసభ్యకరంగా మాట్లాడినట్లు ఒక వీడియో మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఊరగాయల ధరల్ని ఇంతనా.. అంటున్నావ్.. అసలు నువ్వు.. ప్రతి ఇంటికి వెళ్లి పాచీ పని చేసి బతుకు అంటూ కూడా అలేఖ్య సిస్టర్స్ లలో ఒకరు బూతులు మాట్లాడిన వీడియో మరోసారి వైరల్ అవుతుంది. వీరిపై చర్యలు తీసుకొవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. వీరి దగ్గర అస్సలు పిక్కిల్స్ కొనొద్దని ట్రోల్స్ నడుస్తున్నాయి. మొత్తానికి ఈ ఇష్యూపై ముగ్గురు సిస్టర్స్ లో ఇద్దరు రెస్పాండ్ అయ్యారు. ఇద్దరి వ్యాఖ్యలను గమనిస్తే విషయాన్ని దారి మళ్లించేందుకు చేసిన చక్కటి

# నెట్టింటి రామాయణం

కవర్ డ్రైవ్ లాగే అనిపిస్తుంది. సదరు కస్టమర్లకు కూడా క్షమాపణ చెప్పినట్టు రమ్య అనే అమ్మాయి ఇన్ స్టా వేదికగా వీడియో రిలీజ్ చేసింది. క్వాలిటీతో వినియోగదారుల నమ్మకం పొందిన వీరు తర్వాత నోటి దురుసుతో చివరికి వ్యాపారమే మూసివేసే పరిస్థితి తెచ్చుకున్నారు. కేవలం నోటి దురుసు వీరికి కష్టాలను తెచ్చిపెట్టింది. వ్యాపారం పోవడంతో పాటు ఇంటా బయటా విమర్శలను ఎదుర్కొన్నారు .అందుకనేఅన్నారు “నోరు మంచిదైతే ఉరు మంచిదౌతుందని “.

ఆవకాయ వ్యాపారం మన దేశం లో కన్నా అమెరికాలో నే ఎక్కువ అంటే మీరు నమ్ముతారా ? నిజమండి, ప్రపంచ వ్యాప్తంగా పచ్చళ్ళ వ్యాపారం టర్న్ ఓవర్ 12 బిలియన్ డాలర్ల పై మాటే. అందులో ఒక్క అమెరికా లోనే 4 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతోంది .ఇందులో సింహ భాగం ఆవకాయదే అని వేరే చెప్పక్కర్లేదు కదా .అమెరికా వెళ్ళే ప్రతి ఒక్కళ్ళు ఆవకాయను తమ వెంట తీసుకు వెళ్ళటం పరిపాటిగా మారింది . ఆవకాయ ను నునే కారకుండా గట్టిగా పాకెట్లు కట్టటానికి ఇప్పుడు ఫెడెక్స్ , ఎస్ ఎఫ్ ఎల్ , ఫాస్ట్ వే వంటి కొరియర్ సంస్థలు స్పెషల్ గా పాకేజీలు నిర్వహిస్తున్నాయి .ఇప్పుడు మన తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ చూసినా ఈ పచ్చళ్ళ వ్యాపారం బాగా సాగుతోంది .కోన సీమలో ,భీమవరం ,అమలాపురం ,కాకినాడ వంటి ప్రాంతాల్లో పచ్చళ్ళ వ్యాపారం కొట్లలో సాగుతోంది .ఆన్లైన్ లో కుడా అమ్ముతున్నారు . యమజాను లో సరే సరి ,అది అమ్మని వస్తువంటూ లేదు .ఆవు పేడ దగ్గర నుంచి ఆవకాయ వరకు ఆముతున్నారు వాళ్ళు .ఇంకా జమాటో ,స్విగ్గి లో నైతే వేడి అన్నం ఆవకాయ అంటూ నోరురిస్తూ అమ్ముతున్నారు .ఏమి చేద్దాం అంత అంతర్జాల మహిమ.

పచ్చళ్ళు అంటే వెజ్ మాత్రమె




అనుకునేరు , నాన్ వెజ్ పచ్చళ్ళు కుడా ఇప్పుడు బాగా ఫేమస్ అయ్యాయి , నాన్-వెజ్ పచ్చడి అంటే చికెన్ పచ్చడి, రొయ్యల పచ్చడి, మటన్ పచ్చడి వంటివి. ఇవి నాన్-వెజ్ ప్రియుల కోసం తయారు చెయ్యబడినవి . కాని ఏమాటకు ఆమాటే చెప్పుకోవాలి , వీటితో ఆవకాయకు పోలిక ఏమిటండి ? ఆవకాయ అవకాయే .అందుకే మళ్ళీ ఆవకాయతో వీటిని కలిపి , ఆవకాయ చికెన్ ,ఆవకాయ మటన్ అంటూ సనక్ర్ పచ్చళ్ళు కుడా అమ్ముతున్నారు ఇప్పుడు .

ఇప్పటి తరానికి ఆవకాయ ఎలా పట్టాలో తెలియక యూ ట్యూబ్ ను ఫాలో అవుతుండటం తో , చాలామంది యూ ట్యూబ్ లో ఆవకాయ ఎలా పట్టాలో చెపుతూ ఫేమస్ అయిపోయారు .

ఇంక ఉంటానండి ,చేపుతుంటేనే నోరు ఉరుతోంది , ఒక ముద్దా ఆవకాయతో తినేసి వస్తా ...మీరు ఓసారి ట్రై చెయ్యండి.. నెయ్యి వేసుకోవటం మర్చి పోవద్దు ...లేకపోతే మండుద్ది .

★★★



# సరస్వతీ నది పుష్కరాలు

బృహస్పతి ఏడాదికి ఒక రాశి చొప్పున12 రాశుల్లో సంచరిస్తుంటాడు. బృహస్పతి ఆయా రాశుల్లో చేరినప్పుడు ఆయా నదులకు పుష్కరాలు నిర్వహిస్తుంటారు. తొలి 12 రోజులను ఆది పుష్కరాలుగా చివరి 12 రోజులను అంత్య పుష్కరాలుగా పరిగణించి పుష్కర వేడుకలను నిర్వహిస్తుం టారు. కాలగమనంలో నవ గ్రహాలు కాలపరిమితికి లోబడి వివిధ రాసుల్లో ప్రయాణిస్తుంటాయని ఖగోళ శాస్త్రజ్ఞులు, పంచాంగ కర్తలు, వేద పండితులు చెబుతుంటారు. బృహ స్పతి ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కో నదికి పుష్కరం గా దేశంలోని 12 నదులు ఒక క్రమ పద్ధతిలో పుష్కరాలను శాస్త్రజ్ఞులు రూపొందించారు. అందులో భాగంగానే గురువు మేష రాశిలో ప్రవేశిస్తే గంగానదికి, వృషభ రాశిలో ప్రవేశి స్తే నర్మదా నది, మిథునంలో సరస్వతి, కర్కటంలో యము నానది, బృహస్పతి సింహరాశిలో ప్రవేశిస్తే గోదావరి నదికి, అలాగే మీనంలో గురువు వచ్చినప్పుడు ప్రాణహితా నదికి పుష్కరాలు వస్తాయి

ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం గంగ, యమున, సరస్వతి నదుల సంగమంగా ప్రసిద్ధి పొందింది. అయితే, సరస్వతి నది ప్రస్తావన పురాణాల్లో ఉంది. కానీ అక్కడ సరస్వతి నది కనిపించదు. అది అంతర్వాహినిగా ప్రవహిస్తుంటుందని పండితుల మాట.ఈ త్రివేణి సంగమంలో స్నానమాచరిస్తే పాపాలు తొలగి, ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. పునర్జన్మ నుంచి ముక్తి పొందడమే మోక్షంగా హిందువులు భావిస్తారు. అయితే, తెలుగు రాష్ట్రాల్లో త్రివేణి సంగమాలు ఎక్కడున్నాయి?

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తిలో త్రివేణి సంగమం ఉంది. ఇక్కడ గోదావరి, మంజీర, హరిద్ర నదులు కలుస్తాయి. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ వద్ద గోదావరితో కలుస్తుంది. తెలంగాణలో ప్రముఖ త్రివేణి సంగమాల్లో ఇదొకటి అని తెలంగాణ దేవాదాయ శాఖ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఈ త్రివేణి సంగమం వద్ద భక్తుల కోసం 3 ఘాట్లను ప్రభుత్వం ఏర్పాటు సమానమైన పుణ్యక్షేత్రంగా కొందరు భక్తులు భావిస్తారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలో ఉన్న కాళేశ్వర శైవక్షేత్రం వద్ద కూడా త్రివేణి సంగమం ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులతో పురాణాల్లో పేర్కొన్న సరస్వతి నది కలుస్తుందని భక్తుల నమ్మకం.ఇక్కడ సరస్వతి నదికి



పుట్టిన గోదావరి నది.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. ఇక్కడ గోదావరి నదిలో హరిద్ర, మంజీర నదులు కలుస్తాయి. తెలంగాణలో గోదావరి నదిలో కలిసే మొదటి ఉపనది మంజీర. ఇది కందకుర్తి వద్దే చేసింది.ఇక్కడ గోదావరి గట్టుపైన ఓ పురాతన శివాలయం ఉంది. దీన్ని నల్లరాతితో నిర్మించినట్లు దేవాదాయ శాఖ పేర్కొంది. దీంతో పాటు గ్రామంలో రామాలయం, కేశవ స్మృతి మందిరం, స్కంద మాతాలయం కూడా ఉన్నాయి. కందకుర్తిని కాశీ, రామేశ్వరాలతో

ఈ ఏడాది మే 15 నుండి 26 వరకు పుష్కరాలు నిర్వహిస్తామని, దీనికోసం నిధులు కేటాయిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.ఇక్కడున్న కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో శివుడికి (ముక్తీశ్వరుడికి), యమధర్మరాజుకి (కాళేశ్వరుడికి) భక్తులు పూజలు చేస్తారు.ఈ త్రివేణి సంగమం వద్ద స్నానం ఆచరించి, శివుణ్ని పూజిస్తే ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఎక్కడ రెండు నదులు కలిసినా అక్కడ

సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని పురాణాలు చెబుతున్నాయని, కాళేశ్వర క్షేత్ర వర్ణన కూడా పురాణాల్లో ఉందని కాళేశ్వరానికి చెందిన డాక్టర్ మాడుగుల భాస్కర శర్మ చెప్పారు. పూర్వం నుంచి ఇక్కడ సరస్వతి నదికి పుష్కరాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రయాగ్‌రాజ్‌లోని సరస్వతి నదిని, కాళేశ్వర క్షేత్రంలోని సరస్వతి నదిని ఒకటిగానే భావిస్తుంటారన్నారు. కాళేశ్వర క్షేత్రంలో సరస్వతి ఆలయం ఉండటం వల్ల కూడా సరస్వతి నది ఉన్నట్టుగా భావిస్తుంటారన్నారు. నాగావళి, వేగావతి, సువర్ణ ముఖి నదుల సంగమ ప్రదేశమే 'సంగం'.ఈ త్రివేణి సంగమ ప్రదేశం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా వంగర మండలంలో ఉంది. అలహాబాద్‌లోని త్రివేణి సంగమానికి సమానంగా దీన్ని కొందరు భక్తులు చూస్తారు. శ్రీకాకుళం పట్టణానికి ఈ ప్రాంతం 56 కి.మీ. దూరంలో ఉంది. సంగమేశ్వరుడి పంచ లింగక్షేత్రాలలో ఇదొకటి అని శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్ పేర్కొంది. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడకు వేలాదిమంది భక్తులు వస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల సంగమేశ్వరాన్ని హిందువులు ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రంగా భావిస్తారు. ఇక్కడ కృష్ణా నదిలో తుంగభద్ర, భవనాసి నదులు కలుస్తాయి.వరాహ పర్వతాల్లో పుట్టిన తుంగ, భద్ర అనే రెండు నదులు కర్ణాటకలోని చిక్‌మంగళూరు జిల్లాలో ఒకదానికొకటి కలిసి తుంగభద్రగా ఏర్పడతాయి. ఆ తర్వాత కర్ణాటకలో ప్రవహిస్తూ.. కర్నూలు జిల్లా కొసిగి ప్రాంతం వద్ద తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించి, సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది.అయితే ఈ ప్రాంతాన్ని సప్తనదీ సంగమస్థానం అని, తుంగ, భద్ర, కృష్ణ, వేణి, మలపహరిణీ, భీమాహారతి, భవనాసి నదులు ఇక్కడ కలుస్తాయని కూడా చెబుతుంటారు.

పుట్టినప్పటి నుంచి స్త్రీ, పురుషాదులచే చేయబడ్డ పాపాలన్నీ పుష్కరిణి నదిలో స్నానం చేయడం వల్ల నశించిపోతుందని, అంతేకాకుండా పూర్వ జన్మల పాపం, త్రికరణాదుల వల్ల చేసిన పాపాలన్నియూ నశించి మోక్ష ప్రాప్తి పొందుతారని బ్రహ్మాండ పురాణం చెబుతోంది. పుష్కర స్నానం చేయడం వల్ల అశ్వమేధయాగం చేసినంత పుణ్య ఫలితాన్నిస్తుంది. నర్మదా నదిలో తపస్సు, కురుక్షేత్రంలో దానం, కాశిలో మరణం ఎంత మోక్ష ప్రదమో ఈ మూడింటి ఫలితం ఒక్క పుష్కర స్నానం చేయడం వల్ల కలుగుతుందని వేద ఋషులు చెబుతారు. తొలిగా నదిలో దిగునప్పుడు రేగు పండంత మట్టి ముద్దలను నదిలో వేయాలి. హే... నదీమతల్లీ నీలో నేను స్నానమాచరిస్తున్నాను.... అందుకు నీవు ఆజ్ఞ ఇవ్వాల్సిందిగా ప్రార్థన చేయాలి. నదికి నమస్కారం చేస్తూ.... స్నానం చేసి తుంగభద్ర, వరుణ దేవునికి, బృహస్పతికి, విష్ణుమూర్తికి, భోళాశంకరునికి , బ్రహ్మాది దేవతలకు, వశిష్టాది మునులకు, గంగాది సర్వ నదులకు, సూర్యునికి అర్ఘ్యం ఇవ్వాలి. నదిజలాలను మూడుసార్లు తీసుకుని ఒడ్డుకు వచ్చి నీళ్లలో నిలబడి శ్లోకాలను పఠిస్తూ... కట్టుకున్న వస్త్రంలోని నీళ్లను మూడుసార్లు ఒడ్డుమీద పిండాలి. ధరించిన వస్త్రాలను వదులుకుని నూతన వస్త్రాలను లేదా పొడివస్త్రాలను ధరించాలి. అనంతరం సూర్య ధ్యానం చేయాలి. పుష్కర సమయంలో స్నానం చేయడం వల్ల జప, ధ్యాన, అర్చన, గాన, తర్పనాది అనుష్టానాలకు, పితృ పిండా ప్రధానాలకు అక్షయమైన పుణ్యం లభిస్తుందని మహర్షులు చెప్పారు. ఈ కర్మల వల్ల శారీరక, మానసిక, బుద్ధి కల్మషాలు తొలగి మనశ్శాంతి లభించి, పవిత్రులు, పుణీతులు, తేజోవంతులు, ఉత్తేజితులు అవుతారు. ఈ పుష్కర సమయంలో పసిడి, రజతం, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణాలు, ఔషధాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, తేనే, కూరలు, పీఠం, అన్నం, పుస్తకం మొదలైనవి వారి వారి శక్త్యానుసారం దానంగా ఇస్తే... సువర్ణ రజితులు, సుఖ సంతోషాలతో బోగ భాగ్యాలతో అలరారుతారు. భూదానం చేయడం వల్ల భూపతిత్వం, వస్త్రాన్ని దానంగా ఇవ్వడం వల్ల వసులోక ప్రాప్తి కలుగుతుంది. గోవును దానంగా ఇస్తే... రుద్రలోకప్రాప్తి, నెయ్యిని దానంగా ఇస్తే... ఆయుస్సు వృద్ధి, ఔషధాన్ని దానంచేస్తే... ఆరోగ్యవంతులవుతారు.

★★★★

# ఆత్మ వ్యధ



శింగరాజు శ్రీనివాసరావు

నా కళ్ళు తెరుచుకున్నాయి. చుట్టూ చూసి ఆశ్చర్యపోయాను. అందరూ నావాళ్ళే..అంటే నాకు పూర్తిగా బాగయిపోయింది. అందుకే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసి తీసుకువచ్చారు. నిన్నటి వరకు నమ్మకం లేదన్నారు. కానీ ఆశ్చర్యం..తెల్లవారేసరికి నా ఇంటిలో నేనున్నాను. లేవగలనా అనే అనుమానంతో వళ్ళు కదిలించాను. అదేమిటో..అవలీలగా లేచి కూర్చున్నాను. అందరి ముఖాలలో ఏదో విచారం తొంగి చూస్తున్నది. నన్ను బ్రతికించడం కోసం అమెరికా నుంచి వచ్చి తపనపడుతూ నా చుట్టూ తిరిగిన నా కొడుకు విశ్వనాథ కోసం చూశాను. ఎక్కడా కనిపించలేదు. గదిలో ఒక మూల నిలబడి ఉన్న నా చెల్లెలు సాహితి వద్దకు వెళదామని దిగబోతూ నేను పడుకున్న మంచాన్ని చూశాను. అది నేను రోజూ పడుకునే డబుల్ కాట్ మంచం కాదు. ఆసుపత్రిలో నన్ను ఎమర్జన్సీలో ఉంచినపుడు పడుకోబెట్టిన మంచం లాంటి మంచం. కొత్తగా ఉన్నది. దాని మీద వాటర్ బెడ్. అది చూసి నవ్వుకున్నాను. నా కొడుక్కు నేనంటే ఎంత ప్రేమో.

మామూలు బెడ్ అయితే వీపు మంట పుడుతుందని, ఇలాంటి బెడ్ ను నాకోసం సిద్ధం చేశాడు. నేనంటే వాడికి వల్లమాలిన ప్రేమ. నాకోసం పరితపిస్తాడు. ఏదో నలుగురితో పాటు నారాయణ అన్న చందాన నన్ను ఇక్కడ వదిలేసి అమెరికాకు వెళ్ళాడుకానీ, నన్ను వదిలి ఒక్క క్షణం కూడ ఉండలేని అమాయకుడు. నా మనసు వాడికోసం పరిగెత్తుతున్నది. మెల్లిగా మంచం దిగి నా కొడుకు ఎక్కడని అడగాలని వెళుతుంటే, అవతలి గదిలో డాక్టరుతో మాట్లాడుతూ కనిపించాడు విశ్వనాథ. మెల్లగా నడుచుకుంటూ ఆ గదివైపుకు వెళ్ళబోతూ ఒక్క సెకను గుమ్మం ముందు ఆగాను. చిన్నతనం నుంచి నాకొక దురలవాటు ఉన్నది. 'నా గురించి ఇతరులు ఏమనుకుంటున్నారో చాటుగా వినాలనే దుగ్ధ'. అలవాటు ప్రకారం గడప దగ్గర నక్కి వాళ్ళ మాటలు వినసాగాను.

"విశ్వ గారు..మీరు చాలా మంచిపని చేశారు. అటు డబ్బు, ఇటు సమయం, రెండూ వృధాకాకుండా మంచి నిర్ణయం తీసుకున్నారు. ఆయన చివరి క్షణాలను ఆసుపత్రిలో కాకుండా, తన సొంత ఇంటిలో గడిపే అదృష్టం కలిగించారు"

"తప్పలేదు సార్. ఎంత ఖర్చు చేసినా ప్రయోజనం లేనప్పుడు ఆయనను ఇంకా హింసపెట్టడం మంచిది కాదు కదా"

"అయినా దింపుడుకళ్ళాం ఆశంటూ ఒకటి ఉంటుంది కదా. అందుకోసం ప్రయత్నించకుండా మీరు చికిత్స ఆపేయమని చెప్పేశారు"

"మీరే చెప్పారు కదా సర్..చేసే ప్రయత్నం పొడిగింపే కానీ, ఖచ్చిత పరిష్కారం కాదని. ఇక ఆసుపత్రిలో ఉంచినా ప్రయోజనం ఉండదని అర్థం అయింది. ఇంటికి తీసుకు వచ్చి ఆయన చివరి క్షణాలలో కొడుకుగా ఆయనకు సేవ చేయాలనుకున్నాను. అందుకే ఆయనను డిశ్చార్జి చేయించి ఇంటికి తెచ్చాను. కనీసం చివరి క్షణాలలో అయినా ఆయన సొంత ఇంట్లో తృప్తిగా కన్నుమూస్తారనే ఆశతో" కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్నాడు విశ్వనాథ.

మనసు జలదరించి వెళ్ళి వాడి కంటినీరు తుడవాలనుకున్నాను.

"కానీ వెంటిలేటరు మీదవున్న ఆయనను ఇంటికి తీసుకురావటం మీరు చేసిన ధైర్యం. సాధారణంగా ఎవరూ ఆ పని చేయలేరు" అలా అనకూడదేమో అనుకుంటూనే అంటున్నట్టున్నాడు డాక్టరు.

"నాన్నగారు ఆసుపత్రిలో మరణించడం నాకు ఇష్టం లేదు. అందుకే అలా చేశాను. నేను ఈ నిర్ణయం తీసుకోకపోతే నాకు, ఆయనకు కూడ ఇబ్బందే. క్షమించండి డాక్టర్..'శాశ్వత పరిష్కారం దొరకనపుడు అనుకూల పరిష్కార దిశగా ఆలోచించడం విజ్ఞుల లక్షణం'..నేను అదేపని చేశాను. ఇప్పుడు చూడండి ఆయన ఎంత ప్రశాంతగా నిద్రపోతున్నారో" అంటూ నేను పడుకున్న మంచం వైపు చూశాడు విశ్వనాథ.

ఇదేంటి పిచ్చివెధవ అలా అంటున్నాడు. నేను వెంటిలేటరు మీద ఉండడమేమిటి? డాక్టరు గారు నావి చివరి క్షణాలు అనడమేమిటి? ఏమిటో, వాళ్ళ మాటలలో అంతరార్థం అర్థంకాక వెళ్ళి వాడి ఎదురుగా నిలుచున్నాను. నన్ను వాడు పట్టించుకోలేదు. వెళ్ళి వాడి భుజం తట్టాను. కానీ వాడిలో స్పందన లేదు. నన్ను పట్టించుకోకుండా సాహితి వైపుకు నడిచాడు. ఆగమని అరుస్తున్నా వాడు పట్టించుకోలేదు. నాకు బాగా కోపమొచ్చింది. పరిగెత్తుకుని వెళ్ళి వాడి చేయి పట్టుకుని లాగాను. కానీ వాడిలో ఏ స్పందన లేదు.

"అత్తయ్యా..మనం ఎంత బాధపడినా పోయిన నాన్న తిరిగిరాడు. మనసు కుదుట పరుచుకో. నువ్విలా బాధపడుతుంటే నాన్న కూడ సంతోషంగా ఉండలేడు" అని సాహితిని ఓదారుస్తున్నాడు వాడు. అసలు నాకు ఏమయిందని వీళ్ళంతా ఇలా ఏవేవో మాట్లాడుకుంటున్నారు అనుకుంటూ నేను పడుకున్న మంచంవైపుకు చూసి ఉలిక్కిపడ్డాను. అక్కడ నాకు నా శరీరం కనిపించింది. అంటే నేను మరణించానా? తిరుగుతున్నది నా ఆత్మనా. తలతిరిగిపోతున్నది నాకు. 'మనిషి మరణించిన తరువాత వారి ఆత్మ అక్కడక్కడే తిరుగుతుంటుంది కొంతసేపు'..అని మా నాన్న, అమ్మ చనిపోయినపుడు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. అంటే నేను ఎవరికీ కనిపించను, కానీ నాకు అందరూ కనిపిస్తారు. ఇదే

మంచి సమయం, ఎవరు నా గురించి ఏమనుకుంటారో వినాలి. అనుకున్నదే తడవుగా సాహితి వైపు కదిలాను.

"బాధపడకుండా ఎలా ఉండగలనురా విశ్వ. అమ్మ చనిపోయాక నేను పెరిగినది వీడి చేతులలోనే. నాన్నది క్యాంపులు తిరిగే ఉద్యోగం. అప్పుడు వీడు, నేనే ఇంట్లో. అమ్మలో సగమై, నాన్నలో ఉత్తరభాగమై, నన్ను కంటికి రెప్పలా కాపాడుకున్న అన్నరా వీడు. వీడు లేడనే ఆలోచనే నన్ను క్రుంగదీస్తున్నది" అని వెక్కి వెక్కి ఏడుస్తున్నది సాహితి.

అవును..సాహితి అంటే నాకు ప్రాణం. తల్లి లేని లోటు దానికి తెలియకుండా చూశాను. కానీ దాని విషయంలో ఒక పెద్ద తప్పు చేశాను. అది ప్రేమించిన వాడికి కాకుండా నాకు నచ్చినవాడికి ఇచ్చి పెళ్ళిచేశాను. నా చెల్లెలు నా మాట కాదనదనే ధైర్యంతో వాళ్ళకు మాట ఇచ్చి వచ్చాను. ఇంటికి రాగానే సంతోషంగా దాని పెళ్ళి విషయం చెప్పాను. భయపడుతూ, భయపడుతూ తన ప్రేమ విషయం చెప్పింది. ఆవేశంతో చిందులు తొక్కాను. 'చెల్లెలివని చనువిస్తే ఇంత పనికిమాలిన పని చేస్తావా' అని దుర్భాషలాడాను. నీకు నచ్చినవాడికితో కాదు, నేను చెప్పినవాడితోనే నీ పెళ్ళి, అని బలవంతంగా నేను కుదిర్చిన సంబంధమే చేశాను. మనసులో కుళ్ళి కుళ్ళి ఏడ్చిందే తప్ప, నాకు ఎదురు చెప్పలేదు. ఆరళ్ళు పెట్టే అత్తగారితో సర్దుకు పోయిందే తప్ప, 'నా బ్రతుకును బుగ్గి చేశావు కదురా' అని ఏనాడు అనలేదు. నా మాట నెగ్గించుకోవాలనే పంతంతో దాని బ్రతుకు బండలు చేసినా, అది నన్ను ఛీదరించుకోవడం లేదు. నేను లేనని తెలిసి గుండె పగిలేలా ఏడుస్తున్నది ఇప్పుడు. 'తప్పు చేశానమ్మా..నీ విషయంలో తప్పు చేశాను'..నా ఆత్మ ఘోషిస్తున్నది.

"అత్తా..పెద్దదానివి. మాకు ధైర్యం చెప్పవలసిన దానివి. నువ్వే ఇలా అయిపోతే మాకు దిక్కెవరత్తా. ఇక నాకంటూ మిగిలిన బంధం నువ్వే కదత్తా" అంటూ సాహితిని చుట్టుకున్నాడు విశ్వ.

"వాడి మీద నాకున్న ప్రేమ నన్ను నిలవనీయడం లేదురా..అంతే. లే నాన్నా..నిమ్మళించుకుంటాను. చెయ్యవలసిన కార్యక్రమాన్ని మొదలుపెట్టు" అంటూ కళ్ళు తుడుచుకుని విశ్వ భుజం తట్టింది సాహితి.

ఇంతలో ఒక ప్రవాహంలా వచ్చారు బంధువులు, స్నేహితులు. అంతా నా గురించి చర్చించుకునేవారే. నా భార్యతో నాకున్న అనుబంధం గురించి, విశ్వ మీద నాకున్న ప్రేమ గురించి చర్చించుకునే వారే. అవన్నీ వింటుంటే ఎక్కడలేని ఆనందం కలిగింది నాకు. అంతలోనే ఇద్దరు వ్యక్తుల సంభాషణ నా సంతోష వృక్షాన్ని కూకటివేళ్ళతో కూల్చివేసింది.

"అవునురా పద్దు..ఈ వేణుగోపాల్ ను కొన ఊపిరితో ఉండగానే ఇంటికి తెచ్చాడటగా కొడుకు. అయినా వెంటిలేటరు మీద ఉన్న వాడిని ఎవరైనా ఇంటికి తెస్తారా. వెంటిలేటరు తొలగిస్తే ఊపిరి అందక ప్రాణం పోతుందని తెలుసు కదా. ఇంటికి తీసుకువచ్చి బలవంతంగా చంపేశాడు. అదే ఆసుపత్రిలో ఉంటే ఇంకొన్ని రోజులు బ్రతికేవాడేమో"

"ఆసుపత్రిలో ఉంచినా ఇంకొక రెండు రోజులు ఉండేవాడేమో. శరీరంలో అవయవాలన్ని చెడిపోయాయట. బ్రతికినా కోమాలో ఉంటాడే తప్ప తన పని కూడ తను చేసుకోలేడు. అందుకని ఇంటికి తెచ్చాడేమో శీను. ఏమయినా ఇంటికి తెచ్చి మంచిపని చేశాడు. వేణుకు ఈ ఇల్లంటే ప్రాణం. నాతో ఎన్నోసార్లు అనేవాడు. "పద్మనాభం..ఆ పోయే ప్రాణమేదో ఈ ఇంటి ముంగిటిలో పోతే బాగుండురా. అంతకంటే ఈ జన్మకు ఏమి అక్కరలేదు" అని. ఏదోరకంగా ఆయన కోరిక తీరింది"

"నీ మొహం..అదేం కాదురా. విశ్వ ఇప్పటికే మూడు పర్యాయములు ఇక్కడికి వచ్చాడట. ఈయన ఎప్పటికప్పుడు పోతాడనుకోవడం, ఏదోరకంగా బ్రతికి బట్టకట్టడం. ఈసారి వాళ్ళ కంపెనీ వాళ్ళు గట్టిగా చెప్పారట..ఇదే చివరిసారని. ఈసారి సెలవు అంటే ఉద్యోగంలో నుంచి తీసేస్తామని. ఈ గోల పడలేక విశ్వమే ఈ నిర్ణయం తీసుకుని ఉంటాడు. ఒకవేళ నువ్వు చెప్పినట్టు రెండు రోజుల కంటే బ్రతకడే అనుకుందాం. అయినా ముందుగానే వెంటిలేటరు తొలగించడం అంటే బ్రతికున్నవాణ్ణి చంపడమే కదురా"

"అలా ఎందుకనుకోవాలి. అచేనతంగా బ్రతికుండే కంటే,

మెర్సీ కిల్లింగ్ మంచిదే కదురా. అదే చేశాడు విశ్వ. నాకయితే విశ్వ చేసినదే మంచిపని అనిపిస్తున్నది. వేణు బాధను తప్పించి శరీరానికి విశ్రాంతి కలిగించాడు"

"అది తప్పురా..ముమ్మాటికి విశ్వ చేసింది హత్యే. బ్రతికున్నపుడే తండ్రికి ఊపిరి అందకుండా చేయడం పెద్ద నేరం"

"ఒరేయ్ శీను..ఇక ఆపు. ఎవరయినా వింటే..చిలవలు పలవలు చేసి విషయాన్ని రచ్చకీడుస్తారు. అయినా నీకీ విషయం ఎవరు చెప్పారు?"

"ఆ ఆసుపత్రి కాంపౌండరు నాకు తెలిసిన వాడేలే"

"సరే పద. కార్యక్రమం మొదలయేలోపు వెళితే మంచిది. మొదలుపెట్టాక మధ్యలో పోతే బాగుండదు" అనుకుంటూ వెళ్ళిపోయారు పద్మనాభం, శ్రీనివాసు.

వాళ్ళ మాటలు నా చెవులలో పడ్డాక ఒక్కసారిగా నేలకు ఒరిగిపోయినట్లు అనిపించింది. నా ఆత్మ వ్యధకు గురయింది. ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న నా కొడుకు బలవంతంగా నా ప్రాణం తీశాడా. కృత్రిమ ఊపిరిని దూరంచేసి నా ఊపిరి తీశాడా. మరో రెండు రోజులలో ఎలాగూ పోతాను కదా. ఈ లోపుగా ఎందుకు తొందరపడ్డాడు. అవునులే..ఎవరి స్వార్థం వారిది. ప్రతిసారి సెలవులు పెట్టుకుని, డబ్బు ఖర్చు పెట్టుకుని రాలేక ఈ పని చేసి ఉంటాడు. కన్నకొడుకే గర్భశత్రువై నన్ను తుదముట్టించాడు. నాకై నేను చచ్చేదాక ఆగలేకపోయాడు. అంతే.. కొడుకుల కోసం ప్రాణత్యాగానికైనా తండ్రి సిద్ధపడతాడు కానీ, ఏ కొడుకూ తండ్రి కోసం లేశమైనా పాటుపడడు. ఇది లోకం తీరు. నా కొడుకు కూడ అందుకు భిన్నమేమి కాదు. ఇప్పటిదాక వాడి పట్ల నాకున్న సదభిప్రాయం కాలి బూడిదయి పోయింది. ఛీ.. అనిపించింది. వాడికి వినిపించినా, వినిపించక పోయినా, నా అసహ్యాన్ని వాడికి తెలియజేయాలని వెళ్ళాను. వాడు బయట ఎక్కడ కనిపించలేదు. ఇంటిలోపలికి వెళ్ళాను. గదిలో నా ఫోటో దగ్గర వాడు నిలబడి ఉన్నాడు. శరవేగంతో వాడి ముందుకు వెళ్ళి నిలబడ్డాను. వాడు ఏడుస్తున్నాడు. చేసినంత చేసి ఏం నాటకం ఆడుతున్నాడు అనుకున్నాను. చాచి దవడ పగుల గొట్టాలి అనిపించింది. శరీరం దహనం కాకముందే నా ఆత్మ దహించుకు పోతున్నది. ఇంతలో వాడు మాట్లాడం మొదలుపెట్టాడు.

"నాన్నా..నా మీద మీకు కోపంగా ఉంది కదూ. వెంటిలేటరు మీద సాగుతున్న మీ శ్వాసకు చరమగీతం పాడానని నన్ను అసహ్యించుకుంటున్నారు కదూ. నేను పాపిష్టివాణ్ణి అని అపోహ పడుతున్నారు కదూ. అందరూ అలాగే అనుకుంటున్నారు నాన్నా. ఇప్పటికీ మీకు నిజం చెప్పకపోతే నేను దోషిగా మిగిలిపోతాను. మీరు ఇక బ్రతకరని, బ్రతికినా అది కొన్ని గంటలేనని చెప్పారు. అప్పటికే మీరు నెలరోజుల నుంచి కోమాలో ఉన్నారు. మీ శరీరంలోని ఏ అవయవమూ వైద్యానికి స్పందించడం లేదు. మరొకవైపు నా చివరి రోజులు కమ్ముకు వస్తున్నాయి. ఆ లోపుగా నేను చక్కబెట్టవలసిన పనులు చాలా ఉన్నాయి. ఒక్కసారి అమెరికాకు వెళితే తిరిగి ఇక్కడికి రాగలననే నమ్మకం లేదు. అక్కడ నా భార్య ప్రభకు ఒక దారి చూపాలి. దాన్ని చూసుకోవడానికి మాకు పిల్లలు కూడ లేరు. అందుకే దానికి సరియైన తోడుకోసం వెదకాలి. నాకు నేల మీద ఉండే అవకాశం కొన్ని నెలలు మాత్రమే నాన్నా. ఆ లోపుగా అన్నీ సరిచేసి వెళ్ళాలి. ప్రతి నిముషం నాకు చాలా విలువయినది అయిపోయింది. మీ మనసు కోరుకున్నట్లు ఈ ఇంటినుంచే మీరు పైలోకాలకు వెళ్ళాలి. మీ అంత్యక్రియలు నా చేతుల మీదుగా జరగాలి. 'తండ్రిని పట్టించుకోకుండా వీడిపాటికి వీడు పోయాడు' అనే నిందను మోయకుండా నేను పోవాలి. అందుకే ఈ పని చేశాను నాన్నా. 'వెంటిలేటరు మీద ప్రాణం ఎప్పుడు పోతుందో చెప్పలేము. మరణం ఖాయమైనా సమయం చెప్పలేనని' డాక్టరు అన్నారు. నాకు ఏం చెయ్యాలో పాలు పోలేదు. బెడ్ మీద అచేతనంగా ఉన్న మిమ్మల్ని చూస్తుంటే నా ప్రాణం పోయినట్టు అనిపించింది. దేవుడు చాలా చిత్రమైన వాడు నాన్నా.. చేసేదంతా చేసి నిర్ణయాన్ని మనం తీసుకునేలా నాటకం ఆడతాడు. నాన్నా..మీ కళ్ళముందే మీ కొడుకు కడతేరడం చూడలేరని, మిమ్మల్ని కోమాలోకి పంపాడు. మరణం ముంగిటిలో మనలను నిలిపి, నిర్ణయాలను మనకే వదిలేశాడు" వెక్కివెక్కి ఏడుస్తున్నాడు వాడు. నాకంటే

ముందు వాడు పోవడమేమిటి..ఏం మాట్లాడుతున్నాడు వాడు. ఇప్పుడు కూడ నన్ను మోసం చేస్తున్నాడా...

"నాన్నా..మీ దగ్గర నేను ఒక రహస్యాన్ని దాచాను. అది తెలిస్తే మీరు నాకు దక్కరని భయపడ్డాను. బ్రతికుండగా మిమ్మల్ని మభ్యపెట్టాను. ఇప్పుడు కూడ చెప్పకపోతే నేను నేరస్థుడిని అవుతాను. నేను నాలుగు సంవత్సరాల క్రితమే మరణాంతకమైన వ్యాధి కాన్సరుకు గురి అయ్యాను నాన్నా. ఆ విషయం తెలుసుకునేసరికే పరిస్థితి చేయిదాటి పోయింది. ట్రీట్ మెంటుకు నా అవయవాలు సహకరించడం లేదు. మొదట్లో పది సంవత్సరాలు పర్వాలేదన్న డాక్టర్లు, రెండు నెలల క్రితం పరీక్ష చేసి నా శేషజీవితం కొన్ని నెలలే అని చెప్పారు. ఇప్పుడు స్టెరాయిడ్స్ మీద జీవితాన్ని నెట్టుకొస్తున్నాను. కొడుకుగా నా విధి నిర్వర్తించాలనుకున్నాను. మీ కోరిక ప్రకారం మీరు బ్రతికుండగానే ఇంటికి చేర్చాను. నాన్నా..అటుచూడు..ఆ ఆక్సిజన్ సిలిండరు మీకోసమే తెచ్చాను. ఈ మంచం, వాటర్ బెడ్ మీ కోసమే కొన్నాను. నేను మిమ్మల్ని వెంటిలేటరు నుంచి దూరం చేసింది ఒక్క గంట మాత్రమే నాన్నా. అదికూడ డాక్టరు పర్వాలేదంటేనే చేశాను. మీకు మిగిలిన ఆ కొన్ని గంటలను ఈ ఇంటిలోనే ఉంచి మీకు శ్వాస అందివ్వాలనుకున్నాను. కానీ ఆ అవకాశం నాకు దక్కలేదు నాన్నా. అన్నీ అమర్చేలోపే మీరు నాకు దూరమయ్యారు. నేను మిమ్మల్ని చంపాలనుకోలేదు నాన్నా. మీ కోరికతో పాటు, నేను పోయే లోపు మీ పట్ల బాధ్యత నిర్వర్తించాలనుకున్నాను. కానీ నన్ను దోషిని చేసి, దేవుడు మిమ్మల్ని తీసుకువెళ్ళాడు. నేను దోషిని కాదు నాన్నా. ఎవరు ఏమనుకున్నా మీరు నమ్మితే చాలు. తండ్రి కళ్ళముందే బిడ్డ కాలంచేస్తే, ఆ తండ్రి పడే నరకం ఎలాంటిదో ఊహించలేము. ఆ ఒక్క విషయంలో దేవుడు దయామయుడై నిలిచాడు. మీకు అంతిమ సంస్కారాలు నిర్వర్తించే అదృష్టాన్ని నాకు ప్రసాదించాడు. ఈ అదృష్టం చాలు నాకు. నన్ను క్షమించు నాన్నా. నేను కూడ త్వరలోనే నీ దగ్గరికి వస్తాను నాన్నా" అని ఏడుస్తూ నా ఫొటోకు మోకరిల్లాడు.

అంటే..నా కొడుకుకు కాన్సర్. చెప్పకుండా దాచాడు. నా ఆత్మ క్షోభించింది. తప్పుగా అర్థం చేసుకున్నానురా విశ్వా. నువ్వు ఎప్పుడూ తప్పు చేయవు. లోకులు ఏమనుకున్నా సరే..నువ్వు తీసుకున్న నిర్ణయం సరైనదే. నువ్వు నాకు చేసింది ద్రోహం కాదురా.. మేలు. నువ్వు మరణించకూడదు. నిన్ను ఆ దేవుడు కాపాడతాడు. నేను.. నేను వెళ్ళి ఆయన కాళ్ళమీద పడి పుత్రభిక్ష పెట్టమని వేడుకుంటాను. నాలో ఏదో తెలియని ఆవేశం, ఆవేదన, ఆక్రందన. ఇంతలో ఎవరో నన్ను లాగుతున్నట్లు అనిపించింది. నేలమీద నుంచి పైపైకి పోతున్నాను. విశ్వకు దూరమై పోతున్నాను. ఎంత ప్రయత్నించినా కిందికి రాలేక పోతున్నాను. క్రమంగా నాలో స్పందన తగ్గిపోయింది. నా మాటలు నాకే వినిపించడం లేదు. నన్ను నేను కోల్పోతున్నాను. ఇప్పుడు నేను మబ్బుల మీద నడుస్తున్నాను..కాదు..దేవుడి దగ్గరికి వెళుతున్నాను. నా కొడుకును బ్రతికించుకోవడానికి వెళుతున్నాను. నాలో ఏదో తపన, తాపత్రయం. అందరు తండ్రులలాగే నేను పరిగెడుతున్నాను. మరణం కూడ తొలగించలేని భ్రమలో కొట్టుకుంటున్నాను. పిల్లల మీద తండ్రులకున్న మమకారం అనంతం..అజరామరం....

★★★★★★★



# ప్లాన్ బెడిసి కొట్టింది

నిష్ఠల సుబ్రహ్మణ్యం

ఒక మధ్య వయసు గల ఒక వ్యక్తి, బీచ్ రోడ్ లో నడుస్తున్నాడు. సమయం రాత్రి 8 దాటింది. జనం ఎవరూ లేరు. అక్కడక్కడా వీధి లైట్లు ఉండటం తో కొద్దిగా వెలుతురు ఉంది.

"హలో మాస్టారూ! అగ్గిపెట్టి ఉందా?" అని వినబడటం తో, నడుస్తున్న వ్యక్తి వెనక్కి తిరిగి చూసే సరికి, ఎవరో ఒక

వ్యక్తి, చేతిలోని రుమాలు తో అతని ముక్కు గట్టిగా అదిమి పెట్టాడు. రుమాలుకి ఉన్న క్లోరోఫామ్ వాసనకు అతడు ముఖం పక్కకి వ్రేలాడేసాడు. వెనుకనే ఒక కారు వీరిప్రక్కకు వచ్చి ఆగింది. ఆ ఆగంతకుడు, అతడిని, డ్రైవర్ సహాయం తో నెమ్మదిగా ఆ కారులో కూర్చో బెట్టాడు. కారు కదిలింది."

★★★

ఉదయం సమయం 09.00 అయింది. కాలింగ్ బెల్ మ్రోగిన శబ్దం విని, అసిస్టెంట్ డిటెక్టీవ్ గోపి వెళ్లి తలుపు తీసాడు. ఎదురుగా ఒక యువతి నిలబడి ఉంది. గోపి ని చూసి, ఆమె, "డిటెక్టీవ్ రాజు గారిని కలవాలి"అంది.

గోపి ఆమె ను లోపలకు రమ్మన్నట్లు గా సైగ చేసాడు. ఆ యువతి లోపలకు అడుగు పెట్టింది. ఆ వెనుక గోపి తలుపు మూసి, లోపలకు వస్తూ, "అలా కూర్చోండి" అని ఒక కుర్చీ చూపించాడు. ఆ యువతి అక్కడ ఉన్న ఒక కుర్చీలో కూర్చుంది. లోపలి గది లోంచి వచ్చిన డిటెక్టీవ్ రాజు ని చూసి, ఆమె లేచి నమస్కరించింది. ఆమెను కూర్చోమని చెప్పి తను కూడా అక్కడ ఉన్న సోఫా లో కూర్చున్నాడు. గోపి వచ్చి మరొక కుర్చీలో కూర్చున్నాడు. అతని చేతుల్లో ఒక పుస్తకం పెన్, ఉన్నాయి.

రాజు ఆమెను నిశితంగా పరీక్షించాడు. ఆమె చాలా ఖరీదయిన చీర కట్టింది. పెదాలకు లిప్స్టిక్ రాసుకుంది.

కుడి చేతికి రెండు బంగారు గాజులు, ఎడమ చేతికి వాచీ ఒక వ్రేలికి ఉంగరం ఉన్నాయి.

రాజు , "చెప్పండి," అన్నాడు ఆ యువతిని ఉద్దేశించి.

ఆమె, "నా పేరు పల్లవి. మేము కృష్ణానగర్ లో ఉంటున్నాము. మా వారి పేరు వాసు. 'లక్ష్మీ కన్స్ట్రక్షన్ కంపెనీ' లో సూపర్వైజర్ గా పని చేస్తున్నారు. నిన్న సాయంత్రం 6 గంటలకు బయటకు వెళ్లారు ఇప్పటికీ ఇంకా ఇంటికి రాలేదు. రాత్రి అంతా ఆయన వస్తారేమోనని ఎదురు చూసాను. ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది. తెలిసిన వాళ్ళకు ఫోన్ చేసాను. కానీ ఆయన సంగతి. తెలియలేదు. ఇప్పటి దాకా చూసి మీ సహాయం కోసం వచ్చాను." అని అంటూ తన సెల్ లో ఉన్న భర్త ఫోటో చూపించింది. ఇంతలో ఆమె ఫోన్ రింగ్ అయింది. ఓల్డ్ సినీమా సాంగ్ రింగ్ టోన్ వస్తోంది. అది విని రాజు "ట్యూన్ బాగుంది." అన్నాడు. ఆమె ఫోన్ కట్ చేసింది.

గోపి, "అది ఏమైనా ఇంపార్టెంట్ కాల్ ఏమో, ఒకవేళ మీ వారి గురించి ఎవరైనా చేస్తున్నారేమో? చూడకుండా కట్ చేసేసారు. ఒకవేళ వాసు గారు కావచ్చు కదా." అన్నాడు.

ఆమె "ఈ రింగ్ టోన్ మా ఫ్రెండ్ ది. ఈ టోన్ నేను, అతను పెట్టుకున్నాము. పోల్చు కోవడానికి సులువు గా" అని, గబుక్కున తడబడింది. ఏదో చెప్పకూడని విషయం చెప్పినట్లుగా. రాజు, గోపి అది గమనించారు.

గోపి, ఆమె సెల్ తన చేతిలోకి తీసుకుంటూ, "పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వలేదా?" అని అడిగాడు. అతని ఫోటో తన సెల్లోకి డౌన్లోడ్ చేసుకుని ఆ సెల్ ఆమెకు ఇచ్చేశాడు.

ఆమె, "లేదండీ, నాకు వాళ్ళ కంటే, మీ మీద నమ్మకం ఎక్కువ. వాళ్లు మాటి మాటి కి పోలీస్ స్టేషన్ కి పిలుస్తారు అంది.

రాజు, "అది మీ అపోహ. శాంతి భద్రతలు కాపాడ వలసిన వాళ్ళు. బాధ్యతా రహితంగా ఉండరు. సరే! నా దగ్గర కు వచ్చారు కాబట్టి, నేను ప్రయత్నిస్తాను, నేను అడిగిన వాటికి సమాధానాలు ఇవ్వండి" అని గోపి వైపు చూసాడు.

అర్థం అయినట్లుగా, గోపి, ఆమె చెప్పే వివరాలు నోట్ చేసు కోవడానికి సిద్ధంగా ఉన్నాడు. పల్లవి, "అడగండి" అంది.

రాజు,"మీ వారికి శత్రువులు ఎవరైనా ఉన్నారా? ఈ మధ్య, ఆయన దేని కోసమైనా, బాధ పడటం కానీ, ఎక్కువ

గా ఆలోచించటం కానీ చేసారా? ఎవరి నుంచి అయినా తరుచుగా ఫోన్ కాల్స్ రావడం లాంటివి జరిగిందా? నిన్న బయటకు వెళ్ళేటప్పుడు ఎలాంటి డ్రెస్సు వేసుకున్నారు? ఆయనకు గల స్నేహితుల వివరాలు చెప్పండి" అన్నాడు.

పల్లవి," నిన్న సాయంత్రం బయటకు వెళ్ళేటప్పుడు కల్లీ లాల్చీ-పైజామా వేసుకున్నారు. కాళ్ళకు హవాయి స్లిప్పర్లు గ్రీన్ కలర్ వి వేసుకున్నారు. కుడి చేతికి సాయిబాబా బొమ్మతో బంగారు ఉంగరం ఉంటుంది. ఎడమ చేతికి హెచ్.ఎం.టి. వాచ్ ఓల్డ్ మోడల్ ది బ్లాక్ స్ట్రాప్ తో ఉంటుంది. ఆయనకు శత్రువులు ఎవరూ లేరు. మూర్తి, గోవిందూ, అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. వాళ్ళు తరుచుగా మా ఇంటికీ వస్తుంటారు మంచివాళ్ళు. వాళ్ళకి ఇంకా పెళ్లి కాలేదు. మా

వీధికి అవతల వీధిలో ఉంటారు. ఇద్దరూ కూడా, ఆయనతో బాటే వాళ్ళ కంపెని లోనే పని చేస్తున్నారు. నిన్న మా వారు బయటకు వెళ్తూ, "అలా పార్క్ కి వెళ్లి వస్తాను" అని వెళ్లారు.

రాజు, "మీరు డిటెక్టీవ్ కథలు ఎక్కువగా చదువుతారా?" అని అడిగాడు.

పల్లవి "ఎందుకలా అడిగారు", అంది నవ్వుతూ.

రాజు, "అదేం లేదు, మీరు చాలా బాగా వర్ణించారు మీ ఆయన గారి వివరాలు", అన్నాడు, నవ్వుతూ.

ఆమె నవ్వి ఊరుకుంది.

"మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు?" అడిగాడు గోపి.

"మే మిద్దరమే. మాకు పిల్లలు లేరు. మా అత్త గారూ, మామ గారూ మా ప్రక్క వీధిలో ఉంటారు. వాళ్ళే మీ దగ్గరకు వెళ్ళమని చెప్పారు." అంది.

గోపి, "వాళ్ళు చెబితేనే వచ్చారా?" అన్నాడు.

ఆమె తడబడుతూ, "అబ్బే! అలా కాదు. నేను మీ దగ్గరకు రావాలని అనుకున్నాను. వాళ్ళు కూడా అదే చెప్పారు"అంది.

గోపి, "పార్క్ కి మీరు ఎందుకు వెళ్లలేదు? ఆయన మిమ్మల్ని రమ్మన లేదా? మీరే రానన్నారా?" అడిగాడు.

పల్లవి, "ఆయన ఏదో చికాకుగా ఉన్నారు. సరే పార్క్ కి వెళ్లి వస్తే, ఆ చికాకు తగ్గుతుందని, ఊరుకున్నాను." "ఆయన రమ్మనలేదు, నేను వస్తానని అనలేదు." అని చెప్పింది.

రాజు, "సరే, మీ అడ్రస్, ఫోన్ నెంబరు ఇచ్చి వెళ్ళండి. ఆ! అన్నట్లు మీ వారి స్నేహితుల పేర్లు, కాంటాక్ట్ నెంబర్లు ఇవ్వండి. మీ ఆయన గురించి ప్రయత్నిస్తాము. మీరు ఏమీ వర్రీ అవకండి." అన్నాడు.

ఆమె తన వివరాలు గోపి కి ఇచ్చి, కొంత డబ్బు టేబుల్ మీద పెట్టి, "మీ ఫీజ్" అని వెళ్ళిపోయింది.

అమె వెళ్లిపోయినట్లు కన్ఫర్మ్ చేసుకుని, వెళ్లి తలుపు వేసి వచ్చి, "అన్నా! నువ్వు గమనించావో లేదో కానీ, అవిడ తన భర్తగురించి బెంగ గా ఏమీ ఉన్నట్లు గా లేదు" అన్నాడు. రాజు, అవునన్నట్లుగా తల ఊపి, ఆలోచనలో పడ్డాడు.

★★★

వాసు, మెలుకువ వచ్చి చూసే సరికి తాను ఒక కుర్చీలో బంధించబడినట్లు తెలుసుకున్నాడు. చుట్టూ చూసాడు. అది ఒక చిన్న గది. బెడ్ లైట్ వెలుగుతోంది. ఒక టేబుల్ మీద చిన్న చిన్న పనిముట్లు ఏవో ఉన్నాయి. సీలింగ్ ఫాన్ తిరుగుతోంది. ఆ గదిలో ఇంకెవరూ లేరు. ఒక ప్రక్కన చిన్న ట్రంకు పెట్టె ఒక క్యాంప్ బేగ్ ఉన్నాయి. గోడకు బిగించిన బట్టల స్టాండ్ కి రెండు ఫ్యాంట్లు, రెండు చొక్కాలు ఒక తువ్వాలు ఉన్నాయి. అతని దృష్టి ఆ ప్రక్కనే ఉన్న ఒక ప్రత్యేకమైన డ్రెస్ మీద పడింది. ఎక్కడో చూసినట్లు గుర్తు. గదిలో ఒక మూల ఒక నీళ్ల కుండ మూత పెట్టి ఉంది. పైన ఒక గ్లాస్ ఉంది. అంతకు మించి ఏ సామానులూ లేవు. తన చేతికి ఉండే వాచీ, లేదు. ఫ్యాంట్ జేబులో ఉండవలసిన సెల్ కూడా లేదు.

వాసు ఆలోచనల్లో పడ్డాడు. తను బంధింపబడి ఎన్నాళ్లు అయిందో తెలియదు. తలంతా దిమ్ముగా ఉంది. బాగా ఆకలి వేస్తోంది. కిటికి లో నుంచి సూర్య కాంతి కొద్దిగా పడుతోంది. అసలు ఏం జరిగింది. ఆలోచనల్లో పడ్డాడు. ఆరోజు రాత్రి బీచ్ రోడ్ లో నడుస్తుంటే వెనుక నుంచి ఎవరో "అగ్గిపెట్టె ఉందా?" అని అడిగారు. తను వెనక్కి తిరిగి చూసేసరికి ఆ వ్యక్తి తన ముక్కుని ఒక రుమాలు తో గట్టిగా అదిమి పెట్టాడు. తనకు తల తిరిగినట్లు అయింది. అంతే. ఇప్పుడు మెలుకువ వచ్చింది. ఎవరు నన్ను కిడ్నేప్ చేసారు ఎందుకు? ఏమి ఆశించి? అర్థం కాలేదు. ఇంతలో తలుపు చప్పుడయింది. ఒక వ్యక్తి ముఖం కనబడకుండా, మంకీ కాప్ పెట్టుకున్నాడు. ఎరుపు రంగు

ఫ్యాంట్, ఎరుపు రంగు చొక్కా తొడుక్కున్నాడు.

వాసు, "ఒరెయ్ ఎవర్రా మీరు? నన్నెందుకు కట్టేశారు?, మీకు ఏం కావాలి?

ఆ వ్యక్తి బదులు ఇవ్వకుండా, వాసు కుడి చెయ్యి మాత్రం కట్టు విప్పి, తాను తెచ్చిన టీ గ్లాస్ వాసు చేతిలో బలవంతంగా పెట్టాడు . వాసు కోపంతో ఆ గ్లాస్ నేలకేసి

కొట్టాడు. ఆ వ్యక్తి, నవ్వుకుంటూ, నీ ఖర్మ" అంటూ మళ్లీ వాసు కుడి చేతిని కట్టేయడానికి వంగున్నాడు.

★★★

గోపి, పల్లవి చెప్పిన పార్క్ కి వెళ్లి, వాసు పోలికలతో వాకబు చేసాడు. ఏమీ ప్రయోజనం కనబడ లేదు. అక్కడ నుంచి దగ్గర లోనే ఉన్న బీచ్ కి కూడా వెళ్ళాడు. అక్కడ ఉన్న పకోడీ బండి వాడిని అడిగాడు.

బండీ వాడు , తన కుడి వైపు చూపిస్తూ, "అదిగో అక్కడ నిన్న రాత్రి 8.30 కి ఇక్కడకి ఒక వ్యక్తి ని మరొక వ్యక్తి బలవంతంగా కారు ఎక్కిస్తున్నట్లు చూసాను. దూరంగా ఉండటంవల్ల వాళ్ళ ను గుర్తించడం కష్టం. అయితే, కారు లో బలవంతం గా కూర్చో బెట్టబడిన వ్యక్తి కళ్లీ లాల్చీ వేసుకున్నాడు." అన్నాడు. మళ్లీ, "సార్ అన్నట్లు మరిచాను. డ్రైవర్ కారు దిగి ఆవ్యక్తి ని కారు లోపల కూర్చుబెట్టడానికి సహాయం చేసాడు. అప్పుడు చూసాను, ఆ డ్రైవర్ ఎర్రని డ్రెస్ వేసుకున్నాడు. గోపి,"చాలా మంచి విషయం చెప్పావు", అంటూ ఆ బండి వాని చేతిలో వంద రూపాయిల నోటు పెట్టి, ఆ దిశ గా వెళ్ళాడు. పకోడీ బండి వాడు చెప్పిన వైపు వెళ్తున్నాడు. అంతా బీచ్ రోడ్. ఎక్కడా ఇళ్లు లేవు, ఎలా వెదకాలి వాసుని?

కాలింగ్ బెల్ మ్రోగడంతో, పల్లవి వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా డిటెక్టివ్ రాజు ని చూసి కొద్దిగా కంగారు పడింది. తడబాటు పడుతూ, "రండి! అని లోపలకు పిలిచింది. రాజు లోపల అడుగుపెడుతూ, " ఏదో కంగారు పడుతున్నారు? నేను వస్తానని అనుకోలేదా?"

పల్లవి "అబ్బే! అదేం లేదు. మా వారి గురించే ఆలోచిస్తున్నాను. ఇంతలో మీరు వచ్చారు. ఇంకా మా వారి సంగతి తెలియలేదా సార్? నా బంధువులు, స్నేహితులు అందరినీ అడిగాను. ఎవరికీ తెలియదని అంటున్నారు."అంటూ తలమీద చెయ్యి పెట్టుకుని కూర్చుంది. అంతే గానీ, భర్త ఆచూకీ తెలియ లేదని ఏ చింతా ఆమెలో కనబడటం లేదు. రాజు ఆలోచనల్లో పడ్డాడు. 'నిజమే!' గోపి అన్నట్లు ఆమె ఏమీ బాధపడటం లేదు. అనుకున్నాడు.

"పల్లవి గారూ! మీ ఇల్లు ఒకసారి చెక్ చెయ్యాలి" అన్నాడు. పల్లవి కొంచెం ఇబ్బంది పడుతూ,"మీ ఇష్టం సార్"అని, ఒక్కొక్క గది రాజు కి చూపిస్తోంది.

రాజు ఆమె బెడ్ రూం లో అడుగు పెట్టాడు. ఆ గది లో ఒక విధమైన పెర్ఫ్యూమ్ వాసన వస్తోంది.

రాజు, "మేడమ్! కొంచెం మంచి నీళ్ళు ఇస్తారా?" అడిగాడు. పల్లవి నీళ్ల తీసుకు రావడానికి కిచెన్ లోకి వెళ్లింది. ఈ లోగా రాజు చెక్ చెయ్య వలసినవి అన్నీ చెక్ చేసాడు. బెడ్ మీద ఉన్న దిండు కింద ఉన్నదానిని చూసి దానిని తన సెల్ తో ఫోటో తీసి, మళ్ళీ దానిని యదా స్థానం లో పెట్టేసాడు.

"ఏమిటో, అప్పుడే రెండు రోజులు అయిపోయాయి. కనీసం ఆయన ఎక్కడికి వెళ్లారో ఫోన్ చేసి చెప్పినా కాస్త కంగారు తగ్గుతుంది." అంది. మంచి నీళ్లు రాజు కి ఇస్తూ.

పల్లవి తెచ్చిన మంచి నీళ్ళు త్రాగి, "మళ్ళీ అవసరం అయితే వస్తాను. మీ వారి గురించి ఏమీ టెన్షన్ పడకండి.

తప్పక కనిపిస్తారు." అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆమె వెంటనే తలుపులు వేసేసుకుంది. రాజు అది గమనించి నవ్వుకుంటూ. ఆ ప్రక్కన ఉన్న ఇళ్ల కేసి వెళ్ళాడు.

★★★

వాసు చెయ్యిని తిరిగి కట్టేయడానికి ఒంగున్నపుడు, ఆ అవకాశం వాసు తెలివిగా ఉపయోగించుకున్నాడు.

కుడిచెయ్యి వాడికి దొరకకుండా వెనక్కు లాక్కుని ఒక్కసారి గా వాడి జుత్తు పట్టుకుని వాడి తలని, తన కుర్చీ హేండల్ కేసి గట్టిగా దబ దబా బాదాడు. అనుకోని ఆ పరిణామానికి వాడు క్రింద పడి తల పట్టుకున్నాడు. అంతే, వాసు తన కట్లు తెంపుకుని కింద పడిన వాడిని మరో రెండు పీకి బయట పడ్డాడు. కానీ చుట్టూ కటిక చీకటిగా ఉంది. ఎక్కడ ఉన్నాడో తెలియలేదు. అసలే నీరసంగా ఉన్నాడు. కానీ ప్రాణం మీద తీపితో అలాగే చీకట్లో పరుగెత్తాడు.

★★★

ఉదయం 10.00 అయింది. ఆమె ఇంట్లో నుంచి బయటకు వచ్చి, అటు గా వస్తున్న ఆటో ని ఆపి డ్రైవర్ కి ఎక్కడకు వెళ్ళాలో చెప్పి, ఆటో లో కూర్చుంది. ఆమె చెప్పిన ప్రకారం ఆటో ని పోనిస్తున్నాడు డ్రైవర్. కొంత

దూరం వెళ్లిన తరువాత, ఆటో ఒక రెండస్తుల మేడ దగ్గర ఆగింది. ఆమె ఆటో దిగి డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి, ఆ మేడ లోకి వెళ్లింది. అదే సమయం లో ఆ ఇంట్లో నుంచి ఒక పని మనిషి బయటకు వచ్చి, ఎదురుగా ఉన్న రోడ్డు లోకి వెళ్లింది. ఆటో డ్రైవర్ ఆమె వైపు చూసాడు. ఆటో అటు వైపు పోనిచ్చాడు.

ఆటో దిగిన ఆమె లోపల హాల్ దాటి కుడి వైపుగా ఉన్న ఒక రూమ్ లోకి వెళ్లింది. అక్కడ కంప్యూటర్ ముందు

కూర్చుని ఉన్న ఒక యువకుడు అమెను చూసి, "హై డియర్ ! నీ కోసమే ఎదురు చూస్తున్నాను", అంటూ కూర్చున్న సీట్

లోంచి వచ్చి ఆమె దగ్గరగా వచ్చి ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు.

ఆమె,"నీకేం బాబూ! నేనెంత భయ పడుతున్నానో తెలుసా?"

"భయం ఎందుకు? రెండు రోజులు ఆగు. పాస్ పోర్ట్స్, వీసా అన్నీ రెడి గా ఉన్నాయి. మనం ఇంక ఎగిరి పోవడమే. "కొంచెం బ్యాంక్ లో చూడవలసిన కొన్ని వ్యవహారాలు మిగిలి ఉన్నాయి. అవి కూడా తొందరలో తేలిపోతాయి" అని ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

'రెడ్ రోజ్' పల్లవి చెప్పిన అడ్రస్ ప్రకారం వాసు తల్లిదండ్రుల ఇంటి దగ్గర ఆగింది. డిటెక్టివ్ రాజు తన కారు ని 'రెడ్ రోజ్' అని ముద్దు గా పిలుచుకుంటాడు. రాజు ఆ ఇంట్లోకి వెళ్లి, అరగంట పోయాక బయటకు వచ్చాడు. అక్కడ నుంచి, బయలుదేరి,

'రెడ్ రోజ్' 'లక్ష్మీ కన్స్ట్రక్షన్ కంపెనీ' ముందు ఆగింది. డిటెక్టివ్ రాజు కారు దిగి, లోపలకు వెళ్ళాడు. ఆ రూమ్ లోకి వెళ్ళిన వెంటనే, ఒక విషయం గ్రహించి సరైన మార్గంలోనే ఉన్నట్లు అనుకున్నాడు. అక్కడ ఉన్న మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్ లోకి వెళ్లి, లోపల ఉన్న వ్యక్తి కి తనను తాను పరిచయం చేసుకున్నాడు. ఆ వ్యక్తి కూడా రాజు తో కరచాలనం చేస్తూ, "నా పేరు శశిధర్. మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఓనర్ ఆఫ్ ది కంపెనీ" అని, రాజు ని కూర్చోమని సైగ చేసి, "కాఫీ, ఆర్ ఎనీ కూల్ డ్రింక్?" అన్నాడు.

రాజు సున్నితంగా తిరస్కరిస్తూ, "నాకు కొన్నివివరాలు కావాలి" అన్నాడు. ఇంతలో శశిధర్ సెల్ రింగ్ అయింది. రింగ్ టోన్ విని, రాజు ఏదో ఆలోచనల్లోకి వెళ్ళిపోయాడు. ఆ టోన్ ఎక్కడో విన్నాడు. శశిధర్ ఫోన్ చేతిలోకి తీసుకుని, "నేను తరువాత మాట్లాడతాను"అని ఫోన్ పెట్టేసాడు.

శశిధర్ రాజు వైపు తిరిగి, "చెప్పండి సార్! మీకేంకావాలి?" అడిగాడు. రాజు, "మీ దగ్గర సూపర్వైజర్ గా పని చేస్తున్న, వాసు గురించి కొన్ని వివరాలు కావాలి" అని శశిధర్ మోహం లోకి సూటిగా చూసాడు.

శశిధర్ కొంచెం ఇబ్బందిగా ఫీల్ అవడం గమనించి, "అతను రెండు రోజుల నుంచి కనబడటం లేదని అతడ్ని వెతికి పెట్టమని, అతని భార్య నా సహాయం కోరింది. మీకేమైనా తెలుసేమో అడుగుదామని వచ్చాను" అన్నాడు.

శశిధర్ "అతను రెండు రోజుల నుంచి డ్యూటీ కి రావడం లేదని నాకు ఇప్పుడే తెలిసింది. మరెందుకు రావడం లేదో తెలియదు. లీవ్ కూడా అప్లై చెయ్యలేదుట" అన్నాడు.

రాజు "వాసు ఎలాంటివాడు? అంటే...అతని కి చెడు అలవాట్లు ఏ మయినా ఉన్నాయా? తరుచూ డ్యూటీ కి శెలవులు పెడుతుంటాడా? అని అడిగాడు.

శశిధర్,"లేదు. అతనికి ఏ చెడు అలవాట్లు లేవు. డ్యూటీ కి శెలవులు ఎక్కువగా పెట్టడు. "రాజు కొంత సేపు మాట్లాడి, "సరే! మరి నేను వెళ్తాను. వాసు గురించి మీకేమయినా తెలిస్తే, నాకు చెప్పండి." అంటూ రాజు తన విజిటింగ్ కార్డ్ ఇచ్చి, బయటకు వెళ్ల బోతుండగా, ఎర్రని డ్రెస్ లో ఉన్న ఒక వ్యక్తి, శశిధర్ కేబిన్ లోకి వస్తూ,"సార్, కారు సిద్ధంగా ఉంది. ట్రావెల్ ఏజెన్సీ కి వెళ్దామన్నారు. వెళ్దామా సార్" అని, ఒక్కసారిగా అక్కడ ఉన్న రాజుని చూసి, ఎవరో ఈ క్రొత్త వ్యక్తి అనుకుని కొంచెం కంగారు పడ్డాడు. శశిధర్ కూడా కొంచెం అదే కంగారుగా "అవసరం అయితే చెబుతాను. ముందు నువ్వు నోరు మూసుకుని బయటకు వెళ్ళు" అంటూ రాజు వైపు చూసి.

"మా డ్రైవరే" అని చెప్పాడు.

రాజు డ్రైవర్ వేసుకున్న డ్రెస్ వెనుక భాగం కొద్దిగా చిరిగి ఉండటం చూసి, "అదేమిటీ! నీ డ్రెస్ వెనుక చిరిగిపోయింది? చూసుకోలేదా?" అని అడిగాడు.

డ్రైవర్ మాట్లాడకుండా బయటకు వెళ్ళిపోయాడు. రాజు నవ్వుకుంటూ బయటకు వెళ్ళాడు. రాజు కంటే ముందు ఆ డ్రైవర్ బయటకు స్పీడ్ గా వెళ్ళిపోయాడు. రాజు వాడి వెనుకనే వెళ్ళాడు.

★★★

ఆ చీకట్లో పరుగెత్తిన వాసు కొంత దూరం వెళ్ళేసరికి ఇంక ఒళ్ళు తూలడం మొదలయింది. అడుగులు తడబడు తున్నాయి. కళ్ళు బైర్లు కమ్మి ఎదురుగా వస్తున్న బైక్ కి గుద్దు కున్నాడు. వెంటనే అప్రమత్తమైన బైక్ మీది వ్యక్తి సడెన్ బ్రేక్ వేసి బండి ఆపాడు.

★★★

కాలింగ్ బెల్ మ్రోగడంతో, ఆ ఇంటి పని మనిషి తలుపు తీసింది. పల్లవి లోపల అడుగుపెడుతూ, “శశీ! ఎందుకు అర్జంట్ గా రమ్మన్నావు?” అంటూ లోపల గదిలోకి వెళ్లింది. శశిధర్ లోపలి గది లోంచి వస్తూ, హాయ్ డియర్! మనం ఈవెనింగ్ ఫ్లైట్ లో సింగపూర్ వెళ్లి పోతున్నాము. నువ్వు బ్యాంక్ కి వెళ్లి నీ పేరు నీద ఉన్న ఏమౌంట్ డ్రా చేసేయి. ఎంత త్వరగా వస్తే అంత మంచిది” అన్నాడు.

పల్లవి,” నేను వస్తాను కానీ. మనం వెళ్లిన వెంటనే మా ఆయన్ని వదిలేయమని మీ వాళ్లకు చెప్పావు కదా? నిన్ను నమ్ముకుని నీతో వస్తున్నాను. నన్ను మోసం చేయవు కదూ!” గోముగా అడిగింది.

“నీ అందం చూసిన మొదటి రోజే నేను, నీతో జీవితం పంచు కోవాలి అనుకున్నాను. ఎప్పటికి మోసంచెయ్యను

.మనం సింగపూర్ ఫ్లైట్ ఎక్కిన వెంటనే మీ ఆయన్ని మా వాళ్ళు విడిచి పెట్టేస్తారు.” అన్నాడు.

అప్పుడే ఆ ఇంట్లో అడుగు పెట్టిన డిటెక్టివ్ రాజు, “వాళ్ళు మీ ఆయన్ని విడిచి పెట్టినా, చట్టం మాత్రం మీ ఇద్దరినీ విడిచిపెట్టదు” అన్నాడు.

ఉలిక్కి పడి, ఆ మాటలు వచ్చిన దిశగా చూసి, శశిధర్, పల్లవి అవాక్కై పోయారు. డిటెక్టివ్ రాజు తో బాటుగా ఉన్న ఎస్సై కుమార్ తన వెంట ఉన్న ఇద్దరు కానిస్టేబుల్స్ తో సహా వారి వైపు కదిలాడు, సంకెళ్లతో.

★★★

పోలీస్ స్టేషన్ లో ఎస్సై కుమార్, డిటెక్టివ్ రాజు, గోపి, వాసు కూర్చుని ఉన్నారు. వారికి ఎదురుగా పల్లవి, శశిధర్, అతని డ్రైవర్, కిడ్నాప్ లో సహకరించిన మరొక నేరస్థుడు చేతులకు సంకెళ్లతో నిలుచుని ఉన్నారు. రాజు మాట్లాడటం మొదలు పెట్టాడు. “పల్లవి అతి తెలివి గా తన భర్తను తానే కిడ్నాప్ చేయించి, ఏమీ తెలియ నట్లు గా నా దగ్గరకు వచ్చి ‘తన భర్త కనబడటంలేదని వెతికిపెట్ట’మని అడిగింది. అయితే ఆమె ముఖం లో తన భర్త కనబడటం లేదన్న చింత, ఏ మాత్రం ఉన్నట్లు మాకు అనిపించలేదు. మాకు ఆమె మీద అనుమానం వచ్చింది.

ఆమె అన్నట్లు గా తన అత్తామామ ఆమెను నా దగ్గరకు వెళ్లమన్నారని చెప్పిన మాట అబద్ధం. వాసు తల్లిదండ్రులను కలిసినప్పుడు, “వాసు కనబడటంలేదన్న విషయం మాకు తెలియదు అలాంటప్పుడు ఆమెను మీ దగ్గరకు ఎలా పంపిస్తాము? అదే ఏదో చేసింది. ముందు నుంచి మా అబ్బాయి అంటే పడదు. వాడి సంపాదనతో దాని గొంతెమ్మ కోరికలు తీర్చలేకేకపోతున్నాడు. మా వాడ్ని వెతికి పెట్టండి” అన్నారు. నేను ఆమె యింటికి వెళ్లినప్పుడు ఆమె బెడ్రూమ్ లో దిండు క్రింద శశిధర్ ఫోటో చూసాను. ఆమె ప్రక్కింటి వారికి అతని ఫోటో చూపించి, అడిగినప్పుడు, వాసు బయటకు వెళ్లిన సమయంలో శశిధర్ ఆమె ఇంటికి వస్తూ ఉంటాడు అని చెప్పారు. ఇకపోతే, ఆమె మరియు శశిధర్ ఇద్దరూ కూడా ఒకే పాట రింగ్ టోన్ గా పెట్టుకున్నారు. శశిధర్ ఆఫీస్ లో అతని కేబిన్ లో వచ్చిన పెర్ఫ్యూమ్, నాకు పల్లవి బెడ్ రూమ్ లో వచ్చింది. అతని ఆఫీస్ కి వెళ్లి నప్పుడు అతని డ్రైవర్ ద్వారా వాళ్ళు ట్రావెల్ ఏజెన్సీతో కాంటాక్ట్ లో ఉన్నట్లు తెలిసింది. వాసుని బంధించిన శశిధర్ కారు డ్రైవర్ ఇంట్లో, వాసుకి ఎర్రుపు రంగు డ్రెస్ కనిపించింది. అదే డ్రెస్ లో డ్రైవర్ని అతని ఆఫీస్ దగ్గర చూడటం జరిగింది. అదే డ్రెస్ అని ఎందుకు చెబుతున్నాను అంటే, ఆ ఎర్రుపు రంగు డ్రెస్ కి వీపు భాగం లో కొద్ది భాగం చిరిగి పోయి ఉంది. అది చూసి వాసుకి అనుమానం కలిగి, తనను కిడ్నాప్ చేసిన

దానిలో డ్రైవర్ హస్తం ఉన్నట్లు గోపి కి చెప్పాడు. ఆరోజు డ్రైవర్ ఇంటి నుంచి తప్పించుకుని, పరిగెత్తుతూ, దారిలో వాసు బైక్ కి గుద్దు కున్నప్పుడు గోపి అతడ్ని అక్కడ నుంచి మా ఇంటికి తీసుకు వచ్చాడు.

"పల్లవి, శశిధరిద్దరూ తమ ఫోన్లో ఒకే రింగ్ టోన్ పెట్టు కున్నారు. కాల్ వచ్చినప్పుడు పోల్చుకోవడానికి. ఆ విషయం ఇద్దరూ కూడా నాకు చెప్పారు." పల్లవి వైపు తిరిగి, "మాకు ఒక విషయం అర్థం కాలేదు. మీ భర్తను మీరే కిడ్నాప్ చేసి మా సహాయం కోసం వచ్చారు. కామ్ గా మీ పనులు పూర్తి చేసుకుని మీరు అనుకున్నట్లు వాసు ని వదిలి వెళ్లిపోతే, ఎవరికీ అనుమానం రాదు కదా! కోరి కోరి మీరు ఎందుకు మాకు కంప్లైంట్ ఇచ్చి ఇరుక్కున్నారు?" అని అడిగాడు. పల్లవి, "ఒక వేళ మేము వెళ్లిపోయే ప్లాన్ బెడిసి కొడితే, మా ఆయన కనబడక పోతే నేను పట్టించుకోలేదని ఎవ్వరికీ అనుమానం రాకూడదని. అందుకే పోలీస్ లకు చెప్పలేదు. మీరు ఇంత సీరియస్ గా ఏక్షన్ తీసుకుంటారని అనుకోలేదు" అని తల వంచుకుంది.

అప్పటి వరకు మౌనంగా ఉన్న వాసు, "నా కిడ్నాప్ వెనుక నా భార్య హస్తం ఉందని తెలుసుకోలేక

పోయాను" అన్నాడు బాధగా.

ఎస్సై కుమార్, కుర్చీ లోంచి లేచి రాజు తో కరచాలనం చేస్తూ, "మిస్టర్ రాజూ! ఈ కేసుని మీరు చాలా చాకచక్యం గా పరిష్కరించారు. ఈ పల్లవి లాంటి వాళ్ళు ఉండబట్టే, ఎన్నో సంసారాలు పాడైపోతున్నాయి." భర్తనే కిడ్నాప్ చేయించిన వీర వనిత" అన్నాడు వ్యంగ్యంగా. వీళ్ళకి తగిన విధంగా శిక్ష పడేటట్లు చూస్తాను. థాంక్ యు." అన్నాడు.

రాజు , "మరి నేను వస్తాను. అన్నట్లు శశిధర్ ఇంటి పని మనిషి మనకు చాలా ఉపకారం చేసింది." అన్నాడు. ఆటో లో పల్లవి ని శశిధర్ ఇటి దగ్గర దింపినప్పుడు ఆ ఇంట్లో నుంచి వచ్చిన పనిమనిషి ని ఆటో డ్రైవర్ వేషం లో ఉన్న గోపి కలుసుకుని మొత్తం సంగతి కూపీ లాగాడు.ఇప్పుడు కూడా ఆ పనిమనిషి మాకు చెప్పబట్టి మేము ట్రైంకి రా గలిగాము. గోపి భుజం మీద చెయ్యి వేసి,"కమాన్ డియర్" అంటూ బయటకు కదులుతు, ఒక సారి ఆగి,"పల్లవి గారు, నా మిగతా ఫీజు మీరు ఇస్తారా, వాసు గారు ఇస్తారా?" అంటూ లాస్ట్ పంచు వేసేసి రజినీ స్టైలు లో బయటకు వెల్లాడు.

★★★@★★★



# వ్యామోహం

గాదిరాజు రంగరాజు

"పది... ఇరవై... యాభై... వందా... వేయి... లక్షా... అహ్హాహా..."

"ఏయ్!ఇదిగో కోటి..."

"ఆంటీ, లక్ష కావాలా....?!"

"ఏయ్!నా దగ్గరకు రాకండి...

"అమ్మో నా డబ్బులు దొబ్బేద్దామనా !".

చిత్తు కాగితాలను తన గుండెలకు హత్తు కుంటుంది ఆ పిచ్చిది.

లాంగ్ బెల్ కొట్టడంతో పిల్లలంతా బిలబిల మంటూ క్లాస్ రూమ్ వైపుకు పరిగెత్తారు.

నా పీరియడ్ కంప్లీట్ అయింది. లంచ్ అవర్ కావటంతో ఇంటికి బయలుదేరుతూ అటు వైపుకు చూశాను.

తైల సంస్కారం లేక జుట్టంతా జడలు కట్టి చిరిగిన దుస్తులతో పిచ్చి చూపులు చూస్తూ...తనలో ఏమేమో గొణుక్కుంటూ ఆమె కనపడింది.

నేనామెను ఎక్కడో, ఎప్పుడో చూశాను అనిపిస్తుంది. .ఆలోచించుకుంటూ ఇంటి వైపు బయలుదేరాను.

ఎంత ఆలోచించినా ఆమె ఎవరో నా బుర్రకు తట్టడం లేదు. కంచంలో అన్నం కెలుకుతూ ఉండటంతో నా శ్రీమతి కలగ జేసుకుంది.

" బడిలో ఏదైనా గొడవ జరిగిందా!. అలా ఉన్నారేమిటి?!. " ప్రశ్నల వర్షం కురుపిస్తున్న భార్యమణి నోటికి తాళ్లం వేశాను.

" అబ్బే అలాంటిదేమీ లేదు!. " అని బదులిచ్చాను.

"మరి....''అనుమానం వ్యక్త పరిచింది.

"ఈ రోజు బడి దగ్గర ఒకామెను చూశాను".

నా భార్య భృకృటి ముడిపడింది. స్త్రీ సహజమైన అసూయ ఒకే సారి బయటకు తన్నుకొచ్చింది.

"నాన్చక అసలు ఏం జరిగిందో ముందు చెప్పి చావండి."

"ఏమీ లేదే.ఒక పిచ్చామెను పిల్లలు ఏడిపించటం చూశాను.. ఈలోగా ఇంటి బెల్ల కొట్టగానే నేను ఇంటికి బయలుదేరాను. ఆ అలజడి వైపుకు నా దృష్టి సారించాను. అక్కడో పిచ్చామె పిల్లల పైకి రాళ్లు విసురుతుంది.లీలగా ఆమెవరో గుర్తుకు వస్తుంది.ఎక్కడో ఆమె నాకు పరిచయమైన వ్యక్తిలా అనిపించింది."

" అంటే నాకు తెలియకుండా సెకండ్ సెటప్ ఎప్పుడో పెట్టేశారా?!. నా కొంప కొల్లేరు చేసేశారా? "అంటూ సోకాలు తీయబోయింది.

"ఛీ నోర్ముయ్యవే!.నీ కంటికి నేను ఎలా కనబడుతున్నాను?.ఇన్నాళ్ళ మన కాపురంలో నువ్వు నన్ను అర్థం చేసుకుంది ఇంతేనా?!".

" అది కాదండీ..."

ఆవేశం తగ్గేక ఆలోచించాను.

ఎస్,ఇప్పుడు గుర్తొచ్చింది. ఆమె కూతురు, కొడుకు ఇద్దరూ నా శిష్యులు.

ఆమె పేరు భూలక్ష్మి. మనిషి చామన ఛాయాగా ఉన్నా,ముఖం మాత్రం చాలా కడగా వుంటుంది. చూడగానే ఆకట్టుకునే రూపం. నేను ముత్యాలమ్మ తోటలో పనిచేస్తున్నప్పుడు వాళ్ళ పిల్లలు నా దగ్గర చదువుకున్నారు. వాళ్ళ కుటుంబం చాలా అన్యోన్యం గా ఉండేది.మరి ఇప్పుడు ఈమె ఈ విధంగా ఉందేమిటి?!. ఏమి జరిగిందో నాకు ఎంతకీ అంతు పట్టడం లేదు. ఆలోచనలు కందిరీగలా రొద పెడుతున్నాయి.

నేను ముత్యాలమ్మ తోట లో పనిచేసినప్పుడు నాతో పనిచేసిన నా కొలీగ్ సోదిరెడ్డి జిడ్డేశ్వరరావు గుర్తుకు వచ్చాడు.అసలు విషయం తెలిసికుందా మని వాడికి ఫోన్ చేశాను.వాడు జరిగిన సంఘటనలు పూస గుచ్చినట్లు చెప్పు కొచ్చాడు. జరిగింది తెలుసుకుని నిర్ఘాంత పోయాను.

"అవునండోయ్!తరచూ అన్నయ్య గారికి ఆ స్కూలంటే ఎంత వ్యామోహమో మీరు చెబుతూనే ఉండేవారు."

నా శ్రీమతి మాటలకు ఆలోచనలల్లో నుంచి బయట పడ్డాను.

భూలక్ష్మికి శోభరాజ్ తో పెళ్లయింది. వాళ్ళకి ఇద్దరు పిల్లలు కలిగారు. వాళ్ళిద్దరినీ మా బడిలోనే వేశారు. చిన్న చిన్న గొడవలు తప్ప వాళ్ళ కాపురం సజావుగానే సాగేది.

శోభరాజుకు తాగుడు అలవాటు ఎలాగో అబ్బింది. అతడు ఉప్పు వ్యాపారం చేసేవాడు.అప్పుడప్పుడు భార్యను చేయి చేసుకునేవాడు. ఆమె కూతురు నాతో ఇంట్లో జరిగే అన్ని విషయాలు ప్రతీ రోజు చెప్పు కొచ్చేది.

భూలక్ష్మికి రాను రాను డబ్బు పై వ్యామోహం ఎక్కువైంది. ఫలితంగా పొదుపు సంఘంలో సభ్యురాలుగా జాయినైంది. అంచలంచెలుగా ఆపొదుపు సంఘానికి లీడర్ గా ఎదిగింది. దానితో పాటు పెరల్స్ ప్రవేట్ సంస్థలో ఏజెంట్ గా చేరింది.

దానికి తోడు చీటీలు వ్యాపారం ప్రారంభించింది .

కొంత కాలానికి ధనరాజ్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. అతడికి స్త్రీ వ్యామోహం మెండు గా ఉండేది.

అతనికి వీక్నెస్ ను కనిపెట్టి క్యాష్ చేసికునేది . మెలమెల గా అతడ్ని లైన్లో పెట్టేసింది.ధనరాజ్ భూలక్ష్మిపై మోహం తో ఆమె ఉండే ముత్యాలమ్మ తోటలోనే చక్కటి అందమైన భవంతి ఒకటి కట్టించాడు.

అతనితో సహజీవనం చేస్తూ ఆమె రోజులు నెట్టి కొచ్చేది.తనకు అడ్డు రాకుండా ఉండటానికి ఆమె భర్త శోభరాజ్ కి మూడు లక్షలు క్యాష్ ఇచ్చి ఒక పేదింటి అమ్మాయిని చూసి మొగుడికి మళ్ళీ పెళ్లి చేసింది. ఆమెను పిల్లలను వదిలేసి శోభ రాజ్ తన కొత్త పెళ్ళాం తో వాళ్లకు దూరంగా వెళ్ళిపోయాడు.

వాళ్లద్దిరకి పుట్టిన సంతానం ఇద్దరు పిల్లలు భూలక్ష్మి దగ్గరే ఉంచుకుంది . ధన్ రాజు ఇప్పుడు ఆమె పిల్లలకు అంకుల్ అయ్యాడు.

నాకు అక్కడ లాంగ్ స్టాండింగ్ కావడంతో బదిలీలలో భాగంగా ఇక్కడ పాఠశాలకు వచ్చేశాను.

కాలంలో అనేక మార్పులు జరిగాయి.కొంత కాలానికి పిల్లలిద్దరు పెద్ద వాళ్ళు అయ్యారు.

ఆమె కూతురు అంకుల్ వయసు ఉన్న వ్యక్తితో జంపు జిలాని. కొడుకు ఆంటీ వయస్సు ఉన్న విడోను పెళ్లి చేసుకుని దూరంగా వెళ్లి తన బతుకేదే తాను బతుకుతున్నాడు.

ఒక్క మాట చెప్పాలంటే, పిల్లలిద్దరూ తల్లి బాట పట్టారు. ఆవు గట్టు మీద మేస్తే దూడ చేల్లో మేస్తుందా అన్న చందంగా ఆకుటుంబం పరిస్థితి అలా అయి పోయింది.

ఆమెతో సహజీవనం చేస్తున్న ధనరాజ్ కొంత కాలానికి వ్యామోహం తీరి పోయింది.

ఒక ఫైన్ మార్నింగ్ భూలక్ష్మికి కట్టించిన ఇల్లు గుట్టు చప్పుడు కాకుండా అమ్మేశాడు.ఆమె నగలు, డబ్బు దస్కంతో బిచాణా ఎత్తేశాడు.

ఇల్లు కొనుక్కున్న వాళ్లు ఆమెను ఇంటి నుండి బయటికి గెంటేశారు. ఆమె పరిస్థితి రెంటికి చెడ్డ రేవడయ్యంది.

భూలక్ష్మికి తాను చేసిన పొరపాటు ఏమిటో గ్రహించే లోగా జరగ వలసిన అనార్థాలన్నీ జరిగిపోయాయి.చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఏమిటి?. అప్పటికే ఆమెకు అనేక రోగాలు చుట్టుముట్టాయి.

జరిగిన పరిణామాలుతో ఆమెకు మతిభ్రమించింది. ఆమె బతుకు రోడ్డు మీద పడింది. ఊరూర తిరుగుతూ ఈ ఊరు చేరుకుంది కాబోలు.

ఎవరి కర్మకు ఎవరు బాధ్యులవుతారు. చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ అంటారు పెద్దవాళ్ళు. నిజమే సుమీ.

నాకు క్లాస్ కి టైం అవుతుంది.ఆమె జ్ఞాపకాలు నుండి బయట పడ్డాను.

“వెళ్ళొస్తాను తలుపేసుకో.”

మోహం లో పడి ఇలా ఎందరి జీవితాలు నాశనమైపోతున్నాయో!.

ఆమె దారుణమైన పరిస్థితికి ఒక నిట్టూర్పు విడిశాను. రేపటి తరానికైనా బంధాలు, బంధుత్వాలు, ఆచారా వ్యహారాలు, విద్యార్థులకి తెలియ జేయాలని అనుకున్నాను. భారమైన మనసుతో స్కూల్ కి బయలుదేరాను.

★★★★



# జీవిత సత్యం

శ్రీనివాసరావు తిరుక్కోవుళ్ళూరు

వాతావరణం రాబోయే ఉపద్రవాన్ని సూచిస్తున్నట్టుగా మబ్బులతో నిండిపోయి, ఊహకందని పరిణామలకు సంకేతంగా గాఢమైన నిశ్శబ్దంగా ఉంది.అప్పుడు సమయం సుమారుగా ఉదయం తొమ్మిది గంటలు కావస్తోంది. రోడ్డుమీద జనం చాలా పలచగా కనిపిస్తున్నారు.తన బైకుమీద డ్యూటీకి బయల్దేరిన మోహనరావుకి చాలా చికాకుగా వుంది. దానికితోడు ఆ వాతావరణం అతన్ని మరింత అసహనానికి గురిచేస్తోంది.అతను అనుకున్నట్టుగానే గమ్యానికి చేరకుండానే వర్షం ఆకస్మికంగా మొదలైంది. దబదబామంటూ దట్టమైన చినుకులు ఒక్కసారిగా ఊపందుకుని, ఆ చిరుజల్లులు కొద్దిక్షణాల్లో దట్టమైన పెనుగాలితో కూడిన జడివానగా మారిపోయింది.మోహనరావు, ఆదరబాదరాగా తన బైకుని మంత్లీ పెయిడ్ పార్కింగ్ లో పార్క్ చేసి, గబగబా పరుగులాంటి నడకతో బస్ స్టేషనులోకి చేరుకున్నాడు. అప్పటికే అతను చాలావరకూ తడిసిపోయాడు. తన బస్సుకోసం అక్కడున్న బస్సులన్నింటినీ పరిశీలనగా చూశాడు. తన బస్సుని  చూసుకుని 'హమ్మయ్యా' అనుకుంటూ చిన్నగా ఊపిరి పీల్చుకున్నాడు.

మోహనరావు, ఆ బస్ స్టేషన్లో బస్సెక్కి ఓ గంటన్నరసేపు జర్నీచేసి తను పనిచేసే ఆఫీసుకి చేరుకోవాలి. అతను అక్కడ ఓ ప్రైవేట్ కంపెనీ సంబంధించిన స్టోరులో కంప్యూటర్ ఆపరేటరుగా ఉద్యోగబాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.మోహనరావు ఆతృతగా తనచేతి వాచీకేసి చూసుకున్నాడు. దాని అద్దంమీద నీటి బిందువులు మిలమిలా ముత్యాల్లా మెరుస్తున్నాయి. వాచీని చొక్కాకి రుద్దుకుని, టైమ్ చూసుకున్నాడు. టైమ్ తప్పుగా చూపిస్తోంది. అది రాత్రి ఎప్పుడో ఆగిపోయినట్టుంది.'టైమ్ బాగోలేదంటే ఇదేనేమో! ఇదీ తన బ్రతుకులాగే ఏడ్చింది' అనుకున్నాడు చిరాగ్గా. తన క్యారియర్ బ్యాగులోంచి ఓ చిన్న నేప్కిన్నీ తీసుకుని తడిసిపోయిన మొహాన్నీ, చేతులనూ, తడిసిపోయిన బట్టల్ని తుడుచుకున్నాడు. హెల్మెట్ పెట్టుకోవడం వలన జుట్టు తడవలేదు.

బయట వర్షం ఎడతెరిపి లేకుండా భోరున కుంభవృష్టిగా కురుస్తోంది. ఇప్పట్లో తగ్గుముఖం పట్టేటట్టు లేన్నట్టుగా మరింత ఉధృతం కాసాగింది. ఆకాశానికి పెద్దపెద్ద చిల్లులు పడ్డట్టుగా కుండపోతగా కురుస్తోంది వర్షం. అది క్షణక్షణానికి మరింత ఉగ్రరూపం దాల్చుతోంది.

ఆ బస్ స్టేషనంతా జనంతో నిండిపోయింది. ఇళ్లకు పోవాల్సిన వారితోనూ, వేరువేరు ఊళ్ళకు వెళ్లాల్సినవారుతోనూ, డ్యూటీలకు హాజరవ్వాల్సిన వారితోనూ కిటకిటలాడిపోతూ గోలగోలగా వుంది. వర్షపు శబ్దానికి ఒకరిమాట ఒకరికి వినిపించక గట్టిగా మాట్లాడుకుంటున్నారందరూ. కొద్దిసేపటి తరువాత గోల కాస్త సద్దుమణిగింది. అక్కడున్న జనమందరిలోనూ ఏదో తెలియని అలజడీ, ఆందోళన కొట్టొచ్చినట్టుగా కనబడుతున్నాయి.

ముందురోజు వాతావరణశాఖవారు ఆ తుఫానుకు ఏదో పేరుపెట్టి మరీ హెచ్చరికలు జారీ చేశారు. 'ఇదంతా మామూలే. వాళ్లలాగే చెప్తుంటారు' అని అందరూ అనుకున్నారు. తనూ వాళ్ళలాగే అనుకున్నాడు. దురదృష్టవశాత్తు... ఈసారి వాతావరణ శాఖవారి మాట పొల్లుపోకుండా ప్రకృతి తన మహోగ్రరూపాన్ని విదుల్చుకుంటోంది.

ఆ రోజు డ్యూటీకి సెలవు పెట్టెయ్యమంటూ అతని భార్య శతపోరు పెట్టింది. అతను భార్యతో గొడవపడి మరీ డ్యూటీకి బయల్దేరి వచ్చేసాడు. ఏదో షాపింగ్ మాల్ వారు డిస్కౌంట్ ఆఫర్లు పెట్టారనీ, తనని చీరల షాపింగుకు ఎలాగైనా తీసుకెళ్లాలని ఎంతగానో పట్టుబట్టింది. మోహనరావు తనదగ్గర అందుకు అవసరమైన డబ్బులు లేవనీ, అలాగే డ్యూటీకి సెలవుకొట్టే అవకాశం కించిత్ కూడా లేదని ఖరాఖండీగా చెప్పి, ఇంట్లోంచి బైట పడ్డాడు.

'తను సునాయాసంగా చెప్పేస్తోంది. తనకు వీలు కుదరొద్దూ?! అందుకు సరిపడా మూల్యం తనవద్ద ఉండాలిగా! ఒక్కరోజు సెలవు పెడితే, శాశ్వతంగా ఇంట్లోనే ఉండిపొమ్మంటాడు, ఆ మేనేజర్. అతనిలో లో ఇసుమంతైనా కూడా మంచీ, మానవత్వమూలేని వర్క్ మైండెడ్ ఫెలో...'తన నిస్సహాయ స్థితికి తనలోతనే సన్నగా గొణుక్కున్నాడు, మోహనరావు.

అయినా–తన భార్య డ్యూటీకి సెలవు పెట్టమన్నది తనమీద ప్రేమతోనో, అభిమానంతోనో అయితే ఎలాగో ఒకలాగా తన మేనేజర్ కి ఏదో ఒకటి చెప్పి సెలవు తీసుకునేవాడేమో! షాపింగ్ మాల్ వాళ్ళు ఇచ్చే డిస్కౌంట్ ఆఫర్ కి ఆరోజే ఆఖరిరోజు కావడం–ఆమె గొడవకి మూలకారణం.

ఆ జడివానకి తోడు ఉవ్వెత్తున హోరెత్తే హోరుగాలులు! ఆ వర్షం వెన్నులో వణుకు పుట్టించే ఉరుములుతోనూ, మెరుపులుతోనూ భీభత్సమైన శబ్దాలుచేస్తూ అక్కడున్న ప్రయాణికుల అందరి గుండెల్లోనూ దడపుట్టిస్తూ దిక్కుతోచని గుబులును కలిగిస్తోంది.

మోహనరావుకి చిరాకు మరింత పెరిగిపోయింది. చేతిలో ఉన్న క్యారియర్ బ్యాగ్ ని దూరంగా విసిరెయ్యాలన్నంత అసహనంగానూ, కోపంగానూ ఉంది. అతనికి తన జీవితంమీద తనకే అసహ్యం వేస్తోంది.

'ఎంత కష్టపడినా 'గొర్రెతోక బెత్తెడు' అన్న చందంగా అనునిత్యం అనేక అప్పుల బాధలు, అంతుచిక్కని అపరిమిత లేమితో పెనవేసుకుపోయిన లెక్కకు అందని బండెడు ఖర్చులు!

వీటికితోడు తన భార్య గొంతెమ్మ కోరికలు. అవి తీర్చలేనందుకు ఆమెతో ఈసడింపులు! ఛీదరింపులు!!

భార్య ఆశలూ, కోరికలూ తీర్చలేక నానా అవస్థలు, అవమానాలు పడేకన్నా, ఈ తుఫాన్ ఒక ప్రళయాంతకంగా మారి అందరితోపాటు నన్నూ ముంచేస్తే ఎంత బావుణ్ణు!

ఛీ..! వెదవ బ్రతుకు... నాదీ ఒక బ్రతుకేనా?! ఇంటికి వెళ్తే భార్య పోరు...., డ్యూటీలో ఆ మేనేజరూ... నోటికి ఎంత మాటొస్తే అంతమాట విసిరేస్తుంటారు. తన మనసుకీ, మాటకీ కొంచెంకూడా విలువలేకుండా పోయింది. జలప్రళయంవచ్చి ఈ భూమ్మీదున్న ఈ మానవజాతి మొత్తం అంతరించుకుపోతే ఏ బాధా ఉండదు కదా...!' వికృతమైన విపరీత ఆలోచనలతో మోహనరావు మరింత కుచించుకుపోతున్నాడు.

అప్పుడే –

అతని ఆలోచనలకు ఆజ్యం పోస్తున్నట్టుగా ఆ బస్ స్టేషనుకి సమీపాన ఓ పెద్ద చెట్టుకొమ్మ పెళ్లున విరిగిపడింది. ఆ గాలి వేగానికీ, తీవ్రతకీ దుకాణాల ముందు నిలబెట్టిన నేమ్ బోర్డులు ఊగిసలాడుతూ కింద పడిపోతున్నాయి. ఆ బస్ స్టేషన్ బయటనున్న మరికొన్ని చెట్ల కొమ్మలు ఫెళఫెళమంటూ ఒక్కొక్కటిగా విరిగిపడుతున్నాయి.

వర్షం ఏమాత్రం కూడా నెమ్మదించకపోగా మరింత ఉధృతం కాసాగింది. అప్పటికే కరెంట్ పోవడంతో ఆ బస్ స్టేషనంతా అంతా మబ్బులాంటి వాతావరణం అలుముకుంది.

అప్పుడే ఎవరో 'బయల్దేరాల్సిన బస్సులన్నీ రద్దు చేసేశారుట' అంటూ చావు కబురు చల్లగా చేరవేశారు.

అక్కడే సిమెంట్ దిమ్మమీద కూర్చున్న ఓ ముసలాయన– "ఎక్కడికీ ఏ బస్సులూ వెళ్లవు గాక వెళ్ళవు. ఈ తుఫాన్ ఎవరినీ వదలదు. ఈ రోజే అందరికీ ఆఖరిరోజు. అందరూ నాశనమైపోతారు. ఎవ్వరూ మిగలరు..."అంటూ గట్టిగా అరుస్తున్నాడు.

మోహనరావు అతనివైపు ఆసక్తిగా తేరిపారా చూశాడు. ఆ ముసలాయనకి డెబ్బయియేళ్ళు పైబడి ఉంటాయి. మాసిపోయిన మురికి గుడ్డలతో, అస్తవ్యస్తంగా పెరిగిపోయిన గడ్డంతో కళ్ళు బాగా పీక్కుపోయి, కడుపులోని డొక్క లోనికిపోయి, బక్కచిక్కి ప్రాణమున్న శవంలా కనిపిస్తున్నాడు.

అతని మాటలతో అక్కడున్న ప్రయాణికులందరి దృష్టిని ఒక్కసారిగా ఆకర్షించాడు. కొంతమంది 'ముసలాడికి ఏం పోయేకాలం వచ్చిందట...?!' అంటూ తిట్టిపోస్తున్నారు. మరికొంతమంది "పిచ్చోడు... పిచ్చివాగుడు వాగుతున్నాడు" అంటూ రకరకాలుగా అతన్ని నిందిస్తున్నారు .

మోహనరావుకి ఆ ముసలాయన మాటలు మనసుకెంతో ఊరటని కలిగించాయి. సరిగ్గా తన మనసులోని మాటలను అతను చాలా స్పష్టంగా బయటికి చెప్పాడు. తను చెప్పలేకపోతున్నాడు. అంతే తేడా!

తనలా ఆలోచించేవారు ఈ ప్రపంచాన చాలామంది ఉండేఉంటారు. ఆ ముసలాయన అన్నట్టు 'జలప్రళయం వచ్చి, ఈ ప్రపంచమంతా అందులో కొట్టుకుపోవాలి' బలీయంగా కోరుకున్నాడు మనసునిండుగా.

అప్పుడే ఆ ముసలాయన మోహనరావుని చూస్తూ ''బాబూ... నేను చెప్పింది కరెక్టేనా?'' అంటూ అడిగాడు మోహనరావు తొట్రుపాటుగా అవునన్నట్లుగానూ, కాదన్నట్టుగానూ తల అటూయిటూ ఊపాడు. అందరూ ఆసక్తిగా మోహనరావుకేసి దృష్టిని సారించారు. అది కాస్తా అతనికి ఇబ్బందిగా అన్పించి, అ ముసలాయనకు దూరంగా వెళ్లి నిలుచున్నాడు.

ఆ ముసలాయన "మంచితనం, మానవత్వం నశించిపోయిన మానవజాతి అంతరించే రోజులు దగ్గిరపడ్డాయిలే. ఈరోజు ఈ గాలివాన అందర్నీ గుటుక్కున మింగకమానదు. అన్నీ పేకమేడల్లా కూలిపోతాయి. ఈ బస్ కాంప్లెక్స్ కూడా మట్టిలో కలిసిపోతుంది. అందరూ చచ్చిపోతారు..." అంటూ జోస్యం చెప్తున్నట్టుగా మరింత గట్టిగా అరుస్తూ, ఉన్మాదంతో బిగ్గరగా నవ్వుకుంటున్నాడు.

కొంతమంది అతన్ని "ఏయ్ ముసలోడా... నోర్మూసుకుని వుండలేవా..?!" అని కోపంతో మందలిస్తున్నారు.

వర్షం ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తూనే వుంది. కొంతమంది డ్యూటీకి వెళ్ళలేకపోయినందుకు చిరాగ్గావుంటే, మరికొంతమంది ఈ విధంగానైనా కొంత వెసులుబాటు దొరికినందుకు పక్కవారితో పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. చాలామంది ఏదో తెలియని దిగులుతో కింద నేలపై కూర్చుని, పెళ్లున కురుస్తోన్న ఆ ప్రళయాంతకమైన వర్షాన్నే గుడ్లప్పగించి చూస్తున్నారు, భయంభయంగా.

కొంతమంది ఆడవాళ్లు రెండు చేతులతో దండంపెట్టి దేవుణ్ణి మనసులో దృఢంగా ప్రార్థిస్తున్నారు. వారి ప్రార్థనలేవీ పట్టనట్టుగా వర్షం తన తీవ్రతరమైన ఉధృతిని మరింతగా కొనసాగిస్తోంది.

మధ్యాహ్నం ఒంటి గంట కావస్తోంది.

వర్షం ఏకధాటిగా తన ఉగ్రరూపాన్ని కొనసాగిస్తోంది. ఆ బస్ స్టేషన్ చుట్టూ చాలా వర్షపు నీరు చేరిపోయింది. కొంతమంది ఉద్యోగులు, కూలి పనులకు వెళ్లేవారు తమ వెంట తెచ్చుకున్న క్యారియర్లు తెరిచి భోజనానికి సిద్ధమయ్యారు.

కొంతమంది అక్కడ షాపుల్లో దొరికే బిస్కట్ పాకెట్లో, కేకుముక్కలో కొనుక్కుని తాత్కాలికంగా కడుపుమంటని చల్లార్చుకుంటున్నారు. కొంతమంది తమ ఆకలిని కడుపులోనే దాచుకుంటున్నారు. మోహనరావుకి ఆకలిమీదకి ఆలోచనలు పోకపోవడంతో తన క్యారియర్ని పట్టించుకుండా ఆలోచనల్లోనే కూరుకుపోయాడు.

'మానవత్వం చచ్చిపోయింది' అంటూ వాపోయిన ముసలాయన సణుగుతూ గొణుకుతూ అలసిసొలసి మగతగా ఆ సిమెంట్ దిమ్మమీదే నిద్రపోతున్నాడు. మధ్యమధ్యలో చిన్నగా కదుల్తూ సన్నగా గొణుక్కుంటున్నాడు. ఎవరూ అతన్ని పట్టించుకోలేదు.

అప్పుడే ఆ బస్ స్టేషనుకు కొద్దిదూరంలో రెయిన్ కోటు వేసుకున్న ఓ అమ్మాయి తన స్కూటీని ఆత్రంగా పార్క్ చేసి తన రెండు చేతులతో రెండు క్యారియర్లు పట్టుకొని బస్సు షెల్టర్ వైపు పరుగుపరుగున వస్తోంది.

ఆ అమ్మాయికి ఓ ఇరవై ఏళ్లు ఉంటాయి. ఆమెని ఆహ్వానిస్తున్నట్టుగా ఓ అబ్బాయి గబగబా ఎదురెళ్ళాడు. మోహనరావుతో పాటూ అందరూ ఆమెవైపే ఆశ్చర్యంగా చూస్తున్నారు.

ఆ అమ్మాయి వచ్చీరావడంతోనే "తాతగారు ఎక్కడ...?" అంటూ తనకు ఎదురైన అబ్బాయిని ఆదుర్దాగా అడిగింది. ఆ అబ్బాయి దిమ్మమీద పాములా నుమ్మలుచుట్టుకుపోయి పడుకున్న ఆ ముసలాయన్ని చూపించాడు.

ఆ అమ్మాయి పరుగులాంటి నడకతో అతని దగ్గరికి వెళ్లి, "తాతగారూ, లేవండి. మీ కోసం భోజనం తెచ్చాను" అంటూ ఆ వృద్ధుడిని ప్రేమగా భుజంతట్టి పిలిచింది. ఆ వృద్ధుడు ఆ అమ్మాయి పిలుపుకి ఒక్కసారిగా తుళ్లిపడ్డట్టుగా లేచి, ఆమెనే తేరిపారా చూసి, "ఎవరు తల్లీ నీవు?! ఎవరో అనుకుని పొరబడినట్టున్నావు. నువ్వు అనుకుంటున్న మనిషిని నేనుకాను తల్లీ..." అన్నాడు నిర్లిప్తత నిండిన స్వరంతో.

"లేదు తాతగారూ, మీరు ఆకలితో పడుకున్నారని నా ఫ్రెండ్ ఫోన్చేసి చెప్తే మీకోసమే భోజనం తీసుకొచ్చాను..." అంటూ ఆ అమ్మాయి క్యారియర్ ఓపెన్ చేస్తోంది. ఆమె మాటలకు ఆ వృద్ధుడుతో పాటు ఇందంతా గమనిస్తోన్నవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యచకితులయ్యారు.

ఆ వృద్ధుడికి నోటమాటరాక అతని కళ్ళల్లో నీళ్లు గిర్రున తిరిగాయి. ఆ అమ్మాయి క్యారియర్ కప్పుల్లో ఓ కప్పుని తీసుకొని, వేరొక కప్పులోని కూరతో ముద్దలుకలిపి అతని నోటికి ఆప్యాయంగా అందిస్తోంది. ఆ వృద్ధుని కంటికి ఆ అమ్మాయి తన అమ్మలా కనిపించింది.

ఆ వృద్ధుడు తన గొంతులోని మాటలు బయటికి పెగుల్చలేక మూగగానే ఆమె పెడ్తోన్న గోరుముద్దలను గొంతులోకి జారవిడుసుకుంటున్నాడు. ఆ అనుకోని పరిణామానికి అతని కళ్ళల్లో పలచని నీటిచెమ్మ చోటుచేసుకుంది. ఆమె పెడ్తోన్న

ముద్దలు మింగుడుపడక ఆ వృద్ధుడు దగ్గుతూ పొలమారుతున్నాడు. ఆ అమ్మాయి అతనికి వాటర్ బాటిల్లోని నీటికి తాగిస్తూ, నెత్తిపై చిన్నగా చేతితో తడుతోంది. ఆ అద్భుత దృశ్యాన్ని కొంతమంది తమ సెల్ ఫోనుల్లో పదిలపర్చుకుంటున్నారు.

ఆమె తెచ్చిన రెండో క్యారియర్ ని ఓపెన్ చేసిన యువకుడు అక్కడ ఆకలితో వున్నవారికి చిన్నచిన్న పేపరు పేట్లల్లో ఆహారాన్ని పంచుతున్నాడు. ఆ అమ్మాయి తనపేరు 'అమృత' అని పరిచయం చేసుకుంది. ఆ వృద్ధుడిని గూరించి వివరాలు అడిగింది.

ఆ వృద్ధుడు–తన కొడుకు ఏదో జబ్బుతో చనిపోయాడని, తన కోడలు చూపించే నిరాదరణనూ, చీత్కారాలనూ భరించలేక ఇంట్లోంచి బయటకొచ్చేసి, రోడ్డున పడ్డానని తన గోడు వెళ్ళబోసుకున్నాడు.

కొద్దిసేపటి క్రితం అతన్ని అసహ్యించుకుని, తిట్టుకున్నవాళ్ళే ఇప్పుడు సానుభూతిగా, జాలిగా చూస్తున్నారు.

అతని చెప్పినదంతా విన్న అమృత "తాతగారూ, నిశ్చింతగా జీవించేందుకు ఓ ఆశ్రమంలో చేరుస్తాను. అక్కడ మీ శేషజీవితాన్ని ప్రశాంతంగా గడిపే ఏర్పాట్లు చేస్తాను. మీకు అంగీకారమేనా?!" అంటూ లాలిత్యం నిండిన స్వరంతో అడిగింది. ఆ అమ్మాయి చెప్పినట్టు ఒప్పుకోమన్నట్టుగా, చేయమన్నట్టుగా అందరూ ఆ వృద్ధునివైపు చూసారు. అతను మరో ఆలోచన లేకుండా ఇష్టమేనన్నట్టుగా తలుపాడు.

అమృతతో పాటు చుట్టూచేరిన వారందరి మొహాల్లోనూ ఒక్కసారిగా సంతోషం వెల్లివిరిసింది.

ఇదంతా ఆసక్తిగా గమనిస్తోన్న మోహనరావు సెల్ ఫోన్ అప్పుడే రింగయ్యింది. 'హలో' అంటూ కాల్ లిఫ్ట్ చేసాడు. అట్నుంచి అతని భార్య "ఏమండీ, మీరు ఎలా వున్నారు?! క్షేమంగానే ఉన్నారు కదా???!" అంటూ ఆత్రుతగా ప్రశ్నల పరంపర కురుపిస్తోంది. ఆమె గొంతులో ఆందోళన ప్రస్ఫుటమవుతోంది.

మోహనరావు అయోమయంగా, 'బాగానే ఉన్నానంటూ' ఆశ్చర్యంగా బదులిచ్చాడు. అతని మాటలకు ఆమె ధైర్యంగా ఊపిరి తీసుకోవడం అతనికి స్పష్టంగా తెలుస్తూనే వుంది. తన భార్య గొంతులోని చల్లదనం అతనికి ఎంతో హాయినిచ్చింది. ఆమె తన కోసం అంతలా ఆరాటపడటం మాటల్లో చెప్పలేని వింతానుభూతికి లోనయ్యాడు.

"ఏమండీ! నా ఫోన్లో ఛార్జింగ్ అయిపోతే, వేరేవాళ్ళ ఫోన్ నుండి మాట్లాడుతున్నాను. మన వీధిలో ఉండే వెంకటరావుగారు వర్షం కురుస్తుందని త్రోవలో ఓ పాతబిల్డింగ్ దగ్గర ఆగారట. ఆ బిల్డింగ్ గోడకూలి అక్కడకక్కడే చనిపోయారు. అతని భార్య ఉదయం నుంచి హృదయవిదారకంగా గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరవుతోంది. పాపమండి..."అని మోహనరావు భార్య కొన్ని క్షణాలు ఆగి, మళ్ళీ గొంతు పెగుల్చుకుంది భారంగా.

"ఏమండీ, ఉదయం నేనన్న మాటలకు సారీ అండి. నా సూటిపోటి మాటలతో మిమ్మల్ని ఎంతగానో బాధించాను. నాకు అది కావాలి...ఇది కావాలని... ఇకమీదట విసిగించను! వేధించను!!

నాకేదీ అక్కర్లేదండి. మీరుంటే చాలు! వెంటనే మిమ్మల్ని చూడాలనిపిస్తోంది. త్వరగా ఇంటికి వచ్చెయ్యండి..."అంటూ అతని భార్య ఏదేదో చెప్పుకుపోతోంది. ఆమె గొంతులో ఏనాడూ ఎరుగని పశ్చాత్తాపంతో కూడిన ఆరాధనాభావం, ఆర్తితోనిండిన అనురాగం కనిపించాయి మోహనరావుకి.

అతనికి అంతా మాయలా వుంది. అతని మనసు అతను సంతోషంతో గాల్లో గిరికీలు కొడుతోంది. భార్య మాటలు – బ్రతుకుమీద వెయ్యి ఏనుగుల శక్తిసంపదలు సమకూరిన భావనతో నిండినటువంటి ఆనందకరమైన భరోసా, అతన్ని ఏదో తెలియని తన్మయత్వంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

మధ్యాహ్నం రెండున్నర గంటలవుతుండగా వర్షం అలసిపోయినట్టుగా, ఒక్కసారిగా ఆగిపోయి, సంపూర్తిగా తెరుపునిచ్చింది. అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. కొందరు తమతమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు 'బతుకు జీవుడా' అనుకుంటూ బయటికి దారులు

తీస్తున్నారు.

మోహనరావు సెల్ ఫోన్ మళ్ళీ రింగ్ అయింది. ఆ కాల్ తన ఆఫీస్ నుంచి తన మేనేజర్ చేస్తున్నాడు. 'ఆరోజు స్టోరుకు హాజరుకాలేని సంగతి తను ముందే కాల్ చేసి చెప్పాల్సింది' అనుకుని భయంతో అతని కాల్ లిఫ్ట్ చేసాడు.

అట్నుంచి–"మోహనరావుగారూ, మీకో శుభవార్త! మీరు మన స్టోరుకి మేనేజరుగా ప్రమోట్ అయ్యారు. నేనే మిమ్మల్ని రికమండ్ చేశాను. నన్ను వేరే స్టోరుకు వేశారు. రేపట్నుంచే మీరు...ఈ స్టోరుకి ఈ జనరల్ మేనేజర్! మీ శాలరీ మూడింతలు అవుతోంది. కంగ్రాట్స్!!" అంటూ అతను చెప్తోన్న మాటలు మోహనరావుని నమ్మశక్యంకాని విధంగా సంబరమాశ్చర్యాలకు గురిచేసాయి. తన మేనేజరుకు కృతజ్ఞతలు చెప్పి, కాల్ కట్ చేసిన మెహనరావు మదిలో ఏవేవో ఆలోచనలు.

అప్పుడే దూరంగా వ్యానులాంటి కారు వచ్చి, ఆగింది. ఆ వ్యానుమీద ఏదో ఆశ్రమం పేరు రాసివుంది. అందులోంచి ఇద్దరు వ్యక్తులు దిగి వడివడిగా అమృత ఉన్నవైపుగా వస్తున్నారు. అమృత వారికి 'ఇక్కడ' ఉన్నామన్నట్టుగా సైగచేసింది. వారు రాగానే అమృత లేచి ఆ ముసలాయన్ని చేయిపట్టుకుని నెమ్మదిగా నిలబెట్టింది. అప్పుడు చూశాడతను ఆ చుట్టూవున్నవారిని. అందరూ అతన్నే ఆర్తిగా చూస్తున్నారు. వారి చూపుల్లోని భావానికి ఆ ముసలాయన సిగ్గుతో తలవాల్చుకున్నాడు.

కొన్ని క్షణాలు అనంతరం ఆ వృద్ధుడు మాట్లాడటానికి తటపటాయిస్తూ "అందరూ ఈ ముసలాడ్ని క్షమించాలి. నా పిచ్చి మాటలతో అందరినీ భయపెట్టి బాధపెట్టాను. మీరందరూ బాగుండాలి..."అంటూ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నట్టుగా అమృత వెంట ఆశ్రమానికి బయల్దేరాడు ఆ వృద్ధుడు. అమృత అక్కడున్న అందరివైపు చూస్తూ చల్లని వెన్నెలలాంటి చిరునవ్వులు చిందిస్తూ అందరి దగ్గర వీడ్కోలు తీసుకున్నట్లుగా చేయి ఊపుతూ ముందుకు కదిలింది.

అమృత ఆ తాతగారి చేయిపట్టుకుని జాగ్రత్తగా నడిపిస్తోంది. అందరూ ఆ అమ్మాయి వెళ్తున్నవైపే ఒక కమనీయ దృశ్యాన్ని దర్శిస్తున్నట్టుగా కళ్ళప్పగించి చూస్తున్నారు. ఆలా చూస్తున్నవారిలో మోహనరావే అందరికన్నా ముందు వరుసలో నిల్చున్నాడు.

కొత్తగా అతని మొహంలో తేజోవంతమైన వెలుగు దేదీప్యమానంగా కాంతిస్తోంది. ఇప్పుడతని మనసు ఎంతో తేలికగా వుంది. గుండెల్లోని భారాన్నంతా ఎవరో చేత్తో లాగేసినట్టుగా అనిర్వచనమైన హాయిని ఆస్వాదిస్తున్నాడు.

మోహనరావు నడుస్తున్న ఆ ముసలాయన్నే చూస్తూ 'నేనూ మీలాగే హీనంగానూ, తుచ్ఛంగానూ ఆలోచించాను.

అందరూ దయచేసి నన్ను క్షమించండి. అందరూ బాగుండాలి! ఈ వసుధైక కుటుంబానికి నా యొక్క హృదయపూర్వకమైన క్షమాపణలు!!' అన్యమనస్కంగా బైటికే అనుకుంటూ, తన అపరాధ భావం నుండి బయటపడ్డట్టుగా తేలికపడిన మనసునిండా అవధులులేని ఆనందాన్ని నింపుకుని క్యారియర్ బ్యాగ్ భుజానికి తగిలించుకున్నాడు.

'కష్టకాలం ఎల్లకాలం ఉండదని... ఎదురైనా ప్రతీ సమస్యనీ, చిక్కుముడినీ సానుకూల దృక్పథంతో చేధిస్తూ, సాధిస్తూ బ్రతుకునూ మునుముందుకు సాగించడమే జీవితమనీ, ఏ స్తితికానీ పరిస్తితికానీ ఎప్పుడూ స్తిరంగా ఉండిపోదు...' అనే జీతనసత్యాన్ని అవగతం చేసుకున్నకున్నట్టుగా తేలికైనా హృదయం నిండుగా హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు, మోహనరావు.

తన జీవన సహచరిని త్వరగా చూసుకోడానికి బైక్ పార్కింగ్ వైపు ఉత్సాహంనిండిన ఆరాటంతో ఆనందంగా అడుగులువేస్తూ తన ఇంటిదారి పట్టాడు.

★★★

# నమ్మకాలు- నిజాలు

## ఆన్లైన్ పూజలతో పుణ్యం వస్తుందా ?

MY MANDIR
हर पूजा, हर मंत्र - घर बैठे ऑनलाइन

దేవుడి పేరుతో ఎన్నో వ్యాపారాలు సాగుతున్నాయన్న విషయం మనకు తెలుసు. ఇప్పుడు కొత్త కొత్త వ్యాపారాలు మార్కెట్లోకి వస్తున్నాయి. అందులో ఒకటి ఆన్ లైన్లో అర్చన, ఇంటికి ప్రసాదం. ఇప్పుడు ఏ భక్తుడూ ఏ గుడికి వెళ్ళనక్కరలేదు. అక్కడ పూజారికి పేరు, గోత్రం చెప్పి హారతి తీసుకోనక్కర లేదు. అర్చన చేయించనక్కర లేదు.

అంతా 'స్టార్టప్ మై మందిర్' ద్వారా చేసుకోవచ్చు. దాని సిఈఓ పేరు రాహుల్ గుప్తా. ఉత్తరప్రదేశ్లోని ఘజియాబాద్ ఆయన స్వస్థలం. ఐఐటి ముంబైలో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఎం.బి.ఎ. చేశాడు. తర్వాత పదేళ్ల పాటు వివిధ స్టార్టప్ కంపెనీల్లో ఉద్యోగం చేశాడు. 2016లో బెంగుళూరు కేంద్రంగా మై మందిర్. కామ్ను ప్రారంభించాడు.

'మై మందిర్' అనేది ఒక ఆధ్యాత్మిక మాధ్యమం. అందులో దేశంలోని దేవాలయాల్లో జరిగే పూజల వివరాలుంటాయి. ఆయా దేవాలయాల పూజారులతో వీరికి ఒప్పందం ఉంది. ఏ దేవాలయంలో కావాలంటే ఆ దేవాలయంలో అర్చనలు, పూజలు, అన్నదానాలు ఆన్ లైన్లో చేసుకోవచ్చు. వీటి ధరలు ఆరువందల నుండి పది వేల వరకు ఉంటాయి. అదనంగా జాతకచక్ర సేవలు కూడా ఉంటాయి. వంద మందికి పైగా ఆధ్యాత్మిక బోధకుల బోధనలు, భజనలు, ప్రవచనాలు, పంచాగ శ్రవణాలు, పురాణ కాలక్షేపాలు వంటి కార్యక్రమాల్ని ఆన్లైన్లో మై మందిర్ ప్రసారం . చేస్తూ ఉంటుంది. సుమారు పది భారతీయ భాషల్లో కార్యక్రమాలు నడుస్తుంటాయి. ఇందులో తెలుగు ప్రాంతాల్లోని భక్తులు కూడా ఎక్కువ సంఖ్యలో రిజిస్టరై ఉన్నారు.

ఇంతా చేసి రాహుల్ గుప్తా తన తెలివితేటల పన్నీరును అలా బూడిదలో ఎందుకు పోశాడో మరి? విద్య సముపార్జించాడు గాని, వివేకవంతుడు కాలేకపోయాడు.

జన జీవనాన్ని మెరుగుపరిచే మరేదైనా ప్రాజెక్టుకు రూపకల్పన చేయాల్సింది. మనుషుల బలహీనతలను ఉపయోగించుకుని డబ్బు సంపాదించాలనుకున్నాడు. మూఢ విశ్వాసాల మీద, మూఢభక్తి మీద తన బతుకుదెరువు వెతుక్కున్నాడు. దీనివల్ల హేతువాదులకు వచ్చిన నష్టమేమీ లేదు. దైవ భావనలో మునిగి తేలుతున్న వారికే ఇబ్బంది.

మై మందిర్. డాట్ కామ్ దేవుణ్ణి, దేవుడి పూజల్ని అపహాస్యం చేసినట్లయ్యింది. అందుకు సంప్రదాయవాదులు, భక్తులు నొచ్చుకోవాలి. వారే ఇలాంటి వాటిని వ్యతిరేకించాలి. దేవాలయం ఎక్కడుంటే అక్కడికి వెళ్లి, పవిత్ర స్నానాలాచరించి పరిశుభ్రంగా, నిర్మలమైన మనసుతో ప్రత్యక్షంగా దైవదర్శనం చేసుకుని, నిష్ఠతో పూజలు నిర్వహించుకోవాల్సిన సంప్రదాయాన్ని ఘోరంగా దెబ్బకొట్టి – ఆన్లైన్లోనే పూజలు, అర్చనలు, అన్నదానాలు, గృహ ప్రవేశాలు నిర్వహిస్తే ఇక దేవాలయాల ప్రాముఖ్యం తగ్గుతుందా? పెరుగుతుందా? దేవాలయాల ప్రాముఖ్యం తగ్గడం హేతువాదులకు సంతోషమే కాని, తోటి మానవులు మోసపోతుంటే వారు బాధపడతారు. ఆన్లైన్ (పూజలనే) మోసాల్ని నిర్ద్వంద్వంగా ఖండిస్తారు.

దేవుణ్ణి నిలబెట్టడానికి సైన్సే ఉపయోగపడుతూ ఉంది – అనే వాదనకు తోడుగా పూజలు కూడా సైన్సు సహాయంతోనే జరుపుకోవాల్సి రావడాన్ని భక్తులు భరిస్తారా? మత విశ్వాసకులకు, వైజ్ఞానిక ప్రగతి పడని విషయం కదా? మై మందిర్ –2 కాన్సెప్ట్ సంప్రదాయవాదులకు సౌకర్యంగా ఉందని పైకి అనిపిస్తూ ఉండొచ్చు గానీ, కాలక్రమంలో లోలోన అది దేవాలయ వ్యవస్థను దెబ్బ తీస్తుందన్నది ఆస్తికులు గ్రహించుకోవాలి.

ఆన్లైన్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవడం ఉంది. ఆన్ లైన్లో రెస్టారెంట్లో టేబుల్ బుక్ చేసుకోవడం ఉంది. ఆన్ లైన్లో రిసార్ట్లో గెస్ట్ హౌస్ బుక్ చేసుకోవడం ఉంది. ఇలాంటి వాటితో ఆ తర్వాత స్వయంగా వెళ్లి ప్రయాణిస్తాం. స్వయంగా వెళ్ళి భోజనం చేస్తాం. స్వయంగా వెళ్ళి గెస్ట్ హౌస్ లో గడుపుతాం. ఈ ఆన్లైన్ పూజ అలాంటిది కాదు. ఆన్లైన్లో అర్చన బుక్ చేస్తే, ఇంటికి కొరియర్లో ఇంత ప్రసాదం వస్తుందితప్పితే, అక్కడ అర్చన చేశారో లేదో తెలియదు. భక్తుల్ని మోసం చేసి డబ్బు లాగడమే దీని ఉద్దేశం అయినట్టు ఉంది.

సైన్సును ఉపయోగించి దైవ భావనను నిలబెట్టే యత్నంలో ఇటు సైన్సు దురుపయోగం అవుతోంది. అటు భక్తుల్ని దోచుకోవడమూ జరుగుతోంది. అంతా సైన్సు వల్లనే జరుగుతోంది గనక, దేవుడూ దేవుడి మహిమలు ఉట్టి భ్రమలేనన్నది తేలిపోయింది. దేవుణ్ణి టికెట్ స్థాయికి, హోటల్ స్థాయికి దిగజార్చిన ఈ సాఫ్ట్వేర్ నేరగాళ్ళని దేవుడి భక్తులు శపించరెందుకూ?

మన దేశంలో ప్రజలు లాజిక్ కంటే మేజిక్కే ఎక్కువగా నమ్ముతారు. అందుకే ఇక్కడ సైంటిస్టుల మాటల కన్నా స్వామీజీల మాటలకే విలువ ఎక్కువ. ఈ సూత్రంతోనే దేశంలో వరుసగా రెండోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జనానికి సత్యం చెప్పిన యదార్థవాది శత్రువవుతాడు, ఎవరూ డబ్బివ్వరు. అబద్ధాలు బోధించే మత ప్రవక్త – దైవ సమానుడవుతాడు, అతనికి దండిగా డబ్బిస్తారు.

ఈ మధ్య విదేశాల్లో 'ఈ' – పూజలు జరుగుతున్నాయి. ఆన్ లైన్లో పూజారిని బుక్ చేసుకుంటే మీరు చెప్పిన సమయానికి ఓ లగ్జరీ కార్లొంచి పూజారి దిగుతాడు. పైన లూజ్ గా వేసుకున్న ప్యాంటూ, కోటూ విప్పి డిక్కీలో వేస్తాడు. లోన ధోవతి, పైన పసుపు రంగు కండువా ముందే ఉంటాయి. ఒక కంప్యూటర్ లాంటి ఈ పూజ పరికరం తీసుకొస్తాడు. హాల్లో మధ్యన పెడతాడు. దాని చుట్టూ కుటుంబ సభ్యుల్ని కూర్చోబెడతాడు. పూజ చేసే క్రమంలో పంతులు హోమమేమైనా చేస్తారేమో – మరి పొగ వస్తే అలారం మోగుతుందని ఇంటావిడ హడావుడి పడుతుంది (ఇంట్లో పొగ ఎక్కువగా వస్తే విదేశాల్లో అలారం మోగుతుంది). వారి ఆందోళన గమనించి పంతులు కంగారు పడొద్దని చెపుతాడు. (మీరు ఈ – పూజ బుక్ చేసుకున్నారు కదా?

పోగా, గీగా ఏమీ ఉండదు. అంతా మోక్షమే !" అని చిద్విలాసంగా పైకి చూస్తాడు. కుటుంబ సభ్యులంతా ఆశ్చర్యపోతారు. వారు అందులోంచి తేరుకోకముందే పంతులు అడుగుతాడు. "మంత్రాలు నన్ను చదవమంటారా ? లేక కాల్సెంటర్కు ఫోన్ చెయమంటారా?" అని! కాల్ సెంటర్ నుండయితే మంత్రాలన్నీ అక్కణ్ణించే చదువుతారు అని చెప్పి ఒక బటన్ నొక్కుతాడు. ఈ–పూజా పరికరం మధ్యలో స్క్రీన్ మీద చిన్న మంట కనిపిస్తుంది. చూశారుగా ఇదే మన హోమం, ఇంతకన్నా మరేం ఉండదు. "నో ఫ్లేమ్, నో స్మోక్, నో కార్బన్ . ఎవ్రీథింగ్ ఎకో ఫ్రెండ్లీ" అని ఆశ్చరపోయే వాళ్ళందరినీ ఆశీర్వదిస్తాడు. అందరూ దాని వంక చూసేలోపు అతను మరో బటన్ నొక్కుతాడు. "శుక్లాం భరధరం విష్ణుం.. ఆఁ ఇప్పుడు నెయ్యి సమర్పించాలి. మీ అందరి ముందు నెయ్యి సీసాల బొమ్మలున్నాయి కదా ? వాటిని టచ్ చెయ్యండి "ఆజ్యం సమర్పయామీ – హోమంలో నెయ్యి వేస్తుంటాం మరో సగం కదా ? అదే ఇదన్న మాట.

అందరూ నెయ్యి బటన్ నొక్కండి చాలు. అందరూ వారి ముందున్న నెయ్యి మీటలు నొక్కుతారు. పంతులు శుక్లాం భరధరం – చదివి "ఇక్కడ మనం దేవుడికి కొబ్బరి కాయ కొడతాం. కంగారు పడకండి, నిజంగా కొబ్బరి కాయలేం అవసరం లేదు. అన్నీ ఈ ఈ–పూజా పరికరంలోనే ఉన్నాయి. చూడండి అని పూజారి బటన్ ప్రెస్ చేయగానే అందరి ముందూ స్క్రీన్ మీద కొబ్బరి కాయలొస్తాయి. "శుక్లాం భరధరం దేవుడికి కొబ్బరి కాయ సమర్పించాలనుకున్న వారు బటన్ నొక్కండోయ్... శుక్లాం భరధరం" అంటూ పూజారి పంతులు మరోసారి సగం శ్లోకం చదువుతాడు... పూజ కార్యక్రమం అలా సాగుతుంది !

సైన్సును ఉపయోగించుకుని దేవుణ్ణి, పూజల్ని, వ్రతాల్ని అపహాస్యం చేసుకుంటూ మోక్షం వెతుక్కుంటున్నది భక్తులు, సంప్రదాయవాదులు మాత్రమే. నాస్తికులకు, హేతువాదులకు, సైన్స్ కార్యకర్తలకు ఇలాంటి నాటకాలాడడం అవసరమే లేదు.

దేవుడే ఒక భ్రమ అని అనుకునే వారు – భ్రమల గురించిన భ్రమల్ని ఎలా నమ్ముతారూ? వాస్తవ జీవితంలో ఇలాంటివి జరుగుతున్నాయంటే ఏమిటి? తమని తాము అప్డేట్ చేసుకుని, దైవ వ్యాపారులు సృజనాత్మకంగా జనాన్ని మోసం చేస్తున్నారని అర్థం. ప్రజలకు నిత్యావసరాలు అందించడానికో, వారి జీవన ప్రమాణాలు పెంచడానికో సైన్సును ఉపయోగించుకుంటే అది జనులందరు హర్షించదగ్గ విషయమయ్యేది.

దేశాన్ని ఎంత డిజిటల్ ఇండియా చేసినా ఆహారం గుగూల్ నుండి డౌన్లోడ్ చేసుకోలేం. వాన కురవాలి. నారు పోయాలి. రైతుకు చెమట పట్టాలి. ఒక తిండి గింజ పండించలేని మంత్రాలు, పూజలు, ప్రేయర్లు, దువాఁలు మన జీవితాన్ని మారుస్తాయని ఎలా నమ్ముదాం ? మత విశ్వాసాలేవీ విజ్ఞానం పెంచలేవు. అవునా ? కాదా? అన్నది ఎవరికి వారు ఆలోచించుకోవాలి.

★★★

# అందాల పోటీలు –అంతులేని వివాదాలు



’అద్భుతాలు కేవలం అనుకుంటే జరగవు. పరిస్థితులే వాటిని సృష్టిస్తాయి’ అని చెప్పడానికి బలమైన ఉదాహరణ... మిస్ వరల్డ్ పోటీలు. బికినీలపోటీ కాస్తా ‘మిస్ వరల్డ్’ పోటీ అయింది. ‘అనూహ్యమైన స్పందన ఒకవైపు –వివాదాలు ఒకవైపు’... ఈ ధోరణి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది...

రెండవ ప్రపంచ యుద్ధం (World War II) తరువాత యూరప్ మెల్లగా కోలుకొని పుంజుకోవడం మొదలైంది. బ్రిటన్లో ప్రజలు సాధారణ స్థితికి చేరుకుంటున్నారు. 1851 నాటి గ్రేట్ ఎగ్జిబిషన్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రణాళిక తయారైంది.

19515...

‘ఫెస్టివల్ ఆఫ్ బ్రిటన్’ ఉత్సవాల్లో భాగంగా బ్రిటిష్ టెలివిజన్ ప్రెజెంటర్ ఎరిక్ మోర్లే ‘బికినీ కంటెస్ట్’ నిర్వహణ బాధ్యతను తలకెత్తుకున్నాడు. సైన్యంలో పనిచేసిన మోర్లే ఆ తరువాత ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలోకి వచ్చాడు. పోటీకోసం డజన్ దేశాలకు ఆహ్వానం పంపాడు. ఉత్తరాలు రాశాడు. ఫోన్ కాల్స్ చేశాడు. అయితే అయిదు దేశాల నుంచి మాత్రమే మోర్లేకు ‘ఓకే’ అంటూ జవాబు వచ్చింది.

అప్పటికే సమయం మించిపోయింది. మొర్లే ఎదుర్కొన్న ప్రధాన అభ్యంతరాలలో ఒకటి బికినీలు ధరించడం గురించి. పోటీలోపాల్గొనడానికి రిజిస్ట్రేషన్ ఫీజులు లేవు. బరిలోకి దిగేవారు అవివాహితులు కావచ్చు. వివాహితులు కావచ్చు. విడాకులు తీసుకొని ఉండవచ్చు. పిల్లలు ఉన్నా లేకపోయినా ఫర్వాలేదు! పోటీలోపాల్గొన్నప్పటికీ తమ భర్తల అభ్యంతరం కారణంగా పర పురుషుల ముందు బికినీలలో కనిపించడానికి ముగ్గురు మహిళలు నిరాకరించారు. వీరి నిరాకరణ మాట ఎలా ఉన్నా.. లండన్లోని లైసియం బాల్రూమ్లో జరిగిన ఫైనల్ క్వాలిఫికేషన్ కోసం జడ్జీల ముందు 27 మంది మహిళలు బికినీలతో పోటీలో పాల్గొన్నారు. బికినీల పోటీ బ్రిటిష్ మీడియా దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఈపోటీ అధికారిక పేరు 'ఫెస్టివల్ బికినీ కంటెస్ట్' అయినప్పటికీ మీడియా ఈపోటీకి 'మిస్ వరల్డ్' అని నామకరణం చేసింది. 'ఫెస్టివల్ బికినీ కంటెస్ట్' కాస్తా 'మిస్ వరల్డ్'గా రీబ్రాండింగ్ అయింది. అప్పట్లో బికినీని అమానవీయంగా భావించేవారు. 'ఇలాంటి పోటీలు ఏంటీ!' అని విమర్శలు వెల్లువెత్తాయి. విమర్శల సంగతి ఎలా ఉన్నా... ఈపోటీలో స్వీడన్కు చెందిన 'కికి' కెర్టిన్ హకాన్సన్ (Kiki Haakinson) విజేతగా నిలిచింది. ఆమె మొదటి మిస్ వరల్డ్.

ఈ పోటీని మొదట వన్–టైమ్ ఈవెంట్గా అనుకున్నప్పటికీ అనూహ్యమైన స్పందన చూసిన తరువాత దీనిని వార్షిక పోటీగా చేయాలని నిర్ణయించుకున్నారు.

కొద్దికాలం తరువాత మిస్ వరల్డ్ ట్రేడ్మార్క్ అయింది. 'బికినీ రౌండ్' కారణంగా కొన్ని దేశాలు ఈ పోటీలోపాల్గొనడానికి నిరాకరించాయి. ఒకవైపు ఈపోటీకి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరిగింది. మరోవైపు వివాదాలు అదే స్థాయిలో పెరిగాయి. వివాదాలు లేకుండా ఈ పోటీ జరగడం అనేది అసాధ్యం అయింది. 1970లో జరిగిన 'మిస్ వరల్డ్' పోటీ సంచలనాత్మకంగా మారింది. పోటీ ఫైనల్లో ఫెమినిస్ట్ కార్యకర్తల నిరసనలతో ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. లండన్ రాయల్ ఆల్బర్ట్ జరిగిన లైవ్ ఈవెంట్లో ప్రేక్షకుల గ్యాలరీ నుంచి కుళ్లిపోయిన పండ్లు, కూరగాయలే కాదు ఫ్లోర్ బాంబులు వచ్చిపడ్డాయి. 'మాకు కోపంగా ఉంది' అని అరిచి, రకరకాల నినాదాలు ఇచ్చారు ఫెమినిస్ట్ కార్యకర్తలు.

ఫస్ట్ మిస్ వరల్డ్ 'కికి' హకాన్సన్ గత సంవత్సరం కాలిఫోర్నియాలో



మరణించింది. అప్పటికి ఆమె వయసు 94 సంవత్సరాలు. స్వీడన్లో పుట్టిన హకాన్సన్ 1951లో 'మిస్ వరల్డ్' కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. హకాన్సన్ బికినీ ధరించడాన్నిపోప్ ఖండించారు. యూరప్లో మోడలింగ్ వృత్తిని కొనసాగించిన హకాన్సన్ ఎన్నో అందాల పోటీలకు జడ్జీగా వ్యవహరించింది. అమెరికన్ శిల్పి డల్లాస్ అండర్సన్ను పెళ్లి చేసుకుంది. కోపెన్ హాగన్లో తొమ్మిది సంవత్సరాలు ఉన్న తరువాత వారు యూనైటెడ్ స్టేట్స్కు వెళ్లారు. మిస్ వరల్డ్కు ముందు 'ది ప్రెటియెస్ట్ గర్ల్ ఇన్ స్వీడన్' టైటిల్ గెలుచుకుంది.

ప్రపంచ సుందరి ప్రసిద్ధి చెందడంతో ఆమె అందాన్ని అంచనా వేసే ప్రమాణాల పై కూడా ప్రశ్నలు తలెత్తాయి. 1960ల నాటి మహిళా ఉద్యమం ఈ కార్యక్రమానికి పెద్ద సవాలుగా నిలిచింది. ఒకప్పుడు అందాల పోటీ రాజకీయ వివాదాల్లో కూడా చిక్కుకుంది. ఇది 1977 నాటిది. ఆ సమయంలో దక్షిణాఫ్రికా వర్ణవివక్ష ప్రభుత్వం పాల్గొనడం వల్ల ఐక్యరాజ్యసమితి పోటీని బహిష్కరించింది. ఈ వివాదం ఉన్నప్పటికీ, 1970ల చివరి నాటికి, మిస్ వరల్డ్క ప్రతినిధులను పంపే దేశాల సంఖ్య రెండింతలు పెరిగింది. ఈ పోటీ నిజంగా ప్రపంచ స్థాయికి చేరుకుంది. ప్రపంచం నలుమూలల నుండి వీక్షకుల సంఖ్య 300 మిలియన్లకు పైగా ఉంది.

430 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరం 'ముత్యాల నగరం'గా, 'వజ్రాల నగరం'గా, 'ప్రేమ నగరం'గా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఈ సౌందర్య పోటీల ఆవిష్కరణతో హైదరాబాద్ నగరం 'అందాల నగరం'గా కూడా అంతర్జాతీయంగా మరొక గుర్తింపును పొందే అవకాశం ఏర్పడింది. మిస్ వరల్డ్ పోటీలకు భారతదేశానికి అనుబంధం 1966లో మొదటిసారిగా ఏర్పడింది. ఆ ఏట 'రీటా ఫారియా' అనే భారతీయవనిత అంతర్జాతీయంగా అందరినీ దాటి ప్రపంచ సుందరిగా ఎంపిక అయ్యింది. ఈ కిరీటాన్ని గెలుచున్న తొలి ఏషియన్ కూడా ఆమె. ఆ తర్వాత దాదాపు 28 ఏళ్ళ పాటు మళ్లీ ఏ భారతీయ సుందరి ఈ కిరీటాన్ని దక్కించుకోలేకపోయింది. భారతదేశంలో 1991 నుంచి నూతన ఆర్థిక సంస్కరణలు, సరళీకరణ ప్రక్రియ ఆరంభంతో శాటిలైట్ ఛానల్స్, మీడియా, వినోద పరిశ్రమకు సంబంధించి విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి. ఈ నేపథ్యంలో 1994లో ఐశ్వర్యరాయ్ ప్రపంచ సుందరిగా ఈ కిరీటాన్ని దక్కించుకుని వంద కోట్ల భారతీయుల దృష్టిని ఆకర్షించింది. దానికి కొనసాగింపుగా, 1997లో డయానా హెడెన్, 1999లో యుక్తాముఖి, 2000 సంవత్సరంలో ప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్ వంటి భారతీయ సుందరీమణులు ఈ కిరీటాన్ని గెలుచుకున్నారు. ఈ పరిణామాల దృష్ట్యా భారతదేశంలో గతంలో ఎన్నడూ లేనిస్థాయిలో కాస్మెటిక్ ఇండస్ట్రీ ఆధారిత ఆర్థికపరమైన అంశాలు ప్రభావితం అయ్యాయి. అందాల పోటీలను నిర్వహించే ఆతిథ్యదేశానికి, ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో, దాదాపు 120కి పైగా దేశాలలో 'బ్రాండింగ్' రూపొందుతుంది. స్థానిక వ్యాపారం కూడా ఎంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది.



వివాదాలు :

స్త్రీవాదం నుండి సామాజిక ఉద్యమాల వరకు అందాల పోటీలు ఎప్పటినుంచో విమర్శలను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా స్త్రీవాద ఉద్యమాల నుండి. 1968లో అట్లాంటిక్ సిటీలో మిస్ అమెరికా పోటీకి వ్యతిరేకంగా న్యూయార్క్ రాడికల్ విమెన్ నేతత్వంలో నిరసన జరిగింది. 'నో మోర్ మిస్ అమెరికా!' అని నినాదాలు చేస్తూ స్త్రీవాదులు బ్రాలు, కార్సెట్ లు, అందం సాధనాలను 'ఫ్రీడమ్ ట్రాష్ కాన్'లో విసిరారు. స్త్రీల వస్తువీకరణను నిరసిస్తూ ఈ నిరసన విమెన్స్ లిబరేషన్ మూవ్మెంట్ కు ఒక మైలురాయిగా నిలిచింది. 1970లో లండన్లో మిస్

వరల్ పోటీకి వ్యతిరేకంగా కార్యకర్తలు ఫ్లవర్, కుళ్లిన కూరగాయలు విసిరారు, 'మహిళలను గొడ్డులా ప్రదర్శించడం ఆపండి' అని నినాదాలు చేశారు. భారతదేశంలో అందాల పోటీలు మిశ్రమ స్పందనను ఎదుర్కొన్నాయి. 1996లో బెంగళూరులో జరిగిన మిస్ వరల్డ్ పోటీని స్త్రీవాదులతో పాటు కొన్ని రాజకీయ సంస్థలు వ్యతిరేకించాయి. ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు, స్విమ్‌సూట్ రౌండ్‌ను సెషెల్స్‌కు తరలించారు. ఈ సంఘటన అందాల పోటీలు భారతీయ సంస్కృతితో ఘర్షణకు దారితీస్తాయనే ఆందోళనలను స్పష్టం చేసింది.2019లో ఫెమినా మిస్ ఇండియా పోటీలో నల్లని చర్మం గల స్త్రీలను ఎంపిక చేయకపోవడం రంగు వివక్ష ఆరోపణలకు దారితీసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన 30 ఫైనలిస్టుల ఫోటోలు ఒకే రకమైన లైట్ స్కిన్ టోన్, లాంగ్ డార్క్ హెయిర్, సన్నని శరీర ఆకతులు చూపించాయి. డార్క్ ఇస్ బ్యూటిఫుల్ క్యాంపెయిన్ నాయకురాలు కవితా ఎమ్మన్యుయల్ ఈ ఎంపికను "కాపీ-పేస్ట్ జాబ్"గా విమర్శించారు. DarkIsDivine, BrownGirl-Magicవంటి హ్యాష్‌ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి, భారతీయ వైవిధ్యాన్ని ప్రతిబింబించని అందం ప్రమాణాలను ప్రశ్నించాయి. ఈ వివాదం దక్షిణాసియా సమాజంలో లైట్ స్కిన్ టోన్‌లపై ఉన్న అభిమానాన్ని, నల్లని చర్మం గల మహిళలపై వివక్షను స్పష్టం చేసింది. ఈ విమర్శలు అందాల పోటీలు స్త్రీల వస్తువీకరణ, అసహజ శరీర కొలతలు, రంగు వివక్షను ప్రోత్సహిస్తాయనే ఆందోళనలను బలపరిచాయి. అంతేకాకుండా అందాల పోటీలు మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని విమర్శకులు వాదిస్తున్నారు. పోటీదారులు డైటింగ్, వర్కవుట్ రెజిమెన్‌లు, కాస్మెటిక్ సర్జరీల ఒత్తిడిని ఎదుర్కొంటారు. 2016లో మిస్ యూనివర్స్ పోటీదారు ఒకరు తీవ్ర డైటింగ్ వల్ల ఆస్పత్రిలో చేరిన సంఘటన మీడియాలో విస్తతంగా చర్చకు వచ్చింది.మనదేశంలో 2023లో 18-25 ఏళ్ల యువతలో 25 శాతం మంది అందాల పోటీల ప్రభావంతో బాడీ ఇమేజ్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు ఇండియా మెంటల్ హెల్త్ సర్వే 2023 తెలిపింది. 100 కోట్ల రూపాయల ఖర్చు పేదరికం, అవిద్య, అనారోగ్యం వంటి సమస్యల మధ్య సమర్థనీయమేనా? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. విమెన్ అండ్ ట్రాన్స్‌జెండర్ జాయింట్ ఆక్షన్ కమిటీ, ఇతర మహిళా సంఘాలు, పౌర సంఘాలు ఈ పోటీలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాస్మెటిక్ ఉత్పత్తుల వాణిజ్యీకరణ, అసహజ శరీర కొలతలకు ప్రాధాన్యత, స్త్రీల వస్తువీకరణ, మానసిక-శారీరక ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం వంటి కారణాలతో నిరసన తెలుపుతున్నాయి. పోటీలు 'స్త్రీలను వస్తువులుగా చూపే వాణిజ్య యంత్రం'గా అభివర్ణిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల వంటి రంగాలకు నిధులు కేటాయించాలని, ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదంటున్న వారి వాదనలో వాస్తవం వుంది

★★★



# కోనో కార్పస్ మొక్క పై నిరాధార నిందలు



శంఖు రూపంలో( కోన్ ఆకారం )లో పచ్చగా, అందంగా, ఆకర్షణీయంగా కనిపించే 'కోనోకార్పస్' మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి.నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ దేశాలు గుబురుగా పెరిగే ఈ చెట్లను ఎంచుకున్నాయి.భారత్, పాకిస్తాన్, అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఈ మొక్కలను రహదారులు, గార్డెనింగ్, కమ్యూనిటీ, అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు. తెలుగు రాష్ట్రాలలో కోనో కార్పస్ మొక్కపై నిరాదార నిందలు వేస్తూ ప్రజలలో భయాందోళలను కల్పిస్తూ విధ్వంసం చేయడాన్ని ఆపి, బహుళ ప్రయోజనాలు గల కోనో కార్పస్ మొక్కలను రక్షించాలని ప్రముఖ పర్యావరణ వేత్తలు ,వందలాది నీటిపారుదల ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇప్పించడానికి తోడ్పడిన ఆచార్యులు అంటున్నారు . కోనోకార్పస్ అమెరికా ఖండాల్లోని తీర ప్రాంతానికి చెందిన మొక్క. ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో పెరిగే మాంగ్రూవ్ జాతి మొక్క. వేగంగా, ఎత్తుగా, పచ్చగా పెరుగుతుంది.అరబ్, మధ్య ప్రాచ్య దేశాల్లో ఎడారి నుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుపాన్లకు, వేగంగా వీచే వేడి గాలులకు అడ్డుగోడగా పనిచేస్తుందని మొదట్లో ఈ మొక్కలను విస్తృతంగా నాటారు. కోనో కార్పస్ మొక్క ప్రపంచంలో మొదట యమెన్ దేశంలో సహజ సిద్ధంగా పెరుగుతూ నేడు ప్రపంచంలో అత్యధిక దేశాలకు విస్తరించిందని తెలిపారు.

# అవగాహన


దుబాయ్, కువైట్, అబుదాబి లాంటి గల్ఫ్ దేశాలలో నీరు లభించక పోయినప్పటికీ కోనో కార్పస్ మొక్కలు ఆయా దేశాల మొక్కలలో 70 శాతానికి పైగా పెరిగి పచ్చదనాన్ని అందిస్తున్నాయన్నారు. కోనో కార్పస్ పర్యావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ ను అత్యధికంగా తీసుకుంటూ, అత్యధిక ఆక్సిజన్ ను అందిస్తున్న చెట్టు అని తెలుపుతూ చాలా వేగంగా పెరుగుతుందన్నారు. అన్ని రకాల నేలల్లో పెరుగుతుందని, కలుషితమైన నీటిని, కలుషితమైన భూమిని కాపాడుతుందన్నారు. వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం నుండి ప్రజలను రక్షిస్తుందని ఎలాంటి నిర్వహణ వ్యయం లేకుండా అభివృద్ధి చెందుతుందన్నారు.
కోనో కార్పస్ విదేశీ మొక్క అనే విమర్శను ఖండిస్తూ టమాటా, ఆలుగడ్డలు, గోధుమలు, మొక్కజొన్న, కాఫీ, టీ, పొగాకు, మిర్చి లాంటి పంటలన్నీ విదేశాల నుండి తెచ్చుకున్నవే అని గుర్తు చేశారు. అలర్జీ, ఆస్మా లాంటి సమస్యలు వ్యక్తిగతమైనవని తెలుపుతూ బెంగళూరులోని అంతర్జాతీయ విద్యాసంస్థలలో వేలాది కోనో కార్పస్ మొక్కలతో నిండి ఉన్నాయని ఏ ఒక్క విద్యార్థికీ ఆస్మా, అలర్జీ లాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదని నిరాధారమైన ఆరోపణ అని తెలిపారు. ఏ మొక్క కల్పతరువు కాదని కొన్ని మొక్కలు పండ్లను, మరికొన్ని మొక్కలు పువ్వులను, కలపను అందిస్తే కోనో కార్పస్ పర్యావరణహితంగా అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్ ని తీసుకొని అత్యధిక ఆక్సిజన్ ను అందించే మొక్క అని తెలిపారు. కోనో కార్పస్ పై ఒక పిట్ట కూడా వాలదనే ఆరోపణపై వివరణ ఇస్తూ కోనో కార్పస్ మొక్క గుబురుగా పెరుగుతుందని, గూళ్ళు పెట్టుకోవడానికి అనువుగా ఉండదని వివరించారు. పారిశ్రామిక వాడలు, రహదారులు, డివైడర్ల పై నాటితే వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిజ నిర్ధారణ కమిటీనీ పర్యావరణ వేత్తలు, సైంటిస్టులు, ప్రముఖ వైద్యులతో ఏర్పాటు చేసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. గూగుల్ సంస్థ కు చెందిన జెమిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభిప్రాయ ప్రకారం కోనో కార్పస్ మొక్క బహు ప్రయోజనాలు ఉన్నాయని తెలిపిందని వివరించారు.

ప్రపంచంలో సగటున ఒక్కొక్క మనిషికి 422 చెట్లు ఉండగా బ్రెజిల్ లో 1500, అమెరికాలో 720, కెనడాలో 318, చైనాలో 140 చెట్లు ఉండగా భారతదేశంలో కేవలం 28 చెట్లు మాత్రమే ఉన్నాయి . పర్యావరణం నుండి అత్యధికంగా కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకునే మొక్క అని రుజువు చేశారు . కోనో కార్పస్ చెట్ల వేళ్ళ వలన గోడలు పగులుతాయని అనే ఆరోపణ వాస్తవం కాదని గుంటూరు నగరంలో నాలుగు అడుగులు ఉన్న డివైడర్ల పై వేలాది కోనో కార్పస్ మొక్కలను నాటి అది 20 అడుగులకు పైగా పెరిగినా ఏ డివైడర్ కు ఎలాంటి పగుళ్ళు రాలేదని గుర్తు చేశారు. ప్రపంచంలో ఏ మొక్క అయినా పగలు కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా కార్బన్ డై ఆక్సైడ్ తీసుకుని ఆక్సిజన్ ను వదులుతుందని, కొందరు రాజకీయ నేతలు దీనికి భిన్నంగా పేర్కొనడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. బహుళ ప్రయోజనాలను అందించే కోనో కార్పస్ మొక్కలను రక్షించడానికి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వృక్ష ప్రేమికులు కృషి చేయాలి

★★★★.



# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## ఆనందం గా ఉండటం ఎలా ?

ఆనందం అనేది ఎవరికైనా జీవిత పరమావధి అయితే కాకూడదు అంటాడు ఒక వేదాంతి. ఆనందం అంటే జీవితంలో అది ఎప్పుడో అంత్యదశలో అనుభవించేది కాకూడదనేది, అలా అనుకుని మిగతా జీవితాన్ని నిస్సారంగా గడిపేయకూడదని ఆ తాత్వికుడి అభిప్రాయం. చాలా విలువైన అభిప్రాయం అది. హ్యాపీనెస్ అనేది చేరే డెస్టినేషన్ కన్నా, హ్యాపీనెస్ అలాంగ్ ది జర్నీ చాలా ఇంపార్టెంట్. మరి అలాంటి హ్యాపీనెస్ ఎక్కడ నుంచి వస్తుందంటే.. భౌతికపరమైన వాటి నుంచి, లేదా ఇతర వ్యక్తుల నుంచి కన్నా.. మీ నుంచి మీకే ఎక్కువ ఆనందం దక్కుతుందనేది మరెందరో వేదాంతులు, కాస్త తెలిసిన వారు చెప్పే మాట! మరి మీ ఆనందానికి మీరే కారణం అనేది వారు చెప్పే థియరీ. మరి మన ఆనందానికి మనమే కారణం కావాలంటే..మనకంటూ కొన్ని అలవాట్లు, ఆలోచణా ధోరణులు చాలా ఇంపార్టెంట్ అనేది మనస్తత్వం శాస్త్రజ్ఞులు చెప్పే విషయం. మరి జీవితం ఆనందకరంగా ఉండాలంటే.. మనసులో కొన్ని లక్షణాలు ఉండాలంటారు. అవేమిటంటే..!

గ్రాటిట్యూడ్.. ఈ భావన అనేది మన కు అంతర్లీనమై ఉండాలి. మనకున్న పరిస్థితులు, మనకున్న సౌకర్యాలు, మనం చూసే ప్రపంచం పట్ల కృతజ్ఞతాభావం. ఇదంతా ఉంది కదా, ఇవన్నీ ఉన్నాయి కదా.. అనే భావన ఉన్నప్పుడు మనిషి కచ్చితంగా ఆనందంగా ఉంటాడు. తనకు ఉన్నది ఎంత అయినా, లెక్కలేస్తే ఎన్ని లోట్లు ఉన్నా.. ఉన్నదాని పట్ల ఆనందం ఉంటే.. సగం జీవితం ఆనందమయం అయిపోయినట్టే! అందుకే ఆటిట్యూడ్ ఆఫ్ గ్రాటిట్యూడ్ చాలా ఇంపార్టెంట్. ప్రకృతిలో ఎన్నో భాగమై ఉంటాయి, వాటితో ఆస్వాధించే మనస్తత్వం ఉండటమో! దీనికోసం కిలోమీటర్ల కొద్దీ ట్రావెల్ చేసే అవకాశమే అక్కర్లేదు. మీ ఊరి అవతలకు, ఇంటిని దాటి పార్కుకు వెళ్లి అక్కడ పచ్చదనాన్ని ఆస్వాధించగల మనస్తత్వం అయినా ఉండాలి కనీసం!

ప్రస్తుతం మనం ఆనందంగా ఉండాలంటే చేయాల్సిన ముఖ్యమైన పనుల్లో ఒకటి సోషల్ మీడియాలో గడపడం తక్కువ చేయడం. ఎక్కడలేని చెత్తనంతా తెచ్చి వీడియోలుగా, రీల్స్ గా జనాలు మన మీదకు రుద్దుతున్నారు. అవి మానసిక ఆరోగ్యం, ఆనందం దక్కుతుందనేది కచ్చితంగా చెప్పగలిగిన అంశం. బ్యాడ్ స్లీపింగ్ హ్యాబిట్స్ ను కలిగి ఉండకుండా.. నిద్రకు తగిన ప్రాధాన్యతను ఇస్తూ.. పెందలాడే నిద్రపోయి, ఉదయాన్నే నిద్రలేవడం కూడా రోజును అందంగా మలిచే అంశాల్లో ఒకటి. దీని వల్ల చాలా మంచి ప్రయోజనాలుంటాయి ఆరోగ్యపరంగా, మానసికంగా!

సాటి మనిషిపై జాలితో శరీరాన్నీ కోసిచ్చేంత అవసరం లేదు కానీ.. ఇలాంటి మానసిక భావనలను కలిగి ఉండటం కూడా సవ్యమైన



అనుబంధం ఏర్పరుచుకువడం జీవితంలో సానుకూల ధోరణి ఏర్పడేలా చేస్తుంది. ఒక చెట్టును పెంచడమో, కనీసం ఇంటి దగ్గరే కొన్ని మొక్కలను పెంచుకుంటూ వాటిని రోజులో కాసేపు చూడటమో.. మంచి ప్రకృతి రమణీయతను

ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే పరిస్థితి తలెత్తుతూ ఉంది. అయితే రోజులో కనీసం నాలుగైదు గంటలకు మించి కూడా సోషల్ మీడియాకు అతుక్కుపోతున్నవాళ్లు ఇండియాలో కోట్లలో ఉంటారు. సోషల్ మీడియాను ఎంత తగ్గిస్తే అంత మానసిక

జీవన శైలే. వీలైతే అవసరం అయిన వారికి దానం చేయగలిగినవి, దానం ఇవ్వగలగడం, ఇతరులపై జాలిని కలిగి ఉండి.. ఎంపతీని ఫీలవ్వడం మంచి జీవిన శైలిలో భాగమే.

★★★

# ఊడలమర్రి ఉపన్యాసాలు



## అందగా వుంటాను.. ఆడుకుంటాను ...

విక్ర మార్కుడు ఊడలమర్రి చేరుకునేసరికి చెట్టు చుట్టూ చాలా దెయ్యాలు చేరి దేని కోసమో పెద్దగా అరుసు న్నాయి. వాటి మొఖాలు ఎప్పుడూ చూసిన దాఖలా లేదు. అందరి చేతుల్లో తళతళా మెరుస్తున్న గండ్ర గొడ్డళ్ళు వున్నాయి. వాటి ఆవేశం చూస్తుంటే అప్పటికప్పుడు ఊడల మర్రిని నరికేసేటట్లు వున్నాయి .

చుట్టూ పరికించి చూసాడు విక్రమార్కుడు ఎక్కడా భేతాళుడు కనపడలేదు.

"ఏమై వుంటుంది " అనుకుంటు ,అక్కడ వున్న ఓ పిల్ల దెయ్యాన్ని, భేతాళుడి గురించి అడిగితే, వేలు పైకి చూపించాడు.

"ఏమిటి వేలు పైకి చూపిస్తు న్నాడు, కొంప దీసి "పోయాడా... "అనుకుంటు . అయినా పోతేనే కదా. దెయ్యం అయ్యేది అని సర్ది చెప్పుకుని, పైకి చూసాడు ఊడల మర్రి పైన చివరాఖరున చిటారుకొమ్మ మీద వేలాడుతూ కనిపించాడు భేతాళుడు

" విక్ర మార్కుడికేమి అర్ధం కాలా, కొంపతీసి దెయ్యాలన్నీ భేతాళుడి మీద తిరగ బడ్డాయా ఏమిటి? తింగరి పనులు చేస్తే తిరగబడక ఏమి చేస్తాయి. అగ్రరాజ్యాధిపతిని కదా అని ఇష్టం వచ్చినట్లు చేస్తే జనం తిరగబడటం, మనం చూస్తూనే. వున్నాము కదా" అని మనసుల్లో అనుకుంటు , విషయం ఏమిటని పక్కనేవున్న ఓ ముసలి దెయ్యాన్ని ఆరాతీసాడు

" ఏముంది రాజా , ఈ మధ్య ఏ పనీపాట లేక పోవటంతో, దేశంలో ఎక్కడ అనర్థం జరిగినా భేతాళుడు అక్కడ వాలి పోతున్నాడు ,ఆ దుర్ఘటన లలో మరణించిన కుటుంబాల వారిని పరామర్శించటానికి .."

'మంచి దేగా .. ఎంతైనా దెయ్యం కదా బుద్ధి పోనిచ్చుకున్నాడు కాదు "

"మంచిదే పరామర్శించి వచ్చేస్తే ఏ గొడవ వుండదు ,కాని మన భేతాళుడు అవకాశం చిక్కింది కదా అని వాగ్దానాలు చేసే సాడు "

"ఏం చేసాడేమిటి.."

"ఎన్నని చెప్పను.. మొన్నటికి మొన్న , కుంభమేళాలో తొక్కిసలాటలో మరణించిన ముప్పై మంది కుటుంబాలను ఆదు కుంటాను, అండగా వుంటాను అని మాట ఇచ్చాడు"

"ఆగాగు ఈ మాటలు ఎక్కడో విన్నానే .."

"వినీకేమి చేస్తావు. మీ రాజకీయనాయకులు ఎక్కడ ఏచిన్న సంఘటన జరిగినా అక్కడ వాలిపోయి ముందుగా తీవ్రంగా ఖండిస్తున్నాం..' అంటూ మొదలుపెడతారు.

'నిజమే, ఒకోసారి ఆమాటలు వింటుంటే పూర్వా శ్రమంలో వాళ్ళు ఏ చికెన్ షాపులోనో మటన్ షాపులోనో పని చేస్తుంటారు అందుకనే ప్రతి దాన్ని ఖండిస్తున్నాము అని మొద లు పెడతారు అంటూ విక్ర మార్కుడి మద్దతు పలికాడు

'అంత వరకూ ఆగియ్తే బాగానే వుండుంది. ఇంకా రెచ్చి పోయి మీకు నేను అండగా వుంటాఉ మీ కుటుంబాన్ని ఆదుకుంటాను అని మరీ చెప్పటంతో వాళ్ళు నిజమనుకున్నారు... అలా ఆ ఒక్క చోట అంటే ఫరవాలెదు . ఎక్కుడ ఏ ప్రమాదం జరిగినా, చచ్చిన వాళ్ళ కుటుంబ సభ్యలను అదుకుంటానని వాళ్లని వాటేసుకుని అందరి ముందు చెప్పటంతో వాళ్ళంతా నిజమని నమ్మరు "

"నిజమే అప్పుడప్పుడు నాకనిపిస్తుంది అసలు ఏం ఆదుకుంటారు . ఎలా అండగా వుంటారని . ఇంత వరకు ఒక్క కుటుంబానికి ఓ పది రూపాయల సహాయం చేసినట్టు నేను విన లేదు "

"అదే నేను చెప్పాను. నువ్వు అలా అంటే అందరు నిజమనుకుంటారు,అలా కాకుండా ఏదన్నాసహాయం చెయ్యి "

"ఏమన్నాడు భేతాళుడు దానికి "

'ఏమంటాడు , రాజకీయ నాయకులం, వంద వాగ్దానాలు ఇస్తాం. అన్నీ ఎలా నెరవేరుస్తాం అని మాట దాటేసాడు. ఇప్పుడు చూడు వాళ్ళందరూ భేతాళుడి వెంట పడుతున్నారు " అంటూ ముగించాడు

"ఏమి చేస్తాం చేసుకున్న వాడికి చేసుకున్నంత, ఇన్నాళ్లూ అందరికీ అండగా వుంటా అంటూ అనే భేతాళుడికి చివరకు ఎవ్వరూ అండగా లేకుండా పోయారు ." అనుకుంటు తిరుగు ముఖం పట్టాడు, తను అక్కడ వుండి చేసేది ఏమి లేదు అనుకుంటూ .

★★★

# మన నవలా నాయిక

# "వాణిశ్రీ "



60, 70, 80 దశకాలను రచయిత్రుల యుగం అని చెప్పవచ్చు. ఈ కాలంలో ఎందరో రచయిత్రులు మధ్యతరగతి వారి జీవనవిధానాన్ని ప్రతిబింబిస్తూ నవలలు రాసారు. అవి పత్రికలలో సీరియల్గా అచ్చయి విపరీతమైన ప్రజాదరణ పొందేవి. 1964లో మునిపల్లె రాజు రాసిన నవల 'పూజారిణి'ని 'పూజాఫలం' చిత్రంగా రూపొందించారు. ఆ సినిమా కళాఖండంగా పేరుపొందింది గానీ, కాసులు కురిపించలేకపోయింది. కోడూరి కౌసల్యాదేవి రాసిన 'చక్రభ్రమణం' నవలను 'డాక్టర్ చక్రవర్తి (1964)' గా తీశారు. అది అఖండ విజయం సాధించటమే కాకుండా ఆ సంవత్సరం ప్రభుత్వం వారు కొత్తగా ప్రవేశపెట్టిన నంది అవార్డులలో స్వర్ణనందిని సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. అక్కడినుంచీ తెలుగు నవలలను సినిమాలుగా తీయటం ఊపందుకుంది. పైన చెప్పిన రెండు చిత్రాలలోనూ నాయిక సావిత్రి. ఇంకా ప్రోలాప్రగడ సత్యనారాయణ మూర్తి రాసిన 'కౌసల్య' నవలను 'తల్లిదండ్రులు (1970)' గానూ, 'దీపశిఖ'ను 'రామరాజ్యం (1973)' గానూ, మాదిరెడ్డి సులోచన రచించిన 'సంసార నౌక' నవలను 'ఆడంబరాలు అనుబంధాలు (1974)' గానూ రూపొందించారు. వీటిలో కూడా ప్రధాన పాత్ర సావిత్రే! కానీ అప్పటికి హీరోయిన్గా సావిత్రి కెరీర్ ముగింపుకొచ్చింది. పై మూడు చిత్రాల్లో ఆమె వేసింది సహాయ పాత్రలు. అందువల్ల సావిత్రిని నవలా నాయిక అనలేము. రచయిత్రులు నవలలో వర్ణించినట్లు అందంగా, ఆత్మాభిమానంతో ఉండేటట్లు ఆ పాత్రకు ప్రాణప్రతిష్ఠ చేసిన పేరు నిస్సందేహంగా వాణిశ్రీకి వస్తుంది. ఆమె ఎన్నో నవలాచిత్రాల్లో నాయికగా నటించింది. ముఖ్యంగా యద్దనపూడి సులోచనారాణి తన నవలల్లో, నిత్యం పురుషాధిక్యతతో, అధికారాలతో విసిగిపోయిన మధ్య తరగతి స్త్రీ తనని తోటిమనిషిగా గౌరవించి, సమానాధికారం ఇస్తూ, స్నేహభావంతో చూసే వ్యక్తిని భర్తగా కోరుకున్నట్లుగా చిత్రీకరించింది. ఆ నవలలు మహిళలను విశేషంగా ఆకర్షించేవి. కలల్లో విహరింపజేసేవి. అవి సినిమాలుగా రూపొందించినపుడు రచయిత్రి వర్ణించినట్లే నాయికానాయకుల పాత్రలు ఉండేవి. ఆ చిత్రాలు మరింత ప్రేక్షకాదరణ పొందేవి.

జీవనతరంగాలు

యద్దనపూడి సులోచనారాణి రచించిన 'జీవన తరంగాలు' నవలను అదే పేరుతో సినిమాగా (1973) రూపొందించారు. అందులో నాయిక రోజా అచ్చ తెలుగు అమ్మాయి. నిరుపేద కుటుంబంలో పుట్టటం వలన చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా పెద్దవాళ్ళు చదివించలేదు. అంధురాలైన తల్లిని ఇద్దరు పిల్లలను వారి ఖర్మానికి వదిలి వెళ్ళిపోయిన తండ్రి, పెద్దవాళ్ళ అజమాయిషీ లేక దొంగతనాలకు అలవాటు పడ్డ తమ్ముడు, తమ ఇంట్లో నుంచీ పంపేయాలని అనుక్షణం సతాయించే మేనత్త. ఇలాంటి వాతావరణంలో రోజా ఎన్నో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటుంది. రోజా పాత్రను వాణిశ్రీ పోషించింది. నాయకుడు ఐశ్వర్యవంతుడు. నాయికను ద్వేషిస్తూనే అంతరంగంలో తనకు తెలియకుండానే ప్రేమిస్తూ ఉంటాడు. ప్రేమకు పేదరికం అడ్డురాదని ఈ పాత్రల ద్వారా చెప్పారు రచయిత్రి. నవలలో ఉండే అనేక మలుపులు తీసేసి, సింపుల్గా ముగించారు. అయినా సినిమా

హిట్ అయింది.

## విచిత్రబంధం

సులోచనా రాణి రాసినదే మరో నవల 'విజేత' ను 'విచిత్ర బంధం (1972)' చిత్రంగా తీశారు. ఇందులో వాణిశ్రీ మొదటి సగభాగం ఐశ్వర్య వంతురాలు, మోడరన్ డ్రెస్లు వేస్తుంది. రెండో సగభాగానికి వచ్చేసరికి ఐశ్వర్యం అంతా పోయి కాయకష్టం చేసుకుని జీవిస్తూ ఉంటుంది. అనుకోని పరిస్థితులలో తన మీద అత్యాచారం చేసిన నాయకుడిని ద్వేషిస్తూ ఉంటుంది. ఆమె మనసు గెలుచుకుని దగ్గర కావాలని శతవిధాల ప్రయత్నిస్తాడు నాయకుడు. చివరికి ఇద్దరికీ పుట్టిన బిడ్డ వల్ల చేరువ అవుతారు. స్త్రీకి ఉన్న ఒకే ఒక్క బలహీనత.. పిల్లలు. మాతృత్వమే వారిని కలుపుతుంది. 'చీకటి వెలుగుల రంగేళి జీవితమే ఒక దీపావళి..' అనే దీపావళి పాట అత్యంత ప్రజాదరణ పొందింది. యద్దనపూడి రాసిన మరో నవల 'సెక్రటరీ'. ఆడపిల్ల పరాయి మగవాడితో మాట్లాడితేనే నిందలు వేసే సమాజంలో మగబాస్ దగ్గర సెక్రటరీగా ఉద్యోగం చేయటం ఒక సాహసం. ఈ నవల వచ్చింది 1966లో, సినిమాగా తీసింది దాదాపు పదేళ్ళ తర్వాత 1976లో. ఆ నవలకు ఉన్న పాపులారిటీని బట్టి అప్పటికి టాప్ హీరోయిన్గా ఉన్న వాణిశ్రీని నాయికగా తీసుకున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమెది ద్విపాత్రాభినయం. ఈ విషయం జాగ్రత్తగా పరిశీలించిన వారికే అర్థం అవుతుంది.

## సెక్రటరీ

యద్దనపూడి రాసిన మరో నవల 'సెక్రటరీ'. ఆడపిల్ల పరాయి మగవాడితో మాట్లాడితేనే నిందలు వేసే సమాజంలో మగబాస్ దగ్గర సెక్రటరీగా ఉద్యోగం చేయటం ఒక సాహసం. ఈ నవల వచ్చింది 1966లో, సినిమాగా తీసింది దాదాపు పదేళ్ళ తర్వాత 1976లో.




ఆ నవలకు ఉన్న పాపులారిటీని బట్టి అప్పటికి టాప్ హీరోయిన్గా ఉన్న వాణిశ్రీని నాయికగా తీసుకున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమెది ద్విపాత్రాభినయం. ఈ విషయం జాగ్రత్తగా పరిశీలించిన వారికే అర్థం అవుతుంది.

నాయకుడు రాజశేఖరం లక్షాధికారి. డాక్టర్ (గుమ్మడి) గారి అమ్మాయి గీత (వాణిశ్రీ)ని ప్రేమిస్తాడు. ఇద్దరూ 'నేటిదా, ఒకనాటిదా నీకూ నాకూ ఈ బంధం..' అని పాడుకుంటారు. కానీ ప్రమాదవశాత్తూ ఆమె చనిపోతుంది. అవే పోలికలతో ఉన్న జయంతి (వాణిశ్రీ) ని చూసి వెంటపడుతూ ఉంటాడు. ఆమె ఆ అతిచనువు భరించలేక దూరంగా పారిపోతూ ఉంటుంది. చివరికెపుడో అర్థం చేసుకుంటుంది. వాణిశ్రీ బాగా నటించినా నవల లాగా సినిమా అంతగా విజయం సాధించలేదు. మరో నవల 'ఆత్మీయులు (1969)'లో కూడా వాణిశ్రీ నాయికగా నటించింది. ఇది ప్రధానంగా అన్నాచెల్లెళ్ళ కథ కాబట్టి హీరోయిన్కు ప్రాధాన్యత తక్కువ. కానీ పాటలలో చాలా హుషారుగా పెళ్లి కాని అమ్మాయిగా నటించింది వాణిశ్రీ.

## జీవనజ్యోతి

కె. రామలక్ష్మి రచించిన 'ఆడది' నవలని 'జీవనజ్యోతి (1975)' గా తీశారు. ఇందులో వాణిశ్రీ తల్లీకూతుళ్ళుగా ద్విపాత్రాభినయం చేసింది. తల్లి పాత్రలో పల్లెటూరి స్త్రీ గానూ, కూతురుగా ఆధునికం గానూ నటించింది. కన్నప్రేమ కన్నా పెంచిన ప్రేమ గొప్పది అనే ఇతివృత్తంతో నిర్మించిన ఈ చిత్రానికి మహిళా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. 'ముద్దుల మా బాబు నిద్దరోతున్నాడు, సద్దు చేశారంటే ఉలుకులికి పడతాడు' అనే సి.నారాయణ రెడ్డి రాసిన పాట మాతృత్వానికి పరాకాష్ఠగా

నిలుస్తుంది. వాణిశ్రీకి ఉత్తమ నటిగా అవార్డు వచ్చింది. వాణిశ్రీ నటించిన గొప్ప చిత్రాలలో ఇది తప్పనిసరిగా చెప్పవలసినది. కె. రామలక్ష్మి రచించిన మరో నవల 'కరుణ కథ' ని 'అభిమానవతి (1975) తీశారు. ఇందులో కూడా వాణిశ్రీనే నాయిక. నా అనేవాళ్ళు లేకుండా అనాథాశ్రమంలో పెరిగినా, మొక్కవోని ధైర్యంతో, ఆత్మాభిమానంతో జీవన పోరాటం సాగించిన కరుణ కథ మహిళా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.

## ప్రేమనగర్

కోడూరి కౌసల్యాదేవి రచించిన 'ప్రేమనగర్' నవలని అదే పేరుతో సినిమాగా తీశారు 1971లో. ఇందులో వాణిశ్రీ ఒకే రంగు చీర, అదే రంగు గాజులు, బొట్టు, పూలుతో టెండ్ సెట్టర్ అయింది. అమ్మాయిలు అందరూ వాణిశ్రీ వేషధారణను అనుకరించేవారు. ఈ సినిమాలో రకరకాల చీరలతో షోకేస్ లో బొమ్మలా అందంగా కనిపిస్తుంది వాణిశ్రీ. ఆ రోజుల్లో బట్టల షాపుల్లో షోకేస్లో బొమ్మని వాణిశ్రీ లాగ మోచేతుల వరకు ఉన్న జాకెట్తో, లాగి బిగించి కట్టిన చీరతో, ఎత్తైన కొప్పుతో, ఎడమ చేతిలో చిన్న హేండ్ బ్యాగ్తో అలంకరించి పెట్టేవారు. "నేను ప్రేమనగర్లో డెబ్బై చీరలు కట్టాను. మేకప్కు మూడు గంటలు కేటాయించేదానిని. నా కలర్ ఏమిటో నాకు తెలుసు. శరీరం మీద నలుపు కొద్దిగా కూడా కనబడకుండా మెయింటైన్ చేసేదాన్ని" అని చెప్పింది వాణిశ్రీ ఒక సందర్భంలో.

## చక్రవాకం


కోడూరి కౌసల్యాదేవి 'చక్రవాకం' నవలని 19745 చిత్రంగా రూపొందించారు. యస్.వి.రంగారావు, అంజలీదేవి, కృష్ణకుమారి, వాణిశ్రీ, చంద్రకళ, శోభన్ బాబు, రాజసులోచన వంటి హేమాహేమీలు నటించినా ఈ సినిమా ఆశించిన విజయం సాధించలేదు. దానికి కారణం సినిమాలో ఎక్కువ భాగం విషాదంగా కొనసాగుతుంది. 'వీణలోనా తీగెలోనా ఎక్కడున్నదీ రాగం..' అనే వీణ పాట ప్రాచుర్యం పొందింది. బాపు దర్శకత్వంలో వచ్చిన 'గోరంతదీపం (1978)' లో వాణిశ్రీ మేకప్ లేకుండా నటించింది. ఈ చిత్రానికి నేరెళ్ళ రామలక్ష్మి రాసిన నవల ఆధారం. పరిస్థితులు కాలనాగులై కాటువేయటానికి వచ్చినప్పుడు కన్నీరుకారుస్తూ లొంగిపోదు ఆధునిక స్త్రీ, ధైర్యం అనే వాడికత్ర తీసుకుని ఎదుర్కొంటుంది. గెలుపు ఓటముల సంగతి ఎలా ఉన్నా మనసు రణరంగమవుతుంది. మగువ జీవన పోరాటానికి మహత్తర చిత్రణ 'గోరంత దీపం'. ఇందులో 'రాయినైనా కాక పోతిని రామపాదము సోకగా, బోయనైనా కాక పోతిని పుణ్యకావ్యము రాయగా..' అనే ఆరుద్ర రచించిన శ్రీరామ భక్తిగీతం వైవిధ్యంగా ఉంటుంది. ఎంతో భక్తిభావంతో గానం చేసారు సంగీతసరస్వతి సుశీల. గోరంత దీపం చిత్రం కథ, నటీనటుల నటన బాగున్నా యావరేజ్ గానే ఆడింది.




పైన చెప్పిన చిత్రాల్లో చాలా వరకు ఏ.యన్.ఆర్., లేదా శోభన్ బాబు నాయకులుగా నటించారు. వాణిశ్రీని నవలానాయిక అన్నట్లుగానే, వారిని నవలానాయకులు అనేవారు. వాణిశ్రీ వివాహం చేసుకుని సినిమాలు విరమించిన తర్వాత నవలానాయికగా జయప్రద పేరు తెచ్చుకుంది. యద్దనపూడి రచించిన నవలలు రాధాకృష్ణ, గిరిజాకళ్యాణం, అగ్నిపూలు, మధుర స్వప్నం, పోల్కంపల్లి శాంతాదేవి రచించిన చండీప్రియ, కోడూరి కౌసల్యాదేవి రచించిన శంఖు తీర్థం మొదలైన నవలా చిత్రాల్లో నాయిక జయప్రదే! నవలని సినిమాగా తీస్తే విజయం తథ్యం అనుకునేవారు. ఆ రోజుల్లో స్త్రీల రచనలకు ఎంత ఆదరణ ఉండేదంటే, కొంతమంది రచయితలు కూడా స్త్రీల పేర్లు పెట్టుకుని రచనలు చేసేవారు. వచ్చే సంచిక లో జయ ప్రద నవలా చిత్రాలు చూద్దాము .

## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్






శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**


**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**










## వార్తల్లో వ్యక్తి








## సోఫియాఖురేషి:వ్యోమికా సింగ్

పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. 25 నిమిషాల్లోనే ఆపరేషన్‌ని ముగించుకుని వెనుదిరిగింది ఇండియన్ ఆర్మీ. ఆపరేషన్ సిందూర్ గురించి భారత సైన్యం ఇచ్చిన ప్రెస్ బ్రీఫింగ్‌లో ఇద్దరు మహిళా అధికారులు కూడా ఉన్నారు. ఇందులో ఒకరి పేరు సోఫియా ఖురేషి కాగా మరొకరి పేరు వ్యోమికా సింగ్. సోఫియా ఖురేషి భారత సైన్యంలో సిగ్నల్స్ కార్ప్స్‌కు చెందిన అధికారిణి. లెఫ్టినెంట్ కల్నల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక వ్యోమికా సింగ్ భారత వైమానిక దళంలో వింగ్ కమాండర్. సోఫియా ఖురేషి 1981లో గుజరాత్‌లోని వడోదరలో జన్మించారు. బయోకెమిస్ట్రీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సోఫియా తాతగారు కూడా ఇండియన్ ఆర్మీలోనే విధులు నిర్వహించగా.. ఆమె తండ్రి కూడా కొన్నేళ్ల పాటు సైన్యంలో పని చేశారు. ఇక ఇంగ్లీష్ మీడియా నివేదికల ప్రకారం సోఫియా భర్త మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీలో అధికారిగా పనిచేస్తున్నారు. వారికి ఓ కుమారుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. సోఫియా కెరియర్ విషయానికి వస్తే.. ఆమె 1999లో భారత సైన్యంలో చేరారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ నుండి శిక్షణ పొందారు. ఆ తర్వాత ఆమె ఆర్మీలో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారు. సోఫియా ఖురేషి ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో ఆరు సంవత్సరాలు పనిచేశారు. ముఖ్యంగా 2006లో కాంగోలో జరిగిన మిషన్‌లో ఆమె కీలక పాత్ర పోషించారు.యుద్ధ ప్రాంతాల్లో కాల్పుల విరమణను పర్యవేక్షించడం, అక్కడి ప్రజలకు సహాయం చేయడం గర్వంగా ఉందని ఆమె ఒక మీడియా

సమావేశంలో తెలిపారు.ఇక 2016లో పూణేలో జరిగిన 'ఎక్సర్సైజ్ ఫోర్స్ 18' అనే అంతర్జాతీయ సైనిక విన్యాసంలో భారత సైనిక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా సోఫియా ఖురేషి చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసంలో 18 దేశాలు పాల్గొన్నాయి. అన్ని దేశాల బృందాలలో ఆమె ఒక్కరే మహిళా నాయకురాలు కావడం విశేషం. ఈ సందర్భంగా సదరన్ కమాండ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ బిపిన్ రావత్ మాట్లాడుతూ, కల్నల్ సోఫియా ఖురేషి ఎంపిక.. కేవలం ఆమె సామర్థ్యం, నాయకత్వ లక్షణాల వల్లే జరిగిందని కొనియాడారు. సోఫియాకు అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. పంజాబ్ సరిహద్దులో జరిగిన ఆపరేషన్ పరాక్రమ్‌లో ఆమె చురుగ్గా పాల్గొంది, ఇందుకు గాను ఆమెకు GOC-in-C (జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రంలభించింది. అలానే ఈశాన్య ప్రాంతంలో వరద సహాయక చర్యల సమయంలో కమ్యూనికేషన్‌లో ఆమె చేసిన కృషికి ఆమెకు SO-in-C (సిగ్నల్ ఆఫీసర్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రం లభించింది.

వ్యోమికా సింగ్:

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, భారత వైమానిక దళానికి చెందిన పైలట్. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు ఈమె నేతృత్వంలోనే జరిగాయి. వ్యోమికా సింగ్ విషయానికొస్తే.. వ్యోమిక అంటే ఆకాశపు కుమార్తె అని అర్థం. ఆ పేరులో ఆమె చిన్ననాటి కల ప్రతిబింబిస్తుంది. చిన్నప్పటి నుంచే ఆమెకు పైలట్ కావాలనే సంకల్పం ఉండేది. స్కూల్ రోజుల్లోనే ఆమె ఎన్సీసీలో చేరి, తరువాత ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కుటుంబంలో మొదటిసారిగా సైన్యంలో చేరిన వ్యక్తిగా ఆమె పేరు గడించారు. 2019 డిసెంబర్ 18న, ఆమెకు శాశ్వత కమిషన్ లభించి, హెలికాప్టర్ పైలట్గా ఐఏఎఫ్ ఆమె ప్రయాణం అధికారికంగా ప్రారంభమైంది. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇప్పటివరకు 2,500కు పైగా ఫ్లయింగ్ గంటలు పూర్తి చేశారు. చేతక్, చీటాహ్ వంటి హెలికాప్టర్లను నడిపుతూ, జమ్మూ కాశ్మీర్ లోని ఎత్తయిన ప్రాంతాలు నుండి, ఈశాన్య భారతదేశంలోని గిరిజన ప్రాంతాల వరకూ సేవలందించారు. 2020లో అరుణాచల్ ప్రదేశ్లో, ప్రాణాపాయ పరిస్థితుల్లో సామాన్యులను రక్షించేందుకు ఆమె ఒక కీలకమైన రెస్క్యూ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించారు. 2021లో ఆమె మౌంట్ మనిరంగ్ (21,650 అడుగుల ఎత్తు) పైకి ప్రయాణించిన త్రివిధ దళాల మహిళా ఎక్స్పిడిషన్లో పాల్గొన్నారు.

కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?

## జరిగిన కథ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను  స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .

**ఇక  చదవండి**



కొండగుంట వెంకటేష్.

గదిలో అటుఇటు పచార్లు చేస్తున్నాడు హోంమంత్రి. డ్రైవర్ ను సెక్రటరిని పికప్ చేసుకోవటానికి వెళ్ళాడు కాని ఇంకా రాలేదు. రెండు గంటలు గడిచాయి. అయిన ఇంకా సెక్రటరి రాలేదు. రెండు మూడు సార్లు సెక్రటరికి కాల్ చేశాడు. కాని రెస్పాన్స్ లేదు.స్విచ్ఛ్ ఆఫ్ అని వచ్చింది.

అప్పుడే ఆయన లాండ్ లైన్ మోగింది.

“నేను డైరక్టర్ ను మాట్లాడుతున్నాను”అని అవతలవైపు నుంచి రా డైరక్టర్ గొంతు వినిపించింది.

“చెప్పండి.”

“ఒక దుర్వార్త సార్”అన్నాడు.

# క్రైం సీరియల్

"ఏమిటి?

"హోం సెక్రటరి గారు ఇక లేరు. ఆయన ప్రయాణం చేస్తున్న కారు ఉన్నట్టుండి పేలిపోయింది. కారుతో పాటు ఆయన కూడా నామరూపాలు లేకుండ నాశనం అయ్యారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు"అన్నాడు రా డైరక్టర్.

కరెంటు షాక్ తగిలినట్టు నోరు తెరిచాడు హోంమంత్రి.

XXXX

లండన్ ఫంక్షన్ జరిగే చోటు.

సరిగ్గా ఆరుగంటలకు ఆడిటోరియంకు చేరుకున్నాడు విశాల్. పార్కింగ్ స్పేస్ అంతా కార్లతో నిండిపోయింది. ఇసుకవేస్తేరాలనంత మంది జనం ఉన్నారు. ముందే టిక్కెట్టు రిజర్వ్ చేసుకోవటం వల్ల మేఘమాల డ్యాన్స్ చూసే అవకాసం కలిగింది. లోపలికి వెళ్ళి తనకు కేటాయించిన సీటులో కూర్చున్నాడు. ఇంకా షో ప్రారంభం కాలేదు. ప్రేక్షకులతో ఆడిటోరియం కిక్కిరిసిపోయింది.

అతను ఎంతో సేపు కాచుకోవలసిన పని రాలేదు. వెంటనే కర్టెన్ పైకి లేచింది. అదే టైంలో లైట్లు ఆరిపోయాయి. ఒక్కసారిగా ఆడిటోరియం చీకటిలో మునిగిపోయింది. స్టేజ్ మీద మాత్రం ఒక ఫ్లాష్ లైటు వెలిగింది. ఆ వెలుగులో మెరుపులా ప్రత్యేక్షమైంది మేఘమాల. ఆమె పూర్తిగా అరబిక్ డ్రస్సులో ఉంది. అందరికి అరబిక్ పద్ధతిలో అభివాదం చేసి డ్యాన్స్ చెయ్యటం మొదలుపెట్టింది.

జ్యూక్ బాక్స్ లోంచి సన్నగా మ్యూజిక్ వినిపిస్తోంది. ఆ సంగీతానికి తగినట్టుగా ఆమె నడుం చాతిని ఆడిస్తూ ప్రొవకెటింగ్ గా నాట్యం చేసింది. దాదాపు గంటపాటు చేసింది. చూస్తున్నవాళ్ళందరు ఒక రకమైన ట్రాన్స్ లోకి వెళ్ళిపోయారు. బాహ్యప్రపంచాన్ని పూర్తిగా మరిచిపోయారు. తాము ఒక కొత్త లోకంలో విహరిస్తున్నట్టుగా అనుభూతి చెందారు.

ఆడిటోరియంలో పిన్ డ్రాప్ సైలెన్స్ అలుముకుంది. పేక్షకులు ఊపిరితీసుకోవటం కూడా మరిచిపోయారు.

డ్యాన్స్ అయిపోయిందన్న సూచనగా లైట్లు వెలిగాయి. మేఘమాల ఎలా వచ్చిందో అలాగే మెరుపు వేగంతో మాయమైంది. ఒక్కసారిగా అందరి నిటుర్పులతో ఆడిటోరియం నిండిపోయింది.

షో అయిపోవటంతో అందరు బయటకు వెళుతున్నారు. ఒక మూలగా నిలబడ్డాడు విశాల్. అతనికి మేఘమాల ఎంతో నచ్చింది అతనికి. సమస్య అది కాదు. అతని మనస్సులో ఏదో చిన్న అనుమానం వచ్చింది. అది నిజమా కాదా తేల్చుకోవాలని అనుకున్నాడు. అందుకే బయట నిలబడ్డాడు. ప్రేక్షకులు అందరు వెళ్ళిపోయిన తరువాత మేఘమాల కట్ అవుట్ దగ్గర నిలబడి చూశాడు.

రెండు క్షణాల పాటు తదేకంగా చూశాడు.

తరువాత ఆడిటోరియం బయటకు వచ్చి నిలబడ్డాడు.

జనం అంతా వెళ్ళిపోయారు. ఆడిటోరియం ఖాళీ అయింది. అయిన విశాల్ కదలలేదు. మేఘమాలను ప్రత్యేక్షంగా చూడాలని కాచుకున్నాడు అతను. బెర్లీతో టోనితో బయటకు వచ్చింది మేఘమాల. అప్పుడు ఆమె మేకప్ లో లేదు. మాములు అమ్మాయిలా ఉంది. సభ్యత మరిచి చూశాడు విశాల్.

అంతే తరువాత తలతిప్పుకుని బయటకు వచ్చేశాడు.

హోటల్ రూం చేరుకుని మంచం మీద కూర్చున్నాడు. మాటి మాటికి మేఘమాల రూపం కళ్ళముందు కనిపిస్తోంది. ఇంతకుముందు ఆమెను ఎక్కడో చూసినట్టుగా ఉంది. కాని ఎక్కడ చూశాడో గుర్తుకురాలేదు. కాని ఆమె పక్కన ఉన్న మనిషిని గర్తుపట్టాడు. ఆ రోజు విశాల్ ను అనుసరించింది అతనే.

ఆ రోజు అతని సంగతి తేల్చాలని బాత్రూం సముదాయంలో ఒక బాత్రూంలో దాక్కున్నాడు. ఆ వ్యక్తి వచ్చి లోపల వెతికాడు. చివరకు విశాల్ దాక్కున్న బాత్రూం తలుపులు తెరిచాడు. మెరుపు వేగంతో అతని మీద దాడిచేశాడు విశాల్. అతను ఇన్ వెస్టిగేటివ్

జర్నలిస్ట్ మాత్రమే కాదు. మార్షల్ ఆర్ట్స్ లో కూడా ఎక్స్‌పర్ట్. అరచెయ్యి కత్తిలా బిగించి ఆ వ్యక్తి మెడమీద కొట్టాడు. అది జూడో దెబ్బ. చాల శక్తివంతమైంది. ఆ దెబ్బకు ఆ వ్యక్తి అరవలేదు. కనీసం మూల్గలేదు. చాపచుట్టలా నేలమీద పడిపోయాడు.

ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు విశాల్. వేగంగా తన హోటల్ గది చేరుకున్నాడు. అప్పుడు కాని అతను రిలాక్స్ కాలేకపోయాడు. ఆ వ్యక్తి ఎవరో ఎందుకు తనని ఫాలో అవుతున్నాడో అర్థంకాలేదు. ఒక వేళ శివరావు మనిషనీ అనుకున్నాడు. కాని అదే వ్యక్తి ఇప్పుడు మేఘమాల పక్కన కనిపించాడు. ఆమెకు బాడిగార్డ్ అతను.

హోటల్ గదికే భోజనం తెప్పించుకున్నాడు విశాల్. భోజనం చేస్తూ తన కొలిగ్ కు కాల్ చేశాడు. అతను లైన్ లోకి రాగానే నాలుగు నెలలముందు తప్పిపోయిన హోంమినిస్టర్ కూతురి ఫోటో పంపించమని చెప్పాడు. వెంటనే ఆమె ఫోటోను వాట్స్ ప్ లో పంపించాడు. ఆ ఫోటోను తదేకంగా చూశాడు. డ్యాన్స్ చేసిన మేఘమాల, ఫోటోలో ఉన్న హోంమినిస్టర్ కూతురు ఇద్దరు ఒకేలా ఉన్నారు. కొంచం కూడా తేడాలేదు. ఇది ఎలా సాధ్యం.

నిజానికి మంత్రి కూతురు కనిపించకుండ పోయిన విషయం ఎవరికి తెలియదు. మీడియాకు అసలు తెలియదు. కాని విశాల్ ఇన్ వెస్టిగేటివ్ జర్నలిస్ట్ కనుక అతనికి ప్రతి చోట ప్రతి డిపార్ట్ మెంట్ లో సన్నిహితులు ఇన్ ఫార్మర్స్ ఉన్నారు. అలాంటి వ్యక్తులలో హోం సెక్రటరి ఒకరు. ఆయన విశాల్ తండ్రికి మంచి స్నేహితుడు. అందుకే ఈ వార్త విశాల్ కు చెప్పాడు.

ఇప్పుడు విశాల్ ముందు ఉన్న సమస్య ఒక్కటే. లండన్ లో ఉన్న మేఘమాల, హోంమినిస్టర్ కూతురు మేఘమాల ఒక్కరేనా తెలుసుకోవటం. అది తెలుసుకోవాలంటే మేఘమాల స్నేహం సంపాదించాలి. అప్పుడే అసలు నిజం బయటకు వస్తుంది.

XXXX

"సెక్రటరి పోయాడు. ఇప్పుడు ఏం చెయ్యమంటారు"అడిగాడు కారు డ్రైవ్ చేసిన వ్యక్తి.

"పూర్తిగా పని కాలేదు. శత్రుశేషం మిగిలి ఉంది. వెంటనే లండన్ నులో ఉన్న వాళ్ళను అలర్ట్ చెయ్యి. మేఘమాల గురించి చెప్పిన వాడి గురించి తెలుసుకోండి. తరువాత చంపేయ్యండి. అది హత్యలా ఉండకూడదు. యాక్సిడెంట్ లా కనిపించాలి అర్థమైందా"అన్నాడు అవతలవ్యక్తి.

"తెలిసింది అధినేత. మీరు చెప్పినట్టు చేస్తాం. పని పూర్తయిన తరువాత మీకు కాల్ చేస్తాను"అన్నాడు ఆ వ్యక్తి. వెంటనే వేట మొదలైంది. లండన్ నుంచి సెక్రటరికి కాల్ చేసిన వ్యక్తి గురించి వేట మొదలైంది.

XXXX

విశాల్ తన వీసాను ఎక్సటెండ్ చెయ్యమని సంబంధిత అధికారులకు అప్లికేషన్ పెట్టుకున్నాడు. అందులో తన ఆర్థికస్తోమత గురించిన వివరాలు పూర్తిగా ఇచ్చాడు. దాదాపు మూడు నెలలు ఈ దేశంలో ఉండటానికి తనకు తగిన వనరులు డబ్బు ఉందని అప్లికేషన్ లో రాశాడు. ఇదంతా ఆన్ లైన్ లో జరిగింది. నాలుగు రోజుల తరువాత అతనికి పాజిటివ్ జవాబు వచ్చింది. మాములుగా అయితే ఇంత తొందరగా జరగదు. లండన్ ఇండియన్ ఎంబసీలో అతనికి పెద్ద ఆఫీసర్ తెలుసు. ఒక కేసు విషయంలో అతనితో పరిచయం అయింది. తరువాత ఇద్దరు మంచి స్నేహితులైపోయారు. అప్పటినుంచి అతనితో కాంటాక్ట్ లో ఉంటున్నాడు విశాల్.

అతని పథకంలో మొదటి అంకం ముగిసింది. ఇప్పుడు రెండో అంకం మిగిలి ఉంది. మూడు నెలలు హోటల్ లో ఉండటం సాధ్యం కాదు. అది సమంజసం కూడా కాదు. అందుకే టెంపరరీగా ఇంటికోసం వెతకటం మొదలుపెట్టాడు. ఒక బ్రోకర్ ను కలుసుకుని తన కు ఎలాంటి ఇల్లు కావాలో చెప్పాడు. అద్దె ఎంతయిన ఫర్వాలేదని చెప్పాడు. వారం రోజులు తరువాత అతనికి కావల్సిన ఇల్లు దొరికింది. కాకాపోతే సిటికి కొంచం దూరంగా ఉంటుంది. చుట్టు పచ్చదనం. విసిరేసినట్టుగా దూరదూరంగా ఇల్లు. రెండు బెడ్ రూంలు ఉన్న ఇల్లు అది. చాల అందంగా సౌకర్యంగా ఉంది.

అడ్వాన్స్ ఇచ్చి అదే రోజు

చేరిపోయాడు. ఆ రోజంతా పూర్తిగా విశ్రాంతి తీసుకున్నాడు. రాత్రి చీఫ్ ఎడిటర్ కు కాల్ చేసి తను ఇప్పట్లో ఇండియాకు రావటం లేదని చెప్పాడు. ఆయన కారణం అడిగాడు. అసలు విషయం చెప్పలేదు విశాల్. ఇంకేదో కట్టుకథ చెప్పాడు. ఎడిటర్ అది నమ్మాడో లేదో తెలియదు కాని ఏం మాట్లాడలేదు.

మరునాడు బజారుకు వెళ్ళి స్టౌ కొన్నిసామానులు తెచ్చుకున్నాడు. ఐరన్ కాట్ దాని మీద బెడ్ బెడ్ షీట్స్ రెండు బక్కెట్స్ కొన్ని పచారి సామానులు తీసుకున్నాడు. వాటిని నీట్ గా సర్ది కాఫీ తయారుచేసుకున్నాడు. కాఫీ తాగుతుంటే అప్రయత్నంగా మేఘమాల గుర్తుకువచ్చింది అతనికి.

దాంతో చాల ఉద్వేకంగా ఫీలయ్యాడు. నిజానికి ఆమె హోంమంత్రి కూతురు కాకపోవచ్చు. మనిషి పోలిన మనుష్యులు  తప్పకుండ ఉంటారు. ఇది కూడా అదే బాపత్తు అయిఉండవచ్చు. పైగా మంత్రి తన కూతురి ఆచూకి తెలుసుకోవటం కోసం చాల ప్రయత్నించాడు. అలాంటిది ఆమె అతనికి కనిపించలేదు. కాని విశాల్ కు అదే పోలికలు ఉన్న అమ్మాయి లండన్ లో కనిపించింది. అది బెల్లీ డ్యాన్సర్ గా.

హోంమంత్రి కూతురికి బెల్లీ డ్యాన్స్ ర్  బతకవలసిన అవసరం లేదు. ఒక వేళ ఆయనకు ఇష్టమైతే ఆ పని ఢిల్లీలో చెయ్యవచ్చు. ఇంతదూరం రానవసరం లేదు. కనుక ఈమే ఖచ్చితంగా హోంమంత్రి కూతురు కాకపోవచ్చు. మంత్రి కూతురిని పోలిన ఇంకో అమ్మాయి అంతే.

XXXX

“బెర్లీ ఆ రోజు సరదాగా పార్క్ కు వెళదాం”అంది మేఘమాల.

బెర్లీ నవ్వి”అలాగే వెళదాం. సాయంత్రం రెడిగా ఉండు”అంది.

“నాన్నగారు చాల రోజులనుంచి కనిపించలేదా. కనీసం కాల్ కూడా చెయ్యలేదు”అంది నిష్టురంగా.

“నువ్వు అడుగుతుంటే గుర్తుకువచ్చింది. ఈ రోజు మీ డాడీ వస్తున్నారు. హడావిడిలో చెప్పటం మరిచిపోయాను”అంది బెర్లీ.

“ఎప్పుడు”ఉత్సాహంగా అడిగింది మేఘమాల.

“మద్యాహ్నం వస్తానని చెప్పారు. ఆయన వచ్చిన తరువాత పార్కుకు వెళదాం సరేనా”అంది బెర్లీ.

“అలాగే అని తలూపి అలవాటు ప్రకారం కిటికి దగ్గర నిల్చుంది. రోజు కనిపించే దృశ్యం ఆ రోజు కూడా కనిపించింది.పిల్లలు పెద్దలు జాగింగ్ సూటు వేసుకుని జాగింగ్ కు వెళుతున్నారు. పిల్లలు గట్టిగా అరుస్తూ సందడి చేస్తున్నారు.

టిఫిన్ తిన్న తరువాత కొంచం సేపు పడుకుంది మేఘమాల. పగలు ఆమెకు చాల హాయిగా ఉంటుంది. పిచ్చిపిచ్చి కలలు రావు. ప్రశాంతంగా నిద్రపడుతుంది. కాని రాత్రి వేళ మాత్రం భయంకరంగా ఉంటుంది. గోడులు దగ్గరగా రావటం గది కుంచించుకుపోవటం ప్రతి రోజు జరగుతోంది. తట్టుకోలేకపోతుంది. బెర్లీకు చెప్పింది. కాని దాన్ని సీరియస్ గా తీసుకోలేదు ఆమె. తేలికగా కొట్టిపారేసింది. డాక్టర్ వచ్చినప్పుడు కూడా చెప్పింది.

“తలమీద బలంగా దెబ్బ తగలటం వల్ల అలా జరుగుతుంది. కంగారుపడవలసిన పనిలేదు. క్రమం తప్పకుండ మందులు వాడు. తొందరలోనే తగ్గిపోతుంది”అన్నాడు.

“రాత్రి అవుతంటే భయం వేస్తుంది డాక్టర్.”

“నేను అర్ధంచేసుకోగలను. కాని తప్పదు. నిద్రమాత్రలు ఇవ్వటానికి వీలులేదు. ఒక రోజు రెండు రోజులు అయితే ఫర్వాలేదు. రోజు అవి వాడటం అంత మంచిది కాదు. అందుకే ఇవ్వలేదు. ఇంకా కొన్ని రోజులు ఓపికపట్టు. నయం అవుతుంది”అని నచ్చచెప్పాడు.

భోజనం చేసిన తరువాత పుస్తకం పట్టుకుంది. అది ఒక అమ్మాయి రాసిన డైరీ. ఆమె పేరు ఆనీఫ్రాంక్. ఆమె తండ్రి వ్యాపారస్థుడు. జర్మని సైనీకులు యూదులను ఊచకోత కోస్తున్న సమయం అది. ఆ రాక్షసులు తమ నగరానికి వస్తున్నారని తెలిసి అని ఫ్రాంక్ తండ్రి తన కుటుంబసభ్యులను రహస్యంగా అటకమీద దాచాడు. ఇరవైనాలుగు గంటలు వాళ్ళు అటకమీదే ఉండేవాళ్ళు. అవసరం

అయితే తప్ప కిందికి వచ్చేవారు కారు. ఆ టైంలో అనీ ఫ్రాంక్ ఈ డైరీ రాసింది. అందులో తను తన కుటుంబం పడిన కష్టాలను వివరంగా రాసింది. ప్రతి నిమిషం బిక్కుబిక్కు మంటు ఎలా గడిపారో ఎంత మానసీక వేదన అనుభవించారో ఆ డైరీలో రాసింది.

తరువాత కాలంతో ఆ డైరీ ఎంతో పాపులర్ అయింది. చాల విదేశీ భాషలో తర్జమా అయింది. కోన్ని లక్షల కాపీలు అమ్ముడుపోయాయి. ఆ డైరీ చదువుతుంటే మేఘమాలకు చాల ప్రశాంతంగా ఉంది. మనస్సు కొంచం తేలికపడినట్టు అనిపించింది.

ఆ పుస్తకం చదువుతుంటే మేఘమాలకు సమయం తెలియలేదు. బెర్లీ వచ్చేంత వరకు ఆమె పూర్తిగా పుస్తకంలో మునిగిపోయింది.

"మేఘమాల మీ డాడీ వచ్చారు. నిన్ను పిలుస్తున్నారు"అంది బెర్లీ. తన గదిలో ఉన్నారు."

పుస్తకం పక్కన పెట్టి తండ్రి గదిలోకి వెళ్ళింది మేఘమాల.

రాకింగ్ చెయిర్ లో కూర్చుని పైప్ తాగుతున్నాడు ఆయన. మేఘమాలను చూసి ర"రా తల్లి. నీ కోసమే ఎదురుచూస్తున్నాను"అన్నాడు.

ఉత్సాహంతో ముందుకు వెళ్ళబోయిన మేఘమాల చప్పున ఆగిపోయింది. ఆమె కాళ్ళు ముందుకు కదలలేదు. కళ్ళు మాత్రం ఆయన వైపు నిస్మయంగా చూస్తున్నాయి.

"ఏమిటి అమ్మా అలా చూస్తున్నావు"అడిగాడు.

"మీరు మీరేనా"అంది.

"ఏమైందమ్మా నీకు అలా మాట్లాడుతున్నావు?

"మీ ఫోటో ఈ గదిలోనే చూశాను. కాని ఫోటోలో ఉన్నట్టుగా మీరు లేరు"

"నువ్వు చూసిన ఫోటో ఇదేనా "టేబుల్ మీద ఉన్న ఫోటో చూపిస్తూ అడిగాడు.

"అవును డాడీ. ఒకరోజు మీ గదిలోకి వచ్చాను. అప్పుడు మీ ఫోటో చూశాను."

"నేను మారలేదు. నా ఫోటో మారలేదు. కావాలంటే చూడు"అని ఫోటో ఇచ్చాడు.

ఫోటోను అతన్ని మార్చీ మార్చీ చూసింది. ఇద్దరు ఒకేలా ఉన్నారు. కొంచం కూడా తేడా లేదు. ఇది ఎలా సాధ్యం. ఆ రోజు వచ్చినప్పుడు ఈ ఫోటో లేదు. ఇంకో ఫోటో ఉంది. ఇంతలో ఎలా మారిపోయింది. ఒక వేళ తను భ్రమపడుతుందా. నిజంగానే తనకు మతిమరుపు వ్యాధి వచ్చిందా. ఏటు తేల్చుకోలేకపోయింది.

"బాధపడకమ్మా. నీకు వచ్చిన వ్యాధి లక్షణమే అది. ఉన్నది లేనిదిగా ఊహించుకోవటం, లేనిది ఉన్నదిగా ఊహించుకోవటం ఈ వ్యాధికి ముఖ్యలక్షణాలు. తొందలోనే నయం అవుతుంది. విచారించకు. హాయిగా ఆనందంగా ఉంటు."అని సముదాయించాడు.

మేఘమాల మాత్రం కన్విన్స్ కాలేకపోయింది. XXXX

పార్కులో ఒంటరిగా కూర్చుంది మేఘమాల. ఆమెకు తోడుగా బెర్లీ టోని వచ్చారు. ఇద్దరు ఆమెకు కొంచం దూరంగా కూర్చున్నారు. మేఘమాల తండ్రి సాయంత్రంవరకు ఉన్నాడు. కూతురితో ఫ్రీగా మాట్లాడాడు. కాని మేఘమాల మాత్రం ఉండలేకపోయింది. ఏదో తెలియని ఇబ్బంది ఆమెను సతమతం చేసింది. సాయంత్రం వరకు ఉండి ఫ్లైట్ లో వెళ్ళిపోయాడు ఆయన. ఎక్కడికి వెళుతున్నాడో చెప్పలేదు. మేఘమాల అడగలేదు.

తరువాత బెర్లీ టోనితో పార్కుకు వచ్చింది.

ఆ రోజు ఆశ్చర్యంగా పార్కులో చాల మంది జనం కనిపిస్తున్నారు. అప్పుడే విశాల్ పార్కుకు వచ్చాడు. అతను ఆ రోజు మేఘమాల డ్యాన్స్ చేసిన ఆడిటోరియంకు వెళ్ళాడు. మేనేజర్ ను కలుసుకుని మేఘమాల అడ్రస్సు తీసుకున్నాడు. అద్దె కారులో ఆమె ఇంటికి వెళ్ళాడు. ఆమె కనిపిస్తుందోమో అని కొన్ని గంటలు కాచుకున్నాడు. చివరకు అతని నీరీక్షణ ఫలించింది. సాయంత్రం మేఘమాల బయటకు రావటం గమనించాడు. వాళ్ళ కారుని ఫాలో అవుతూ ఇక్కడికి చేరుకున్నాడు.

ఆమె ఒంటరిగా కూర్చోని ఉండటం గమనించాడు అతను. అతనికి కావల్సింది కూడా అదే.

"హల్లో"అన్నాడు మేఘమాల దగ్గరకు వెళ్ళి.

"హల్లో"అంది పలచగా నవ్వుతూ.

"ఇక్కడ కూర్చోవచ్చా."

"కూర్చోండి. పార్క్ నా సొంతం కాదు."

"మీరు భలేగా మాట్లాడతారు"మెచ్చుకోలుగా అన్నాడు.

"ద్యాంక్స్ ఫార్ ది కాంప్లిమెంట్. చూస్తుంటే ఇండియన్ లా ఉన్నారు."

"సరిగ్గా ఊహించారు. నా పేరు విశాల్. ఇన్ వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ని.

ఆ మాట వినగానే మేఘమాలలో కొంచం చైతన్యవచ్చింది.

"ఇక్కడికి ఎంజాయ్ చెయ్యటానికి వచ్చారా"అడిగింది.

"అవును."

"ఎన్నిరోజులు ఉంటారు."?

"ఎందుకు అడుగుతున్నారు."?

"వీలుంటే రేపు ఇక్కడికి రాగలరా. మీతో కొంచం మాట్లాడాలి"అంది.

అతను ఆశ్చర్యంగా చూసి తలపంకించాడు.

"సాయంత్రం అయిదుగంటలకు రండి"అంది.

"అలాగే వస్తాను. మీరేం అనుకోకపోతే ఒక మాట అడగమంటరా? అన్నాడు విశాల్.

"అడగండి"

"మీరు ఎప్పుడైన ఇండియా వెళ్ళారా?

ఆ మాట వినగానే ఆమెలో ఒక్కసారిగా చైతన్యం వచ్చింది.


"అంటే మీరు నన్ను ఎప్పుడైన ఇండియాలో చూశారా"ఆశ్చర్యంగా అడిగింది.

"అవును. అందుకే అనుమానం వచ్చి అడిగాను."

"సరే రేపు ఖచ్చితంగా రండి. అంతా వివరంగా మాట్లాడుకుందాం. మా వాళ్ళు నన్నే చూస్తున్నారు"అంది మెల్లగా. ఆ టైంలో టోని అక్కడ లేడు. సిగరెట్ కొనుక్కోవటానికి వెళ్ళాడు. లేకపోతే విశాల్ ను తప్పకుండ గుర్తుపడతాడు.

వెంటనే విశాల్ లేచి వెళ్ళి కారులో కూర్చున్నాడు. కొంచందూరం వెళ్ళి కారాపాడు. మేఘమాలకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అయిదు నిమిషాల తరువాత మేఘమాల కారు రావటం గమనించాడు. అందులో డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తిని చూసి ఖంగుతిన్నాడు. అతను ఎవరో కాదు. ఆ రోజు విశాల్ ను అనుసరించి వచ్చిన వ్యక్తి. విశాల్ చేతిలో దెబ్బలు తిన్న వ్యక్తి.

(ఇంకా ఉంది )






# వర విక్రయము

కాళ్ళకూరి నారాయణ రావు గారు 28 –04 –1871 న తణుకులోజన్మించిన ఆయన అధ్యాపక వృత్తిలో ఉన్నా కూడా స్వాతంత్రఉద్యమంలో పాల్గొని, సంఘ సంస్కరణాభిలాషియై“వర విక్రయం”, “చింతామణి”, “పద్మవ్యూహం” వగైరా నాటకాలునవలలు రాశారు.కాళ్ళకూరి నారాయణ రావు గారు 27 –06 –1927 నరాజమండ్రి దగ్గర సిద్ధాంతం అనే గ్రామం లో కాలం చేశారు.గురజాడ గారి కంటే సుమారు 10 సం.రాలు తరువాతకాళ్ళకూరివారు జన్మించారు.ఇద్దరూ ఇద్దరే .కనుకనే ఈ నాటికీ అందరూ కాకపోయినా కొందరమైనాచదువుతున్నాం .తెలుగు వారు గర్వించదగ్గ రచయితల్లో నారాయణరావు గారొకరు.కానీ గురజాడ వారికొచ్చిన పేరు వీరికి రాలేదేమోననిపిస్తుంది.

పుణ్యమూర్తుల పరుషోత్తమరావు రెవెన్యు ఇన్స్ పెక్టర్ గా పని చేస్తూ సహాయ నిరాకరణోద్యమంలో ప్రభుత్వోద్యాగాన్ని వదిలి వేస్తారు. ఆయన కిద్దరు కుమార్తెలు కాళింది, కమల. వారి వరాన్వేషణతో నాటకం ప్రారంభమవుతుంది. వరకట్నానికి వ్యతిరేకి అయిన పురుషోత్తమరావు కాలానికి తలఒగ్గి కట్నమిచ్చి వివాహం చేయనెంచి పెళ్లిల పేరయ్యను సంప్రదిస్తారు. పురుషోత్తమరావు గారి భార్య సింగరాజు లింగరాజు దత్తత కుమారుడు బసవరాజు పట్ల మెగ్గు చూపుతుంది. లింగరాజు లుబ్ధుడని, అతడు మూడు వివాహాలు చేసుకున్నాడన్నది పురుషోత్తమరావు గారి అభ్యంతరం. పెళ్లిల పేరయ్య పురుషోత్తమరావుగారిని సమాధాన పరచి సింగరాజు లింగరాజు కలుస్తాడు.

# చదవాల్సిన పుస్తకం


ఎక్కువ కట్నం రాబట్టడానికి వివాహాల వీరయ్య అనే మరో మధ్యవర్తిని ఏర్పాటు చేసి ఇద్దరి మధ్యా కృత్రిమ పోటీ ఏర్పాటు చేసి వరకట్నాన్ని ఐదువేల ఐదువందలకు పెంచుతారు

. బయనా ఇచ్చి సంబంధాన్ని ఖరారు చేస్తారు పుణ్యమూర్తుల పురుషోత్తమరావు గారు. వరకట్నమిచ్చి వివాహం ఇష్టపడని కాళింది ఆత్మహత్య చేసుకుంటుంది. ఇచ్చిన సొమ్ము వెనకరాదని పెళ్లిల పేరయ్య సలహా మీద రెండవ కుమార్తె కమలను బసవరాజు కిచ్చి వివాహం చేయడానికి అంగీకరిస్తారు పురుషోత్తమరావు దంపతులు.

వివాహమైన పిమ్మట కమల కాపురానికి రాదు. కేసు కోర్టుకు వెళుతుంది. తాను బసవరాజుని కొనుకున్నానని కనుక బసవరాజే తమ ఇంటికి రావాలని, వరకట్నం ఇవ్వడానికి అంగీకారమైన పత్రాలు కోర్టులో సాక్ష్యంగా చూపుతుంది కమల. బసవరాజు భార్యపక్షాన చేరి తండ్రి దురాగాతాన్ని బయటపెడతాడు. సింగరాజు లింగరాజు మారి వియ్యంకునితో వరకట్న వ్యతిరేక ఉద్యమంలో చేరతాడు.
ఇది చదివితే అప్పటి పెళ్లిళ్ల సరళి గుర్తొస్తుంది కదా!"వర విక్రయం" నాటకంలో లింగరాజు గారు కట్నం తీసుకుని
రశీదు రాసిచ్చిన వైనం చూడండి ...."బ్రహ్మశ్రీ పుణ్యమూర్తుల పురుషోత్తమరావు పంతులుగారికిసింగరాజు లింగరాజు వ్రాసియిచ్చిన రశీదు. మీకొమార్తె చి॥ సౌ॥ కాళిందిని, నాకొమారుడు చి॥ బసవరాజునకు చేసికొనుటకు, అందులకై మీరు మాకు కట్నం క్రింద ఐదువేలు యైదువందల రూపాయల రొక్కము, రవ్వల ఉంగరము, వెండిచెంబులు, వెండికంచము, వెండిపావుకోళ్ళు, పట్టుతాబితాలు, వియ్యపురాలు వియ్యంకుల లాంఛనములు యధావిధిగా ఇచ్చుటకున్నూ, ప్రతిపూఁటఁ పెండ్లివారిని బ్యాండుతో పిలుచుటకున్నూ, రాకపోకలకు బండ్లు, రాత్రులు దివిటీలు నేర్పాటు చేయుటకున్నూ, రెండుసారులు పిండివంటలతో భోజనములు, మూడుసారులుకాఫీ, సోడా, ఉప్మా, యిడ్డెన, దోసె, రవ్వలడ్డు, కాజా, మైసూరు ....మైసూరు పాకాలతో ఫలహారములు చొప్పున మా యిష్టానుసారము ఐదు దినములు మమ్ము గౌరవించుటకున్నూ, అంపకాలనాడు మాకు పట్టుబట్టలు, మాతో వచ్చువారికి ఉప్పాడ బట్టలు ఇచ్చుటకున్నూ నిర్ణయించుకొని బజానా క్రింద పదిరూపాయలు ఇచ్చినారు గాన ముట్టినవి .... అయ్యా .... ఇట్లు .... సింగరాజు లింగరాజు వ్రాలు" .... చాలునా?

చాలు బాబూ! చాలు! మచ్చుకోసం దాచిపెట్టుకోవలసిన మతలబు!

పెండ్లి సమయంలో వియ్యపురాలికి చేయవలసిన మర్యాదల గురించి కాళ్ళకూరి నారాయణ రావు గారి చమత్కారం చూద్దాం."వియ్యపురాలు గారికి తెలివిరాగానే కళ్ళు తుడవాలి; కాళ్ళు మడవాలి; కోక సర్దాలి; కిందకు దింపాలి; పెరట్లోకి పంపాలి; నీళ్ళచెంబందివ్వాలి; రాగానే కాళ్ళు కడగాలి; పండ్లు తోమాలి; మొహం తొలవాలి; నీళ్ళు పోయాలి; వళ్ళు తుడవాలి; తల దువ్వాలి; కొత్తచీర కట్టాలి; కుర్చీ వెయ్యాలి; కూర్చోబెట్టాలి; పారాణి రాయాలి; గంధం పుయ్యాలి; అత్తర్లివ్వాలి; పన్నీరు చల్లాలి; మొహాన్ని మొహరీలద్దాలి! కళ్ళకు కాసులద్దాలి! వంటిని వరహాలద్దాలి; వెండి పలుపు వెనకను కట్టాలి; బంగారుపలుపు



పక్కను చుట్టాలి; దిష్టి తియ్యాలి;
హారతివ్వాలి; అర్ధ్యాన్న మివ్వాలి; నా
పిండాకూడివ్వాలి ....
యిల్లాంటివింకా నా తలవెంట్రుక లన్ని
వున్నాయి.ఆలస్యమైతే అలక కట్నం
చెల్లించ వలసి వస్తుంది".

మొగ పెళ్లి వారికి చేయ వలసిన
మర్యాదల్లో లోపం వస్తే ఎలా
ఉంటుందో చూడండి ...."నిన్నటి
వుప్మాలో నిమ్మపళ్లరసమే లేదట.
ఇడ్లెన్లలో అల్లం ముక్కలు లేవట.
కాఫీలో పంచదార లేదట. ఈ
పూటయినా కాస్త యింపుగా
వుండకపోతే పట్టుకు వచ్చిన వాళ్ళ
మొహాన్ని పెట్టికొట్టాలని పదిమంది
ఆలోచిస్తూన్నారు. ఖారాఖిల్లీలు
కాస్త యెక్కువగా పంపండి.
చుట్టలూ, సిగరెట్లూ, బీడీలూ
కూడా కాస్త శుభ్రమైనవి చూడండి.
నిన్న పంపిన చీట్లపేకలు నిన్ననే
చిరిగిపోయాయి. ఈపూటింకో నాలు
గెక్కువ పంపండి. మదరాసు నశ్యం
మాట మరిచిపోకండి. శలవు. మఱి
ఆలస్యమైతే మాటదక్కదు".
పెళ్ళైన తరువాత పదహారు
రోజుల పండుగ అంటే ఏమిటో
చూద్దాం."తొలినాడు హడావడి,
మలినాడు ఆయాసం; మూడు
మంగళాష్టకాలు; నాలుగు సిగపట్ల
గోత్రాలు; అయిదు అప్పగింతలు;
ఆరు అంపకాలు; ఏడు వంట
బ్రాహ్మల తగువు; ఎనిమిది ఋణదాత
నోటీసు; తొమ్మిది జవాబు; పది
దావా; పదకొండు స్టేటుమెంటు;
పన్నెండు విచారణ; పదమూడు డిక్రీ;
పద్నాలుగు టమటమా; పదిహేను
వేలం; పదహారు చిప్ప. ఈ రోజుల్లో




యిదే పదహారు రోజుల పండుగ".

చింతామణి నాటకంలో కల క్రమేణా
అనేక మార్పులు చోటు చేసుకుని వెర్రి
తలలు వేసినా అసలు నాటకంలో
చింతామణి వేశ్యా వృత్తిలో ఉన్నా
"కన్యాశుల్కం" నాటకంలో
మధురవాణి లాగా సంఘ సంస్కరణ
పై అభిలాష కలిగినది.పై మూడు
కాక "మధు సేవ" (సారాయి వలన
కలిగే దుష్పరిణామాలపై రచన) అనే
నాటకం,"చిత్రాభ్యుదయం" అనే
నవలలు కూడా రాశారు. వీటిలో
సినిమా రూపంలో వచ్చినవి వర
విక్రయం, చింతామణి .... రెండు
కూడా సూపర్ హిట్టే ....

వర విక్రయం నాటకం రేడియో లో
ప్రసారమయి శ్రోతల నుంచి అనేక
ప్రసంసాలు అందుకుంది . ఇదే
నాటకం సినిమాగా కుడా వచ్చింది
.ప్రముఖ నటీమణి భానుమతి
మొదటి చిత్రం అది . ఈస్టిండియా
కంపెనీ నిర్మించిన ఈ చిత్రానికి
చిత్తజల్లు పుల్లయ్య దర్శకుడు
కాగా, ఈ చిత్రంలో పుష్పవల్లి,
సీనియర్ శ్రీరంజని,భానుమతి
, రేలంగి, దాసరి కోటిరత్నం
నటించారు.1939 ఏప్రిల్ 14 న
విడుదలైన ఈ సినిమా కు సంగీతం
దుర్గా సేన్ అందించారు.

## ఆణిముత్యాలు

# సినిమా 'అమ్మ'









**ఈదర శ్రీవిద్య**

ఇదే తెలుగు సినిమాల్లో అమ్మకు ప్రత్యేక స్థానముంది. జానపద, పౌరాణికాలు రాజ్యమేలుతున్నా మెల్లిగా సాంఘిక ఇతివృత్తాలు కూడా ప్రవేశించాయి. అప్పటికీ ఇప్పటికీ హీరోదే డామినేషన్ అయినా అమ్మ పాత్ర కూడా కీలకమే . మదర్ సెంటిమెంట్ తోనే హిట్టయిన సినిమాలు కోకొల్లలు. కాలంతో పాటు అమ్మ రూపం, వ్యక్తిత్వం కూడా మారింది. 1950–60 నాటి అమ్మ 2010–25 అమ్మ ఒకటికాదు.ఒకప్పుడు ఆమె భర్త మీద ఆధారపడే నిస్సహాయురాలు, సెంటిమెంట్లకు బందీ. ఇపుడు సొంతంగా నిర్ణయాలు తీసుకునే ధైర్యవంతురాలు, డొల్ల అనుబంధాలను గుర్తించగలిగే స్వతంత్రురాలు. ఒంటరిగా నిలబడగలిగే సింగిల్ మదర్. సమాజంలో ఉన్నదే సినిమా చెబుతుంది. కళ కాబట్టి కొంచెం అతిశయోక్తులుంటాయి. వాస్తవం అట్టడుగునైనా వుండి తీరాలి.

1950 నాటికి సినిమా అనివార్య వినోదమైంది. జానపద సినిమాల్లో హీరో ఏదో ఒక సాహసం చేస్తాడు. బిడ్డకు కష్టాలేవీ రాకూడదని తల్లి ప్రార్థిస్తుంది. లేదంటే భర్తకు, కొడుకుకుమధ్య నలిగిపోతుంది.జగదేకవీరుని కథలో (1961) భర్త మూర్ఖుడు. కొడుకు దేవకన్యల గురించి కలలు కంటాడు. ఇద్దరికి మధ్య ఘర్షణ. మాటలు ముదురుతున్నాయని సర్ది చెప్పడానికి ప్రయత్నిస్తుంది.దర్శకుడు కెవి.రెడ్డి ప్రత్యేకత ఏమంటే జానపదమైనా, పౌరాణికమైనా మానవ స్వభావాన్ని వ్యక్తీకరిస్తాడు. ఆయన సినిమాల్లో తల్లి పాత్ర చిత్రణ ప్రత్యేకంగా వుంటుంది. జగదేకవీరుని కథలో రుష్యేంద్రమణి ఎందుకు అంతలా గుర్తుంటుందంటే కొడుకు కోసం ఆమె పడే తపన, ప్రార్థనల వల్ల.

# చూడాల్సిన సినిమా



పాతాళభైరవిలో (1951) తల్లి అమాయకురాలు. కొడుకే ఆమె లోకం. కొడుకు మహారాజులా పెళ్లి చేసుకుంటున్నపుడు కూడా సాదాసీదాగా పూలు కుడుతూ వుంటుంది.మాయాబజార్ (1957) లో ముగ్గురు తల్లులు మూడు రకాలుగా వుంటారు. రేవతికి (ఛాయాదేవి) కూతురి మీద ప్రేమతో పాటు, సంపద మీద ఆశ. రాజ్యం పోయిన తర్వాత సుభద్రని గుమ్మంలోనే అవమానిస్తుంది.సుభద్ర (రుష్యేంద్రమణి) కొడుకు కోసం యుద్ధానికి కూడా సిద్ధమవుతుంది. అభిమన్యుడు మూర్ఛపోతే , విల్లు అందుకుంటుంది. బిడ్డలకు ప్రమాదం వస్తే సాదాసీదా తల్లి కూడా ఉగ్రరూపిణిగా మారుతుంది. సూర్యకాంతం (హిడింబి)కు కొడుకు పరాక్రమం మీద నమ్మకం కన్నా, దూకుడంటేనే భయం. అందుకే రావడం రావడమే ‘సుపుత్రా నీకిది తగదంటిని కదరా’ అని వస్తుంది. అమ్మ పాత్ర చిత్రణలో కెవి.రెడ్డి తరువాతే ఎవరైనా. తొలితరం అమ్మలంటే, కన్నాంబ, రుష్యేంద్రమణి, హేమలత, సురభి కమలాబాయి గుర్తుంటారు. తరువాత తరంలో శాంతకుమారి, ఎస్. వరలక్ష్మి, అంజలీదేవి, పండరీబాయి వస్తారు. ఆ తరువాత నిర్మలమ్మ, సావిత్రి.1985-2000 మధ్యలో శారద, అన్నపూర్ణ. ఆ తరువాత చెప్పుకోదగిన అమ్మ జయసుధ, వాణిశ్రీ. ప్రస్తుతం రమ్యకృష్ణ, నదియా.1960కుముందు సినిమా అమ్మ కేవలం భర్త చాటు భార్య, పిల్లల్ని ప్రేమించే తల్లి, కోడల్ని వేధించే అత్త. 60 తర్వాత సొసైటీలో చాలా మార్పులొచ్చాయి. వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగంతో పాటు ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నం మొదలైంది.కొడుకులు కళ్ల ముందే విడిపోతుంటే తల్లి వేదన వర్ణనాతీతం. డబ్బు జీవితాల్లోకి వేగంగా ప్రవేశించడంతో పిల్లల ప్రవర్తనలో మార్పు మొదలైంది.ఆస్తితో పాటు తల్లీతండ్రిని వాటాలుగా పంచుకున్నారుబడిపంతులు (1972) సినిమాలో ఎన్టీఆర్, అంజలి చెరో కొడుకు దగ్గరికి వెళుతూ విడిపోతున్నపుడు ప్రేక్షకుల కన్నీళ్లకి అంతేలేదు. సినిమా సూపర్‌హిట్‌కి ఈ సీన్లే కారణం.

1960 తరువాత నిరుద్యోగం పెరిగింది. కుటుంబంలో ఆకలి, పేదరికం మొదట తాకేది తల్లినే. తాను పస్తులుండి పిల్లల ఆకలి తీరుస్తుంది. కానీ పిల్లలే పస్తులుంటే!1969లో వచ్చిన ‘మనుషులు మారాలి’లో సరికొత్త అమ్మ కనిపించింది. 1968లో మలయాళంలో వచ్చిన ‘తులాభారం’ రీమేక్ ఈ సినిమా. ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపిన తల్లిని కోర్టులో విచారిస్తుండగా




# చూడాల్సిన సినిమా

సినిమా ప్రారంభమవుతుంది.శారదకు విపరీతమైన పేరు తెచ్చిన సినిమా ఇది. మహిళల కోసమే ప్రత్యేక ఆటలు వేసారు. కంటతడి పెట్టని ప్రేక్షకులు లేరు ఆనాడు. నిరుద్యోగం, కార్మిక సమస్యల విశ్వరూపం కనిపించే సినిమా.ఆకలికి తట్టుకోలేక ముగ్గురు పిల్లలు అడుక్కుంటున్నపుడు , ఒక హోటల్ వాడు అట్లకాడతో వాతలు పెట్టే సీన్‌ని చాలాకాలం ప్రేక్షకులు మాట్లాడుకున్నారు.పిల్లలకు విషం ఇస్తున్న తల్లిగా శారద నటన కదిలిస్తుంది. 993లో వచ్చిన మాతృదేవోభవలో పిల్లల్ని అమ్మ చంపదు. తాను చనిపోతానని తెలిసి పిల్లల్ని దత్తత ఇస్తుంది. తల్లి ఎమోషన్ సినిమాని సూపర్‌హిట్ చేసింది. కాలం మారేసరికి అమ్మ రూపు రేఖలు మారాయి.పాత సినిమాల్లో అమ్మ అంటే చెంపలు నెరిసిపోయి, వంగిపోయి , కుట్టు మిషన్ ముందు వుండేది. భర్తతోనైనా , పిల్లల వల్ల అయినా వచ్చే బాధ, అవమానం తనలోనే దిగమింగేది, భరించేది. ఎదిరించేది కాదు

. ఇప్పటి అమ్మ ముసలమ్మ కాదు. గ్లామరస్‌గా, చలాకీగా వుంటుంది. పిల్లలతో స్నేహంగా వుంటుంది. అవసరమైతే ఎదిరిస్తుంది. ఇలాంటి క్యారెక్టర్‌లు వేసిన అమ్మగా జయసుధ సంథింగ్ స్పెషల్. బొమ్మరిల్లు క్లైమాక్స్‌లో పిల్లల గురించి చెబుతూ ప్రకాశ్‌రాజ్‌ని ఎదిరించిన సీన్‌లో ఇళ్లలోని అమ్మలు చాలా మారిపోయారని అర్థమవుతుంది.'అమ్మానాన్న ఓ తమిళ అమ్మాయి'లో సింగిల్ మదర్‌గా ఆమె నటన చప్పట్లు కొట్టించుకుంది. భర్తతో విడిపోయి, కొడుకుని ధైర్యంగా పెంచిన విధానం సొసైటీలో కొత్త తల్లిని ఆవిష్కరించింది.అవసరమైతే కొడుకుని హింసకి ప్రేరేపించే తల్లుల పాత్రలు కొత్త సినిమాల లక్షణం. నిజం , కేజీఎఫ్, సలార్ ఈ కోవకి చెందినవే. ఇంట్లో గానుగెద్దులా పని చేయకుండా, తనకీ కొన్ని హక్కులున్నాయని చెప్పే తల్లి 'అమ్మ రాజీనామా' (1991)లో కనిపిస్తుంది.మహిళలు ఎప్పుడైతే స్వయంసమృద్ధి సాధించారో, ఆధారపడకుండా సొంత కాళ్ల మీద నిలబడ్డారో అప్పుడే సినిమా కథల్లో అమ్మలు కూడా మారిపోయారు. పిల్లల్ని ఎలా పెంచాలో, వంచాలో కూడా వారికి తెలుసు.

★★★




**జి .అనుదీప్**

# "డబ్బెవరికి.. చేదు"

ఎండా కాలం వచ్చిందంటే చాలు, ఏ న్యుస్ పేపరుచూసినా, ఏ టి వి ఛావల్ పెట్టినా, 1.1.1. 2,22. 3,3,3. అంటూ ఒకటే వెలంపాటల అరుపులు. అవి విని విని నిద్దర్లో కూడా కలవరిస్తున్నాడు మా సుబ్బారావు. డాక్టరు దగ్గరకెళితే జబ్బేమి లేదు ,ఓనెల్లాళ్ళు టివి కట్టేయమన్నాడు. అది కూడా మా వాడి చేతుల్లో లేని పని, ఎందుకంటే టి.వి రిమోటు వాళ్ళ ఆవిడ చేతుల్లో వుంటుంది.

ఇప్పటికే ఈ వెలంపాటలు ఎవరివో మీకు అర్థమయ్యే వుంటాయి. తెలుగు రాష్ట్రాలను దశాబ్ద కాలంగా చదువుల్ని చెర బట్టి అప్రతిహతంగా విద్యా వ్యవస్థను ఏలుతున్న చైనా సంస్థల ప్రకటనలు అవి. తెలుగు రాష్ట్రాలను పూర్తిగా ఆక్రమించుకుని, ఇప్పుడు ఇతర రాష్ట్రాలలో కూడా కొనసాగిస్తున్నారు వీరి విశ్వ మేధోయాగాన్ని. విచిత్రం ఏమిటంటే ప్రతిప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంకు వచ్చినవిద్యార్థి తమదగ్గరే చదువుతున్నాడని టి వి ఛానల్స్ లో ప్రకటనలు ఇస్తూ ఉంటారు . ఇందులో విచిత్రం ఏముంది అంటారా?

# కబుర్లు... ఉత్తినే


ప్రవేశ పరీక్షలకు కోచింగులు ఇచ్చే సంస్థలన్నీ, మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థి మా దగ్గర చదివాడండి, మా దగర చదివాడని పోటీలు పడి మరీ ఫోటోతో సహా ప్రకటనలు ఇవ్వటం. ఒకే విద్యార్థి అన్నిచోట్ల ఎలా చదువుతాడో మరి వాళ్ళే చెప్పాలి.. దీనివెనక వున్న అసలు నిజమేమిఉంటే, ఆ కుర్రాడు నిజంగా చదివేది ఒక కాలేజిలో నే, కాని మిగిలిన వాళ్ళు, అతనికి డబ్బులిచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఇదో పెద్ద గోల్ మాల్ వ్యవహారం. ఈ వ్యవహారం లో కాలేజి వాళ్ళతో పాటు కుర్రడిది కుడా తప్పు ఉన్నది .డబ్బు కు ఆశపడి పదిమంది దగర చదివానని చెప్పటం తప్పు . అదేమంటేఒక్కొక్క ళ్ళ దగ్గర ఒక్కో క్లాసు చదివానంటూ బుకాయిస్తాడు .

ఈ మధ్య ఓ కుర్రడు పదోతరగతి లో అందరికంటే ఎక్కువ మార్కులతో స్టేటు ఫస్టు వచ్చాడు. అతని ఫోటో తో ప్రచారం చేసు కోవటానికి మరొక పాఠశాల వాళ్ళు కోటి రూపాయలు ఇవ్వ చూపగా, కుర్రాడి తండి కొట్టిన్చర అడిగినట్లు వార్తలు వచ్చాయి. ఇది తప్పు కదా అని ఆ తండ్రిని అడిగితే ఇందులో తప్పేముంది, మావాడి బొమ్మ చూపెట్టి వాళ్ళు వ్యాపారం చేస్తూ కోట్లు పోగేసుకుంటున్నారు. అంత ఎందుకు , సినిమాల్లో సైతం హీరోలను చూపెట్టి డబ్బులు దండు కోవటంలేదో? ఎందుకంటే సినిమా ఆడేదే హీరోల పేరు మీద. అంతా వ్యాపారమే సార్ అంటు శలవిచ్చాడట.సినిమా అంటే గుర్తుకొచ్చింది . ఈ మధ్య ఈ చైనా విద్యా సంస్థలు పేరున్న హీరో హీరోయి న్లను పెట్టి ప్రచారం నిర్వహిస్తున్నారు .కాని దురదృష్టం ఏమిటంటే సదరు హెఒ , హెరాయిన్ ళ్ళు కనీసం



పదో తరగతి కూడా పాస్ కాక పోవటమే .ఇంకా వీళ్ళకి ప్రవేశ పరీక్షల గురించి ఏమి తెలుస్తుంది .సినిమా ఇంటర్వ్యూ ల్లో మ్మాత్రం , నేను యాక్టర్ కాకక్పోతే డాక్టర్ అయ్యేవాడినని సొల్లు కబుర్లు చెబుతుంటారు .పది రూపాయల శీతల పానియానికి ప్రచారం చేసిననదుకు కోట్లు తీసుకునే వీళ్ళు ఇలా బద్దాలు చెప్పినందుకు ఎంత తీసుకుంటున్నారో మరి . చదువులిప్పుడు పెట్టుబడి లేని మంచి వ్యాపారం .

నిజమే ఇవాళ అంత వ్యాపారమే, అన్నీ ఫేక్ ప్రచారాలే. నివ్పటికి నిన్న ఆన్లైన్ బెట్టింగ్ గేముల వ్యవహారంలో ఆశ్చర్య పోయే ఇటువంటి వాస్తవాలే వెలుగు చూసాయి. ఆన్లైన్ బెట్టింగ్ సంసలు కొంత మంది షోషల్ మీడియా ఇంప్లుయంసర్ల ద్వారా తమ గేములకు ప్రచారం నిర్వహించారు. సహజంగా ఇంప్లుయంసర్లు చెప్పారు కదా అని నమ్మి, ఆ ఆటల్లో డబ్బు పెట్టి చాల మంది పోగొట్టుకున్నారు. ఇందులో ఏముంది విచిత్రం అంటారేమో .



# కబుర్లు ...ఉత్తినే

ఎవ్వరికీ తెలియని విషయం ఏమిటంటే ఈ ఇన్ఫ్లుయన్సర్లు అంతగా ఎదగటానికి కూడా ఈ ఆన్లైన్ గేముల నిర్వాహకులేపెట్టుబడిపెట్టారు. ఒక ఇన్ఫ్లుయన్సర్ పేదవాళ్ళను ఆదుకుంటున్నట్టు, సాయం చేసినట్టు నటిస్తూ, వాళ్ళకు లక్షలు లక్షలు సాయం చేసి సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిపోయడు. పేదవాళ్ళకు ఫైవ్ స్టార్ హోటళ్ళలో విందు భోజనాలు ఏర్పాటు చెయ్యటం, పేద పిల్లలకు భర్త్ డే పార్టీలు ఏర్పాటు చేసి బట్టలు కొని ఇవ్వటం.. ఇలా చాలా కార్యక్రమాలు నిర్వహించి బాగా పాపులర్ అయి పోయాడు. ఎంతగా అంటే అతని పాపులారిటీ చూసి, అతనితో సినిమాలు తియ్యటానికి నిర్మాతల కూడా ముందుకు వచ్చేంతగా. ఈ వ్యవహారం మొత్తం వెనుక నుండి నడిపించింది మొత్తం ఆన్లైన్ ఆటల సంస్థల వాళ్ళే .అదో పెద్ద మాఫియా .ఆ మాఫియా చేతుల్లో మన సిని నటులు కుడా ఇరుక్కోవటం దురదృష్ట కరం . డబ్బెవరికి చేదు చెప్పండి .

వెనకటికి మా చిన్న తనంలో కోయదొరలు ఉండేవాళ్ళు .వాళ్ళు ఇంటి ఇంటికి తిరిగి "జరిగేది చెపుతాము జరగబోయేది చెపుతాము అని అరుస్తున్నేవాళ్ళు . వాళ్ళను కదిలిస్తే చాలు సంచిలోనుంచి ఓ 'ఆల్బమ్' తీసేవాళ్ళు. అందులో వాళ్ళు సినిమా యాక్టర్లు, మంత్రులు, మహారాజుల పక్కన దిగిన ఫోటోలు చూపించి వాళ్ళకు జాతకాలు చెప్పింది "నేనే' అని నమ్మ బలికె వాళ్ళు. అక్కినేని పక్కన నేను, ఎన్టీ ఆర్ పక్కన నేను ,కృష్ణ పక్కన నేను , శోభన్ బాబు పక్కన నేను –రాజీవ్ గాంధి పక్కన నేను.. అంటూ చెప్తుకు పోతుంటే నవ్వు ఆగేది కాదు. వీళ్ళు చేసేది మోసమే కావచ్చు, కాని





ఏంచేస్తాం కోటి విద్యలు కుతి కోసం అని సరిపెట్టు కోవటం తప్పు. .

కార్పొరేటు సంస్థలు చేసే మోసాలముందు, వీళ్ళ మోసాలు మోసమే కాదు . జెఇఇ, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే కార్పోరేట్ సంస్థలు, అసలు ఈ పరీక్షల మొఖమే చూడని సినిమా యక్టర్ల చేత ప్రచారం చేయిస్తూ మోసం చేస్తున్నాయి .అమాయక విద్యార్థులు తమ అభిమాన నటులు చెప్పారు కదా అని నమ్మి వాటిల్లో చేరుతున్నారు .అదే తరహాలో ఆన్లైన్ గేములు, బెట్టింగుల సంస్థల వాళ్ళు మరోరకంగా షోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్ల చేత ప్రచారం చేయిస్తూ జనాన్ని మోసం చేస్తున్నారు.

"ప్రాణ, మాన, విత్త భంగమందు బొంక వచ్చు' అని పెద్దలు చెపితే. కేవలం విత్తం (డబ్బు) కోసం అనుక్షణం అబద్దాలు చెప్తూతూ వ్యాపారం చెయ్యటం మన కార్పరేట్ సంస్థలకే చెల్లింది.

★★★★



# పరశురాముడి చరిత్ర




ఆచార్య ఇరపని మాధవి



పూర్వం జహ్నుడనే రాజుండేవాడు. అతడి మనుమడు వల్లభుడు. వల్లభుడి కుమారుడైన కుశికుడు గొప్ప తపస్సు చేసి ఇంద్రుడిని మెప్పించి లోకాలన్నిటిలో సాటిలేని మేటి అయిన కుమారుడిని ఇమ్మని కోరాడు. ఇంద్రవర ప్రభావంతో కౌశికుడు జన్మించాడు. ఇతడు గాధి అనే పేరుతో ప్రసిద్ధుడయ్యాడు. ఈ గాధి తన కుమార్తెను ఋచీకుడనే మునికిచ్చి వివాహం చేశాడు. ఋచీకమహర్షి గొప్ప తపస్సు చేసి తనకే కాక తన మామకి కూడా సంతానం కలగాలని హవిస్సుల జంటను కల్పించాడు.

ఋచీకుడు రెండు హవిర్భాగాలను భార్య సత్యవతికి చూపించి “ రాజులచేత జయించబడనివాడు, క్షత్రియ సంహారకుడు అయిన ఉత్తమ క్షత్రియుడు హవిర్భాగం వలన జన్మిస్తాడు. ఇది మీ తల్లికి ఇవ్వు. తపస్సంపన్నుడైన బ్రాహ్మణోత్తముడు రెండవ హవిస్సు వలన జన్మిస్తాడు. దీనిని నువ్వు స్వీకరించు” అని నీ తల్లిదండ్రులు ఇక్కడకు వస్తారని చెప్పి నదీస్నానానికి వెళ్లాడు.

కొంతసేపటికి తీర్థయాత్రలు చేస్తూ గాధి భార్యాసమేతంగా ఆ ఆశ్రమానికి వచ్చాడు. సత్యవతి ఆ హవిర్భాగాలను తన తల్లికి చూపించి తన భర్త తనకు చెప్పిన విషయాన్ని చెప్పింది. ఆమె సంతోషించి సత్యవతి భుజించవలసిన హవిస్సును తాను భుజించింది. తల్లి తినవలసిన హవిస్సును సత్యవతి భుజించింది.



తర్వాత అక్కడకు వచ్చిన ఋచీకుడు బ్రహ్మజ్ఞానంతో జరిగినది తెలుసుకొని సత్యవతి గర్భంలో క్రూరకర్ముడు ఉన్నాడని చెప్పగా ఇలా అనుగ్రహిస్తారా అని సత్యవతి భయపడి ఆవేదనచెందింది. దానికి గ్రామాలు, వృత్తిపనులవారుండే పల్లెటూర్లను అగ్నిదేవుడికి ఆహారంగా ఇచ్చాడు. అగ్నిదేవుడు యాచించగానే కార్తవీర్యార్జునుడు సమస్తమూ ఇచ్చివేయగా, అగ్నిదేవుడు అన్నిటితోపాటు వశిష్ఠుడు లేని సమయంలో వశిష్టాశ్రమాన్ని కూడా భక్షించాడు. అది తెలిసి వశిష్ఠ మహర్షి అగ్నిదేవుడికి రక్షకుడైన కార్తవీర్యార్జుడిని చూచి కోపించి "నీవు తపోవనాన్ని మిగల్చకుండా సామాన్యమైన అరణ్యంగా భావించి కాల్పించావు. పరశురాముడు నీ బాహువులను ఖండిస్తాడు" అని శపించాడు. అందుకు కార్తవీర్యార్జునుడు

దుఃఖించినప్పటికి మరింత అభినివేశంతో ధర్మకార్యాలు నిర్వర్తిస్తూనే ఉన్నాడు.

వశిష్ఠుడి శాపం కారణంగా కార్తవీర్యార్జునుడికి నీతిలేనివారు, అత్యంత బలం వలన వేగిరపాటు కలవారు, సింహ పరాక్రములు అయిన అనేక మంది ఋచీకుడు

తాను ఆవిధంగా భావించలేదని, ఆమె తల్లి తెలివితక్కువ కారణంగా హవిర్భాగాల వ్యత్యస్తం జరిగిందని చెప్పాడు. ఇంకా " నీకు క్రూరకర్ముడు, మహాబలుడు అయిన పుత్రుడు జన్మిస్తాడు. నీ తల్లికి బ్రహ్మ జ్ఞాని, తపస్సంపన్నుడైనవాడు

పుడతాడు. నేను ఘోర తపస్సు చేసి పరబ్రహ్మను ఆ హవిర్భాగంలో ఆవహింపచేశాను" అని చెప్పాడు. దానికి సత్యవతి " ఈ ముల్లోకాలు మార్చగలిగిన సమర్థులు మీరు. ఏవిధంగానైనా నా మీద దయతో అనుగ్రహించండి, క్రూరుడైన కుమారుడిని పొందటానికి నేను అంగీకరించను " అని వేడింది. దానికి ఋచీకుడు ఆ క్రూరాత్మత పుత్రుడి యందు కాక మనుమని యందుంటుందని, ఆమె కోరిన రీతిగా జరుగుతుందని అనుగ్రహించాడు. అలాగే సత్యవతి తపస్సంపన్నుడు, ఇంద్రియ నిగ్రహం కలిగిన జమదగ్నిని పుత్రుడిగా పొందింది. గాధి భార్య బ్రహ్మర్షి సమానుడైన విశ్వామిత్రుడికి జన్మనిచ్చింది. జమదగ్ని కుమారుడు పరశురాముడు. పరశురాముడు సమస్త విద్యలను నేర్చినవాడు, ఉదారస్వభావుడు, ధనుర్వేదాన్ని గ్రహించిన బుద్ధిమంతుడు, రాజులను సంహరించగల సమర్థుడు, అగ్ని సమానుడు.

ఆ కాలంలోనే హైహయవంశ రాజైన కార్తవీర్యార్జునుడు రాజులందరూ తన ఆజ్ఞలను శిరసావహిస్తుండగా నీతియుత పరాక్రమంతో సప్త ద్వీపాలతో కూడిన భూమిని పాలిస్తూ ఉండేవాడు. ఇతడు బుద్ధి సంపన్నుడు, ధర్మం పట్ల ఆసక్తి

కలిగినవాడు, అస్త్రవిద్యాబల సంపన్నుడు, వేయిచేతులు కలిగిన బలాఢ్యుడు. ఒకరోజు క్షుధార్తుడైన అగ్నిదేవుడు కార్తవీర్యార్జునుడి దగ్గరకు వెళ్లి ప్రార్థించగా పర్వతాలు, అరణ్యాలు, పట్టణాలు, పుత్రులు పుట్టారు. పుట్టి భూమిపై భయంకరమైన తమ ప్రవర్తనతో ఎక్కడెక్కడో తిరిగారు. ఒకరోజు జమదగ్ని తపోవనానికి వెళ్లి, జమదగ్ని, పరశురాముడు లేని సమయంలో వారి యాగధేనువును, దూడను పట్టి తెచ్చి తమ అంతఃపురంలో కట్టివేశారు. ఈ విషయం కార్తవీర్యార్జునుడికి తెలియదు. ఆశ్రమంలో తాము లేని సమయంలో కార్తవీర్యార్జునుడి పుత్రులు యాగధేనువును, దూడను తీసుకుపోయారన్న విషయం తెలిసికొని పరశురాముడు కోపంగా కార్తవీర్యార్జునుడి పై దాడిచేశాడు. పరశురాముడు తన పరశువుతో అతడిని సంహరించి యాగధేనువు, దూడను తీసుకొని తిరిగి ఆశ్రమానికి వెళ్లాడు.

సమిధలు, దర్భలు తీసుకురావటం కోసం పరశురాముడు అడవికి వెళ్లగా, కార్తవీర్యార్జునుడి కొడుకులు కోపంగా వెళ్లి జమదగ్ని తల నరికి వెళ్లిపోయారు. ఆశ్రమానికి తిరిగి వచ్చిన పరశురాముడు దుష్టులైన కార్తవీర్యార్జునుడి కొడుకులు చేసిన పనిని తల్లివలన తెలిసికొన్నాడు. ఎంతో రౌద్రంతో తన గండ్రగొడ్డలితో సమస్త క్షత్రియ సమూహాన్ని సంహరిస్తానంటూ వెళ్లి పరశురాముడు హైహయవంశ రాజులను మొదలుకొని సమస్త క్షత్రియ రాజులను సంహరించి భూమిని రాజుల రక్తంతో తడిపాడు. తరువాత మిక్కిలి దయకలిగినవాడై తపస్సు నిమిత్తం ఆశ్రమానికి వెళ్లిపోయాడు.



అనేక సంవత్సరాలు గడచిన తర్వాత విశ్వామిత్రుడి మనుమడైన పరావసువు అనే రాజు నీతిమాలినవాడై గర్వంతో " పరశురాముడు చేసిన ప్రతిజ్ఞను మరచి రాజులకు భయపడి తపోవనంలో దాక్కున్నాడని" ఆర్యుల ఎదుట పరశురాముడిని పరిహసించాడు. చిన్న పిల్లలు, ముసలివారనే భావంతో అప్పుడు సంహరించక వదిలి పెట్టబడిన ప్రతర్దనుడు మొదలైన రాజులను ఉదహరించి చెప్పాడు. ప్రతర్దనుడు వంటివారు రాజులు కారా, చేసిన ప్రతిజ్ఞను నిలబెట్టుకోలేనివాడవని పరావసుడు పలుకగా పరశురాముడు కోపోద్రిక్తుడై బాలురు, వృద్ధులు అని చూడక రాజులందరినీ క్రూరాత్ముడై సంహరించాడు. తల్లుల గర్భాల్లో ఉన్న శిశువులను, యుద్ధంలో తప్పించుకుపోయి రాజ్యమేలుతున్న రాజులను అనేక సంవత్సరాలు వెదకి వెదకి సంహరించాడు. ఆ విధంగా ఇరవై ఒక్కసార్లు ఈ భూమిపై రాజులు లేకుండా చేసి అశ్వమేధ యాగం చేసి, ఈ భూమినంతటిని కశ్యప ప్రజాపతికి దానమిచ్చాడు.

కశ్యపుడు పరశురాముడితో "అశ్వమేధ యాగం చేసి ఈ భూమినంతటిని నాకు దానం చేశావు. ఇంక ఈ భూమి మీద నీకు అధికారం లేదు. కాబట్టి దక్షిణ సముద్రం హద్దుగా కలిగిన ప్రదేశానికి వెళ్లు" అని చెప్పాడు. కశ్యప ప్రజాపతి అవశేషం లేకుండా రాజలోకం నశించి పోతుందేమోనన్న శంకతో దానంగా నాకిచ్చిన రాజ్యంపై నీకధికారం లేదని పరశురాముడిని దక్షిణ సముద్రం సరిహద్దుగా కల ప్రదేశంలోని తపోవనానికి పొమ్మన్నాడు. పరశురాముడు అలాగే వెళ్లి పోయాడు. పరశురాముడిని చూసి భయపడిన దక్షిణసముద్రుడు


అతడు విహరించటానికి చేట ఆకారంతో కొంత భూమిని ఇచ్చాడు. పరశురాముడి నుండి దానంగా పొందిన భూమినంతటిని బ్రాహ్మణుల సమూహానికి సమర్పించి, కశ్యపుడు తపోవనానికి వెళ్లిపోయాడు. అప్పటి నుండి భూమికి కాశ్యపి అనే పేరు వచ్చింది.

కొంతకాలానికి వైశ్య శూద్రులలో శ్రేష్ఠులైనవారు గర్వించి అనేక విధాలుగా బ్రాహ్మణుల భార్యలను, ధనధాన్యాల వంటి వాటిని దొంగిలించటం మొదలుపెట్టారు. కశ్యప ప్రజాపతి బ్రాహ్మణులకు రాజ్యం అప్పగించిపోగా వారు ధర్మమార్గాన్ని వదిలిపెట్టి కారణం లేకుండానే వధించటం, మద్యం సేవించటం, ఉత్తములైన సాధువుల భార్యలను, ధనధాన్యాలను దొంగిలించటం మొదలైన పనులు చేస్తూ అధర్మానికి పాలుపడ్డారు. తాము నిర్వహించవలసిన యజ్ఞ యాగాది కర్మలు వదిలిపెట్టి ఇతరులను దోచుకోవటం, చెరపట్టటం సామాన్యమైపోయింది. ఈవిధంగా అధర్మమార్గమే ప్రధానమై రాజులు లేకపోవటం వలన అరాజకత్వం వలన కలిగిన అనేక దోషాల కారణంగా భూమి క్రుంగింది. భూమి భరించలేక కిందికి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కశ్యప ప్రజాపతి తన ఊరువులను ఆధారంగా చేసి భూమిని పైకి ఎత్తాడు. కశ్యపుడు కిందికి వెళ్లిన భూమిని తన ఊరువు ఆధారంగా పైకి ఎత్తటం వలన ఈ భూమికి ఉర్వి అనే పేరు కలిగింది.

అప్పుడు భూదేవి కశ్యపుడితో " ఓ కశ్యప ప్రజాపతి! పరశురాముడి బాహు పరాక్రమ సంపదకు కనిపించకుండా తప్పించుకొన్న రాజులు అక్కడక్కడ ఉన్నారు. అటువంటి ప్రజా నాయకులను నా సంరక్షణార్థం పంపు" అనికోరింది. ఆ భూదేవి సంరక్షించగా చావు నుండి తప్పించుకొని, హైహయవంశ రాజులు కొందరు చావకుండా బతికిపోయారు. కురువంశంలో జన్మించిన విదూరథుడి కుమారుడు ఋక్షవంతమనే పర్వతంలో ఎలుగుబంట్ల చేత రక్షించబడ్డాడు. సుదాసు వంశంలో జన్మించిన ఒకడిని యాగకాలంలో పరాశరుడు దయతలచి అతడి చేత శూద్రకులోచితంగా సర్వకర్మలు చేయించుకోవటం వలన సర్వకర్ముడు అని ప్రసిద్ధి పొంది మిగిలిపోయాడు. శిబిచక్రవర్తి మనుమడిని అడవిలో గోవులు రక్షించగా బ్రతికిపోయాడు. ప్రతర్దన కుమారుడైన వత్సుడు దూడలను గోశాలలో సంరక్షించటం వలన బ్రతికిపోయాడు. దధివాహనుడి కుమారుడైన అంగుడు గంగాతీరంలో గౌతమ మహర్షి సంరక్షించటం వలన జీవించాడు. బృహద్రథ వంశంలో పుట్టిన భూరి అనేవాడిని గృధ్రకూట పర్వతంలో కొండముచ్చులు రక్షించగా బ్రతికాడు. మరుత్తు సంతానం వలన పుట్టిన నాలుగేళ్ల వయస్సుగల ముగ్గురు సముద్రుడి రక్షణలో పెరిగి పెద్దవారయ్యారు అని భూదేవి వారందరి గురించి చెప్పి ఇంకా "వారందరూ ఉత్తమ క్షత్రియులు. వారిని రాజులుగా నాకు ప్రసాదించండి. అప్పుడు నేను స్థిరంగా ఉంటాను. ఈ రక్షించబడిన రాజవంశాల పెద్దలందరు భూమి కోసం పోరాడినవారే. వారందరూ పరశురాముడి చేత సంహరించబడ్డారు. అందుకే వీరు రాజులు కాదగినవారని కోరుకున్నాను" అని అంది. ఆ కశ్యప ప్రజాపతి భూదేవి వలన తెలిసికొని రాజులందరిని పిలిపించి చూచి, వారు రాజ్యాధిపత్యానికి అర్హులని భావించి, ఉచితమైన రీతిలో భూమిని విభజించి వారిని రాజ్యాభిషిక్తులను చేశాడు. ఆ విధంగా అనేక రాజవంశాలు పుట్టి రాజ్యాధికారం చేయగా తిరిగి ఈ వంశాల రాజులు కురుక్షేత్ర యుద్ధం కారణంగా సంహరించబడ్డారు. యుద్ధంలో తప్పించుకున్నవారు భూమిపై అక్కడక్కడ ఉన్నారు.

★★★

## వాల్ పోస్టర్



# కొత్త సినిమా –కథా కమీషు




కథ : భీమిలిపట్నంలో నివశించే 3 యువ జంటల కథ ఇది. ముగ్గురు స్నేహితుల్లో ఇద్దరికి ఆల్రెడీ పెళ్లయిపోతుంది. మూడో వ్యక్తి కేబుల్ ఆపరేటర్ శ్రీను (హర్షిత్) పెళ్లితో సినిమా మొదలవుతుంది. పెళ్లి చూపుల్లో శ్రీవల్లి (శ్రియ )ని ఇలా చూసి అలా ఇష్టపడతాడు శ్రీను. చకచకా పెళ్లి కూడా చేసుకుంటాడు. ఫస్ట్ నైట్ సీన్ లో అసలు ట్విస్ట్. జన్మజన్మల బంధం అనే సీరియల్ అంటే శ్రీవల్లికి ‘చచ్చేంత ఇష్టం. ఫస్ట్ నైట్ ను కూడా పక్కనపెట్టి ఆ సీరియల్ కు అతుక్కుపోతుంది. అడొచ్చిన భర్తకు వార్నింగ్ కూడా ఇస్తుంది. ఆ సమస్య తనది మాత్రమే అనుకుంటాడు శ్రీను. కానీ తన స్నేహితులిద్దరిదీ అదే బాధ అనే విషయం తర్వాత తెలుసుకుంటాడు. ఆ తర్వాత జరిగిన మరికొన్ని పరిణామాలతో ఊరంతా అదే సమస్య అని తెలుసుకుంటాడు. ఇంతకీ ఆ సీరియల్ కు ఊరిలో మహిళలకు ఏంటి సంబంధం? సీరియల్ టైమ్ కు మహిళలంతా విచిత్రంగా ప్రవర్తించడానికి కారణం ఏంటి? మధ్యలో శ్రీను బృందానికి డిష్ కుమార్ (వంశీధర్ గౌడ్) ఇచ్చిన షాక్ ఏంటి? ఈ మొత్తం ఎపిసోడ్ లో సమంత పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# వాల్ పోస్టర్

శుభం సినిమాలో కథా వస్తువే ఓ సీరియల్. సినిమా మొత్తం ఆ సీరియల్ చుట్టూరా తిరుగుతుంది. ఓ చిన్న ఊరు, టీవీ సీరియల్, ఊరిలో మహిళలకు టీవీ సీరియల్ తో లింక్. పాలు నీళ్ల బంధం.. ఇది జన్మజన్మల బంధం అనే పాటతో టీవీ సీరియల్ స్టార్ట్ చేసి కథను వాడుకున్న విధానం సినిమాకు పెద్ద ప్లస్ అయింది. ఇలా పాత్రల పరిచయంతో పాటు, సినిమాలో మెయిన్ పాయింట్ ను ఆసక్తికరంగా చెప్పాడు దర్శకుడు . బేసిగ్గా ఇదొక హారర్-కామెడీ. కాబట్టి పెద్దగా ట్విస్టులు ఆశించనక్కర్లేదు. అయినప్పటికీ సినిమాలో ఓ ట్విస్ట్ ఉంది. దాన్ని ఇక్కడ చెప్పడం కరెక్ట్ కాదు కాబట్టి చెప్పలేదు. ఈ సంగతి పక్కనపెడితే, సినిమా ప్రమోషన్ లో భాగంగా ఫస్ట్ నైట్ సీన్ ను రిలీజ్ చేశారు. సినిమా మొత్తానికి అత్యంత కీలకమైన ఆ సన్నివేశాన్నే విడుదల చేసి అంచనాల్ని సెట్ చేశారు మేకర్స్.

మిడిల్ క్లాస్ కథ, సన్నివేశాలు ఫ్రెష్ గా ఉండడం, వాటికి కొత్త ముఖాలు యాడ్ అవ్వడం వల్ల ఫస్టాఫ్ మొత్తం చక్కగా సాగిపోతుంది. మెయిన్ పాయింట్ ను రివీల్ చేసిన తర్వాత కథపై ఆసక్తి మరింత పెరుగుతుంది. అదే ఊపులో మంచి సీన్ తో ఇంటర్వెల్ కార్డ్ వేయడం కూడా బాగుంది.

సెకెండాఫ్ కు వచ్చేసరికి మాత్రం దర్శకుడు కాస్త గాడితప్పాడు. కథను అటుఇటు తిప్పాడు, కామెడీ కోసం అదనంగా కొన్ని సన్నివేశాలు రాసుకున్నట్టు అనిపించింది. స్క్రిప్ట్ లో అక్కడక్కడ లోపాలు కనిపించాయి. అలా సెకండాఫ్ మిడ్ పోర్షన్ లో కాస్త గాడి తప్పిన కథ, ప్రీ-క్లయిమాక్స్ నుంచి మళ్లీ ఊపందుకుంటుంది. మంచి క్లయిమాక్స్ తో సినిమాకు 'శుభం' కార్డు వేశాడు దర్శకుడు. 2 గంటల 5 నిమిషాల ఈ సినిమాలో హారర్ ఎలిమెంట్స్ జనానికి కొత్త కాదు. మిడిల్-క్లాస్ జీవితాలు కూడా మనకు కొత్త కాదు. హారర్-కామెడీ కథలు అసలే కొత్త కాదు. ఉన్నంతలో కొత్తదనం ఉన్న పాయింట్ ఏదైనా ఉందంటే, అది డైలీ సీరియల్ కు ముడిపెడుతూ నిజజీవిత వ్యక్తులను హారర్ యాంగిల్ లో చూపించడమే. 'చచ్చినా చూడాల్సిందే' అనే క్యాప్షన్ ఈ సినిమాకు ఎంత బాగా కుదిరిందంటే, ఈ విషయాన్ని ఇక్కడ చెప్పేకంటే తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

సినిమాలో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా భయపెట్టవు. ఎందుకంటే, అంతకుమించి హారర్ ను చూశారు ప్రేక్షకులు. అదే విధంగా సినిమాలో కామెడీ కూడా ఎక్కువగా నవ్వించదు. ఎందుకంటే, అంతకుమించి పొట్ట చెక్కలయ్యే కామెడీ సన్నివేశాలు ఇదివరకే చూసి ఉన్నారు. ఎటొచ్చి కథలో కామెడీని కాస్త మిక్స్ చేసి, పైపైన హారర్ మేకప్ వేసి, కొత్త ముఖాలతో ఫ్రెష్ గా చెప్పడం వల్ల ఈ సినిమాకు శుభాశీస్సులు దక్కుతాయి.

★★★

# పారాచ్యూట్




కథ

షణ్ముగం(కిశోర్) గ్యాస్ సిలిండర్‌లు వేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంటాడు. షణ్ముగంకి చేదోడు వాదోడు అన్నట్టుగా అతని భార్య లక్ష్మి (కని తిరు) చేతి పనులతో అంతో ఇంతో సంపాదిస్తుంటుంది. ఇక షణ్ముగం తన పిల్లలకు మంచి చదువుని ఇప్పించాలని తన స్థాయికి మించిన స్కూల్‌లో చదివిస్తుంటాడు. పెద్దవాడైన కొడుకు వరుణ్(శక్తి రిత్విక్) అంతగా చదువుకోడు. పాప రుద్ర(ఇయల్)చదువుల్లో ఫస్ట్ వస్తుంటుంది. షణ్ముగం తన పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, బయట జరిగే అవమానాలతో కాస్త మొరటుగా తయారవుతాడు. ఈ క్రమంలో కొడుకు చేసే అల్లరి పనులకు పదే పదే దండిస్తుంటాడు. దీంతో తండ్రిని చూస్తే కొడుకు నిక్కర్ తడిపేసుకునేంతగా భయపడుతుంటాడు. తండ్రి వస్తే చాలు తల్లి కొంగు చాటుకు వెళ్లేంతగా తయారవుతాడు. ఓ సారి తన చెల్లి రుద్ర బర్త్ డేకు ట్రీట్ ఇస్తానని వరుణ్ తన తండ్రి మోటారు సైకిల్ (పారాచూట్) మీద బయటకు తీసుకెళ్తాడు. అలా బయటకు వెళ్లే విషయాన్ని తల్లికి కూడా చెప్పరు. పారాచూట్ అనే బండి మీద బయటకు వెళ్లిన పిల్లలిద్దరూ ఏం అవుతారు? అసలు పారాచూట్‌ను పోలీసులు ఎందుకు తీసుకెళ్తారు? పోలీస్ స్టేషన్‌లో పెట్టిన పారాచూట్‌ను ఎవరు దొంగిలిస్తారు? ఆ పారాచూట్ కోసం పిల్లలు చేసే ప్రయత్నాలు ఏంటి? పిల్లల కోసం వెతికే క్రమంలో షణ్ముగం ఎలా మారుతాడు? సిన్సియర్ ట్రాఫిక్ పోలీస్ ఆఫీసర్ (కృష్ణ) వారికి ఎలా సాయపడతాడు? చివరకు పిల్లలు దొరుకుతారా? అన్నది కథ

. పారాచూట్ మిడిల్ క్లాస్ ఫాదర్ కథ అని చెప్పుకోవచ్చు. చాలీచాలని జీతంతో ఇద్దరు పిల్లల్ని పోషించడం, సంసారాన్ని ఈదడం మామూలు విషయం కాదు. అయితే బయట ఎన్ని ఒత్తిళ్లు, ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నా కూడా పిల్లల విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు. పిల్లల్ని భయంతో కాకుండా ప్రేమతో దారిలో పెట్టాలి. పిల్లలు ఏదైనా తప్పు చేసినా, అల్లరి పనులు చేసినా కాస్త ప్రేమతో దగ్గరకు తీసుకుని ఏది రైట్, ఏది తప్పు అన్నది చెప్పాలి. అంతే కానీ బయట ఉన్న ఫ్రస్ట్రేషన్‌ను తీసుకొచ్చి పిల్లల మీద చూపించి.. వారిని చితకబాదితే.. పిల్లలు చెప్పుకోలేని ట్రామాను అనుభవిస్తారు. ఈ కథలో ఆ పిల్లాడు తండ్రిని చూస్తే చాలు జడుసుకుంటాడు.ఆ భయం వల్లే పిల్లాడు ఇంటికి దూరం వెళ్లిపోతాడు. చిన్న తప్పు చేస్తేనే చితకబాదేస్తాడు.. అలాంటిది పారాచూట్ (తండ్రి నడిపే బండి) పోగొట్టానని తెలిస్తే కచ్చితంగా చంపేస్తాడు అని పిల్లాడు తెగ భయపడిపోతోంటాడు. అన్నాచెల్లెళ్లు కలిసి పోయిన బండిని పట్టుకునేందుకు చేసే ప్రయత్నాలు.. పిల్లల కోసం తల్లి పడే ఆరాటం ఇలా అన్నీ కూడా ఎంతో కదిలిస్తుంటాయి. అసలు పిల్లలకు ఏం అవుతుంది? వాళ్లు తిరిగి ఇంటికి వస్తారా? అమ్మానాన్నల వద్దకు చేరుతారా? అనే ఉత్కంఠను రేకెత్తించేలా వెబ్ సిరీస్ సాగుతుంటుంది.

పారాచూట్ కథలో ఈ లైన్ ఒక భాగం అయితే.. పోలీస్ ఆఫీసర్ కథతో ఇంకో కోణం చూపించాడు. తప్పు చేస్తే సహించలేని పోలీస్ ఆఫీసర్‌కు.. తన విధి నిర్వహణలో ఎలాంటి కష్టాలు ఎదురవుతాయి.. పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఇగో ఎలా ఉంటుంది.. అనే విషయాల్ని కూడా చక్కగా చూపించాడు. పెళ్లై ఎనిమిదేళ్లు అయినా పిల్లలు లేక.. పిల్లల కోసం తాపత్రయపడే పోలీస్ ఆఫీసర్ పాత్ర.. పిల్లల పట్ల మొరటుగా ప్రవర్తించే తండ్రి పాత్రలను సమాంతరంగా చూపించాడు దర్శకుడు. పిల్లల్ని ఎలా పెంచాలి అనే విషయాన్ని చెప్పకనే చెప్పాడు డైరెక్టర్.

పిల్లల పట్ల తాను ఎంత పెద్ద తప్పు చేశాడో తండ్రి తెలుసుకునే సీన్.. అంత మొరటుగా కనిపించే తండ్రి.. ఇంతలా ఏడుస్తున్నాడే అని ఆడియెన్స్ కూడా ఆ సీన్‌కు కంటతడి పెట్టేస్తాడు. కొట్టడమే పరిష్కారం అయితే.. నేను కొట్టే కొట్టుడికి ఈ సమాజం ఎప్పుడో మారిపోవాలి అంటూ ఆ మొరటు తండ్రితో పోలీస్ ఆఫీసర్ చెప్పే డైలాగ్‌లోనే కథ సారం ఉంది. చివరి వరకు ఉత్కంఠతో చూసే ప్రేక్షకుడు చివర్లో కన్నుచెమర్చుతాడు.

ఆర్టిస్టుల విషయానికి వస్తే.. ఓ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ మెన్‌గా, తండ్రిగా కిషోర్ చక్కగా నటించాడు. చివర్లో మాత్రం కిషోర్ నిజంగానే వీక్షకుల్ని ఏడ్పించేస్తాడు. తల్లి పాత్రలో, భార్యగా కని తిరు తన వరకు వంద శాతం న్యాయం చేసింది. పిల్లలుగా నటించిన రిత్విక్, ఇయల్ ఎంతో సహజంగా నటించారు. వారిని చూస్తే కొన్ని సార్లు ముచ్చటేస్తుంది. ఇంకొన్ని సార్లు ఇలా ఎందుకు చేస్తున్నారు అంటూ కోపం వస్తుంది. పోలీస్ ఆఫీసర్‌గా కనిపించిన కృష్ణ మంచి పాత్రను పోషించాడు. మిగిలిన పాత్రలన్నీ కూడా మెప్పిస్తాయి.

టెక్నికల్‌గా పారాచూట్ అందరినీ ఆకట్టుకుంది. యువన్ శంకర్ రాజా మూడ్‌కు, ఎమోషన్‌కు తగ్గ ఆర్ఆర్‌ను ఇచ్చాడు. నారాయణన్ కెమెరా వర్క్ కూడా మెప్పిస్తుంది. ఎమోషన్‌ను క్యారీ చేసేలానే కెమెరా పనితనం ఉంటుంది. అందరినీ ఆకట్టుకునే, మెప్పించే కంప్లీట్ ఫ్యామిలీ డ్రామాగా పారాచూట్ నిలుస్తుంది. కానీ చాలా నిదానంగా ఉంటుంది. కాస్త సహనంతో, ఓపికతో చివరి వరకు చూస్తే కచ్చితంగా ఫీల్ గుడ్‌లా అనిపిస్తుంది.

★★★

# పడిలేచిన కెరటం



యశోదా కైలాష్

"ఏమిటి  తపస్వీ, వచ్చినప్పటి నుండి చూస్తున్నాను, ఏదో చెప్పాలనుకుంటూ సంకోచిస్తున్నావు, ఏదైనా చెప్పాలా" అంటూ చెల్లెలి వైపే ప్రేమగా చూస్తూ అడిగింది మానస.

"అక్కా నేను  నీతోనూ, బావతోనూ ఒక ముఖ్యమైన విషయం చెప్పాలనే బేంక్ కు లీవ్ పెట్టి వచ్చాను.  కానీ బావ ఊరెళ్లారు." నాకు సంబంధించిన ఏ విషయాన్నైనా  మీ ఇద్దరితోనే కదా పంచుకునేది?"

తపస్వి గొంతుక గద్గదమైందో క్షణం.  వెంటనే తేరుకుంటూ మాట్లాడడం మొదలుపెట్టింది. 'అమ్మా నాన్నా ఏక్సిడెంట్ లో చనిపోతే, నన్ను దగ్గరకు తీసుకుని ప్రేమతో పెంచావు.  బావ కూడా నన్ను ఎంతో అభిమానంగా ఒక కూతురిలా  చూస్తారు. తపస్వి  కళ్లలోనుండి  కన్నీటిబొట్లు రాలిపడుతున్నాయి.

''ఇప్పుడైమైందే? జరిగినవి తలచుకుంటూ ఎన్నాళ్లు బాధపడగలం చెప్పు''? విధి వ్రాతను ఎవ్వరూ తప్పించలేరు తపస్వీ. కాలంతో బాటూ మనమూ ముందుకు సాగక తప్పదు. చాలా రోజుల తరువాత బేంక్ కు శెలవు పెట్టి మరీ వచ్చావు. మూడీగా ఉండకుండా సరదాగా ఉండవే.

"ఇంతకీ ఏమిటే ఆ ముఖ్య విషయం!"

''నేను శ్రీకాంత్ అనే ఒక వ్యక్తిని ప్రేమించానక్కా, అతనికి కూడా నేనంటే చాలా ఇష్టం, పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం."

చెల్లెలీ విషయం చెప్పగానే మానస ముఖం లో పట్టలేని ఆనందం తొణికిసలాడింది. చెల్లెలివైపు ప్రేమగా చూస్తూ " అతను మీ బేంక్ లోనే పనిచేస్తాడా?"

"లేదక్కా, తను హైద్రాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు."

చెప్పడానికి సిగ్గుపడుతూ తలొంచుకున్న తపస్వి చుబుకాన్ని పైకెత్తుతూ, "చెప్పవే తల్లీ, నీ సస్పెన్స్ ను భరించలేకపోతున్నాను."

''మా పరిచయం చాలా విచిత్రంగా జరిగిందక్కా. పత్రికల్లోని నా కవితలు చదివి నన్ను అభిమానిస్తూ నాతో పరిచయం చేసుకున్నాడు. ఆ పరిచయం ఒకరిమీద మరొకరికి ప్రేమ కలిగేలా చేసింది. కిందటి వారం నన్ను చూడాలని వైజాగ్ వచ్చాడు సర్ ప్రైజ్ చేస్తూ."

" నాకు ఏక్సిడెంట్ అయిన విషయం చెపితే నీ బాహ్య సౌందర్యం కంటే అందమైన నీ మనసంటే ఇష్టమని చెప్పాడు".

"ఎంత మంచివాడో కదాక్కా శ్రీకాంత్ అనగానే" మానస మనసులో అనుకుంది, ''వీరి ప్రేమ చాలా దూరం వెళ్లిందని''.

''పోనీలేవే, నీ గురించే నేనూ బావా దిగులు పడుతూ ఉంటాం. పెళ్లికి ముందే ఇద్దరూ మనసులు విప్పుకుని ఒకరినొకరు మాట్లాడుకున్నారు. ఇంతకంటే కావల్సింది ఏముంది''?

"అవునక్కా ఈ అవిటిదాన్ని ఎవరు చేసుకుంటారు కనుక?" నాకు అసలు జీవితంలో పెళ్లియోగం ఉందా అనుకునేదాన్ని. లేనిదాని కోసం ఎందుకు ఆశపడాలన్న ఒక నిర్లిప్త ధోరణి అలవాటైపోయిన తరుణంలో మలయమారుతంలా శ్రీకాంత్ వచ్చి నా మనసుని స్పృశించాడు.

'అన్నట్టు అక్కా శ్రీ కి కూడా తల్లీ తండ్రీ లేరు. వారిది చిత్తూరు దగ్గర ఒక గ్రామమంట. వ్యవసాయ కుటుంబమన్నాడు. తన తండ్రి తను చెన్నె లో ఇంజనీరింగ్ చదువుతున్నపుడు పొలాల్లో పని చేస్తున్నపుడు పాము కరచి చనిపోయారని ఆయన చనిపోయిన రెండు సంవత్సరాలకు తల్లి బెంగతో మంచం పట్టి చనిపోయిందని చెప్పాడు. ఉన్న ఒక అన్నయ్య ప్రేమ వివాహం చేసుకుని దుబాయ్ లో స్థిర పడ్డాడని, ఎప్పుడోగాని ఇండియా రాడని తనను పట్టించుకోడని చెప్పాడు. ఉన్న పొలం తండ్రి చేసిన అప్పులకోసం అమ్మేయాల్సి వచ్చిందట'.

'మా ఇరువురి జీవితాలు ఒకే లా ఉన్నా నాకు మీరున్నారు. అమ్మా నాన్నా కంటే ప్రేమగా చూసుకుంటున్నారు. కానీ 'శ్రీ ' కి ఎవరూ లేరుకదా అని బాధగా ఉంటుంది'.

"బాధ పడకు తపస్వీ, అతనికి ఇకనుండి మనం అందరం ఉన్నాం. బావ నాలుగు రోజుల్లో వస్తారు. పంట డబ్బులు వసూలు చేయడానికి కోరుమిల్లి వెళ్లారు. ఆయన కాలేజ్ కు ఏవో శెలవలు వచ్చాయని శెలవల్లో వెళ్లి పంట డబ్బులు వసూలు చేద్దామని. నీవు అంతవరకూ ఉండనన్నావు కదా. బావ వచ్చాక శ్రీకాంత్ ను పిలిపించి మాట్లాడుదాం, ఇంకేం ఆలోచించకంటూ చెల్లెలిని ఊరడించింది".

తపస్వి మరో రెండు రోజుల తరువాత వైజాగ్ వచ్చేసింది.

తపస్వి మానస కంటే పన్నెండేళ్ల చిన్నది. తల్లీ తండ్రీ తపస్వి పన్నెండో ఏటనే రోడ్ ఏక్సిడెంట్ లో చనిపోయారు. అప్పటికి మానస పెళ్లి అయిపోయింది. తల్లీతండ్రీ ఆస్తి ఇద్దరికీ వచ్చిన మూలాన డబ్బుకి సమస్యలేదు. తపస్విని తమ దగ్గరే పెట్టుకుని చూసుకునేవారు.

చదువులో చురుగ్గా ఉండే తపస్వి ఇంజనీరింగ్ పాసై, బేంకింగ్ పరీక్షలు వ్రాసి సెలక్ట్ అయింది. వికలాంగుల కోటా కూడా ఉండడంతో వైజాగ్ స్టేట్ బేంక్ లో ఉద్యోగం వచ్చింది.

మానస, సందీప్ తమ ఇద్దరి కొడుకులతో కాకినాడలో ఉంటారు. సందీప్ డిగ్రీ కాలేజ్ లో మేథ్స్ లెక్చరర్. ఎంతో మంచివాడు, సహృదయుడు. తపస్విని కూతురులాగే చూసుకుంటాడు. తపస్వికి చెందిన ఆస్తి వ్యవహారలన్నీ అతనే చూసుకుంటూ కన్నకూతురిలాంటి మరదలి పట్ల ఎంతో న్యాయబద్ధంగా ఉంటాడు.

తపస్వి వైజాగ్ తిరిగి వచ్చిన తరువాత శ్రీకాంత్ కు ఫోన్ చేసింది.

"హాయ్ శ్రీ, మన విషయం అక్కకు చెప్పేసాను. టెన్షన్ పోయింది. బావ ఊరినుండి వచ్చాక నీకు ఫోన్ చేయిస్తానంది. బహుశా తొందరలో నీవు కాకినాడ రావలసి వస్తుంది".

"వావ్ ఎంతటి శుభవార్త తపస్వీ. అసలు నేనే మీ బావని కలసి మాట్లాడాలనుకున్నాను మన విషయం".

"ఇంతకీ తపస్వి అనే అమ్మాయి ని సొంతం చేసుకోడానికి శ్రీకాంత్ అనే అబ్బాయి ఎన్నిరోజులు ఎదురుచూడాలట"?


"నాకు తెలీయదండి మహాశయా అని చిలిపిగా అనేసరికి శ్రీకాంత్ నవ్వేసాడు".

ఆరునెలల క్రితం శ్రీకాంత్ తో తన పరిచయం గుర్తొచ్చేసరికి ఆమె అందమైన పెదవులపై దరహాసరేఖలు విచ్చుకున్నాయి.

'ఒకరోజు తన మొబైల్ కి ఎవరో ఫోన్ చేసి మీరు తపస్వి కదూ అని అడిగేసరికి ఔనని మీరెవరంటూ ప్రశ్నించింది'?

'మీరు వ్రాసిన కవిత వారపత్రికలో చదివాను అభినందనలు చెప్పడానికే ఫోన్ చేసాను'.

ఇలా రెండు మూడు సార్లు పత్రికలో పడ్డ ఆమె కవితలను చదవడం, ఫోన్ చేయడం, ఒకరి పేరు మరొకరు అడగి తెలుసుకోవడం తో వారిరువురి పరిచయం బలపడింది. తపస్వి తన రాయబోయే కవితలు గురించి శ్రీకాంత్ తో చర్చించే స్తితికి రావడం తో వారిమధ్య స్నేహ బంధం మాలతీలత లా పెనవేసుకు పోయింది.




ఒక రోజున సర్ ప్రైజ్ చేస్తూ తపస్విని చూడడానికి వైజాగ్ వచ్చేసాడు. తపస్వి తెల్లబోయింది. ఎన్నో విషయాలు ఫోన్ లో మాట్లాడింది గానీ తనకు ఏక్సిడెంట్ అయిందని, కుత్రిమ కాలుని అమర్చుకున్నానన్న విషయం అతనికి చెప్పడానికి ఎందుకో సంశయించింది. తను అవిటిది. ఈ విషయం చెపితే ఎలా

రియాక్ట్ అవుతాడోనని.

"ఏమిటి తపస్వీ, నన్ను చూడగానే నీ కళ్లల్లో మెరుపులను చూడాలని వస్తే, ఎందుకంత మౌనంగా ఉన్నావంటూ" పదే పదే ప్రశ్నించేసరికి తట్టుకోలేకపోయింది.

"చెపుతాను శ్రీ",

'ఈ జీవితం ప్రేమ, పెళ్లి లాంటి ఏ అనుభూతులకు నోచుకోలేదని తెలిసినా నీతో పరిచయం, ప్రేమ నా ప్రమేయం లేకుండా ఒకటి తరువాత మరొకటి వేగవేగంగా జరిగిపోయాయి. మా అమ్మా నాన్నగారు నా పన్నెండో ఏటనే రోడ్ ఏక్సిడెంట్ లో పోయారని చెప్పాను కదా. మా అక్క, బావ నన్ను చేరదీసి వాళ్ల దగ్గరుంచుకుని నాకు కేర్ టేకర్ గా ఉంటున్నారు'.

'నేను పదవ క్లాస్ చదువుతున్నప్పుడు ఒకరోజు స్కూల్ నుండి ఆటోలో ఇంటికి వస్తున్నపుడు ఎదురుగా స్పీడ్ గా వస్తున్న ఒకలారీ నేను ఉన్న ఆటోను గుద్దేయడంతో ఆటో తిరగబడిపోయింది. నా ఎడమ కాలు ఆటో చక్రం కింద పడి నుజ్జు నుజ్జు అయిపోయింది. డ్రైవర్ కి బలమైన గాయాలై అక్కడకక్కడే చనిపోయాడు. నా ఎడమ కాలు సర్జరీ చేసి తీసేసారు. తరువాత కొన్నాళ్లకు జైపూర్ వెళ్లి కృత్రిమ కాలు పెట్టించారు'.

"నేను అవిటిదాన్ని శ్రీ. ఈ విషయం చెప్పలేక ఎంత మధన పడేదాన్నో తెలుసా ? నీకీ విషయం చెప్పే అవకాశంకోసం ఎదురుచూస్తున్నాను".

"నీ ఎదురుగా నిలిచే ధైర్యం లేదు నాకంటూ దుఖంతో వివశురాలౌతున్నతనను "నీ అవిటితనం నాకు ముఖ్యంకాదు తపస్వీ, అందమైన నీ మనస్సుని చూసే ప్రేమించాను. ఎప్పుడూ అవిటిదాన్నంటూ బాధపడకు. నేను నీకూ లేనూ అంటూ ప్రేమగా తనను దగ్గరకు తీసుకున్నాడు".

గతం తాలుకా మధురానుభూతుల్లో తేలిపోతున్న తపస్వి వాస్తవానికి తిరిగి వచ్చింది.

తపస్వి అక్కా బావలకు శ్రీకాంత్ బాగా నచ్చేసాడు. ఇరువైపుల పెద్దలుగా తామే వ్యవహరిస్తూ ఇరువురి పెళ్లి చాలా ఘనంగా జరిపించారు.

తపస్వికి హైద్రాబాద్ బ్రాంచ్ కు ట్రాన్స్ ఫర్ అవడానికి ఆరునెలల సమయం పట్టింది.

వైజాగ్ లోని తన ఫ్లాట్ అద్దెకిచ్చేసి హైద్రాబాద్ వెళ్లిపోయింది.

హైద్రాబాద్లో శ్రీకాంత్ తో తన జీవితం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగిపోతోంది..

ఒకరోజున తపస్వి బావ ఫోన్ చేసి '' నీవూ శ్రీకాంత్ వీలు చూసుకుని ఒకసారి వస్తే ఆస్తితాలుకా పంపకాలు నీ పేరు మీద రిజిష్టర్ చేయిస్తానమ్మా అని చెప్పాడు".

తపస్వి కి రావలసిన పది ఎకరాల పొలం తపస్వి పేరు మీద రిజిస్టర్ చేయించాడు. మంచి వ్యవసాయ భూమి. తండ్రి తాలూకా ఇల్లు అమ్మిన డబ్బులో సగం తపస్వి బేంక్ అకౌంట్ లో డిపాజిట్ చేస్తానంటే వచ్చిన అరవై లక్షలూ నా పేరుమీదే ఎందుకు బావా, టాక్స్ కు సంబంధించిన ఏవైనా సమస్యలు రావచ్చేమో, ముప్ఫై లక్షలు శ్రీకాంత్ అకౌంట్ లో డిపాజిట్ చేయమంది.

ఒక రోజు శ్రీకాంత్ ఆఫీస్ నుండి వస్తూనే '' ప్రాజక్ట్స్ సరిగా లేని కారణంగా కంపెనీ వర్క్ ఫోర్స్ తగ్గించిందని, తనకు జాబ్ పోయిందని చెప్పేసరికి శ్రీకాంత్ కి ధైర్యం చెప్పింది, వేరే చోట ప్రయత్నించంటూ."

శ్రీకాంత్ బద్ధకస్తుడు. జాబ్ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటాడు. అటువంటివాళ్లనే కంపెనీ తొలగించింది.

మరో జాబ్ చూసుకునే ఆసక్తి లేనట్లుగా కాలక్షేపం చేసేస్తున్నాడు. అతను లేచేసరికి తపస్వి బేంక్ కు వెళ్లిపోతుంది. ఇంట్లో కూర్చుని టీ.వీ , వీడియోలతో కాలక్షేపం చేసేస్తున్నాడు. అతని ప్రవర్తనలో ఒకలాంటి నిర్లక్ష్యం కనపడుతోంది.

తపస్వి ఎన్నో సార్లు చెప్పి చూసింది. ఎమ్.టెక్ గానీ ఎమ్.బి.ఏ గానీ చేయమని. చూద్దాం అంటాడేగానీ ఉత్సాహం చూపడు.

తపస్వికి మూడోనెలంటూ డాక్టర్ కన్ ఫర్మ్ చేసింది. ఆ ఆనందంలో శ్రీకాంత్ జాబ్ విషయం కొన్నాళ్లు మరచిపోయారు.

తపస్వికి నెలలు నిండుతున్నాయి. భారంగా బేంక్ కు వెళ్లి వస్తోంది. కారు డ్రైవర్ ను పెట్టుకుని బేంక్ కు వెళ్లి వస్తోంది. కనీసం డ్రాప్ చేయడం, తీసుకురావడం కూడా చేయడు. ఒకసారి బేంక్ నుండి అలసిపోయి వస్తూ "కాస్త కాఫీ కలిపి ఇస్తావా శ్రీ " అనేసరికి వెంటనే రియాక్ట్ అయిపోయాడు.

"పనీపాటా లేకుండా ఉన్నానని నీకు కాఫీ చేసి ఇవ్వాలా అంటూ"?

ఇలాగే ఒకసారి సరదాగా అడిగింది, "నీకు వంట చేయడం బాగా వచ్చని మన పెళ్లికి ముందు చెప్పేవాడివి కదా, ఈ పూట వంట నీవు చేయవూ"? అనేసరికి కూడా అంతెత్తున ఎగిరిపడ్డాడు.

"ఏం నీకు వంటవాడిలా కనిపిస్తున్నానా అంటూ".

తపస్వి ముఖం చిన్నబోయింది. ఫ్రస్ట్రేషన్ లో ఉన్నాడేమోననుకుంటూ సరిపెట్టుకుంది.

తొమ్మిదవ నెల రాగానే మెటర్నిటీ లీవ్ తీసుకుంది. అక్కా బావ వచ్చి తపస్విని పురుటికి తీసుకువెళ్లారు.

తపస్వి ఇంట్లో లేకపోయేసరికి శ్రీకాంత్ ఫ్రీబర్డ్ అయిపోయాడు. స్నేహితులతో ఫుల్ ఎంజాయ్ చేస్తున్నాడు. విందులూ, వినోదాలతో. అప్పుడప్పుడు ఇంట్లో డ్రింక్ పార్టీలు కూడా. చేతినిండా డబ్బు. విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నాడు.

తపస్వి ఫోన్ చేసినప్పుడల్లా అడుగుతుంది. ''జాబ్ ట్రయల్స్ ఎంతవరకు వచ్చాయని". ఇంటర్వ్యూలు అవుతున్నాయని చెపుతున్నాడు.

తపస్వి పండంటి పాపాయికి తల్లి అయింది. సందీప్ శ్రీకాంత్ కు ఫోన్ చేసి చెప్పాడు. ఇరవై ఒకటో రోజున బారసాల కి రమ్మనమని.

బారసాల నాలుగురోజులుండనగా వెళ్లాడు కాకినాడ. పాపాయికి 'మహిమ' అని పేరు పెట్టుకున్నారు.

మెటర్నటీ లీవ్ ఆరునెలలు పూర్తవుతుందనగా పాపను చూసుకోడానికి ఒక పని అమ్మాయిని వెంట తెచ్చుకుంది. తను బేంక్ కి వెళ్లిపోతే మహిమను చూసుకుంటుందని.

(ఇంకా ఉంది )



# వెంటిలేటర్

ఈదర శ్రీనివాస రెడ్డి

"డాక్టరు గారు ఏమన్నారు... " ఎదురోస్తూ అడిగింది భర్త రాఘవ రావుని, కమల

"ఇంకా నాలుగు రోజులు ఆగితే గాని ఏ విషయం చెప్పలేమంటున్నారు.. "అంటూ నీరసంగా వచ్చి హాల్లో వున్న పాతకాలం నాటి చెక్క కుర్చీ లో కూలబడ్డాడు.

టేకుతో చేసిందే అయినా, పాతబడి పోవటంతో, రాఘవరావు బరువుకి అటూ ఇటూ ఊగి కీచుమంది కుర్చి.

"ఉండండి ఎండన పడి వచ్చారు. మజ్జిగ తెస్తాను.." అంటూ లోపలికి వెళ్ళింది కమల

తన సమస్యకు దారి ఏమిటో అర్థంకాక నిస్పృహతో. వెనక్కి వాలి పైకి మాడ సాగాడు. రాఘవరావు. పై నుంచి ఏదేవుడన్నా కరుణించకపోడా అని

"ఇదుగోండి మజ్జిగ "అంటూ మజ్జిగ గ్లాసు భర్త చేతికి అందించింది కమల.

ఆ ఇంట్లో నీళ్ళ మజ్జిగ తప్ప టీలు, కాఫీలు దొరకని పరిస్థితి

. భార్య ఇచ్చిన మజ్జిగ అనబడే నీళ్ళని నోట్లో పోసుకుంటూ తన పరిస్థితికి తానే కారణం అని లోలోపల అనుకుంటూ బాధపడ సాగాడు.

"ఇంకా నాలుగు రోజులంటే, మారో రెండు లక్షలన్నాఅవుతుంది. ఎక్కడ నుండి తెస్తారు"భర్తను అనునయిస్తున్నట్లు అడిగింది.

తాగటం పూర్తి చేసి, గ్లాసు భార్య చేతి కందిస్తూ, "చూడాలి.... చూస్తూ చూస్తూ మనిషిని చంపుకోలేముగా... " అన్నాడు రాఘవ రావు భార్య కళ్ళ లోకి మాస్తూ

ఓ నిమిషం ఇద్దరి మధ్య మౌనం తరట్లాడింది

"పోనే మీ చెల్లెళ్ళను అడిగి చూస్తే.. "నిశ్శబ్దా నికి తెరదించతూ అడిగింది కమల

"ఉహూ అడిగి లేదనిపించుకోవటమే.. అమ్మను హాస్పటల్లో చేర్చిన రోజే ఇద్దరికీ ఫోన్ చేసి చెప్పాను, మధ్యలో మళ్లీ గుర్తు చేసాను, అయినా ఇంత వరకు కనీసం చూడటానికి రాలేదు., ఇప్పుడు వాళ్ళను ఎలా అడిగేది "

'మరేమిటి చెయ్యటం "ఎదురు ప్రశ్నించింది కమల

★ ప్రస్తుతానికి నీనగలు ఇస్తే, బ్యాంకు లోనే తీసుకుంటా.. "రాఘవరావు మాట పూర్తయ్యేలోపు

"అమ్మాయి పెళ్ళి కోసం అని దాచిన పది లక్షలు ఖర్చు పెట్టెశారు. ఇప్పుడు నగలంటున్నారు. రేవు దాని పెళ్ళి ఎలా చేస్తారు"కాస్త అసహానంతో అన్నది కమల

"నేనేమన్నా వృధా ఖర్చులు చేస్తున్నానా జన్మనిచ్చిన తల్లికోసం ఆ మాత్రం కూడా చెయ్యక పోతే, మనిషిగా పుట్టటంలో అర్ధం ఏముంది" బాధ పడతు అన్నాడు

" మీరొక్కరే కాదుగా, మీతో పాటు ఇంకోక ఇద్దరు వున్నారుగా, వాళ్ళకి బాధ్యత వుందిగా. ఆ బాధ్యతను గుర్తు చెయ్యమంటున్నా..

'గుర్తు చెయ్యటానికి వాళ్ళే మీ చిన్న పిల్లలు కాదు, వాళ్లకు బుద్ధి వుండాలి. అదేమంటే ఆడపిల్లలం మాకేం బాధ్యత లేదు అంటారు"

" ఆ అంటారు, రేపు ఆవిడ నగలకోసం, చీరల కోసం ముందు నిలబడతారు '

"ఏమున్నయిలే నాన్న పోయినప్పుడే , అమ్మతన నగలు ఇద్దరికి సమానంగా పంచింది .అప్పటి నుండి మట్టిగాజులతో నే కాలక్షపం చేసిందిగా "

'అదే ఆవిడ చేసిన తప్పు. పోనే కనీసం ఒక తులం బంగారం నా మోఖానో ,లేదా మీ కూతురి మోఖానో వేసిందా అంతా కుతుల్లకే పెట్టింది. ఆరోజు పంచకుండా వుంటే అవే ఇప్పుడు ఆదుకు నేవి ..... కనీసం వాటి వాటికోసమైనా మీ చెల్లెళ్ళు వచ్చేవాళ్ళు చూడటానికి "

★ జరిగి పోయిన వాటి గురించి మనం ఎన్ని మాట్లాడుకున్నా ఉపయోగం ఏముంటుంది. జరగాల్సింది చూడు. " అంతటి తో అప్రస్థావన ఆపివేయమన్నట్టు కాస్త విసుగ్గా అన్నాడు రాఘవ రావు

" సర్లెండి. నాకు తప్పదేముంది, నగలు తీసి ఇస్తాను, రేపు బ్యాంకు లో తనఖా పెట్టండి"అంటు అక్కడి నుంచి కదిలింది మొగుడి మనసు గ్రహించిన కమల

రాఘవ రావు తల్లికి ఏడు పదులు దాటింది. భర్త పోయిన దగ్గర నుంచి తిండితిప్పలు మానేసి రోగాన్ని కొని తెచ్చుకుంది. ఘుఫ్ గర్ లెవల్స్ ఎక్కువ కావటంతో వున్నట్టుండి ఒక రోజూ నీరసంతో కిందపడింది. పడటం పడటం తలకు తీవ్ర మైన గాయం అవ్వటంతో హూహుటిన ఓ పేరున్న కార్పొరేట్ హాస్పిటల్లో చేర్చాడు రాఘవరావు

చేరిన రెండు రోజులు బాగానే మాట్లాడింది. డాక్టర్లు కూడా రెండు మూడురోజుల్లో తీసుకెళ్ళి పోవచ్చన్నారు. వున్నట్టుండి ఏమయిందో మూడో రోజునుండి.. పల్స్ పడిపోవటంలో ఇసియుకీ తరలించారు.

వారం తరువాత పరిస్థితి మరింత దిగజారటంతో వెంటిలేటరు మీదపెట్టారు. అప్పటికే హాస్పటల్ బిల్లు ఇదులక్షలుపైన అవ్వటంతో, తన పి.ఎఫ్ ఉబ్బు, సేవింగ్స్ అన్నీ కలిపినా బిల్లు పూర్తిగా చెల్లించలేక పోయాడు దానితో పిల్ల పెళ్ళి కోసం దాచిన ఉబ్బు కూడా ఖర్చు చేయక తప్పలేదు.

వెంటిలేటరు పెట్టిన దగ్గర నుండి రమారమి రోజుకు లక్ష దాకా బిల్లు వేశారు. రఘువరావు ఓ ప్రైవేటు కంపెన్నీలో గుమాస్తాగా పనిచేస్తూ, తనకు వచ్చేదాంలోనే గుట్టుగా సంసారాన్ని నెట్టుకు వస్తున్నాడు. రాఘవరావు లాంటి

# వాస్తవ కథలు

దిగువ మధ్యతరగతి వాళ్ళు రాజుకు లక్ష అసుపతి) బిల్లు కట్టాలంటే అయ్యేపని కాదు. ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ఎమన్నా వర్తిస్తాయా అంటే, రాఘవరావు కోచ్చే జీతం ఆరోగ్యశ్రీ పరిధి దాటటంతో, అది రాకుండా పోయింది. వ

మధ్య తరగతి మనుషుల పరిస్థితే అంత. ప్రభుత్వ పథకాలు ఏవి వర్తించని జీతాలు .పోనే అవేమన్న ఎక్కువా అంటే నెల ఖర్చులకు బోట బొటికగా సరిపోతాయి . ఇలా ఏదన్నా ఉపద్రవం ముంచుకొస్తే అంతే ..అప్పులపాలే

అడుక్కునే వాడికి ఎక్కువ.. అప్పులవాడికి తక్కువ అన్నట్టు ఉంటాయి జీవితాలు

★★★★

వారం రోజులుగా వెంటిలేటర్లు మీద వున్న రాఘవరావు తల్లిలో ఏమార్పు లేదు ఏ రోజు కారోజు, ఇంకా నాలుగు రోజులు చూద్దాం. అంటూ డాక్టర్లు రాఘవరావు లో ఆశలు రేకెత్తించ సాగారు

'సార్, మా అమ్మ పరిస్థితి నసుగుతు డ్యూటి డాక్టర్ వెనుకే ఐ సి యు నుండి బయట కొచ్చాడు రాఘవరావు

" చెప్పాను కదండీ, ఇంకో నాలుగు రోజులు చూద్దాం... "

"సార్ నాలుగు రోజుల తరువాత కోలుకుంటుందా ?

"నేనెలా చెప్పగల నండీ, నేనేమన్నా దేవుడినా? ' విసుక్కున్నాడు డాక్టరు

"అంటే ఇప్పటికె చాలా ఖర్చయ్యింది సార్.." భయం భయంగా వచ్చాయి రాఘవరావు నోట్లో నుండి మాటలు

"ఏమిటండీ మీరు మాట్లాడేది, నాకెమన్నా ఊరికే ఇస్తున్నారా ఏమిటి? మీ అమ్మగారి వైద్యనికేగా ఖర్చుపెడు తుంది. కన్నతల్లి వైద్యానికి కూడా డబ్బు లెక్కలు వేసే మనుషుల్ని మిమ్మల్నే చూస్తున్నా "అంటూ రాఘవ రావు మొఖం మీదే అనేసి అక్కడి నుంచి చక చక నడుచుకుంటూ వెళ్ళి పోయాడు

డాక్టరు అన్న మాటలు రాఘవరావు గుండెలను పిండేసింది. అప్రయత్నంగా కళ్ళలో నుంచి కన్నీటి చుక్కలు జలజా లారాలాయి

రాఘు వరావు పరిస్తితి గమనించిన అక్కడి డ్యూటీ నర్సు ,"సార్. ఒక్క నిమిషం . "అంటూ పక్కకు తీసుకెళ్ళింది

"ఏంటమ్మా?.. " కళ్ళు తుడుచుకుంటూ అడిగాడు

" మీ అమ్మగారు కోలుకోవటం కష్టం సార్. ఆ వయసుల రికవర్ కాలేరు పదిరోజుల నుంచి నేను మీ అమ్మ గారి హెల్త్ డాటా అంతా రికార్డు చేస్తున్నా. ఏమాత్రం ఇంప్రు వ్మెంట్ లేదు. ఇలా అంటున్నా ని తప్పగా అనుకోవద్దు. నాకు తెలిసినంత వరకు మీ అమ్మగారు రెండు రోజుల కిందే కొమా లోకి వెళ్ళిపోయారు ' అసలు విషయం చెప్పింది

అమాటలు విన్న రాఘవరావుకి

కాళ్ళకింద భూమి బద్దలైనట్లు అనిపించింది.

' డబ్బులుంటే ఫరవాలేదు ఎన్ని రోజులైనా వెంటిలేటరు మీద వుంచ వచ్చు. మీ పరిస్థితి చూసి జాలి వేసి చెపుతున్నా , ఇంకా మీరు మీ అమ్మగారిని ఇక్కడ ఉంచటం అనవవసరం . మీరు ఎంత త్వరగా ఇంటికి తీసుకు వెళితే అంత మంచిది.. ఇలా నేను మీకు చెప్పానని ఎవరితోనూ అనకండి నా ఉద్యోగం పోతుంది . "అంటూ రాఘవరావును సముదాయించింది

'ఇంటికి తీసుకు వెళితే ఎన్నాళ్ళు బతుకు తుంది. "అమాయకంగా అడిగాడు కళ్ళు తుడుచుకుంటూ రాఘవరావు "చెప్పలేం సార్ . కాని కొన్ని గంటల్లోనే ప్రాణాలు పోవచ్చు .ఆమె ఇప్పుడు బతికున్న శవం, వెంటి లేటర్ తీసిన మరుక్షణం మనం నిమిషాలు లెక్క బెట్టు కోవటమే. మీరు ఆమె ప్రాణాలను నిమిషాల లెక్కన కొని నిలబెడు తున్నారు. అలా ఎన్ని నిమిషాలు కొనగలరు. ఇంకా మనం చేసేది ఏమిలేదు "అంటూ హితబోధ చేసి అక్కడనుంచి వెళ్ళి పోయింది ఎవరన్నా చూస్తారేమోనని

ఆమె మాటలు విన్న రాఘవ రావుకి ఏమి చెయ్యలో పాలు పోలేదు," నిజమే తల్లి. ప్రాణాలను ఇప్పుడు నిమిషాల లెక్కన కొంటున్నాడు. కాని ఇలా ఎన్నాళ్ళు. దాచుకున్న ప్రతిపైస ఖర్చయి పోయింది, ఒక పక్క పిల్ల పెళ్ళికి ఎదిగి కూర్చుంది. దాని పెళ్ళికి దాచిన డబ్బు కాస్తా తల్లీ వైద్యానికే ఖర్చు అయిపోయాయి

. ఇప్పుడు భార్యనగలు తాకట్టు పెట్టాడు. అలా అని తల్లి కోలుకుంటుందా అంటే నమ్మకం లేదు. వయసైపోయి కాటి కాళ్ళు చాపిన తల్లి కోసం, బిడ్డ భవిష్యత్తు బలి చేయాలా? ఏ అప్పసొప్పో చేసి కొన్నాళ్ళు కొనసాగించ వచ్చు ..కాని ఎన్నాళ్ళు ? ఆలోచిస్తున్న కొద్ది మెదడు వేడెక్కి పోతుంది

'ఏం చెయ్యాలో పాలు పోవట్లేదు " అని మనసు లో అనుకుంటా భార్య రమలకు ఫోన్ చేసాడు.

రాఘవరావు చెప్పినదంతా విన్న కమల. 'ముందు మీరేమనుకుంటున్నారో చెప్పండి అంటూ అడిగింది

'అది అర్థం కాకేగా నీకు ఫోన్ చేసింది.. ' అంటు విసుక్కున్నాడు.

'ఆవిడ మీకు తల్లి, ఏ నిర్ణయమైనా మీరే తీసుకోండి, రేపు ఏదన్నా జరగరానిది జరిగితే, అందరూ నన్ను ఆడిపోసుకుంటారు. మీరు ఏ నిర్ణయం అయినా తీసుకోబోయే ముందు మీకో ఆడపిల్ల వున్నదన్న విషయం మర్చి పోకండి' అంటూ తన నిర్ణయాన్ని చెప్పకనే చెప్పింది

కమల అంతరంగం అర్థ మయిన రాఘవ రావు నేరుగా డాక్టరు దగ్గరికెళ్ళ తనతల్లిని డిశ్చార్జ్ చెయ్యమని అడిగాడు.

రాఘవరావు మాటలకు ముందు విస్తు బోయినా, రాఘవరావు లాంటి వాళ్ళను చాలా మందిని రోజు చూస్తూ వుంటాడు కాబట్టి అంతలోనే తేరుకుని

"అదికాదండి. మీకు చెప్పేది అర్థం అవుతుందా ..ఇలా అర్థాంతరంగా వెంటిలేటర తీసేస్తే పెద్ద ప్రాణం ఎక్కువసేపు నిలబడదు. . నామాట విని.... " అంటు ఏదో చెప్పబోయడు డాక్టరు

రాఘవ రావు మధ్యలోనే అడ్డుకుంటు , "ఇక్కడు నోటుకోనిమిషం చప్పున ప్రాణాలు నిల బెడుతున్నారు. నాదగ్గర నా ప్రాణాలు తప్ప ఇంకేమిలేవు. దయ చేసి మా అమ్మని డిస్చార్జ్ చెయ్యండి .. "అంటు కన్నీళ్ళతో వేడు కున్నాడు.

పరిస్థితి అర్థమయిన డాక్టర్, "సరే మీరు ఇప్పటి వరకూ అయిన బిల్లు కట్టి రండి, నేను మిగతా విషయాలు చూస్తాను అంటూ ఐ సి యు లోని నర్సుకు డిశ్చార్జ్ చెయ్యమని ఫోన్ చేసి చెప్పాడటానికి ముందుకు కదిలాడు

★★★★★★★★

అంబులెన్సులో తల్లిని ఇంటికి తీసుకు వచ్చాడు రాఘవరావు. దారిలో వస్తున్నంతసేపు తల్లి విషయంలో

తాను ఎమన్నా తప్పు చేసానా అని అంతరాత్మను వంద సార్లు అడిగి వుంటాడు. అంతలోనే మళ్ళీ తనకు వేరే దారి లేదని సర్దిచెప్పుకునే వాడు.

తన తల్లి వంక తదేకంగా చూస్తూ ," పెంచి పెద్ద వాడ్ని చేస్తే , నీ చేజేతులా నువ్వే నన్ను చంపేస్తావా అన్నట్టు వున్నాయి అ చూపులు " తన అసమర్థతకు తనని తానే తిట్టుకుంటూ కళ్ళు మూసుకున్నాడు

"సార్, వచ్చేసాం. . " అని అంబులెన్స్ డ్రైవర్ చెప్పేవరకు కళ్ళు తెరవలేదు మళ్ళీ

అంబులెన్స్ లో నుంచి స్ట్రెచర్ పైన తల్లినిదించి, ఇంటి లోపలి తీసుకుపో బోయాడు

"సార్ లోపలికి వద్దులే సార ఇంట్లోప్రాణం పోతే, మళ్ళీ శాంతి చెయ్యాల్సి వస్తుంది ..అన్నాడు డ్రైవరు.

బయట కొచ్చిన భార్య కమల వంక చూసాడు ఏం చేద్దాం అన్నట్టు

'కమల నోటితో జవాబు చెప్పక పోయినా ఆమెకళ్ళు మాత్రం వద్దు అనే అంటున్నాయి. తను తల్లికోసం ఎంత ఆరాటం పడుతున్నాడో కమల్ కుడా తన కూతురి కోసం అంతే ఆరాట పడుతోంది

"సార్', ఇక్కడ వసారాలో పడుకో బెడదాం"

రాఘవరావు ఏం మాట్లాడక పోయేటప్పటికి డ్రైవర్ రాఘవరావు తల్లిని వసారాలో దించాడు.

కమల గబ గబా వెళ్ళి, చాప దిండు తీసుకు వచ్చింది

రాఘవరావు, డైవరూ ఇద్దరూ కలసి చాప మీద పడుకోబెట్టారు.

"సార్, నాలుగైదు గంటల కంటే ప్రాణాలు నిలబడవు. దగ్గర వాళ్ళు వుంటే కబురు పెట్టండి' అంటూ రాఘవరావుకు కర్తవ్యం

బోధించాడు.

"సరే "అంటూ తలవూపి, అతనికి ఇవ్వాల్సిన ఉబ్బులిచ్చి పంపెశాడు

★ ★★★

తల్లి దగ్గరే కూర్చుని నిమిషాలు లెక్కపట్ట సాగాడు రాఘవరావు.

మీ చెల్లెళ్ళ కు ఫోన్ చెయ్యక పోయారా? ఇప్పుడన్నా వచ్చి చివరి చూపు చూస్తారు.. పక్కనే కూర్చుంటు అన్నది కమల

" ఇందాకే చేసాను.. కాని వస్తా మని కాని, రానని కాని ఏ జవాబు చెప్పలేదు, విని ఊరుకున్నారు'

"సరే లెండి , బాధపడకండి, వాళ్ళు వస్తే ఎంత రాక పోతే ఎంత, కొడుకుగా మీకు తప్పదుగా ....హాస్పిటల్ బిల్లు ఎంతైంది.."

"హాస్పిటల్ బిల్లు చాలా వేశారు, బహుశా మనం అట్టిపెట్ట లేదని కోపం అనుకుంటా... "

"మరి ఉబ్బు .... నగలు తాకట్టు పెట్టి తెచ్చిన ఉబ్బు సరిపోయిందా .." ఆందోళనగా అడిగింది

"సరిపోలేదు...."

"సరిపోలేదా. మరి మిగతా డబ్బు .."

రాఘవరావు సమాధానం చెప్పకుండా మౌనంగా వుండి పోయాడు

"మాట్లాడరేమిటండీ" నగలు అమ్మేశారా కొంపదీసి... "ఆందోళన కాస్తా ఆవేశంగా మారింది ,కమల ముఖం ఎర్రబాం గమనించాడు రాఘవ రావు

"నీ నగలు బ్యాంకులోనే వున్నాయి కంగారు పడకు కార్యక్రమాలన్నీ అయ్యాక తెస్తాను.. "అంటూ సమదాయించాడు.

'మరి మిగతా డబ్బు ఎక్కడునుంచి తెచ్చారు "కాస్త శాంతించి నట్టు కనపడింది కమల

" నా స్నేహితుడొకడు సర్దాడులే...! " ముక్త సరిగ్గా జవాబు చెప్పాడు

ఇంకేమి మాట్లాడ లేదు కమల.

ఓరెండు గంటల తరువాత తల్లి ఊపిరి అగిపోయిందని గ్రహించాడు రాఘవరావు. మనసులోనే తల్లిని క్షమించమని వే

వేడుకున్నాడు. తాను చేసిన తప్పుకు, తన బిడ్డకు శిక్ష వెయ్యద్దని పదేపదే దేవుడిని కోరుకున్నాడు

★★★★★★★★★

ఆటో వాడు ఇంటి ముందు ఆపుతానన్నా వద్దని, వీధి చివరన ఆటో దిగి ఏడ్చుకుంటూ, గుండెలు బాదుకుంటూ పరుగులాంటి నడకతో వచ్చారు రాఘవరావు చెల్లెళ్ళు ఇద్దరూ

వీధిలో వాళ్ళందరు తల్లి మీద ఎంత ప్రేమో అని గొణుక్కవటం చూశారు. వాళ్ళకు కావలిసింది కూడా అదే.

తల్లి చచ్చేదాకా ఎన్నిసార్లు ఫోన్ చేసి చెప్పినా , ఎక్కడ హాస్పటల్ ఖర్చులు భరించవలసి వస్తుందో అని తిరిగి చూడని వాళ్ళు, ఇప్పుడు వాళ్ళకే ప్రేమ వున్నటు నటిస్తున్నారు. రావటం రావటం, తల్లి శవం మీద పడి శోకాలు పెట్టటం మొదలు పెట్టారు

మధ్య మధ్యలో తల్లి ఆసుపత్రిలో ఎందుకు చేరాల్సి వచ్చింది, అసుపత్రిలో ఎన్నాళ్ళు వున్నది, వెంటి లేటరు ఎప్పుడుపెట్టారు... ఇలా అన్ని సంగతులూ పక్కనున్న వాళ్ళని, వాకాబు చెయ్యటం మొదలు పెట్టారు.

జరిగింది మొత్తం తెలుసుకుని మళ్ళీ శోకాలు పెడుతూ మధ్య మధ్యలో రాఘవరావును తెగనాడటం మొదలు పెట్టారు." ఇంకొన్నాళ్ళు వెంటిలేటర్ మీద ఉంటె బతికేదేమో, డబ్బుకోసం చూసుకుని చేజేతు లారా చంపేసాడమ్మా. "అంటు నిందించ సాగారు.

వాళ్ళ తీరుచూసిన కమలకు ఎక్కడలేని కోపం వచ్చింది. వాళ్ళను అక్కడ నుంచి బయటన పొమ్మని అరుద్దామన్నంత కోపంతో భర్త వంక చూసింది

కాస్త ఓపిక పట్టమన్నట్టు సైగ చేశాడు, వాళ్ళ సంగతి తెలిసి ముందే ఏం జరుగుతుందో ఊహించిన

రాఘవరావు

శవాన్ని స్మశానానికి తీసుకెళ్లేంత వరకు వాళ్ళు గొణుగుతూనే వున్నారు. అంత్యక్రియలు పూర్తయి ఇంటికి తిరిగి వచ్చే సరికి తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు

ఇద్దరు చెల్లెళ్ళు

రాఘవ రావు వాళ్ళను పెద్దదినం వరకు ఉండమని ప్రాధేయపడతాడేమో, అందుకు ప్రతిగా ఏదన్నా అడుగుదాం అనుకున్నారిద్దరు

కాని రాఘవ రావు ఏమి మాట్లాడకుండా 'వెళ్ళొస్తాం.. రా అన్నయ్య "అంటు సాగదీస్తూ చెపుతుంటే

" మంచిది ... "అంటూ ముక్త సరిగా జవాబు చెప్పి ఇంట్లోకి నడిచాడు.

★★★★★★★★★★★

తల్లికి సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తయిన తరువాత, ఒక రోజు బ్యాంకు నుండి కమల నగలు విడిపించి తీసుకువచ్చి ఇచ్చాడు

వాటిని చూడగానే కమల ముఖం ఆనందంతో వెలిగి పోయింది. అంతలోనే ఏదో గుర్తుకువచ్చి

'అంతా బాగానే వుంది కాని, అసలు హాస్పట ల్ ఖర్చులు ఎంతయ్యాయి, అంత్యక్రియలకి, దినానికి ఎంత ఖర్చయ్యింది, మళ్ళీ ఇప్పుడు నగలు విడిపించి తీసుకొచ్చారు. ఇంత ఉబ్బు ఎక్కడిది. అదేమంటే ఎవరో స్నేహితుడు సాయం చేస్తాడంటారు. ఎవరతను.. నాకు తెలియని స్నేహితుడు" అంటూ నిలదీసింది

ఇంక దాచటం అనవవసరం అని

"అమ్మని డిస్చార్జ్ చెయ్యటానికి బిల్లు కడదామని కౌంటర్ దగ్గరకు వెళ్ళి బిల్లు తీసుకుని చూసిన నాకు పెద్ద షాక్ తగిలినట్టైంది!'

"ఏమయ్యిందండి "కంగారు పడుతూ అడిగింది.

"బిల్లు ఆరులక్షలపైనే వేశారు... "

"మూడులక్షలు ముందే కట్టాం కదా?' ఆశ్చర్యపోతూ అడిగింది.

"అవి కాకుండా.. పైన రెండో, మూడో అవ్వుతాయి అని నీ నగలు తాకట్టుపెట్టి ఓరెండులక్షలు పట్టుకెళ్ళా

"మరి మిగితా డబ్బు. "

"అదే నగలు అమ్మి నా ఆరులక్షలు రాక పోవచ్చు. ఇప్పుడు ఏమి చెయ్యలి అని బాధపడుతూ అక్కడే కూలబడ్డాను .ఓ నిమిషం అమ్మని అక్కడ వదిలేసి వద్దాం అణి అనుకున్నా "

" అల ఎలా అనుకున్నారండి .."

" మరి ఏమి చెయ్యాలి ..నాకు వేరే దారి కనపడలా "కాస్త గట్టి గా అన్నాడు భార్య వంక చూస్తూ

ఆ మాటలకు కమల్ సిగ్గు పడుతూ తల వంచుకుంది

"అంతలో అమ్మను వుంచిన ఐసియు వార్డు నర్సు ,ఎవరినో తీసుకుని నాదగ్గరకు వచ్చింది.'

'ఎవరండీ.. "హయం భయంగా అడిగింది ఆమల

" నర్సుతో పాటు వచ్చిన అతను బాగా డబ్బున్న వ్యక్తి. అతని భార్య కిడ్నీలు చెడిపోయి ఐసియుత చేరింది. ఎవరన్నా కిడ్నీలు దానం చేస్తారా అని చూస్తున్నారట ... అమ్మ ఎటు బతకదు, ఇంటికి తీసుకు వెళ్ళిపోతామని తెలిసి, అవిడ కిడ్నీలు ఇస్తారేమోనని వచ్చాడు.. "

"మరి మీరేం చేసారు?... ' అయోమయంతో అడిగింది నమల

"ముందు కాదన్నాను. చివరి క్షణాల్లో అయినా ఆవిడని ప్రశాంతంగా సాగనంపు దాము అనుకున్నా. కాని అసలు ఆవిడని హాస్పటల్ నుంచి తీసుకెళ్ళటం ఎలాగో అర్థం కాలేదు. అందుకని"

"అందుకని ..."

"అందుకని తప్పని తెలిసినా... ఇంకో ప్రాణం నిలబడుతుందని ఒప్పుకున్నా " అంటూ ఓ క్షణం ఆగాడు బాధతో. అప )యత్నంగా కళ్ళలో నుండి కన్నీళ్ళు రాలాయి

కమలకి ఏమి మాట్లాడాలో అర్థం కాలేదు

"ప్రతిగా అమ్మహాస్పటల్ బిల్లు మొత్తం అయనే కడతా నన్నాడు... "అంటూ ముగించాడు చిన్నపిల్లాడిలా ఏడుస్తూ

"బాధపడకండి.. మీరేమీ కావాలని చెయ్యలేదు కదా... తప్పలేదు. మన పరిస్థితి

అటువంటిది పైపెచ్చు మరో ప్రాణం నిలిపారు … “

‘వాళ్ళ ఆవిడ ఆపరేషన్ విజయవంతం అవ్వటం తో అమ్మ హాస్పటల్ బిల్లు కట్టటమే కాక అంత్య క్రియలకు సంబంధించిన ఖర్చులు కూడా అతనే భరించాడు కృతజ్ఞతతో . కాని కన్న కొడుకుని, కని పెంచి,ఇంతవాడిని చేస్తే నేనేమి చేసాను..” అంటూ భోరున ఏడవటం మొదలుపెట్టాడు.

“ఏడవకండి, అత్తయ్యగారు ఎక్కడున్నా మీ పరిస్థితి అర్థం చేసుకుని క్షమిస్తుంది.. అలా అనుకుంటే ఈ పాపం లో నాకు కుడా భాగం ఉంది . అత్తగారు ఆవిడ నగలు నాకు ఏమి ఇవ్వలేదనే కోపం తో మీకు అడ్డుపడ్డాను, నన్ను క్షమించండి . ముందే నగలు అమ్మేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదేమో “ … అంటు తను కంట నీరు పెట్టింది

“ చూసావా …బహుసా నీకు నగలు ఇవ్వలేదనే బాధ ఆమె మనసులో గూడు కట్టుకు పోయిందేమో , ఇలా నీ ఋణం తీర్చుకుంది ..”అన్నాడు భార్యను ఓదారుస్తూ

అత్తగారి వల్ల తన పిల్ల పెళ్లి ఎక్కడ అవ్వకుండా పోతుందో అని అనుక్షణం బాధ పడుతూ అత్తగారిని తిట్టుకున్న కమల ,మనసులోనే అత్తగారికి క్షమా పణలు కోరుకుంది .

★★★

# వైరల్



అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తనను తాను పోప్‌గా చూపించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) చిత్రాన్ని పోస్ట్ చేయడంపై కొందరు కేథలిక్స్ నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.ఏప్రిల్ 21న మరణించిన పోప్ ఫ్రాన్సిస్‌కు సంతాపం వ్యక్తం చేస్తూ, తదుపరి పోప్‌ను ఎన్నుకునేందుకు కేథలిక్స్ సిద్ధమవుతున్న తరుణంలో వైట్‌హౌస్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఈ ఫోటో పోస్ట్ అయింది.ట్రంప్.. తమ విశ్వాసాలను అపహాస్యం చేస్తున్నారని న్యూయార్క్ స్టేట్ కేథలిక్ కాన్ఫరెన్స్ ఆరోపించింది. “నేను పోప్ అవ్వాలనుకుంటున్నాను” అని ట్రంప్ విలేఖరులతో జోక్ చేసిన కొద్దిరోజుల తర్వాత సోషల్ మీడియాలో ఈ పోస్ట్ దర్శనమిచ్చింది. కేథలిక్స్ విశ్వాసాలను అపహాస్యం చేశారని ఆరోపణలు ఎదుర్కొన్న అధ్యక్షుల్లో ట్రంప్ మొదటివారేమీ కాదు. గతేడాది ఫ్లోరిడాలోని టంపాలో, గర్భస్రావానికి అనుకూలంగా జరిగిన ర్యాలీలో శిలువ గుర్తు చూపించినందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై ఆగ్రహం వ్యక్తమైంది.

# ధర్మ సందేహాలు



సహస్ర వ్యాస కవి


## మహిళలకు గాజులు ,మెట్టెలు ఎందుకు ?

మన పూర్వీకులు మనకు చెప్పిన ప్రతి సంప్రదాయం వెనక లాజిక్ ఉంది.కొన్నేళ్లుగా వస్తున్న ఈ ఆచారాలను వాళ్లు ఊరికే చెప్పలేదు. అవన్నీ మనకు ఎంతో ప్రయోజనాలను చేకూరుస్తాయి. అందుకే.. వాటిని సంప్రదాయం రూపంలో పాటించేలా అమలుచేశారు.

భారతీయులు అనుసరించే కొన్ని సంప్రదాయాలు, వాటి వెనక ఉన్న తర్కం గురించి తెలుసుకుందాం. అవన్నీ.. మిమ్మల్ని ఆశ్చర్యపరచడమే కాదు.. ఇక పై వాటిని వదలకుండా ఆపకుండా పాటించేలా మీ ఆలోచనల్ని మారుస్తాయి.

పూర్వకాలంలో మగవాళ్లు చాలా కష్టపడేవాళ్లు. శారీరకంగా చాలా పనులు చేసేవాళ్లు. కానీ.. మహిళలు కేవలం ఇంటిపనికే పరిమితం అయ్యేవాళ్లు. ఇలా.. ఎలాంటి శారీరక శ్రమ లేకుండా.. ఇంట్లోనే ఉండటం వల్ల మహిళలు ఎక్కువగా హైబ్లడ్ ప్రెజర్ సమస్యతో బాధపడేవాళ్లు. కాబట్టి మహిళలు.. ఇలాంటి అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని భావించిన మన పూర్వీకులు.. వాళ్ల చేతులకు గాజులు వేసుకునే సంప్రదాయాన్ని తీసుకొచ్చారు. మణికట్టుపై ఉండే గాజులు శరీరాన్ని యాక్టివేట్ చేస్తాయి. గాజులు ఒకదానికొకటి రాపిడి చేయడం వల్ల.. బ్లడ్ ప్రెజర్ నార్మల్ గా ఉంటుంది. గాజుల ద్వారా చర్మానికి ఎలక్ట్రిసిటీ అందుతుంది. పెళ్లైన మహిళలు మట్టెలు ధరించడం మన హిందూ సంప్రదాయంలో భాగం. చాలా వరకు పెళ్లైన మహిళలంతా ఈ పద్ధతి పాటించితీరాలి. ఈ మట్టెలను కాళి రెండో వేళికి ధరిస్తారు.కాలి రెండోవేళికి మట్టెలు ఎందుకు ధరిస్తారంటే.. ఈ వేలు గర్భాశయం, గుండెకు కనెక్ట్ అయి ఉంటుంది. ఈ మట్టెలు ధరించడం వల్ల రక్త ప్రసరణ సజావుగా జరిగి.. రుతుక్రమం క్రమపద్ధతిలో ఉండేలా చేస్తుంది. వెండి మట్టెలే ధరించడం వల్ల అది పోలార్ ఎనర్జీని గ్రహించి, శరీరం మొత్తానికి అందిస్తుంది. “

గోరింటాకు అందంగా కనిపించడమే కాదు.. అద్భుతమైన మూలిక కూడా. గోరింటాకు ఎక్కువగా పెళ్లిళ్లలో అప్లై చేస్తారు. పెళ్లి అంటే.. చాలా హడావుడి, ఆందోళన అని మనందరికీ తెలుసు. మెమందీ.. నరాలకు సాంత్వన అందించి.. శరీరానికి ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆందోళనను దూరం చేయడానికి ఉపయోగపడుతుంది. తలనొప్పి, జ్వరం కూడా రాకుండా కాపాడుతుంది. చేతులు, పాదాలకు అప్లై చేయడం వల్ల.. నరాల చివర్లకు గోరింటాకు అంది.. ఒత్తిడిని దూరం చేస్తాయి. “ చిన్న పిల్లలకు చెవులు కుట్టించే సంప్రదాయం అందరూ పాటిస్తారు. చిన్నపిల్లలకు ఏడుపు తెప్పించే ఈ సంప్రదాయం వెనక ఆక్యుపంక్చర్ ట్రీట్మెంట్ దాగుంది. అందుకే.. ఈ ఆచారాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తారు.మన భారత దేశం లో చాలా ప్రాంతాల్లో అమ్మాయిలకు, అబ్బాయిలకు ఇద్దరికీ చెవులు కుట్టిస్తారు. చెవుల బయటవైపు చాలా ఆక్యుపంక్చర్ పాయింట్స్ ఉంటాయి. ఇవి.. ఆస్తమా నయం చేయడానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే.. ఈ సంప్రదాయం తీసుకొచ్చారు మన పూర్వీకులు.



## మన గాలి కథ

ఎప్పుడైతే “నిప్పు” రహస్యం తెలుసుకోవాలని నిశ్చయించు కున్నాడో అప్పుడే “మంటలు” మండడానికి గాలి ఎలా ఉపయోగ పడుతుంది? అని ప్రశ్నించుకున్నాడు. అసలు గాలినిగురించి అంతకు పూర్వం వాళ్ళు వ్రాసిన గ్రంధాలనుంచి కొంచెంగా ఇదివరకే తెలుసు కున్నాడు

ఈ స్కీలీ ఇంక నూరేళ్ళకు పుడతాడనగానే “రాబర్టు బాయిల్” అనే ఒక ఆంగ్ల విజ్ఞాని యీగాలినిగురించి కొంత పరిశో ధన చేశాడు అతనేశాదు, మరికొందరుకూడా ఇలాంటి పరిశోధన నే చేశారు వీరంతాకలిసి, చాలినంతగాలి లేకపోతే మంటలు మండవు అని తేల్చారు’’’

గాలి బాగా విసిరితే పొయ్యి ధగధగా మండిపోయింది. గాలి తగలక దీపం ఆరిపోయింది. ఇలా జరగటానికి కారణం ఏమిటో ఆరోజుల్లో ఎవ్వరూ చెప్పలేకపోయారు అసలు మంటలు మండటానికి గాలి ఎందుకు అవసరమోకూడా చెప్పలేకపోయారు.

# తాతయ్య కథలు ..

ఈ రహస్యం ఏదో తెలుసుకుందామని స్కీలీ రకరకాల రసా యినిక పదార్థాలతో పూర్తిగా మూతవేసిన పాత్రలతో అనేక పరి శోధనలు చేశాడు. మూతవేసిన పాత్రలు వాడడమ వల్ల అందులోవుండే గాలి దాని పరిమాణానికి పరిమితమైపోయింది బయటనుంచి కొత్త గాలి రావటానికి అవకాశంలేదు అందుచేత మంటలు మండడంలో గాలిచేసేపని ఏమిటో తెలుసుకోవాలంటే ఇదే మంచి పద్ధతి అనుకు న్నాడు.

ఆరోజులలో గాలి అంటే ఒకే పదార్థం అని, దానిని ఏవిధంగానూ వి శ్లేషించడానికి వీలులేదని అందరూ అనుకుంటూ ఉండే వారు పాపం స్కీలీకూడా ఇలాగే అనుకునేవాడు

ఒకరోజు రాత్రి మన స్కీలీ ' ఉప్సాల" పట్టణంలో వుండే తన మందులదుకాణంలో తన పరిశోధనను కొనసాగించడంకోసం సామగ్రి సర్దుకుంటున్నాడు. అయితే అసలు ఇంత స్వచ్ఛమైన ఈ ప్రాణవాయువు నాకు దొరుకుతుందా? అని అనుమానపడుతూ ఉండేవాడు .ఆలోచించగా ఇది దొరకవచ్చు ననిపించింది అతనికి .


సూరేకారాన్నే ఇదివరలో ఏవో మందులకోసమని స్కీలీ కరగబెడుతూ వుండేవాడు. అప్పుడు ఇందులోనుంచి పొగ బుడగలు పైకి వచ్చే కణకణలాడే బొగ్గు నలుసులు ఈ గిన్నెపైకి వచ్చే సరికి ధగాధగా మండుతూ వుండడం చూచాడు. ఇదేమిటి, ఈ బొగ్గు నలు సులు ఆరిపోవలసినా, యింత భాగా మండుతున్నా యేమిట? అని ఆశ్చర్య పోయేవాడు యీ సుగతి ఇతనికి జ్ఞాపకం వచ్చింది – బహుశా గాలిలో మంటలను బాగా మండించే ప్రాణ వాయువు కరుగుతున్న సురేకారం నుంచి బయటకు వచ్చేది కాదుకదా అని అనుకున్నాడు.

ఇతర ఆలోచనలన్నీ కట్టిపెట్టేశాడు సూరేకారం తీసు కువచ్చి దానితో పరిశోధనలు ప్రారంభించారు. దానిని ముందుగా కరిగించి అనేక పదార్థాలతో కలిపి ఒక్కొక్కసారి ఏమీ కలపకుండా పెట్టి పట్టివాడు మరొకసారి దానిని గుధకమూ బొగ్గూ కలిపి మెతగా తగా నూరే నూరేవాను ఇదంతా చూసేసరికి ఈతని యజమానికి గాభరా ఎత్తేది. ఏమవుతుందో అని హడలి పోతూవుండేవాడు. ఏదో ఒకరోజున స్కిలీ తయారుచేసేమందు ఉప్పుమని ప్రేలితే తానూ తన దుకాణమూ నామరూపాలు లేకుండా పోతాయని భయపడుతూ పు డేవాడు ఎందుకంటే సూరేకారంనుంచి తుపాకిమందు తయారు చేయడం తేలిక. ఆ తరువాత స్కీలీ ఆరిపోతున్న అగ్గిపుల్లని తీసుకొని ఈ 'గాలిలో నింపిన మరొక సీసాలో పడవేశాడు దే ఇప్పుడుకూడా ఆఁపోతున్న ఈసిప్పు జాజ్జ్వల్యమానంగా మండిపోయింది.

ఇది చూచి ఈ విచిత్రమేమిటో వివరించడానికి స్కీలీ పూను కన్నాడు సీసాలో మండేగాలి ఉంది సూ రేకారం ఒట్టి పట్టడంవల్ల ఈ ' వాయువు దొరికింది మన చుట్టూ ఉన్న గాలిలో ఇవి అయిదోవంతు వుంది అని నిరూపించాడు .


(ఇంకా ఉంది )

## బొమ్మలు చేద్దాం రండి






దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



బొమ్మకు రంగులు వెయ్యండి




తేడాలు కనిపెట్టండి



తప్పులు కనిపెట్టండి



# ఈ నెల మీ అదృష్టం....



కొలుకుల చంద్ర శేఖర్




వైశాఖం: గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆదాయం క్రమేపి పెరుగుతుంది. ఇంటా, బయటా సంతోషంగా ఉంటారు. భూ లావాదేవీలు అనుకూలిస్తాయి.




వైశాఖం: పనులలో శ్రమ పెరుగుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు. భూ, వాహన వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. ఆత్మీయులతో తగాదాలు ఏర్పడతాయి. అనవసర ఖర్చులు ముందుకు వస్తాయి.




వైశాఖం: ఆరోగ్యంగా ఉంటారు. వృత్తి, వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఆదాయంపై మనసు నిలుపుతారు. జీవిత భాగస్వామితో సంతోషంగా ఉంటారు. శుభకార్యాలకు హాజరవుతారు.




వైశాఖం: బరువు, బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. నెల చివరిలో ఊహించని విధంగా లబ్ధి చేకూరుతుంది. పెద్దల సలహాలు పాటించండి.




వైశాఖం: గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ప్రారంభించిన పనులు తొందరగా పూర్తిచేస్తారు. పలుకుబడితో పనులు నెరవేరుతాయి. నలుగురికి సాయం చేస్తారు. వ్యాపారులకు మంచి సమయం. సంతృప్తిగా ఉంటారు..





వైశాఖం: ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. పలుకుబడి పెరుగుతుంది. మానసికంగా సంతృప్తిగా ఉంటారు. ఆస్తుల విషయంలో ఉన్న తగాదాలు పరిష్కారం అవుతాయి. భూమి కొనుగోలు చేస్తారు.

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....






వైశాఖం: ప్రారంభించిన పనులు లాభదాయకంగా పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాల్లో సంతృప్తిగా ఉంటారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.




వైశాఖం: ఇంటా, బయటా సంతృప్తిగా ఉంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకుంటారు. భూమి కొనుగోలు చేస్తారు. నలుగురికి సాయపడతారు.




వైశాఖం: తలపెట్టిన పనుల్లో సానుకూలత ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగుతాయి. ఆదాయం పెరుగుతుంది. వివాహాది శుభకార్యాల ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మంచి నిర్ణయాలు తీసుకుంటారు.




వైశాఖం: రావలసిన డబ్బు అందుతుంది. తలపెట్టిన పనులు ఇట్టే పూర్తవు తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. బాధ్యతలు పెరుగు తాయి. వాహనం విషయంలో ఖర్చులు ఉంటాయి.




వైశాఖం: ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. అనవసరమైన ఆలోచనలను పక్క నపెట్టి కార్య నిర్వహణపై మనసు నిలపాలి. ఆస్తి వ్యవహారాల్లో బంధువర్గంతో వివాదాలు తలెత్తుతాయి. అనవసరమైన చర్చలకు దూరంగా ఉండండి.




వైశాఖం: ప్రారంభించిన పనులు నిదానంగా పూర్తవుతాయి. ప్రభుత్వ, రాజకీయ, కోర్టు పనులలో సానుకూలత ఉంటుంది. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.


**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను
ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది
నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే
చెయ్యండి
7 8 9 3 1 1 1 9 8 5
చందా కట్టిన వారికి ప్రతి నెల
flip బుక్ పాస్ వర్డ్ తో
పంపబడును

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి” సాహితి సామ్రాట్ “ పోటీలు

## సుమతి సాహితి సామ్రాట్ పోటీలు –2025

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ఒక సంవత్సరం పాటు దిగ్విజయంగా ప్రతి నెల కథలు, కవితల పోటి
నిర్వహించబడింది . బహుశా తెలుగు సాహిత్య చరిత్రలో ఇటువంటి పోటీలు
ఒక యజ్ఞం లా నిర్వహించటం ఇదేప్రథమం. అది సుమతి కే చెల్లింది
ఈ పోటిలో పాల్గొన్న రచయతలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**ఈ సంవత్సరం కుడా “ సాహితి సామ్రాట్ పోటీలు
“2025 ఉగాది నుండి ప్రారంభిస్తున్నాము
రచయతలు తమ కధలు ,కవితలు ,సాహిత్య
వ్యాసాలు, సాహితీ విమర్శలు
ఈ కింది మెయిల్ కు పంపండి
sumathi.potilu@gmail.com**

## సుమతి” సాహితి సామ్రాట్ “ పోటీ విజేతల బహుమతి ప్రధాన దృశ్య మాలిక





ఎస్ .శ్రీనివాసరావు గారు



ఎం సుగుణా రావు  గారు



వి .పూర్ణ కామేశ్వరి  గారు

## సాహితీ సామ్రాట్ అవార్డులు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు



టి హరీష్ గారు



ఎన్ లహరి గారు



యశోదా కైలాష్ గారు

# దీపం ఉగాది అవార్డులు

సుమతి”దీపం
ఉగాది అవార్డుల “
మహోత్సవం
దృశ్య మాలిక












ప్రదానోత్సవ వేడుకలు





